A-000458

సంపుటము – X
నెం. 1

25 నవంబరు, 1997
మంగళవారము,
(శక సం. 1919,
అగ్రహాయణ్ – 4)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము<br>వాయిదా తీర్మానముల అనుమతి గురించి | 1 |
| 2. | ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు | 19 |
| 3. | జీరో అవర్ | 55 |
| 4. | అర్జీల సమర్పణ | 78 |
| 5. | సభాపతి రూలింగ్:<br>సభ్యులకు అందచేయబడిన పత్రముల ధృవీకరణపై | 81 |
| 6. | సభాసమక్షములో ఉంచిన పత్రములు | 82 |
| 7. | ప్రభుత్వ బిల్లు:<br>1997, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ) బిల్లు.<br>–(ప్రతిపాదించబడినది) | 83 |
| 8. | సభా కార్యక్రమము | 83 |


–(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1998

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎ.వి.సూర్యనారాయణ రాజు<br>శ్రీ జి. అప్పల సూర్యనారాయణ<br>శ్రీమతి కె. ప్రతిభాభారతి<br>శ్రీ కర్రా సుబ్బారెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్.డి. కమాలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ<br>శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ కె. తుల్జానందసింగ్<br>శ్రీ అహమద్ అతావుల్లా<br>శ్రీమతి టి. అంజనిబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ<br>శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్<br>శ్రీ ఖాజామొయినుద్దీన్<br>శ్రీ ఆర్. భాస్కరన్<br>శ్రీ లైకూర్ రెహమన్ అన్సారి<br>శ్రీ ఆర్. అంజయ్య<br>శ్రీ సయ్యద్ అహమద్<br>శ్రీ ఎస్.వి. రామిరెడ్డి<br>శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీమతి ఇందిరాగాంధి<br>శ్రీ పి. కాశిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ వి. లక్ష్మీనారాయణ |

# అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(పన్నెండవ సమావేశము : ఏడవ రోజు)

---

మంగళవారము, నవంబరు 25, 1997

---

(సభ ఉదయం 9·00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా....

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- స్థానిక సమస్యలండీ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- వెనుకబడిన ప్రాంతాల గురించి అధ్యక్షా.

(అంతరాయం)

Mr. Speaker:- I have received three Adjournment Motions. Let me read out them first.

I, Adjournment Motion given notice of by Smt. N. Lakshmi Parvathi and Sri H. Appaiah Dora with regard to the Widening and development of roads as per G.O.Ms.No. 232 rendering thousands of families homeless in the name of encroachment- Has been disallowed. This issue has already been discussed in the Business Advisory Committee Meeting and this will be brought before the House as a Special Mention.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- ఎన్నడు వస్తాయి సర్. మొత్తం నగరాలన్నీ కూల్చి వేస్తున్నారు.

Mr. Speaker:- Today I will take-it up. Are you prepared for it?

Sri T. Jeevan Reddy:- Yes, we are prepared for it.

Mr. Speaker:- When you are not able to discuss drought you are raising so many issues. The discussion on backward areas in the state is slated for today.

(Interruptions)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నాయిస్ కాదు సర్, బాధ తెలియచేస్తున్నాము.

Mr. Speaker:- Please take your seat. I have posted it for today.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- పేద ప్రజలను బజారున పడేస్తున్నారు, బజార్లకు ఒకసారి రండి సర్.

Mr. Speaker:- It is not the fault of the Chair. Please take your seat. Even five minutes is important for us. Let us save the time.

(Interruptions)

Mr. Speaker:- And the Second Adjournment Motion is:

II. Adjournment Motion given notice of by Sri P. Janardhan Reddy, Sri M. Kodanda Reddy, Sri Gade Venkat Reddy, Sri Kanna Lakshmi Narayana, Sri K. Bapi Raju, Dr. D.L. Ravindra Reddy, Sri J.C. Diwakar Reddy, Sri D. Nagender, Sri K.R. Suresh Reddy, Sri E. Pratap Reddy, Sri D.S. Redya Naik, Sri N. Venkata Rama Raju, Sri Gudibandi Venkat Reddy, Sri S. Sambaiah,

Sri R. Venkata Reddy, Sri M. Sikhamani, Sri T. Jeevan Reddy, Sri N. Varadarajulu Reddy, Sri Y.S. Vivekananda Reddy and Sri Devineni Rajasekhar, with regard to non-implementation of the Assurances given by the Government for the development of Backward Areas in the state with special reference to Telangana - Has been disallowed.

(Interruptions)

You please listen to me. First the discussion on the backward areas in the state is already slated for today. You discuss on it and the second thing is that if any assurance is given by the Government on the Floor of the House, you tell me, I will ask the Assurance Committee to review it so as to implement it. That is the procedure. And Third Adjournment Motion is:

III. Adjournment Motion given notice of by Sri Ch. Vittal Reddy, Sri K. Subba Raju, Sri P. Nageshwar Rao, Sri V. Satyanarayana, Sri K. Ramakrishna, Sri M. Anjaneyulu, Sri M.B. Chowhan, Sri G. Demudu, Sri P. Ramaiah, Sri N. Raghava Reddy, Sri S. Venkataveeraiah, Sri K. Ramulu, Sri T. Chenchaiah, Sri N. Rama Mohan Rao, Sri J. Ranga Reddy, Smt. P. Bharathi, Sri M.A. Gafoor and Sri Ch. Raja Reddy.

With Regard to the inordinate delay in acceptance and implementation of State Finance Commission Report for apportionment of Funds to the Local Bodies causing wide-spread agitation among elected representatives of Local bodies - Has been disallowed. This issue is already slated for discussion today.

It is not proper on the part of the Members to blame the Chair. When you have failed to discuss the issues what can I do? It is your fault.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- తెలంగాణా మీద ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు సర్, తెలంగాణా మంత్రులకే చిత్తశుద్ధిలేదు.

(అంతరాయం)

Mr. Speaker:- I cannot help. I will run the House from 9.00 A.M. to 2.00 P.M. during which time you are entitled to discuss the issues. For passing the Bills today there is evening Session.

(Interruptions)

If you want to ask I will give you after Question Hour.

(Interruptions)

Sri K.R. Suresh Reddy (Balkonda):- It is the duty of the Government.

(At this Sri Y. Kista Reddy, Sri D. Redya Naik, Sri K.R. Suresh Reddy, Sri M. Narasimlu, Sri T. Jeevan Reddy and Sri R. Venkat Reddy rushed to the Podium and demanded the Chair to allow the discussion on the Adjournment Motion given by them)

Mr. Speaker:- There are two options before you. One is that the discussion on the backward areas in the state has already slated for today and the second is...

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- ప్రజల బాధలు మాకు తెలుసు సర్.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పేది వినండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు వినకుంటే నేను మాట్లాడేది ఎట్లా?

(Interruptions)

Mr. Speaker:- Is this the method? You are not allowing me to speak. You may raise so many things against the Government or somethingelse, but you should make the Chair to speak.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- ఈ ప్రభుత్వానికి తెలంగాణా మీద చిత్తశుద్ధి లేదు. తెలంగాణా ప్రాంతానికి చాల అన్యాయం జరుగుతున్నది సర్.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- తెలంగాణా ప్రజలు చాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు సర్. ప్రజలు మమ్మల్ని నిలదీస్తున్నారు.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి:- ఈ హౌస్‌లోనే ఎస్యూరెన్స్ ఇచ్చారు సర్.

Mr. Speaker:- During the Business Advisory Committee meeting it was already discussed and it is slated for today. As regards your Adjournment Motion no assurance will be given on the Floor of the House. If at all any assurance given by the Government, I will verify the records and I if there are any such assurances, I will ask the Assurance Committee to implement the same. You are also one of the Members of that Committee. You know the procedure.

(Interruptions)

No discussion will be allowed on the assurances. It is the duty of the Assurance Committee to implement it.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నది సర్. అక్కడి ప్రజలు మమ్మల్ని రాజీనామా చేయమంటున్నారు.

Mr. Speaker:- That is different matter.

Sri K.R. Suresh Reddy:- You have come to our resque Sir.

Mr. Speaker:- Mr. Suresh Reddy garu, Telangana is also part and parcel of the State.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- కాని ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. తెలంగాణా ప్రాంత అభివృద్ధి విషయంలో ఈ ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నది. దాని మీద చర్చకు అనుమతి నివ్వండి.

Mr. Speaker:- I will go according to the recommendations of the BAC.

(Interruptions)

Then you are loosing the time.

Sri K.R. Suresh Reddy:- What is the sanctity of the House?

Mr. Speaker:- Discussion on the backward areas in the State including Telangana is already there. You discuss on it.

(Interruptions)

Sri K.R. Suresh Reddy:- Where is the sanctity of the House?

Mr. Speaker:- This House is belonged to the entire state. It cannot be divided into three parts.

(Interruptions)

I don't know about separate identity.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- సార్, తెలంగాణా ప్రజల మనోభావాలు దెబ్బతింటున్నాయి వారు మమ్మల్ని అడుగుతున్నారు. దయచేసి ఎలా చేయండి సర్.

(అంతరాయం)

Mr. Speaker:- There are so many issues to be discussed like, drought, backward areas in the state etc.

(Interruptions)

I know how to send you out.

(Interruptions)

The House does not belong to you only. It is belonged to all the Members.

(Interruptions)

I am very sorry. Once I take a decision I will stick to it. I am very clear on that. You are not able to follow your own Adjournment Motion.

(Interruptions)

First you finish the drought. Afterwards I will take-up backward areas.

Sri K.R. Suresh Reddy:- We want discussion on Telangana.

Mr. Speaker:- I am very sorry I cann't allow. The House cannot be divided into three parts. The Members can speak on all areas i.e. Telangana, Rayalaseema and Andhra. But I cannot allow a specific discussion on Telangana. If at all if you want to discuss, you discuss on the backward areas in the entire state.

9.20 ఉ. Mr. Speaker:- I don't allow. I don't allow the House to be divided into three parts. Whatever you want to say, you say outside, but not here.

Sri K.R. Suresh Reddy:- Sir, we want discussion.

Mr. Speaker:- I don't mind to bring any discussion, but this is not the way. I am sorry.

(Interruptions)

Mr. Speaker:- This House belongs to the entire State. I want to repeat once again that this House belongs to the entire State. I don't allow the House to be divided into three parts. I have brought all the issues for discussion. If you want to discuss about your constituency, your village and your area, you discuss, but don't use the word Telangana as such. You discuss about the backward areas in the State, you discuss about drought, you will get opportunity.

(Interruptions)

Mr. Speaker:- It is left to the House. You have been observing that I am struggling with the Members to bring drought for discussion for the last four days. I will try my level best. It is left to the House. You have been observing the proceedings. It is not my fault. I will see that it is definitely taken up.

Sri D.S. Redya Naik:- Sir, Telangana...

Mr. Speaker:- I don't give for Rayalaseema and Coastal areas also as a principle. I am sorry. I will repeat it once again. This House belongs to the entire State. This House cannot be divided into three parts.

(Interruptions from Members standing near the podium)

Mr. Speaker:- I am sorry. I don't allow any one. Please resume your seats. Please don't waste the time of the House. I don't compromise. I don't mind any one. I will go according to the Rules. That is my principle. I will take up discussion on drought if you are interested. Drought is also very important. I am very sorry. Don't make me repeat several times. You discuss about Telangana, You discuss about anything. As per the decisions in BAC, I have brought the issues before you. It is left to the House to discuss them or not

I am sorry. I will stick to the principles. Don't waste the time of the House. Today, we have important issues. If you are not able to discuss, I can't help. I will wait upto 2 'O' Clock. I will adjourn the House at 2 'O' clock.

(Continued interruptions)

Mr. Speaker:- Then, we have to repeat what has happened in Parliament. Yes, discussion will come. You have to say whenever I permit you. I will hear you at the appropriate time, not at all times. There is a system. This is Question Hour. You raise in the Zero Hour.

Sri Ch. Vidyasagar Rao (Metpalli):- Sir, you adjourn the House and...

Mr. Speaker:- Yes, I will adjourn the House at 2 'O' Clock and the House will meet again at 4 'O' clock. You are observing the proceedings. I am seriously seeing that the drought is discussed. It is not my fault. You all come to an agreement.

(Interruptions)

Mr. Speaker:- It is already there. You finish discussion on drought today. It will come up for discussion tomorrow. If there is an agreement, I will take up discussion on drought immediately after the Question Hour. You come to an agreement. Let me ask the leaders. What more can I do? I will go according to the opinion of the leaders. I am sorry. I have no objection. If the Government wants, it can take action. Once again I am repeating. I have posted all important matters. You tell me whatever important issue you want to takeup today. I will go according to the wish of the House. I will scrap Rule 304, Zero Hour and take up discussion on drought? Are you prepared for it? Let me ask the opinion the floor leaders. Please resume your seats.

Sri K.R. Suresh Reddy:- We demand discussion on Telangana.

Mr. Speaker:- You may demand so many things. You demand outside whatever you want. I am sorry. I have made it very clear in the Business Advisory Committee and then we have put the wording. I am making it very clear. I repeat it once again. The House is for the whole State, not for any particular individual or an individual constituency. You say whatever you want to say.

Sri D.S. Redya Naik:- Sir, discussion.

Mr. Speaker:- Don't argue so much Mr. Redya Naik. If assurance is given, Assurances Committee will look after. Let me take the opinion of the leaders. Please resume your seats.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- స్పీకర్ సార్, మాకు అవకాశం యివ్వండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, డ్రౌట్ గురించి, వెనుకబడ్డ ప్రాంతాల గురించి యితర కార్యక్రమాల గురించి చర్చించడానికి మనం బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాని ప్రకారం కార్యక్రమాలు జరగాలి. దయచేసి సభ్యులందరినీ కోరేదేమంటే, ఈనాడు మీరు వెనుకబడ్డ ప్రాంతాల గురించి చర్చించాలని అంటున్నారు...

(అంతరాయం)

డ్రౌట్ మీద చర్చ జరుగవలసివుంది. కాబట్టి దాని మీద డిస్కషన్ చేయండి, తర్వాత వెనుకబడ్డ ప్రాంతాల మీద కూడా చర్చ చేయండి...

(The Congress-I Members standing near the podium resumed their seats)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):- వెనుకబడ్డ ప్రాంతాల గురించి కూడా చర్చ చేయండి, కాని ఈవిధంగా అల్లరి చేస్తే ఎలా? దానికి మీరే బాధ్యత వహించవలసివుంటుంది.

సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, కొంతమంది తోటి సభ్యులు పోడియం వద్దకు వచ్చి మీతో కొన్ని విషయాల మీద డిమాండ్ చేశారు. వాళ్ళతో మాట్లాడనిస్తున్నారు, సంతోషమే. మాకు అభ్యంతరం లేదు. కాని సీట్లలో కూర్చున్న వాళ్ళం, పోడియం దగ్గరకు రాని మాగురించి కూడా పట్టించుకోవాలి. అధ్యక్షా, యిందులో రెండు అంశాలున్నాయి. వెనుకబడ్డ ప్రాంతాల గురించి చర్చించాలని సభ్యులు అంటున్నారు, అదేవిధంగా ప్రత్యేక తెలంగాణాకు సంబంధించిన విషయం కూడా చర్చించాలని అంటున్నారు. నాన్-అఫీషియల్ తీర్మానం క్రింద ప్రత్యేక తెలంగాణా గురించి చర్చించడానికి శుక్రవారంనాడు సమయం యివ్వడం జరిగింది. వెనుకబడ్డ ప్రాంతాల గురించి మీరు ఆలోచించి, వీలుయితే మీ ఛేంబర్‌లోకి మా అందరినీ పిలిపించి దానికి సమయం యిస్తామంటే సరిపోతుంది. జానార్ధన్‌రెడ్డిగారు గాని, తోటి సభ్యులుగాని ఈ విషయం గురించి ముందుకు పోదామంటే....

(Interruptions)

Mr. Speaker:- Let him speak.

Sri Ch. Vidyasagar Rao:- As far as Telangana is concerned, it is coming up on Friday. A non-official resolution has already been given.

9.30 | రెండవది వెనుకబడ్డ ప్రాంతాల మీదా అంశము. మీరు మరల.....
ఉ.

Mr. Speaker:- I would like to tell you here one thing. విద్యాసాగర్ రావుగారు మాట్లాడండి. నేను డ్రౌటు, వెనుకబడ్డ ప్రాంతాలు, జన్మభూమి అనే విషయాలు వేశాను. మీరు మాక్ వేసుకొని ఎప్పుడు టేకప్ చేయమంటే అప్పుడు టేకప్ చేస్తాను.

Sri Ch. Vidyasagar Rao:- Sir, let us go to the Question Hour.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ అయిన తరువాత మీరు ఏది చెబితే అది డిస్కస్ చేస్తాను. ఆ విషయం క్వశ్చన్ అవర్ తరువాత, not before the Question Hour.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:- అధ్యక్షా, క్వశ్చన్ అవర్ తరువాత మీరు రూలింగు ఇచ్చేది ఉంది. మీరు రూలింగ్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- మీరు డిస్కషన్స్ అడుగుతున్నారు. ఏది చేయమంటే అది చేస్తాను. డిస్కషన్స్ మధ్యలో అయినా రూలింగు ఇస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు:- ముందు కరువు గురించి చర్చ జరగాలి. ఎప్పుడు వీలుంటే అప్పుడు ఈ వెనుకబడ్డ ప్రాంతాలు తీసుకోవాలి.

Mr. Speaker:- I will take up discussion on backward areas in the State after drought. There is no doubt about it. లీడర్సు అవ్వనివ్వండి. మీ లీడర్సు మాట్లాడతారు. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ మాట్లాడతారు. ఛీఫ్ విప్ మాట్లాడుతారు.

డాక్టర్ డి. శివరామ్ (కందుకూరు):- డ్రౌటు మీద మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, వెనుకబడ్డ ప్రాంతాల గురించి డిస్కస్ చేయాలని అనుకున్నాము. పూర్తిగా తెలంగాణా, రాయలసీమ, కోస్తా ఆంధ్ర ప్రాంతాలు తీసుకోమని కోరుతున్నాము. కరవు గురించి డిస్కస్ చేయాలి. కరవు మీద డిస్కస్ చేస్తే వెనుకబడ్డ ప్రాంతాల గురించి డిస్కస్ చేసినట్లు అవుతుంది. కరవు ఏరియాస్ డిస్కస్ చేసినట్లు అవుతుంది. మేము తెలంగాణాను డెవలప్ చేయాలని కోరుతున్నాము. ప్రత్యేక తెలంగాణా కావాలని కోరడం లేదు. తెలంగాణా ఏరియా గురించి ఎజెండాలో పెడితే బాగుంటుంది. వెనుకబడ్డ ప్రాంతాల గురించి డిస్కస్ చేయండి సర్.

మిస్టర్ స్పీకర్:- ముఖ్యముగా డ్రౌటు, జన్మభూమి గురించి వేరియస్ పాయింట్సు వేశాము. మీరు ఏది డిస్కస్ చేద్దామంటే అది డిస్కస్ చేద్దాము. మీరు వినకుండా అంటే ఎలా? మీ ఫ్లోర్ లీడర్సు ఏమి చెబితే దానిని ఆనర్ చేస్తాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము, మా పార్టీ తరఫున బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో చెప్పాము. వెనుకబడ్డ ప్రాంతాలు డిస్కస్ చేస్తే డ్రౌటు వస్తుంది. మా గొంతులు నొక్కుతున్నారు. రెండింటిలో ఏది ముందు తీసుకుంటే అది తీసుకోండి.

Mr. Speaker:- It is left to you. If you want, I will hold a meeting with all the floor leaders and finalise.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇప్పుడు ఈ ఇష్యూ తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:- మీ అభిప్రాయం చెప్పారు. Let me think over. I will have a discussion with the floor leaders as to which should be taken up first.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, ఈ నెల 17వ తేదిన మీ అధ్యక్షతన బిజినెస్ అడ్వయిజరీ కమిటీ మీటింగు జరిగింది. అందరు కలిసి డిస్కస్ చేశారు. దాని ప్రకారం డ్రౌటు ముందు తీసుకోవాలి. వెనుకబడ్డ ప్రాంతాలకు సంబంధించి ఎజెండాలో పెట్టారు. ఈ రెండు ఇంటర్‌లింకుతో కూడుకున్నవి. డ్రౌటు ముందు తీసుకోండి. ఎనిమిది రోజుల నుండి బయటి ప్రజానీకం ఎదురుచూస్తున్నారు, డ్రౌటు ముందు తీసుకోండి. తమ విమ్స్ అండ్ ఫ్యాన్సీస్ కోరకు కొంతమంది వచ్చి ప్రయారిటీస్ తీసుకురావటం బాగాలేదు. It was unanimously decided in the Business Advisory Committee that drought should be taken up first.

(Interruption by Sri D. Nagender)

మిస్టర్ స్పీకర్:- ఆయన అభిప్రాయము చెబుతున్నాడు. ఆయన అభిప్రాయాన్ని చెప్పనివ్వండి నాగేంద్రగారు. మీ పార్టీ అభిప్రాయము మీరు చెప్పారు. వారి అభిప్రాయం వారు చెబుతున్నారు.

(అంతరాయం)

Sri R. Chandrasekhar Reddy:- Sir, people are waiting very anxiously with regard to the deliberations in the House. Drought is the concern of every Member of the House. కొంతమంది ప్రయారిటీస్ మార్చాడుతుంటే బిజినెస్ అడ్వయిజరీ కమిటీ తీర్మానాన్ని వ్యతిరేకించినట్లు అవుతుంది. డ్రౌటు ముందు తీసుకోండి.

(Interruption by Sarva Sri T. Jeevan Reddy, K.R. Suresh Reddy D. Nagender and D.S. Redya Naik)

Mr. Speaker:- I am taking the opinion of the House. Please resume your seats. For everything you cannot raise objection. I have asked the opinion of leaders of different political parties. Let them ventilate their ideas.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- అధ్యక్షా, నాకు చాలా బాధగా ఉంది. Assembly has to reflect the people's opinion. Unfortunately, I think certain leaders have lost control. It is not the first time that it has happened in Indian politics. We are right now seeing everywhere and we are seeing it here today. On the advice of the leaders, on the issues that they have raised, you were kind enough to fix the agenda.

(Interruption by Sri Kanna Lakshminarayana)

మిస్టర్ స్పీకర్:- ఆయన ఏమి మాట్లాడలేదు; కన్నా లక్ష్మీనారాయణగారు

Sri Kanna Lakshminarayana (Pedakurapadu):- The first signatory is our leader.

Mr. Speaker:- I have permitted Sri Janaradhan Reddy and he spoke.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- చాలా మంది కంటే ముందు ఇచ్చాము. వాటిలో ఫస్టు సిగ్నెటరీ ఈజ్ అవర్ లీడరు. మాట్లాడేటపుడు మంచిగా మాట్లాడాలి.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు:- అధ్యక్షా, వారందరూ లేవనెత్తిన అంశాలను తమరు దయతో ఎజెండాలో పెట్టారు. ప్రభుత్వము నిర్మొహమాటముగా తమరి ద్వారా ఒక విషయము వారందరికి అందించారు. ఆ విషయము ఏమిటంటే ఏ విషయము వచ్చినా We have no objection. The House may feel free to discuss anything. అయితే నాగరిక ప్రపంచంలో కొన్ని బాధ్యతలు ఉంటాయి. ప్రతి రోజు అడ్జర్న్‌మెంటు నోటీసు ఇచ్చి సభ జరగకుండా ఉంచడానికి....

(శ్రీ టి. జీవన్ రెడ్డి, శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ మొదలైన వారి నుంచి అంతరాయము)

Mr. Speaker:- He has not said anything with reference to you. I am very sorry. He has not said anything with reference to you.

ఆయన మిమ్ములను రిఫర్ చేస్తూ ఏమీ అనలేదు. అతనిని పూర్తి చేయనివ్వండి. ఐ విల్ గో తూ్ర ద రికార్డ్స్.

(శ్రీ డి. నాగేందర్, శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, శ్రీ టి. జీవన్ రెడ్డి పోడియం దగ్గరకు వచ్చారు.)

Mr. Speaker:- Why are you coming here? He has not said anything with reference to you. Let me go through the records. It is very bad.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్:- నాగరికత లేదని మాట్లాడుతున్నారు ఏమిటండీ ఇది?

Mr. Speaker:- Please resume your seats. I will go through the records. I will verify the records. You may interpret it differently. He has not said. I have been observing. Let me go through the records. If there is any unparliamentary word, I will ask the Minister to withdraw. Let me go through the records. నిమ్మకలను రిఫర్ చేసి ఏమి అనలేదు. అందరూ కూర్చోండి. I am very sorry. You don't want to discuss anything. You want to stall the proceedings. That is your plan. I have been following the proceedings. If there is anything unparliamentary, I will ask the Minister to withdraw it. Please resume your seats. Let me go through the records. I will go through the records and tell you before the end of the session today.

9.40 ఉ. శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- శాసన సభలో ఈ విధంగా నాగరికత లేదనే భావన వచ్చేటట్లుగా మాట్లాడారు....

Mr. Speaker:- I am following the proceedings. I know what he has spoken. If you have any doubt, I will go through the records. If there is anything unparliamentary, I will expunge it.

(Interruptions)

Mr. Speaker:- There is nothing like that. If there is anything unparliamentary with reference to you, then I will ask him to withdraw. I am very sorry.

(Sri P. Janardhan Reddy also rushed to the podium)

Mr. Speaker:- I am very sorry. You are the leader. You are not able to control your Members. You are also doing the samething. You are expected to control your Members. If you also join them. then I can't help. It will go through the records and if there is anything unparliamentary, I will ask him to withdraw.

Sri P. Janardhan Reddy:- Adjourn the House.

Mr. Speaker:- I will go through the records. At no cost, I will adjourn the House.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- మేము తెలంగాణా సమస్యల గురించి సభ దృష్టికి తెస్తుంటే వారు ఇట్లా మాట్లాడితే ఎట్లా?

Mr. Speaker:- The House does not belong to you only. I have nothing to lose. I will sit upto 2 'O' clock. only.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, హౌస్ స్టాల్ కావలసిన అంశం ఇందులో ఏమి ఉందో నాకు అర్థం కావడంలేదు. గౌరవ సభ్యులు కోరినట్లు మీరు ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడి డిస్కషన్‌కు ఒప్పుకొన్నారు. తరువాత క్వశ్చన్ అవర్‌లోకి పోదామనుకొన్నాం. ఈలోగా అశోక్ గజపతిరాజుగారు లేచి నాగరికత గురించి మాట్లాడబోయారు. అయితే వారు అసెంబ్లీ గురించి గానీ, ఆంధ్రప్రదేశ్ గురించి గాని, భారత దేశం గురించి గానీ కాదు, ప్రపంచ నాగరికత గురించి వారు ఏదో మాట్లాడుతున్నారు. వారు లేచి మాట్లాడకపోతే అయ్యేది కాదు. అశోక్ గజపతిరాజు గారిది ఏమీ పొరపాటు లేకపోయినా ఆయన అపాలజీ చెప్పమంటే చెపుతున్నారు. పాపం, ఆయన మీద అపనింద వేస్తున్నారు. ఇష్యూ అయిపోయింది, కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా సాటిస్ఫై అయ్యారు, అంతకు ముందు వారు కూర్చున్నారు. వారు లేవడం వల్ల ఈ ఉపద్రవం వచ్చింది కాబట్టి వారు కూర్చుంటే సరిపోతుంది. లెటజ్ గోటు ది క్వశ్చన్ అవర్...

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నా గొంతు నొక్కడానికి తప్ప వేరే కాదు. ఇదేరకంగా ఎవరైనా విద్యాసాగర్‌రావుగారి గురించి చెపితే ఆయన మనస్తాపం ఎట్లా వుంటుందోనాకు తెలుసు, మానవుడిగా మనస్తాపం చెందుతాను కనుక నాకు తెలుసు. అధ్యక్షా, నాగరికత అంటే స్పీకర్‌గారి పోడియాంలోకి ఎక్కిపోవడమేనా? ప్రతిరోజూ ఎక్కిపోవడమేనా నాగతికత అంటే? Is it civilised or uncivilised? These are the gentlemen who are masquerading as saviours of democracy.

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి):- మర్చిపోయావా ఆ రోజులు?..

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- హౌస్‌ను ఎడ్జార్న్ చేసి నిర్ణయం తీసుకోండి..

Mr. Speaker:- Please resume your seats. I don't adjourn the House. I know how to run the House. I will refer my records. If there is anything wrong...

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- తెలంగాణా గురించి ఎట్లా మాట్లాడుతున్నారు?

Mr. Speaker:- I am very sorry. Leaders are not able to control their Members. You don't allow the House to function.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరు కంట్రోల్ చేయడం లేదు. రికార్డ్స్ వెరిఫై చేయండి..

Mr. Speaker:- I will verify the records. If tnere is anything Unparliamentary, I will ask him to withdraw. What more the Chair can say?

Sri K.R. Suresh Reddy:- When?

Mr. Speaker:- I will verify immediately. I have to go to my chambers. If there is anything unparliamentary, I will ask the Minister to withdraw. For everything shall I adjourn the House? I respect you all. I honour the proceedings of the House. I honour the opinion of the Members. Please your seats. Please resume your seats. Already fifty minutes are over. Today, I will not take up matters under Rule 304. I will go to the subject decided by the House. Please resume your seats.

(Interruption by Sri P. Janardhan Reddy)

Mr. Speaker:- What can I do? You are losing everything. I am appealing to you. You take back your Members to their seats. It is not good. No Member is allowed here. This is Question Hour. If you want to say anything, you say during Zero Hour.

Sri D. Nagender:- How is he speaking?

Mr. Speaker:- He is the Minister for Legislative Affairs. I don't permit any one. No comments at all. If there is any comment with reference to you, I will verify the records and ask him to withdraw.

(Interruptions)

Mr. Speaker:- If there is anything unparliamentary, I will refer my records and ask him to withdraw. Don't argue. You are a senior Member. I will go through the records. If such a word is there, I will ask him to withdraw. I will go through the records. మెంబర్స్ అబ్జెక్షన్ ఉందని అంటున్నారు. రికార్డ్స్ చూస్తాను. అన్‌పార్లమెంటరీ వర్డ్ ఉంటే విత్‌డ్రా చేసుకోమని చెబుతాను. అంతకంటే ఏం చెప్పాలి ఛైర్ నుంచి? డెఫినిట్‌గా మీనిస్టర్‌ను అడుగుతాను. Let me go through the records. Please resume your seats.

(పోడియం వద్దనున్న కాంగ్రెస్ సభ్యులు వారి వారి స్థానాలకు తిరిగి వెళ్లారు)

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:- డిస్కషన్ ఎప్పుడు పెడతారు?

Mr. Speaker:- I will put for discussion one of the two subjects.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఆ రోజు అడ్వయిజరీ కమిటీ మీటింగ్‌లో అన్ని పక్షాల వారు ఉన్నప్పుడు ఫైనల్‌గా డిసైడ్ చేసింది ఏమంటే ఇప్పుడు అత్యవసర పరిస్థితిగా డ్రాట్ ఉంది కనుక, రైతులు అల్లాడిపోతున్నారు తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్రలలో వలసపోయే పరిస్థితి వచ్చింది. ఇది ఎమర్జెన్సీగా చర్చించాలని నిర్ణయం చేశాము. అందు వల్ల ఈ రోజు డ్రాట్ మీద చర్చించాలి. గాయం అయినప్పుడే మందు వెయ్యాలి. రైతులు అల్లాడిపోతున్నారు కనుక డ్రాట్ మీద చర్చించాలి. ముఖ్యంగా వెనుకబడిన ఏరియాస్‌ను దృష్టిలో పెట్టుకుని, వాటికి ప్రాధాన్యత ఇచ్చి, చర్చించాలి కనుక డ్రాట్‌కు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వర రావు (ఖమ్మం):- అధ్యక్షా, మీ ద్వారా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. We are also equally concerned about Telangana. డ్రాట్ గురించిన చర్చలో అందరం ప్రధానమైన భాగస్వామ్యం వహించాలి. అందరం కలసి అంగీకరించాము. దానికి కట్టుబడి ఉండాలి. ఈవినింగ్ సెషన్ పెట్టండి.

Mr. Speaker:- Evening sessions are exclusively for Bills.

శ్రీ పి. నాగేశ్వర రావు:- ఇంకొక రెండు గంటలు అదనంగా కూర్చుందాము. బ్యాక్‌వర్డ్ ఏరియాస్ గురించి చర్చిద్దాము. ఇవాళ డ్రాట్ తీసుకుందాము. It includes Telangana. We are very much particular to discuss about it.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I submit that evening sessions are purely for Bills. The fundamental duty of the Legislature is to legislature. We are failing in our constitutional obligation if we don't do it. I object to it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది రెండు సంవత్సరాల నుంచి అజెండాలో వస్తోంది. తెలంగాణా విషయంలో డిస్కస్ చెయ్యాలి. వెనుకబడిన ప్రాంతాలు అన్నారు. వెనుకబడిన ప్రాంతాలు ఇంక్లూడింగ్ తెలంగాణా. ఎప్పుడూ కూడా డిస్కషన్‌కు రావడం లేదు. బిల్స్ కోసమే ఈవినింగ్ సెషన్ అంటున్నారు. గవర్నమెంట్ మొండి పట్టుదల వల్ల రెండు సంవత్సరాల నుంచి చర్చ కావడం లేదు. మీరు కన్సిడర్ చేసి డిస్కషన్ పెట్టాలి. మీరు బాధ్యత తీసుకోవాలి. గవర్నమెంట్‌ని అడిగితే అభ్యంతరం చెబుతుంది. లేని పోని తగాదాలు పెడుతున్నారు. ఆయన మాట్లాడే భాష కొద్దిగా కంట్రోల్ చెయ్యండి మీరు.

Mr. Speaker:- Let us complete the Question Hour. If you all agree, we will not take up matters under Rule 304 today. We will take up straight away discussion on drought. First we will discuss drought. Then we will take up discussion on backward areas in the State tomorrow.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎక్స్‌టెండ్ చెయ్యండి.

మిస్టర్ స్పీకర్:- ఏదయినా షార్ట్ డిస్కషన్స్ మిగిలిపోతే 29వ తేదీన టేకప్ చేస్తాను. క్వశ్చన్ అవర్, జీరో అవర్, 304 అంశాలు ఉండవు. టైం ఇస్తాను. షార్ట్ డిస్కషన్స్ కూడా చెయ్యకపోతే సభ నిరవధికంగా అడ్జర్న్ చేస్తాను.

క్వశ్చన్ అవర్ టేకప్ చేద్దాము.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### ఎం.పి.పి.లు, జడ్.పి.పి.లకు మ్యానింగ్ సెస్సు కేటాయింపు

51-

*6246- సర్వశ్రీ వి. చందర్‌రావు (కోదాడ్), ఎన్. నర్సింహారెడ్డి (నల్గొండ), జె. రంగారెడ్డి (మిర్యాలగుడ), ఎం. వెంకటసుబ్బయ్య (రెపల్లె), ఎ. సుదర్శన్ (సూర్యాపేట):- పంచాయతీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు మ్యానింగ్ సెస్సును నేరుగా కేటాయించుటలేదను విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా;

(ఆ) అయినచో, ఆ నిధులను నేరుగా కేటాయించుటకై తగిన ఉత్తర్వులను జారీచేస్తారా?

పంచాయితీరాజ్ శాఖ మంత్రి డా. కోడెల శివప్రసాదరావు:– (అ) అవునండీ, గనులు భూగర్భ శాఖ చిన్నతరహా ఖనిజాలపై వసూలు చేసిన సీనరేజ్ రుసుము, సెస్సును, 5·10·94 తేదీ గల ఎం·ఎస్·నెం· 404 జీ·ఓ· ప్రకారం, మొదటి సంచిత నిధికి జమచేసి, అటు తరువాత పంచాయతీరాజ్ శాఖ రాష్ట్రంలోని సంబంధిత పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు పంచుకుంది· అయినప్పటికి, 92లోని 16వ చట్టం అయిన వ్యాలిడేషన్ చట్టం ప్రకారం 5·4·91 నుండి ఈ సెస్సును వసూలు చేయడం లేదు·

(ఆ) నేరుగా కేటాయింపు చేయడాన్ని అనుమతించ లేదు· అక్కౌంటెంటు జనరల్ సూచనలను ఆధారంగా చేసుకొని, సీనరేజి రుసుమును మొదట రాష్ట్ర సంచిక నిధికి జమ చేయాలని 5·10·94 తేదీ గల పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఎం·ఎస్·నెం· 404 జీ·ఓ·లో ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది· ఈ మొత్తాన్ని సంచిత నిధికి జమచేసి, దానిని స్థానిక సంస్థలకు ప్రభుత్వం బదిలీ చేస్తున్నది· దరిమిలా వరుసగా, గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు 37·5, 37·5, 25 దామాషారో సీనరేజ్ రుసుమును పంచాలని 6·8·96 తేది గల పంచాయతీరాజ్ శాఖ ఎం·ఎస్·నెం· 335 జీ·ఓ·లో ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది·

శ్రీ వి· చందర్‌రావు:– అధ్యక్షా, ఈ మైనింగ్ సెస్ విషయంలో జీ·వొ· 404 ప్రకారం పంచాయితీలకు, మండల పరిషత్తులకు, జిల్లాపరిషత్తులకు వస్తుందన్ అన్నారు· 5·4·91 నుంచి వసూలు చెయ్యడం లేదు అన్నారు· 37·5:37:5:25 ప్రకారం గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు నేరుగా సీనరేజ్ రుసుము పంచాలి· ఇప్పుడు వచ్చిన డబ్బును జనరల్ పూల్‌లో కలపి, గ్రామపంచాయతీలకు, మండలాలకు, జిల్లా పరిషత్తులకు పంచడం లేదు· గ్రామ పంచాయతీలకు సెస్ కలెక్టు చేసే అధికారం ఇస్తే, నూటికి నూరు శాతం కలెక్టు చేసేవి, 50 శాతమే చేయడం జరుగుతోంది· గ్రామ పంచాయతీలకు జమ చెయ్యకపోవడం వల్ల రోడ్స్, బిల్డింగ్స్ మరమ్మత్తులు చేసుకునే పరిస్థితి లేదు· లోగడ మైనింగ్ మినిస్టర్‌గారిని అడిగాము· జనరల్ పూల్‌లో ఉంది, జమ చెయ్యడం లేదు అన్నారు· గ్రామపంచాయతీ, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తులకు జమ చెయ్యాలి· జనరల్ పూల్ కాకుండా నేరుగా ఇవ్వాలి·

డా· కోడెల శివప్రసాద రావు:– అధ్యక్షా, ఈ సీనరేజ్ రుసుము, సెస్సు కలసి 1989వ సంవత్సరం వరకూ నూటికి నూరు శాతం గ్రామపంచాయతీలకు ఇవ్వడం జరిగింది· దానిని గనుల శాఖ నుంచి నేరుగా గ్రామపంచాయతీలకు ఇవ్వడం జరిగింది· దాని తరువాత మండల వ్యవస్థ రావడం వల్ల, వాటికి కూడా ఆర్థిక పరిపుష్టిని కలుగ

చెయ్యడం కోసం నిర్ణయం చేసిన తరువాత, ఈ నీనరేజ్ రుసుము, సెస్సులను కలిపి జిల్లాప్రజాపరిషత్ అధ్వర్యంలో 60 శాతం గ్రామపంచాయతీలకు, 40 శాతం మండలాలకు ప్రపోర్షనేట్‌గా విభజించి రెండింటికీ పంపడం జరుగుతోంది. 1994లో ఎ.జి. వారు
10.00 ఉ. ప్రభుత్వానికి రావలసినటువంటివి, ప్రభుత్వం వారికి ఇవ్వవలసినవి పరోక్షంగా ఈ వ్యవస్థలకు ఇవ్వడం, సాధారణంగా ఈ జనరల్ కన్సాలిడేటెడ్ ఫండ్‌గా నీనరేజ్ రుసుము జమ చేసుకుని తరువాత పంచి పెట్టాలని ఇచ్చిన సూచన మేరకు ఈ నీనరేజ్ రుసుమును ప్రభుత్వ ఖజానాకు తీసుకుని జనరల్ ఫండ్‌లో నుంచి కన్సాలిడేటెడ్‌లో తీసుకు వచ్చి 37.5, 37.7 అదే విధంగా 25 శాతం ఈ మూడు వ్యవస్థలకు పంచి పెట్టడం జరిగింది. చందర్‌రావుగారు చెప్పినట్లు ఎక్కడైనా సరే గ్రామ పంచాయతీ ప్రత్యక్ష జోక్యం లేకుండా రావలసినంత నీనరేజ్ రుసుము కొన్ని పరిస్థితులలో గ్రామ పంచాయతీలకు అధికారం ఇవ్వడం జరిగింది. అ ఆక్షన్ ఎవరైతే పాడుకున్నారో వారు సరిగా లెక్క చూపెట్టకపోవడం, దానిని అక్రమంగా తరలించడం కాని జరిగినట్లయితే వారు కూడా పట్టుకుని సంబంధిత శాఖ అధికారులకు చెప్పినట్లయితే ఇలాంటి అవినీతిని సరి చేయడానికి వారికి హక్కులు ఇవ్వడం, ఆ మేరకు ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది. కాబట్టి ఇలాంటి అక్రమాలను అరికట్టడంలో గ్రామ సర్పంచులు సహకరించినట్లయితే వారికి రావలసిన నీనరేజ్ రుసుము కూడా పెరుగుతుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జులకంటి రంగారెడ్డి:– అధ్యక్షా, మైనింగ్ సెస్ స్థానిక సంస్థలకు ఇవ్వకపోవడం వల్ల అక్కడున్న గ్రామపంచాయతీలు కాని, మండలాలు కాని, జడ్.పిలు కాని ఒక అభిప్రాయానికి వస్తున్నాయి. మా ప్రాంతంలో ఈ మైనింగ్ ఉండడం వల్ల కొన్ని పరిశ్రమలు ఉండడం వల్ల మాకు ఏమిటి ఉపయోగం? మేము వేసుకున్న రోడ్లు పాడైపోతున్నాయి, వ్యవసాయ పంటలు కూడా పోతున్నాయి, మాకు రావలసిన సెస్ రాకుండా చేస్తున్నారని, కనుక లాభం ఏమిటని ఆందోళన చెందుతున్నారు. ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు మంత్రిగారు చెప్పినట్లు 1991 నుంచి వసూలు చేయడం లేదన్నారు. ఇప్పటికే చాలా నష్టం జరిగింది. దయచేసి ఇప్పటి నుంచయినా అమలు అయ్యేట్లు చూస్తామంటున్నారు. ఖచ్చితంగా ఇప్పటి నుంచైనా అమలు జరిగేటట్లు స్థానిక సంస్థలకు రావలసిన షేర్ వారికి అందే విధంగా కఠినమైన చర్యలు తీసుకుని, ఆ సెస్ అందే విధంగా చేయాలని కోరుతున్నాను.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– నీనరేజ్ రుసుము వేరు. నీనరేజ్ సెస్ వేరు. నీనరేజ్ సెస్‌ని 1991 తరువాత కోర్టు ఆదేశాల మేరకు కలెక్టు చేయడం మానుకోవడం జరిగింది. ఈ రోజు ఉన్నది నీనరేజ్ రుసుము మాత్రమే. దానిని గ్రామ పంచాయతీలకు, మండలాలకు, జడ్.పి.లకు ఏ విధంగా పంచి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నామో చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం 1997–98లో 1996–97కి రావలసిన బకాయిలు రు. 20 కోట్లు కేటాయించడం జరిగింది. రాబోకే అప్రాప్రియేషన్ బిల్‌లో ఇంకా పెంచడానికి అవకాశం ఉన్నంత వరకూ పెంచి స్థానిక సంస్థలను పరిపుష్టి చేయడానికి కృషి చేస్తామని ఇటీవల జరిగిన సర్పంచుల సమావేశంలో చెప్పడం జరిగింది. వారికి రావలసిన నీనరేజ్ రుసుమును అంచెల వారిగా విడుదల చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి:– లోకల్ బాడీస్ ఫండ్స్‌తో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోతున్నాము. ఈ సెస్ కాని, రుసుము కాని వర్డ్ ఏది యూజ్ చేసినా కాని అది రాకపోతే లోకల్ బాడీస్‌ను ఆర్థికంగా పరిపుష్టి చేయడానికి ఉపయోగపడదు. కాబట్టి ఎప్పటిలోగా ఈ డబ్బును వారికి ఇవ్వడం మొదలు పెడతారు? ఈ డబ్బు వచ్చిన తరువాత ఖర్చు పెట్టడంలో ఏమైనా ఆంక్షలు ఉంటాయా?

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ ఎన్ రాఘవరెడ్డి:– మంత్రిగారు సెస్‌ని రద్దు చేశామని, రుసుము ఉందని చెబుతున్నారు. సెస్ కాని రుసుము కాని పేరుతో మాకు సంబంధం లేదు. నేను అడుగుతున్నది మీ సంచిత నిధికి వచ్చి జమ అయ్యి మీరు పంచేవరకు ఆగేదాని కన్నా, జమ చేయడం మళ్ళీ పంచడం దీని వల్ల పని పెరుగుతుంది కాబట్టి నేరుగా పంచాయతీలకు ఇవ్వడం వల్ల వారు తక్షణం పనులు చేసుకోవడానికి అవకాశం కలుగుతుంది కాబట్టి సీనరేజ్ రుసుము పెంచి ఈ పంచాయతీలకే ఆదాయం వచ్చే విధంగా చేస్తారా? అక్కడే అడ్జస్ట్ అయ్యే విధంగా చేయండి. దీని వల్ల ప్రభుత్వానికి కొంత పని తప్పుతుంది. మొత్తం వారికే ఇస్తామన్నప్పుడు మీ దగ్గర జమ కావలసిన అవసరం ఏముంది? ఎప్పుడు చర్య తీసుకుంటారు? రుసుము పెంచేదానికి ప్రయత్నం చేస్తారా? డైరెక్ట్‌గా వారికే వెళ్ళే విధంగా అదేశాలిస్తారా?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– ఈ సీనరేజ్ రుసుము పేరుతో మండలాలకు కానీ, గ్రామ పంచాయతీలకు కాని, జడ్.పి.లకు కాని ఇచ్చేది వారి జనరల్ ఫండ్‌లోకి వెళుతుంది. కాబట్టి దానిని ఖర్చుపెట్టే విషయంలో ఆంక్షలు ఉండవు. అదే విధంగా సీనరేజ్ సెస్, సీనరేజ్ ఫీ గ్రామ పంచాయతీల పరిధిలో గతంలో ఉన్నప్పుడు గ్రామ పంచాయతీలకు ఇచ్చేవారు కాబట్టి మైన్స్ డిపార్ట్‌మెంట్ నేరుగా ఇచ్చారు. దానిని మూడు భాగాలుగా విభజించే అవసరం ఉంది కాబట్టి దానితో బాటు ఆడిటర్ జనరల్ వారు...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– జిల్లాలో అధికారులు లేరా? వారికి సాధ్యం కాదా మూడు భాగాలుగా చేయడం. రాష్ట్రానికి వస్తేనే చేయగలుగుతారా?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– దానితోబాటు ఆడిట్ జనరల్ వారు సూచించిన మేరకు దీనిని కన్సాలిడేట్ ఫండ్‌లోకి తీసుకు రావడం జరిగింది. అదే విధంగా స్పష్టమైన లెక్కలు సీనరేజ్‌కి ఎంత వస్తుందనేది ఉన్నాయి. ఆ లెక్కల ప్రకారం వారికి పంచి పెట్టడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– మంత్రిగారి జవాబులో 1991 నుంచి అసలు వసూలు కాలేదన్నారు. 1994 లో కన్సాలిడేట్ ఫండ్‌లో జమ చేయడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. మరలా 1996లో మండలాలకు, గ్రామ పంచాయతీలకు, జడ్.పిలకు

వితరణ చేయడానికి జీ.ఓ. తేశామన్నారు. హైకోర్టు సుప్రీంకోర్టు కేసుల వల్ల సరిగా వితరణ చేయలేకపోయాము గతంలో అన్నారు. యాజ్ ఆన్ టుడే ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఈ సెస్ కానీ, సీనరేజ్ ఫీ కానీ రెండు పద్దుల మీద ఎన్ని కోట్ల రూపాయలు మంత్రిగారి వద్ద ఉన్నాయి? వాటిని వెంటనే గ్రామ పంచాయతీల వారిగా ఎప్పుడు డిస్బర్స్ చేస్తారు? అలాంటి చర్యలు తీసుకుంటారా? ఆ డబ్బు మొత్తం ఎంత?

డాక్టర్ కోడెల శివప్రసాద రావు:- ఈ యొక్క సీనరేజ్ ఫీ రూపంలో 1994-95లో రు. 25 03 కోట్లు, 1995-96లో రు. 87.68 కోట్లు, 1996-97లో రు.43.30 కోట్లు రావడం జరిగింది. 1997-98 అక్టోబరు నాటికి సుమారు రు. 35 కోట్లు సీనరేజ్ రుసుము పేరుతో ఆదాయం రావడం జరిగింది. 1994-95లో వారికి పూర్తిగా ఇవ్వడం జరిగింది. 1995-96లో పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మంచినీటి సరఫరా పథకాలు కాని హ్యాండ్ పంప్స్ కాని వాటి నిర్వహణ కోసం ఖర్చు చేయడం జరిగింది. 1996-97 లో రు. 36.8 కోట్లు ఈ మొత్తానికి ఈరోజున బడ్జెటులో రు. 20 కోట్లు రిలీజ్ చేస్తున్నామని కూడా స్పష్టం చేయడం జరిగింది అంతే కాకుండా మిగతా ఎమౌంట్ కూడా రీ అప్రోప్రియేషన్ పూర్తి చేసి ఆ అమౌంట్ వారికి ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

10.10 ఉ. శ్రీ జి. వెంకటరెడ్డి (దుగ్గిరాల):- అధ్యక్షా, కొల్లిపర మండలం, బొమ్మవారిపాలెం గ్రామంలో జరిపిన మైనింగ్ సందర్భంగా మైనింగ్ వారు రు 26 లక్షలు జిల్లా పరిషత్తులో డిపాజిట్ చేశారు వారు 1994కు ముందే ఈ విధంగా డిపాజిట్ చేయడం జరిగింది జిల్లా పరిషత్తు వద్ద వున్న ఆయొక్క డబ్బును పంచాయతీ వారికి యిప్పించవలసిందిగా కోరుతున్నాను. వారు రేపల్లె కాల్వ మీద బ్రిడ్జి కట్టడం కోసం ప్రపోజ్ చేస్తున్నారు గతంలో కూడా ఈ యిస్యూను మంత్రిగారి దృష్టికి తేసుకురావడం జరిగింది. జిల్లాపరిషత్తు వారి దగ్గర డిపాజిట్ అయి వున్న ఈ డబ్బును పంచాయతీకి యిప్పించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఆయొక్క గ్రామానికి రావలసిన బకాయి విషయంలో తప్పకుండా విచారణ చేసి వచ్చేటట్లు చేస్తాము.

## హైదరాబాద్ నగరంలో ప్రసూతి కేంద్రాల అభివృద్ధి

52-

*6827-సర్వశ్రీ ఎస్.వి. చిన అప్పలనాయుడు (బొబ్బిలి), టి. భద్రయ్య (పాలకొండ), కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం), టి. జయప్రకాష్ (తెర్లాం):- వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్ నగరంలో, 34 పట్టణ వైద్య కేంద్రాలతోసహా 5 ప్రసూతి కేంద్రాల అభివృద్ధికుద్దేశించిన 'ఇండియన్ పాపులేషన్ ప్రాజెక్టు–8' పని జరుగవలసిన దానికన్నా బాగా వెనుకబడి ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) 30 కోట్ల గ్రాంటు ఉన్నప్పటికిని ఆ శాఖ 5·5 కోట్ల విలువైన పనులను మాత్రమే చేయగల్గిందనే విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ పనిని శీఘ్రతరం చేయుటకు ప్రభుత్వం తీసుకొన్న చర్యఏమి?

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డా· యస్· జనార్ధనరెడ్డి:– (అ) హైదరాబాదు నగరంలో అయిదు ప్రసూతి కేంద్రాలను 26 పట్టణ ఆరోగ్య కేంద్రాలను (పోస్టులు) మాత్రమే అభివృద్ధి పరచాలని భారత జనాభా నియంత్రణ ప్రాజెక్టు–8 లక్ష్యంగా నిర్ణయించింది·

(1) అయిదు ప్రసూతి కేంద్రాలను నెలకొల్పవలసి వుండగా మూడు ప్రసూతి కేంద్రాలు పూర్తి అయి పనిచేయడం ప్రారంభించాయి·

(2) 26 కేంద్రాలకుగాను ఆరు పట్టణ ఆరోగ్య కేంద్రాలు పూర్తయ్యాయి మిగిలిన 20 కేంద్రాల పురోగతి వివిధ దశలలో వున్నాయి·

(ఆ) ప్రాజెక్టు వ్యయం రూ· 35·15 కోట్లు ప్రాజెక్టు కాలవ్యవధి 30–6–2001 వరకు వుంది· 31–10–97 తేదీనాటికి ప్రభుత్వం రూ· 10 కోట్ల మొత్తం గ్రాంటుగ విడుదలచేసింది· 31–10–1997 తేదీనాటికి రూ· 7·89 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది·

(ఇ) 1998 మార్చి చివరినాటికి రూ· 14·66 కోట్ల రూపాయలను 1998 మార్చి చివరి నాటికి రూ· 24·06 కోట్ల రూపాయలను సంచితంగా ఖర్చు చేయాలని ప్రతిపాదించడం జరిగింది· ప్రాజెక్టుకాలం చివరి నాటికి అంటే 2001, జూన్ 30 నాటికి మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ· 35·15 కోట్ల రూపాయలను ఖర్చుచేయడమవుతుంది·

శ్రీ యస్·వి· చిన అప్పలనాయుడు:– అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో మూడు ప్రసూతి కేంద్రాలు పూర్తి అయినట్లుగా తెలిపారు· మిగతా రెండు ప్రసూతి కేంద్రాలను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? అదే విధంగా ఆరు పట్టణప్రాంత ఆరోగ్య కేంద్రాలు పూర్తి అయినట్లుగా తెలిపార్చు· మిగతా 20 కేంద్రాల విషయం తెలియజేయలేదు· ఏయే ప్రాంతాలలో నెలకొల్పుతారనేది వివరించవలసిందిగా కోరుతున్నాను· పనులలో జాప్యం జరుగుతోంది· దానికిగల కారణాలు ఏమిటి? జాప్యం జరుగకుండా ఏమి చర్యలు చేపట్టబోతున్నారు?

శ్రీ టి· భద్రయ్య:– అధ్యక్షా, పట్టణ ఆరోగ్య కేంద్రాలను గురించి ప్రశ్న వేయడం జరిగింది· మంత్రిగారు 26 కేంద్రాలను గురించి మాత్రమే చెప్పారు· మిగతా 8 కేంద్రాలను గురించి చెప్పలేదు· ఇది రు· 30 కోట్ల ప్రాజెక్టు· డబ్బు మొత్తం ఎప్పుడు రిలీజ్ అయింది? సిటీలో గుడిమల్కాపూర్ లాలాపేట్ తిలక్‌నగర్ చందూలాల్‌బరదారి బొలక్‌పపూర్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్ట్ చేయడం కోసం డబ్బు రిలీజ్ అయిన విషయం వాస్తవమా? ఐతే బిల్డింగ్స్ కన్‌స్ట్రక్ట్ చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి? అదే విధంగా ప్రసూతి కేంద్రాలు విశాఖపట్నం, విజయవాడ, వరంగల్, కర్నూల్ మొదలగు పట్టణాల్లో పెట్టడం కోసం ప్రతిపాదన పంపించే యోచన ప్రభుత్వానికి వుందా?

డాక్టర్ యన్· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇండియన్ పాపులేషన్ ప్రోగ్రామ్ అనేది వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్‌తో ఈ దేశంలో హైదరాబాదు, ఢిల్లీ, కలకత్తా, బెంగుళూరు నగరాల్లో చేపట్టడం జరిగింది· అర్బన్ స్లమ్స్‌లో వుండే వారి ఆరోగ్యం కోసం, ముఖ్యంగా, మహిళల డెలివరీస్ కోసం ఏర్పాట్లు చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్యోద్దేశం· 1994లో ఐపిపి శాంక్షన్ అయింది ఒక సంవత్సరం క్రిందటి నుండే అన్ని హాస్పిటల్స్ పనిచేయడం ప్రారంభించడం జరిగింది· అవి కమ్యూనిటీ హాల్స్ కావచ్చు· స్వంత భవనాలు కావచ్చు లేదా అద్దె భవనాలు కావచ్చు· వాటిలో కార్యక్రమాలను చేయడం జరుగుతుంది· 26 కేంద్రాలు, 5 మెటర్నిటీ సెంటర్స్ పని చేస్తున్నాయి· బిల్డింగ్స్ విషయంలో జాప్యం జరుగుతోంది· నగర ఎంఎల్ఏలను రిక్వెస్ట్ చేస్తున్నాను· టెండర్స్ పిలిచి బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ కొరకు పోతూ వుంటే కొంతమంది అబ్జెక్ట్ చేస్తూ వున్నారు· ఎంఎల్ఏలు సహకరిస్తే పూర్తి స్థాయిలో అన్ని కార్యక్రమాలు చేపట్టడానికి బిల్డింగ్స్ యిన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడానికి, మెరుగయిన సదుపాయాలను అందించడానికి సిద్ధంగా వున్నాము·

శ్రీ యన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు ప్రపంచబ్యాంకు యొక్క సహాయం అని అంటూ వున్నారు· అది ఎయిడా లేక అప్పా అనేది చెప్పమనండి· అప్పు అయితే మనం సకాలంలో ఖర్చు చేయలేని పరిస్థితి ఎందుకు ఏర్పడింది? భవనాలను నిర్మించడానికి స్థలం లేదనే కారణంతో ఎందుకు ఆపుతున్నారు· ఉన్న ఆసుపత్రులు జనానికి సరిపోవడంలేదు· ఉన్నవాటిని ప్రైవేట్‌పరం చేస్తున్నారు· క్యాన్సర్ హాస్పిటల్‌ను అటానమస్ చేస్తూ నిన్నగాక మొన్న ఆదేశాలు యిచ్చారు· క్యాన్సర్ హాస్పిటల్‌లో డబ్బు యిచ్చి వైద్యం చేయించుకునే పరిస్థితిని ఎందుకు కల్పించారు? శాసనసభ జరుగుతూ వుండగా, శాసనసభకు తెలియకుండా అటానమస్ బాడీగా చేస్తూ ఆదేశాలు యిచ్చే అధికారం ప్రభుత్వానికి వుందా? ఎందుకు ఈ విధంగా చేస్తున్నారో దయచేసి చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను· శాసనసభ జరుగుతూ వుండగా మాకు తెలియకుండా ఉత్తర్వులు యివ్వడం ఏమిటి?

شری محمد امان اللہ خان :— میرے حلقہ چندرائن گٹہ کے اندر بارکس کے مقام پر قلی قطب شاہ والے ایک ۳۷ بڈس کا دواخانہ تعمیر کئے ہیں۔ اس دواخانہ کو ۱۰۰ بڈس بنانے کیلئے ورلڈ بینک سے ۳ تا ۴ مہینہ سے نمائندگی کر رہے ہیں۔ جبکہ ورلڈ بینک والے آپ کو ۳۰۰ کروڑ روپئے دئیے ہیں۔ بارکس کا جو دواخانہ ہے وہاں پر بہت ساری زمین خالی پڑی ہوئی ہے۔ ۱۰۰ بڈس کا دواخانہ بنا سکتے ہیں۔ وہاں کے دیہاتیوں کو عثمانیہ ہاسپٹل بہت دور ہوتا ہے۔ اس لئے اس دواخانہ کو ۱۰۰ بڈس کا بنانا چاہئیے۔ ہمیں معلوم ہوا کہ گولکنڈہ ہاسپٹل کو ۱۰۰ بڈس ہاسپٹل بنانے کیلئے ورلڈ بینک والے پیسے دئیے ہیں لیکن آپ اس ہاسپٹل کو ۱۰۰ بڈس ہاسپٹل بنانا نہیں چاہ رہے ہیں اسلئے اپنا فنڈس جاری نہیں کر رہے ہیں۔ فنڈس جاری نہیں کرنے کی کیا وجہ ہے۔

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇండియన్ పాపులేషన్ ప్రాజెక్టు క్రింద మంత్రి వర్యులు కట్ట తలపెట్టిన బిల్డింగ్స్ విషయంలో, స్థల సేకరణకు సంబంధించి మేము జాప్యం చేస్తున్నామని వారు అంటున్నారు. ఈ ప్రాజెక్టు క్రింద ఎంసిహెచ్ వారు పని ప్రారంభించారు. మేము మూడు, నాలుగు సంవత్సరాల క్రితమే స్థలాలను చూపించాము. అందులో రెండు మాత్రమే నా నియోజకవర్గంలో కట్టారు. 1. షర్ఫుచమన్ కుల్సుంపురా, 2. గోల్కొండ, 3. గుడిమల్కాపూర్ లోని శారదానగర్‌తో టేకప్ చేయలేదు, 4. ధూల్‌పేటలో వున్న లిబరసీ ల్యాబ్‌ను తీసివేసి అక్కడ మెటర్నిటీ హాస్పిటల్ కట్టవలసిందిగా చెప్పాను. గోల్కొండలో వున్న వంద పడకల ఆసుపత్రిలోని పడకల సంఖ్యను రెండువందలకు పెంచి, అదనంగా నిర్మాణం చేయవలసిందిగా నేను చెప్పాను. కార్పొరేషన్ వారు పని చేయడంలో జాప్యంవహిస్తున్నారు. ఇంజనీర్స్ సక్రమంగా పని చేయలేకపోతున్నారు. మనకు వచ్చిన డబ్బును నిర్దేశిత సమయంలో ఖర్చు చేయలేకపోతున్నాము. ఆ డిపార్ట్‌మెంట్ బాధ్యత వహించవలసి వుంటుంది. త్వరగా పనులు చేయించడం కోసం ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

10.20 ఉ. | శ్రీ సి. కృష్ణయాదవ్:- అధ్యక్షా, హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో ఐ.పి.పి.-8 ప్రాజెక్టు క్రింద హాస్పిటల్స్‌ను ఎప్పుడు ప్రారంభించారు? వరల్డ్ బ్యాంక్ నిధులతో జంటనగరాల్లో ఎక్కడెక్కడ వీటిని ప్రారంభించారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఇంకా ప్రారంభించవలసిన హాస్పిటల్స్ ఉంటే, వాటిని ఎన్ని రోజుల్లో ప్రారంభిస్తారు? నా నియోజకవర్గంలోని అంబర్‌పేటలో హాస్పిటల్ కొరకు బిల్డింగ్ నిర్మాణం జరుగుతున్నది. అయితే అక్కడ పనులు వేగంగా జరగడం లేదు. బేస్‌మెంట్ లెవల్ వరకు మాత్రమే వచ్చింది. అట్లాగే తిలక్‌నగర్‌లో కూడ ఐ.పి.పి. ప్రాజెక్టు ఉంది. అక్కడకు వెళ్ళి చూస్తే అక్కడ సరైనటువంటి సిబ్బంది లేరు. అంబర్‌పేట్‌లోని బిల్డింగ్ పనిని మీరు ఎంత సమయం లోపల పూర్తి చేస్తారు అన్నది నా ప్రశ్న. మంత్రిగారు దీనికి క్లియర్‌గా సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– స్పీకర్ సార్, హైదరాబాద్ పట్నంలో భారత జనాభా నియంత్రణ ప్రాజెక్టు క్రింద నా నియోజకవర్గంలోని దోమల్‌గూడలో ఒక హాస్పిటల్ కట్టడం జరిగిందాఇ. అక్కడ ఇంకా పని జరుగుతున్నది. నేను ఈ మధ్య ఆ హాస్పిటల్‌ను కూడ విజిట్ చేశాను. ఆ తరువాత కమీషనర్‌తో అక్కడ ఉన్న లోటుపాట్లు గురించి చెప్పడం జరిగింది. నేను మీ ద్వారా మనవి చేసేది ఏమిటంటే, ఈ కార్యక్రమం మంచిదే కాని, మీరు బిల్డింగ్స్ కడుతున్నారు కాని, అక్కడ అవసరాలు ఏమిటో, రోగుల అవసరాలు ఏమిటో, డాక్టర్లు ఎంత మంది ఉన్నారు, అక్కడ కనీస వసతులున్నాయా, లేవా పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. దోమల్‌గూడలోని హాస్పిటల్ ఇప్పటివరకు కనీసం ప్రారంభోత్సవానికి కూడ నోచుకోలేదు. అందువల్ల నేను మనవి చేస్తున్నాను – వరల్డ్ బ్యాంక్ ఇచ్చే నిధుల్ని సక్రమంగా వినియోగించండి. ఆ హాస్పిటల్‌ను త్వరగా కంప్లీట్ చేయండి. అక్కడ ఒక లేడి డాక్టర్ పనిచేస్తున్నది. ఆమే స్వయంగా అన్నది "నాకు రక్షణ లేదు ఇక్కడ, వాచ్‌మాన్ కూడ లేడు, నాకు నీళ్ళు లేవు, వసతి లేదు" అని. నేను మీ ద్వారా మనవి చేసేది ఏమిటంటే, ఇంత కాలం అయినా ఆ ఆసుపత్రి పనిచేస్తున్నా, కనీసం ప్రారంభోత్సవం చేసుకోవడానికి కూడ మీకు సమయం దొరకడం లేదు. దీని విషయంలో శ్రద్ధ చూపించాలి. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రత్యేక శ్రద్ధ చూపించకపోతే రోగులకు చాల అన్యాయం అవుతుందని మనవి చేస్తూ, ఆ హాస్పిటల్‌ను ఎప్పుడు ఇనాగరేట్ చేస్తారు? మిగిలిన హాస్పిటల్స్‌ను ఎప్పుడు కట్టిస్తారు? వీటికి కావలసిన కనీస అవసరాలను తీర్చడం గురించి మీరు ఏమి చర్య తీసుకొంటారు?

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూల్):– అధ్యక్షా, ఐ.పి.పి.–8 క్రింద 1998 మార్చి వరకు 14 కోట్ల 66 లక్షల రూ.లు ఖర్చు పెడతాం, అది మా ప్రణాళిక అంటున్నారు. ఇప్పటికి రిలీజ్ చేసింది 10 కోట్ల రూ.లు, ఖర్చు పెట్టింది 7 కోట్ల రూ.లు మిగిలిన 7 కోట్ల రూ.లను రేపు మార్చి లోపల ఖర్చు చేయడం ఆచరణసాధ్యమేనా? 1994 నుండి ఇప్పుడు 1997 చివరలో ఉన్నాం. ఈ మధ్య కాలంలో ఇప్పటి వరకు ఖర్చు పెట్టింది 7 కోట్ల రూపాయలే. మార్చి లోపల 14 కోట్లు రూ.లు ఖర్చు పెడతామంటున్నారు. వచ్చే సంవత్సరం మరో 12 కోట్ల రూ.లు ఖర్చు పెడతామంటున్నారు. ఈ డబ్బు ఎక్కడ ఖర్చు పెట్టారు? వరల్డ్ బ్యాంక్ ఏయిడ్ తీసుకొని, ఆ డబ్బుల్ని ఖర్చు పెట్టకుండా నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారు? అర్బన్ స్లమ్ యారియాల్లో మెడికల్ ఫెసిలిటీస్ లేక చాల మంది ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి యుద్ధప్రాతిపదికన దీని గురించి చర్యలు తీసుకొంటారా? రెండవది, ఐ.పి.పి.–8 ప్రాజెక్టును కేవలం హైదరాబాద్‌కు మాత్రమే వర్తింపచేస్తున్నారు. మిగతా కార్పొరేషన్‌లలో ఉండే అర్బన్ నోటిఫైడ్ స్లమ్స్ ఉన్నాయి. అందులో మైనార్టీలు, ఎస్.సి.లు, దళితులు, డౌన్ ట్రాడన్ పీపుల్ చాల మంది సఫర్ అవుతున్నారు. కాబట్టి ఇతర పట్టణాలలో కూడ ఈ పాపులేషన్ ప్రాజెక్టును ఎక్స్‌టెండ్ చేస్తారా?

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ – పడమర):– అధ్యక్షా, భారత జనాభ నియంత్రణ ప్రాజెక్టు అనేటువంటిది చాల ప్రధానమైన ప్రాజెక్టు. విజయవాడ నగరానికి

సంబంధించి ఈ ప్రాజెక్టు క్రింద ఏయిడ్ కోసం రిపోర్టు పంపించామంటున్నారు. అయితే అది ఇప్పుడు ఏ దశలో ఉంది? అలాగే జనాభా నియంత్రణ అనేది నేడు ప్రధానమైనటు వంటి సమస్యగా ఉంది. జనాభా నియంత్రణ కోసం గతంలో 10 సంవత్సరాల క్రిందట నిర్ణయించిన 125, 140 రూ.ల పారితోషకమే ఇస్తున్నారు. నిజమైన చిత్తశుద్ధితో ఈ జనాభా నియంత్రణను అమలుపరచడం కోసం ఈ పారితోషకాన్ని ప్రస్తుతం పెరిగినటువంటి రేట్లకు అనుగుణంగా పెంచే అవకాశం ఉన్నదా, లేదా? తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్:- నేను మీ ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఈ ప్రభుత్వ పనితీరు ఏ విధంగా ఉందంటే, వరల్డ్ బ్యాంక్ నిధుల్ని ఏ రకంగా మిస్‌యూజ్ చేయాలి, ఏ రకంగా ఈ డబ్బుని తప్పుదోవ పట్టించాలనే చూస్తున్నది. ఏ మంత్రి మాట్లాడినా ఎప్పుడూ కోట్ల రూపాయల మీదనే మాట్లాడుతారు కాని అంతకు తక్కువ గురించి మాట్లాడారు. తమరి ద్వారా కోరేది ఏమిటంటే, వరల్డ్ బ్యాంక్ ఇచ్చే ఫండ్స్‌లో రాష్ట్ర వాట ఎంత? రెండవది, హైదరాబాద్ సిటీలో మెటర్నిటీ హాస్పిటల్స్ ఉన్నాయి. ప్రత్యేకంగా నా నియోజకవర్గంలో రెండు ఉన్నాయి. అందులో నీలోఫర్ హాస్పిటల్ హైదరాబాద్ సిటీలోనే చాల పెద్దది. దాని గురించి పట్టించుకోవడం లేదు, అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా వరల్డ్ బ్యాంక్ నుండి నిధులు తెచ్చి, చిన్న, చిన్న హాస్పిటల్స్ కడుతున్నారు. నీలోఫర్ హాస్పిటల్‌లో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. దీనిని మంచిగా చేస్తే బాగుంటుంది....

డాక్టర్ ఎస్. జనార్ధన్‌రెడ్డి:- వరల్డ్ బ్యాంక్ ఫండ్స్‌లో మా వాట ఎంత అని అడుగుతారేమిటి అధ్యక్షా, ఆయన మాట్లాడుతున్న తీరు చూస్తూ ఉంటే.I doubt whether he is speaking in consciousness. What is this?

శ్రీ డి. నాగేందర్:- స్పీకర్ సార్, ఆయనకు అర్థం అయ్యేటట్లు చెపుతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవసరం లేదు, మినిస్టర్‌గారిని రిప్లయ్ చెప్పనీయండి.

శ్రీ డి. నాగేందర్:- వాస్తవాలు ఆ ప్రభుత్వానికి అర్థం కావు సార్. నేను స్పష్టంగా అడిగాను మీ మ్యాచింగ్ గ్రాంట్ ఎంత అని. దీంట్లో అర్థం కాకపోతే ఎట్లా సార్? మంత్రి నిద్రపోతున్నారా?

డాక్టర్ ఎస్. జనార్ధన్‌రెడ్డి:- నేను నిద్రపోవడం లేదు. మీరు స్పృహలో ఉండే అడుగుతున్నారా అన్నారు. హెల్త్ మినిస్టర్‌గా కాకపోయినా, ఒక డాక్టర్‌గా మీరు స్పృహలో ఉన్నది, లేనిది చెప్పగలను. కావాలంటే తరువాత మిమ్మల్ని హాస్పిటల్‌కు పింపించి, చెకప్ చేయిస్తాను.

శ్రీ డి. నాగేందర్:– మీరు ప్రజల మీద పన్నులు భారం వేస్తున్నారు కాబట్టి చెపుతున్నాను.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– ఐ.పి.పి.–8 ప్రాజెక్టును అర్బన్ స్లమ్స్‌లో ఉండే పేద ప్రజల కోసం ఈ ప్రాజెక్టును 1994, మే నెలలో స్టార్ట్‌చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత అక్కడకు డాక్టర్స్‌ను డెప్యూట్ చేసి, కార్పొరేషన్ ద్వారా ఎక్కడెక్కడ స్టార్ట్ చేయాలని చెప్పి ఏరియాలను ఐడెంటిఫై చేయడం జరిగింది. ఈ హాస్పిటల్స్ వసతి కొరకు కొన్ని కమ్యూనిటీ హాల్స్‌ను కూడ తీసుకొన్నాం. కొన్ని చోట్ల అద్దెకు భవనాల్ని తీసుకొన్నాం. ఈ ప్రాజెక్టు క్రింద ఏర్పాటు చేసినహాస్పిటల్స్‌లో డాక్టర్స్, సిబ్బంది అంతా పనిచేస్తున్నారు. రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ, క్యాన్సర్ హాస్పిటల్‌ను రీజనల్ క్యాన్సర్ సెంటర్‌గా, శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు, మార్చడం జరిగిందని చెప్పారు. అది వాస్తవం కాదు. దాదాపు 5,6 నెలలు అయిపోయింది దానిని ఆ విధంగా మార్చి. వైట్ కార్డ్ హోల్డర్స్ నుండి ఒక్క పైసా వసూలు చేయడం లేదు. మిగతా వారికి మాత్రం ఛార్జ్ చేస్తున్నారు. దాని గురించి పూర్తి అవగాహనలో ఉన్నాం. నేను రీసెంట్‌గా విజిట్ కూడ చేయడం జరిగింది...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– సి.టి. స్కాన్‌కు 600 రూ.లు వసూలు చేస్తున్నారు క్యాన్సర్ హాస్పిటల్‌లో.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:– తరువాత అమానుల్లాఖాన్‌గారు మాట్లాడుతూ, మెటర్నిటీ హాస్పిటల్‌ను 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని చెప్పారు. అయితే ఈ హాస్పిటల్ కేవలం డెలివరిల కోసమే. ఇన్‌ఫాంట్ మోర్టాలిటీని తగ్గించేందుకు ఈ సెంటర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇతరత్రా వైద్యం కొరకు వేరే హాస్పిటల్స్ ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాజెక్టు క్రింద ప్రసూతికే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నది.
10.30 ఉ. కోదండ రెడ్డిగారు దోమలగూడా హాస్పిటల్‌కు ఇనాగ్యురేషన్ చేయలేదని అన్నారు. అక్కడ డాక్టర్లను వేయడం జరిగింది. వాళ్లకు ఇబ్బంది కలుగకుండా లోకల్ ఏరియా వాళ్లతో మాట్లాడి వెంటనే తగుచర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని మనవిచేసుకొంటూ, మీకు వీలున్నరోజును నిర్ధారణ చేసుకొని దానికి ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. సుబ్బరాజుగారు విజయవాడ గురించి మాట్లాడారు. అది దేశంలోనే హైదరాబాదు, ఢిల్లీ, కలకత్తా, బెంగుళూరు వంటి నగరాలకు పరిమితం అయింది. ఐ.పి.పి.–6 క్రింద ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ డబ్బు ఖర్చుపెట్టలేదని అన్నారు. గుడిమల్కాపూర్‌లో నిర్మించడానికి ప్రయత్నం చేస్తే బాల్‌రెడ్డిగారు వచ్చి ఆపారు. ఈ విధంగా అడ్డుపడుతుంటే ఏవిధంగా చేయాలి. వారు ఆ సమస్య పరిష్కారానికి పూనుకొంటే అక్కడ బిల్డింగ్ కట్టి ఆసెంటర్‌లో పనిచేయించడానికి చర్యలు తీసుకొంమని మనవిచేస్తున్నాను. భోలక్‌పూర్, లాలాపేట్, తిలక్‌నగర్, చందూలాల్‌బారాదరిలలో మెటర్నిటీ సెంటర్స్ నిర్మించవలసిన అవశ్యకత ఎంతయినా ఉంది. సంబంధిత గౌరవ శాసనసభ్యులతో మాట్లాడి అక్కడ స్టేట్ సెంటర్స్, మెటర్నిటీ సెంటర్లు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, *** మ్యాచింగ్ గ్రాంటు ఎంత ఇచ్చారో చెప్పమనండి.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- నాగేందర్‌గారు *** దగ్గు అంటున్నారు. నేను పూర్తి ఆరోగ్యంతో వున్నాను. ఆయనకు ఏమన్నా ఉంటే డాక్టరుగా సహాయం చేయడానికి సిద్ధంగా వున్నాను

శ్రీ డి. నాగేందర్:- వరల్డ్ బ్యాంకు ఎయిడ్-కు మీ మ్యాచింగ్ గ్రాంటు చెప్పండి.

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:- రాష్ట్రంలో వరల్డ్‌బ్యాంకు ఎయిడ్‌తో 680 కోట్లు ఖర్చుపెడుతున్నాము. గతంలో నిర్దిష్టమయిన ప్రణాళికతో ఈ పని ప్రారంభించలేదు. మేము ఇప్పుడు ఆ కార్యక్రమాన్ని తీసుకోవాలని అనుకొంటున్నాము. ఆంధ్ర రాష్ట్రంలో మంచి వైద్య సహాయం అందించడానికి, సరైన హాస్పిటల్స్ నిర్మించి పేదప్రజలకు సహాయం చేయడానికి అన్నిచర్యలు తీసుకొంటామని మనవిచేస్తున్నాను.

## హైదరాబాద్‌నగరంలో 'మెట్రోలైనర్' బస్సులు

53-

*4195- సర్వశ్రీ పి జనార్ధన్‌రెడ్డి, ఎం. కోదండరెడ్డి, గాదె వెంకటరెడ్డి (పర్చూరు), జె.సి. దివాకర్ రెడ్డి (తాడిపత్రి), కన్నా లక్ష్మీనారాయణ, డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు), డి. నాగేందర్, ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు), కె.ఆర్. సురేష్ రెడ్డి:- రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రయాణీకుల సుఖమయప్రయాణానికై ఉద్దేశించిన హైదరాబాద్ నగర 'మెట్రోలైనర్' సాధారణ బస్సులలో వసూలు చేసే చార్జీకన్నా రెండింతలకుపైగా చార్జీని వసూలు చేస్తుండడంతోపాటుగా కూర్చుని ప్రయాణించేవారికంటె ఎక్కువగా నిలుచుని ప్రయాణించే వారిని తీసుకొనిపోతూ ప్రయాణీకులకు అసౌకర్యాన్ని కల్గిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) 'మెట్రోలైనర్లు'లో నిలుచుని ప్రయాణం చేయడానికి, సాధారణ బస్సులలో నిలుచుని ప్రయాణం చేయడానికి ఏమైన తేడా ఉన్నదా; లేనిచో రెట్టింపు చార్జీలను వసూలు చేయుటకుగల కారణములేవి;

(ఇ) మహిళ కండక్టర్లుండే 'మెట్రోలైనర్లు'లో నిలుచుని ప్రయాణించుటకు ప్రయాణికులను అనుమతించని విషయం కూడా వాస్తవమేనా;

---

*** Expunged by the Chair.

(ఈ) 'మెట్రోలైనర్లు' మహిళా కండక్టర్ల సౌకర్యానికి ఉద్దేశించినవా లేక జార్జిచెల్లిస్తున్న ప్రయాణీకుల సౌకర్యానికి ఉద్దేశించినవా?

రవాణాశాఖమంత్రి శ్రీ కె. చంద్రశేఖరరావు:– (అ) అవునండి. ఆర్డినరీ సర్వీసుకు మొదటి 2 కి.మీ. స్టేజీకి కనీస ఛార్జీ రూ. 2.00, అటుతరువాత ప్రతీ 2 కిలోమీటర్లకు తదుపరి స్టేజీకి 0.25 పైసలువంతున ఛార్జీ వసూలు చేయడమవుతున్నది. అయితే, మెట్రోలైనర్‌కు మొదటి 2 కిలోమీటర్ల స్టేజీకి కనీస చార్జీ రూ. 4.50, అటుతరువాత ప్రతి 2 కి.మీ. తదుపరి స్టేజీకి 0.50 పైసలు వంతున ఛార్జీవసూలు చేయడమవుతున్నది.

(ఆ) మెట్రోలైనర్ బస్సులో స్టాండింగు పాసింజర్లైవారినీ అనుమతించడంలేదు. కాగా ఆర్డినరీ బస్సులలో స్టాండింగు పాసింజర్లను అనుమతించడం జరుగుతున్నది. పాసింజర్లను ప్రోత్సహించేందుకు, వారు అతిత్వరగా వెళ్ళేందుకు, సుఖంగా ప్రయాణించేందుకుకోసం మెట్రోలైనర్ బస్సులను ప్రవేశపెట్టడం జరిగింది. మెట్రోలైనర్లలో మొత్తం సీట్లసామర్థ్యం 39 వుండగా ఇతరవాహనాలలో సీట్లసామర్థ్యం 63 ఉన్నాయి.

(ఇ) మెట్రోలైనర్లలో కండక్టరు ఆడ, మగ అనే తేడాతో సంబంధంలేకుండా, స్టాండింగు పాసింజర్లనెవరినీ అనుమతించడంలేదు.

(ఈ) ప్రయాణీకుల సౌకర్యార్థం 1994 ఆగస్టులో మెట్రోలైనర్లను ప్రవేశపెట్టడం జరిగింది.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:– అధ్యక్షా, మనకు మెట్రోలైనర్లు, ఆర్డినరీ బస్సులు రెండు రకాలుగా వున్నాయి. ఈ రెండురకాల బస్సులు నడుస్తున్న రూట్ల రేషియోను ఏవిధంగా మెయిన్‌టెయిన్ చేస్తున్నారు? గత 6 మాసాలుగా మెట్రోలైనర్లలోనూ, ఆర్డినరీ బస్సులలోనూ ప్యాసింజర్స్ సంఖ్య, డిమాండు ఏరకంగా ఉంది? ఈ మెట్రోలైనర్లను ప్రారంభించిన తరువాత ఆర్.టి.సి.కి ఆదాయం పెరిగిందా? పెరిగితే ఇంకా మెట్రోలైన్లను పెంచే ఆలోచన ఉందా? మెట్రోలైనర్లు, కంఫర్టబుల్ ట్రావెలెంగ్ పేరుతో ఆర్‌టిసిని ప్రైవేటైజేషన్ చేసే ఆలోచన కొనసాగుతోందా? ఆ ఉద్దేశ్యంతోనే ప్రైవేటురంగం నుండి రెండు వేల బస్సులను తీసుకొన్న మాట వాస్తవమేనా? గ్రామీణ ప్రాంతాలలో బస్సులకు రక్షణ లేదు. హైదరాబాద్‌లో వున్న బస్సులు కూడా ఇక్కడ ఉన్న నదిలో పడకుండా రక్షణ కల్పిస్తున్నారా?

శ్రీ కె. చంద్రశేఖర రావు:– అధ్యక్షా, సురేష్ రెడ్డిగారు చాలా సందేహాలు వెలిబుచ్చారు. మెట్రోలైనర్లుగానీ, ఆర్డినరీ బస్సులు గానీ సిటీలో 2236 లను ఆర్‌టిసి నడుపుతోంది. 1994 సంవత్సరం నుండి మెట్రోలైనర్లు, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు ప్రవేశపెట్టడం జరిగింది. ఇందులో మెట్రోలైనర్లు 133, ఎక్స్‌ప్రెస్‌లు 214. ముఖ్యమయిన ట్రాఫిక్ క్యారిడార్స్‌లో ఈ బస్సులన్నీ నడుస్తున్నాయి. ప్రత్యేకించి సెపరేట్ బస్సురూట్లు లేవు. ఆర్‌టిసి 30 లక్షల మంది ప్యాసింజర్లను ఒకచోటి నుండి

ఇంకొకచోటకు చేరవేస్తున్నది. ప్రతిరోజు 5 లక్షల 68 వేల కిలోమీటర్ల కవరేజ్ జరుగుతోంది. మెట్రోలైనర్లు పెట్టిన తరువాత ఆదాయం మెరుగయినా మాట వాస్తవమే. మెట్రోలైనర్లు కావాలనే డిమాండ్ ఉంది. వాటిని పరిశీలిస్తున్నాము. ఇంకొకటి ఆర్టీసిని ప్రైవేటు పరం చేస్తున్నారా అని అడిగారు. దీనికి ఇంతక్రితం కూడా అనేక పర్యాయాలు సమాధానం చెప్పాను. ఆర్టీసిని ప్రైవేటీకరించే ప్రశ్న ఉత్పన్నం కాదు. అటువంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు. రెండు వేల బస్సులు అద్దెకు తీసుకొన్నామని చెప్పారు. గదా? ఈ పద్ధతి 1986 నుండి నడుస్తోంది. ఇప్పుడు ఇంకా ఎక్కువ ఉన్నాయి. బస్సుల సంఖ్య విస్తృతం చేయాలనే ఉద్దేశ్యంతో 2500 బస్సులను కొనుగోలు చేసి అద్దె వాటి సంఖ్య తగ్గిస్తున్నాము. ఇది కాక ప్రతి సంవత్సరం మామూలుగా జరిగే కొనుగోలు జరుగుతుంది. ఆర్టీసిని ప్రైవేటీకరించే ప్రశ్న ఉత్పన్నం కాదు. అటువంటి సందేహం అవసరం లేదు.

శ్రీ గాదె వెంకట రెడ్డి:– స్పీకర్ సార్, నేను మనవి చేసేది ఏమిటంటే, 30.12.95న మెట్రోలైనరు బస్సులో చార్జి ఎంత? ఈనాటి రేటు ఎంత? ఎంత పర్సెంటు పెరిగింది? రెండవది ఎక్స్‌ప్రెస్ బస్సులకు, ఆర్డినరీ బస్సులకు, డీలక్స్ బస్సులకు ఈ విధంగా రేట్లు పెంచడం వలన ఎంత ఆదాయం ఆర్టీసికి వచ్చింది? రెండు వేల బస్సులు హైర్ సిస్టం క్రింద తీసుకొంటున్నారు. జిల్లా కేంద్రాలలో 1 హైటెక్ బస్సు నడిస్తే, 5,
10.40 6 బస్సులు ప్రైవేటు వ్యక్తుల పరం చేస్తున్నారు. దీనిని పున: పరిశీలించి ఈ
ఉ. రెండువేల బస్సుల హైర్ సిస్టంను రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తారా? ఉన్న వాటిని చెక్ చేస్తారా?

శ్రీ కె. చంద్రశేఖర రావు:– ఇందాకే చాలా స్పష్టంగా చెప్పాను. మెట్రోలైనర్ కాకుండా వేరే ప్రశ్న అడిగారు. అయినా వారి పట్ల ఉన్న గౌరవంతో నా వద్ద సమాచారం ఉంది కాబట్టి చెబుతాను. మొత్తం ఆర్.టి.సి. బస్సుల సంఖ్య 17,200 వరకూ ఉంది. 17,200 ఆర్.టి.సి. బస్సులలో ప్రైవేట్ వ్యక్తుల నుండి ఆర్.టి.సి. అద్దెకు తీసుకున్నవి కేవలం 260 మాత్రమే. ఈ స్కీమ్ ఇప్పుడు పెట్టింది కాదు. 1985వ సంవత్సరం నుండి ఇది అమలులో ఉంది. ప్రైవేట్ బస్సులను అద్దెకు తీసికొని ఆర్.టి.సి. నడిపించే సంఖ్య చాల తక్కువ ఒక బస్సు ఆర్.టి.సిది అయితే ఐదారు బస్సులు ప్రైవేట్‌వారివని అంటున్నారు. అది వాస్తవం కాదు. అది అపోహ మాత్రమే.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మచిలీపట్నం నుండి ఒక ఆర్.టి.సి. బస్సు బయలుదేరితే 8 ప్రైవేట్ బస్సులు బయలుదేరుతాయి. గుంటూరు నుండి 2 ఆర్.టి.సి. బస్సులు బయలుదేరితే 6 ప్రైవేట్ బస్సులు బయలుదేరుతాయి. లాంగ్‌రూట్‌లో ఎక్కువ ప్రైవేట్ బస్సులు నడుస్తున్నాయి. ఆర్.టి.సి.కి ఆదాయం తగ్గుతోంది. రేట్లు అడిగినా చెప్పలేదు.

శ్రీ కె. చంద్రశేఖర రావు:– ఈ రోజు ప్రైవేట్ బస్సులు మొత్తం హైటెక్ బస్సులు కాదు. ఆర్.టి.సి. అద్దెకు తీసుకొన్న 260 బస్సులలో మొత్తం హైటెక్ బస్సులు కా... అన్ని క్యాటగారికల్‌గా ఉన్నాయి. ఆర్డినరి, ఎక్స్‌ప్రెస్, హైటెక్ బస్సులు ఉన్నాయి. బస్సు చార్జీ గురించి వెంకటరెడ్డిగారు అడిగారు. 30.12.95 నాటికి ఛార్జీ రు. 4/– ఉంటే ఇప్పుడు రు. 4.50 కి పెరిగింది. అంటే 12 శాతం పెరుగుదల అయ్యిందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రిగారు ఆర్.టి.సి.ని ప్రైవేటీపరం చేయను అని చెప్పడం జరుగుతోంది. ఈ ప్రభుత్వం ఏమి చేయదు అంటే అదే చేసేటట్లు కనబడుతుంది. ఎలక్ట్రిసిటీ బోర్డ్ విషయంలో చేయము అన్నారు. మళ్ళీ ఇప్పుడు ఎలక్ట్రిసిటీ బోర్డ్‌ను రీస్ట్రక్చర్ పేరుతో ప్రైవెటైజేషన్ చేస్తారని అనిపిస్తోంది. రాష్ట్రంలో ప్రైవేట్ బస్సులు ఎన్నో ఉన్నాయి. ఆర్.టి.సి టర్నోవర్ ఎంత ఉంది? ఆరు రీజినల్ అడ్వైజరీ బోర్డ్‌లకు ఛైర్మన్లను ఏర్పాటు చేశారు. ఆరుగురు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా ఆర్.టి.సి.లో ఉన్నారు. ఈ మధ్య బోర్డ్ ఒక రెజల్యూషన్ పాస్ చేసి రు. 800 కోట్లు సంవత్సరానికి కొనుగోలు చేసేది ఈ బోర్డ్ మెంబర్స్ కొనుగోలు చేస్తామని అంటున్నారు. రూట్స్ కమిటీ ఉంది. అది ప్రైవేట్ బస్సులకు ఇచ్చే రూట్స్ ఆ కమిటీ చూస్తుంది. అది వీరే ఇస్తామని అంటున్నారు. వర్క్ కమిటీ వేశారు. వీరే చూస్తారు. 6,000 పోస్టులు కండక్టర్స్, డ్రైవర్స్ రిక్రూట్‌మెంట్ చేయాలి. ఈ రిక్రూట్‌మెంట్ కమిటీలో కూడా నాన్ అఫీషియల్స్ అయిన ఈ కమిటీ మెంబర్స్ ఉండి చేస్తామని అంటున్నారు. 40 సంవత్సరాల నుండి అధికారులు చేస్తున్నారు. ఈ మధ్య ఒక రెజల్యూషన్ పాస్ చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ప్రభుత్వం అది ఒప్పుకుందా? లేక రిజెక్ట్ చేసిందా? ఈ వర్క్స్ కమిటీ, రూట్స్ కమిటీ, టెండర్స్ కమిటీ, పర్చేజింగ్ కమిటీ వీటన్నిటిలో బోర్డ్ మెంబర్స్ ఉండి అంతా వారికే ధారాదత్తం చేస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ అధికారులకు ఏమయినా చేయబోతున్నారా? లేదా? 6 రీజినల్ ఆఫీసులలో వారికి ఏ.సి.రూమ్స్, కార్స్ ఉన్నాయి. విజయనగరం, కృష్ణా, కడప, హైదరాబాద్, నెల్లూరు, కరీంనగర్‌లలో ఆఫీసులు ఉన్నాయి. ఏ.సి. రూమ్స్, ఏ.సి. కార్లు ఉన్నాయి. అవి కాక హైదరాబాద్‌లో కూడా రూమ్ కావాలి, కారు కావాలని అంటున్నారు. మొత్తం రు. 800 కోట్లతో పర్చేజ్ చేస్తామని నాన్ అఫీషియల్స్ వీరంతా అంటూఉంటే ఏ విధంగా ఇది జరుగుతుంది. ఆర్.టి.సిని లూటీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దీని మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో చెప్పమనండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ప్రైవేట్ బస్సుల గురించి వెంకటరెడ్డిగారు అడిగింది మంత్రిగారు ఒక విధంగా అర్థం చేసుకున్నారు. ప్రైవేట్ బస్సులు ఎక్కువగా నడుస్తున్నాయి. సంస్థ హైర్ తీసుకొన్నవి కాదు. తీసుకోనివి నడుస్తున్నాయి. ఒక రూట్ సంస్థ బస్సు ఒకటి తిరిగితే ప్రైవేట్‌వి 6 తిరుగుతాయి. అవి కూడా కాంట్రాక్ట్, క్యారేజ్ పేరు మీద తిరుగుతున్నాయి. దీనిని అరికట్టడానికి వారు చేస్తున్న ప్రయత్నం ఏమి? డిపో మేనేజర్లకు ఆర్.టి.ఓ. అధికారాలు ఇవ్వాలి. డిపోలముందు ప్రైవేట్‌బస్సులను నిలబెట్టి ప్రయాణీకులను ఎక్కించుకోవడం జరుగుతోంది. దీనివల్ల ఆర్.టి.సి.కి ఆదాయం దెబ్బతింటోంది. ఆ విధంగా డిపోమేనేజర్లకు అధికారాలు ఇచ్చినట్లయితే వారే చెక్ చేసి కేసులు పెట్టడం, జరిమానాలు విధించడం జరుగుతుంది. ఆ విధంగా అధికారం కల్పిస్తారా? దీనిని ఎలా అరికడుతుందో ప్రభుత్వం చెప్పాలి.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- చాలా స్పష్టంగా చెప్పాము. ప్రభుత్వం అనేక సందర్భాల్లో కూడా ఎటువంటి అపోహ లేకుండా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎలక్ట్రిసిటీ బోర్డ్ గురించి మాట్లాడడం రిలవెంట్ కాదు. అయినా వారు అడిగారు. కాబట్టి

చెబుతున్నాను ఎలక్ట్రిసిటీ బోర్డులో కొన్ని రిఫార్మ్స్ చేపట్టవలసిన అవసరం వచ్చింది. దానికిగాను ముఖ్యమంత్రి సభలో, బయటచెప్పడం జరిగింది. ఏదయితే రిఫార్మ్స్ పెట్టాలను కుంటున్నామో అది చెప్పి పెట్టడం జరుగుతుంది. ఆర్.టి సిని ఈ నాడు ప్రైవెటైజేషన్ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఎక్కడా లేదు. ఇంత స్పష్టంగా చెప్పిన తరువాత కూడా ఇంకా అనుమానంగా మాట్లాడడం అంటే వారే అర్థం చేసుకోవాలి. వారు మరొక ఆరోపణ చేశారు. ఆర్ టి.సి లో ఉన్న జోనల్ ఛైర్మన్లకు ఏ.సి.రూమ్స్ కట్టారని చెప్పారు. కాంగ్రెస్‌వారి పాలనలోనే జోనల్ ఛైర్మన్లను అపాయింట్ చేశారు. అది మర్చిపోతున్నారెమో. అది కొత్త సిస్టం కాదు. వారి కాలంలోనే కొనసాగింది. మంచిగా సులువయిన అడ్మినిస్ట్రేషన్, మంచి సదుపాయాలు కావాలనేదాని కోసం పెట్టాము. రు. 800 కోట్లకు కొనే అధికారాలు కావాలని బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ తీర్మానంలో పాస్ చేశారని చెప్పారు. అసలు రు. 800 కోట్లతో పర్చేజింగ్ ఆర్.టి సికి లేదు. ఎంత ఉన్నదనేది డిఫరెంట్ ఫాస్ట్‌లో వస్తే నయాపైసలతోసహా చెబుతాను. అసలు సంస్థలో పర్చేజింగ్ మొత్తంకలిపి రు. 550 కోట్లు ఉంటుంది. రు. 300 కోట్లు డీజిల్‌కి అవుతుంది. ఇటీవల బోర్డులో అధికారాల మార్పులు కోరుతూ తీర్మానం పాస్ చేసిన మాట వాస్తవం. అది ప్రభుత్వానికి పంపించారు. ప్రభుత్వ పరిశీలనలో ఉంది. త్వరలోనే ప్రభుత్వం తన నిర్ణయాలను తెలియజేయడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి.- ఏమి తీర్మానాలు పంపించారో చెప్పమనండి అక్కడ కార్మికులు సఫర్ అవుతున్నారు.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- జనార్ధన్‌రెడ్డిగారు ఇష్టం వచ్చినట్లు ఆరోపణ చేయడం కరెక్టు కాదు. నేను క్లియర్‌గా చెబుతున్నాను. సంస్థ తీవ్ర నష్టాల్లో ఉందనడం పూర్తిస్థాయిలో అబద్ధం సత్యదూరమయిన విషయం సంస్థ నష్టాలలో లేదు. కార్మికుల జీతాలకు ఇబ్బంది అయితే ఈ మధ్యనే పేస్ రివిజన్ వచ్చింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రాబోతున్న నష్టాలకు...

శ్రీ కె. చంద్రశేఖరరావు:- ఊహాజనితమయిన ప్రశ్నలకు సమాధానాలు లేవు. చెప్పడం కష్టం.

(అంతరాయం)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నేను అడిగినదానికి సమాధానం రాలేదు.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- ఇంకొక విషయం స్పష్టంగా రావలసిన అవసరం ఉంది. విషయాలలో స్పష్టత ఉంటే ఈ కన్‌ఫ్యూజన్ తగ్గుతుంది. మన రాష్ట్రంలో ఆర్.టి.సి. బస్సుల సంఖ్య 17,200. ప్రైవేట్ రంగంలో మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నవి 5,814. కాబట్టి ఒక ఆర్.టి.సి బస్సు నడిస్తే, దాని వెనక 6 ప్రైవేట్ బస్సులు నడవడం ఉండదు. అటువంటి సందర్భం లేదు. రాఘవరెడ్డిగారు చేసిన సూచన, కాంట్రాక్టు క్యారేజ్‌కి సంబంధించి బస్సుల పర్మిట్లు తీసుకొని నడిపిస్తున్నారు. వాటిని చెక్ చేయవలసిన అవసరం ఉందని చెప్పారు. కొంతమేరకు వాటిని అరికట్టడానికి ప్రయత్నాలు చేయడం జరిగింది.
10.50 ఉ. ఇటీవల కాలంలో రెండు స్పెషల్ డ్రైవ్స్ పెట్టడం వల్ల సంస్థకు 16 కోట్ల రూపాయలు రావడం జరిగింది. రూల్స్ ఎవరైతే అతిక్రమిస్తున్నారో వారి పైన చర్యలు తీసుకొంటున్నాము. డిపో మేనేజర్లకు అధికారములు ఇచ్చే అవసరం రాదు. మోటార్ వెహికిల్స్ యాక్టు ప్రకారంగా చేస్తున్నాము.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- లక్డీకాపూల్, అఫ్జల్‌గంజ్, కూకట్‌పల్లి తదితర చోట్ల ఎక్కడ పడితే అక్కడ ప్రయివేటు బిసెస్‌కి సంబంధించిన ఆఫీసులను పెడుతున్నారు. అన్ని చోట్లకి ప్రయివేటు బస్సులను నడుపుతున్నారు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారికి చెక్ చేసే అధికారాలు లేవట. ఎందుకంటె ఆ అంశం సుప్రీం కోర్టులో ఉందని తెలిసింది.

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- దిల్‌షుక్‌నగర్, కూకట్‌పల్లి, లక్డీకాపూల్, అఫ్జల్‌గంజ్ తదితర చోట్ల 50కి పైగా ట్రావల్స్ షాపులు ఉన్నాయి. వీటి వల్ల ఆర్.టి.సి.కి నష్టం వస్తోంది. ప్రయివేటు బస్సులను తిరగనియకుండా చర్యలు గైకొనండి.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఏమి యాక్షన్ తీసుకొంటారో చెప్పమనండి. ప్రశ్నపైన కూడా మీరు మాట్లాడనీయకపోతే ఎట్లా?

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు:- వారికి ఏ సమాధానం కావాలో అడిగితే నేను చెప్పగలను. వారు ఇంతకు ముందు అడిగిన అన్ని అంశాలకు సమాధానం చెప్పాను. వారికి మైక్ ఇవ్వండి. అడుగుతారు.

(అంతరాయం)

పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రిగారు నాకుమ్మెక్ ఇవ్వమంటున్నా మీరు ఇవ్వడం లేదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కూర్చోండి. మీరు అడిగేవి ప్రశ్నకి సంబంధించిన అంశాలు కావు.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఆర్.టి.సి.కి నష్టాలు రాకూడదు. దానికి గాను మేము సూచనలు చేస్తాము. ఈ అంశమ్మై ఇదే శాసనసభలో అనేక పర్యాయాలు చర్చలు జరిగినాయి. ప్రయివేటు బస్సులు డిపోల ముందు ఆపి వారి వారి ఏజంట్లను పెట్టుకొని ప్రయాణికులను ఎక్కించుకొంటున్నారు. ఈ విషయమ్మై గతంలో సభా సంఘం వేయమని కూడా ప్రస్తావించడం జరిగింది. ఆర్.టి.సి.లో నూతనంగా ఏర్పాటు కాబడ్డ బోర్డు తమకు అదనంగా అధికారాలు కావాలనీ, రిజల్యూషన్ పాస్ చేశారు. దీని విషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకోబోతోంది.

హైదరాబాద్, విజయవాడ రూట్‌లో ప్రయివేటు బస్సులు విపరీతంగా నడుస్తున్నాయి. మేము చాలా సార్లు గమనించడం జరిగింది. వాటిని అరికట్టడానికి మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారు? ప్రయివేటు బస్సుల సంఖ్య ఎంత? ఆర్.టి.సి.బస్సుల సంఖ్య ఎంత? ప్రయివేటు బస్సులను తిరగనీయకుండా మీరు ఏమి చర్యలు తీసుకొంటున్నారో స్పష్టంగా చెప్పాలి. బోర్డు విషయం మరియు ప్రయివేటు బస్సుల విషయం మంత్రిగారు స్పష్టంగా వివరించాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి):- ఆర్.టి.సి.ని ప్రయివేటీకరణ చేయమని చెప్పారు. సంతోషం. ఆ మాట నిలబడితే మేము అభివందిస్తాము. ప్రయివేటు వారు బస్సులను బ్రహ్మాండమైన డెకరేషన్ చేసి నడుపుతున్నారు. ఆర్.టి.సి. బస్సుల్లో ఎక్కే వారికి అడ్డుపడి వారి ఏజంట్లు 10 రూపాయల నుంచి 20 రూపాయల వరకు తగ్గించి వారి బస్సుల్లోకి ఎక్కించుకొని వెళుతున్నారు. ప్రయాణికులు కూడా ప్రయివేటు బస్సుల్లోనే వెళుతున్నారు. ఆర్.టి.సి. బస్సులు ఖాళీగా వెళుతున్నాయి. ప్రయివేటు బస్సుల డెకరేషన్ చూసి ఆర్.టి.సి. వారు కూడా బస్సుల్లో వీడియోలను ఏర్పాటు చేసి నడిపించారు. నేడు ఆ వీడియోలు పనిచేయడం లేదు. వీటి గురించి సంస్థ ఎన్ని లక్షల రూపాయలు వెచ్చించింది. వీటిని ఇప్పుడు ఎందుకు ఉపయోగించడం లేదు. ప్రయివేటు బస్సుల్లో సినిమాలు చూపిస్తున్నారని ప్రయాణికులు ఆ బస్సులనే ఎక్కి ప్రయాణిస్తున్నారు. ఆర్.టి.సి నష్టాల్లో లేదన్నారు. ప్రయివేటీకరణ చేయమన్నారు సంతోషం. కానీ ప్రయివేటు ఆపరేషన్స్‌ని ఆపకపోతే సంస్థకు నష్టం వస్తుంది. మీరు ఇవన్నీ ఆలోచించి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- భారతదేశం మన ఆర్.టి.సి.కి మంచి పేరు ఉంది. ఆర్.టి.సి.కి నష్టాలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉంది. రాష్ట్రం మొత్తం మీద 17 వేల బస్సులు మరియు 5 వేల ప్రయివేటు బస్సులు ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. విజయవాడ, తిరుపతి, విశాఖపట్టణం, బొంబాయి, మద్రాసు, బెంగుళూరు, తదితర చోట్లకు ప్రయివేటు బస్సులు నడుస్తున్నాయి. మన ప్రక్కన ఉన్న లక్డీకాపూల్, దిల్‌షుక్‌నగర్, గౌలిగుడా కూకట్‌పల్లి తదితర చోట్ల ప్రయివేటు బస్ ఆఫీసులను పెట్టుకొని నడుపుకొంటున్నారు. ప్రయివేటు బస్సులనునడవనీయకుండా ఆర్.టి.సి. వారు ఏమి చర్యలు తీసుకొంటున్నారు. మీ విధానం ఏమిటో చెప్పండి.

సిటీ సర్వీసులలో ఆర్డినరీ బస్ పాస్ రెండు వందల రూపాయలు అదే హ్యాటిక్ బస్సులలో 4 వందల రూపాయలుగా మీరు చేశారు. ఇంత వ్యత్యాసం ఎందుకు పెట్టారో మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను. గతంలో రెండు వందల రూపాయలు ఉన్న హ్యాటిక్ బస్ పాస్‌ని నాలుగు వందల రూపాయలకు ఎట్లా పెంచారో వివరించాలని కోరుతున్నాను.

Sri K. Chandrasekhar Rao:- All the Hon'ble Members are directly directing me. How can they directly direct me, Sir?

(అంతరాయం)

11.00 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రయివేటు బస్సుల విషయానికి వచ్చినట్లయితే ఇప్పుడు జోనల్ వైజ్‌గా కమిటీలను వేయడం, ఛైర్మన్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోంది. కొత్త బస్సులు రెండు వేలు కొనబోతున్నారు. వీటి విషయంలో టి.డి.పి. వారికి సంబంధం వుంది. అందువల్లనే యింకా కొత్త వాటిని కొనబోతున్నారు. మరి ఇందులో వారి నుండి ఎంత మొత్తం మామూళ్లను గవర్నమెంటుకు చెందబోతున్నదో తెలుపమనండి. జోనల్ ఛైర్మన్స్ అంటూ, రూట్ కమిటీలు వేశారు. అందువల్లనే టి.డి.పి. వాళ్ళు ప్రపోజల్స్ చేస్తున్నారు. నిజానికి రూల్స్, పద్ధతులు వుండగా యిలా చేయడం న్యాయమా? మీరు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అంతా ఆర్.టి.సి.ని లూట్ చేయడానికి తప్ప మరో వుద్దేశ్యంతో లేరు. ఆవిషయంలో రెకమెండేషన్స్ ఏమైనా మీకు వచ్చాయా? అన్ని వివరాలను మీరు టేబుల్ మీద పెట్టాలి.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కోదండ రెడ్డిగారు తదితరులు ఆర్.టి.సి. బస్సులు సరిగా నడవకుండా వాటి ఆదాయాన్ని దెబ్బతీసేవిధంగా ప్రయివేటు బస్సులు నడుస్తున్నాయనీ, మరి ఈ వ్యవహారాన్ని అరికట్టేందుకుగాను చర్యలు తీసుకుంటున్నారా అని అడిగారు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి. ఇంతమందికి అవకాశం యిస్తున్నారు. నేను అడిగితే యివ్వడంలేదు. అసలు వారు.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- నేను చెప్పిన తరువాత చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కూర్చోండి. మినిస్టరుగారు రిప్లయి యిస్తున్నారు తరువాత చెప్పండి.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- అధ్యక్షా, ప్రయివేటు బస్సుల వల్ల ఆర్.టి.సి. నష్టాల పాలవుతోందని కోదండ రెడ్డిగారు, శ్రీమతి భారతిగారు చెప్పారు. ఆమాట కొంతవరకు నిజమే. అయితే మొత్తం ప్రయివేటు బస్సులు 5,814 వున్నాయి. అయితే ఈ నడుపబడుతున్న అన్ని ప్రయివేటు బస్సులూ కూడా రాష్ట్ర ప్రభుత్వం నుండి పర్మిట్ తీసుకొనబడినవే. ఈ విషయం అందరికీ తెలుసు. ఇల్లీగల్‌గా ఏవీ నడుపబడటం లేదు. అన్నీ కూడా కావలసిన అన్ని పర్మిట్స్‌ను పొందినటువంటివే. ఆర్.టి.సి ప్రయోజనాలకోసం రాష్ట్రంలో జోనల్ వైజ్‌గా మొత్తం 98 నేషనలైజ్డ్ రూట్స్ వున్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రయివేటు వారికి పర్మిట్స్ యివ్వడం జరుగుతోంది. ఈరోజు most of the contract carriages are being permitted by the Supreme Court and High Court, but not by the Government. మరో విషయం గౌరవ సభ్యులు కోదండ రెడ్డిగారు, బద్దం బాల్‌రెడ్డిగారు చెప్పారు. బస్‌స్టాండ్స్ దగ్గరగా ఈ ప్రయివేటు బస్సులు కూడా ఆపుతున్నారనీ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- గవర్నమెంటు దగ్గర కౌంటర్ లేదు.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- మీకు అనుమానాలక్కరలేదు. మీ అందరిని సంతృప్తి పరచడం జరుగుతుంది. సందేహం పెట్టుకోవద్దు. గౌ. సభ్యులు రాఘవరెడ్డిగారు, శ్రీమతి భారతిగారు ప్రయివేటు బస్సుల తాకిడిని తట్టుకునేందుకు ఆర్.టి.సి వారు కూడా బస్సులలో టి.వీలు అవీ ఏర్పాటు చేయాలన్నారు. వాస్తవానికి 160 వైటెక్ బస్సులు ఆర్.టి.సి.వి వున్నాయి. వాటిలో టి.వి.లు వున్నాయి. 20 బస్సులలో మాత్రమే టి.వీలు చెడిపోయాయి. వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన బాగుచేయించడం జరుగుతోంది. ఈ విషయంలో ఆర్.టి.సి. వారు ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగింది. ఇకపోతే ఆర్.టి.సి. బస్ స్టాప్‌కు 500 మీటర్ల దూరంలోనే ప్రయివేటు బస్సులను ఆపాలని కూడా నిబంధనలు పెట్టడం జరిగింది. ఈ మేరకు బోర్డులను కూడా వ్రాయించడం జరిగింది. ఇన్‌స్ట్రక్షన్స్ కూడా యివ్వడం జరిగింది. బోర్డులు పెట్టినప్పటికీ వాటిని పాటించడం లేదని గౌరవసభ్యులు రాఘవరెడ్డిగారంటున్నారు. వాటిని నిరోధించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. కోదండ రెడ్డిగారూ, జనార్ధన్‌రెడ్డిగారు ఒక మాటన్నారు. ప్రయివేటు బస్సులు టి.డి.పి. వారివని. 1994లో టి.డి.పి. ప్రభుత్వం వచ్చింది మరి ఈ బస్సులు అంతకు ముందు నుంచే వున్నాయి. అవి యిప్పుడు కొత్తగా రాలేదు. వారికి ఆ విషయం తెలుసు. బోర్డు ఏద్దైతే వుందో అది ఎక్కువ అధికారాలు కావలెనని అంటున్నది.

In R.T.C. the Board is powerful. It is an autonomous body. You must realise it.

(అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖరరావు:- బోర్డుకూ ఫుల్ పవర్స్ వున్నాయి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- బోర్డు చెప్పినట్టుగా, అది చేసిన రెజల్యూషనును గవర్నమెంటు ఒప్పుకుందా? 1986 సంవత్సరం నుంచే ప్రయివేటు బస్సులు నడవడం మొదలయినాయి. ఆ వివరాలన్నింటినీ టేబుల్ మీద పెట్టండి. టి.డి.పికి చెందిన బస్సులు ఎన్ని? కాంగ్రెసు పార్టీకి చెందినవి ఎన్ని అన్నవి చెప్పండి. బోర్డు పవర్‌ఫుల్ అంటున్నారు. నిజమే. అయితే మరి గవర్నమెంటు ఏమి చేస్తున్నది? మాకు మంత్రిగారు సంతృప్తికరంగా సమాధానం చెప్పలేదు.

(గౌరవ కాంగ్రెసు శాసన సభ్యులు శ్రీ ఎం. కోదండ రెడ్డి, శ్రీ కె. లక్ష్మీనారాయణ, శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిగారలు తమకు సమాధానం సరిగా చెప్పలేదంటూ నిలబడి సభకు అంతరాయం కల్పించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రిజల్యూషన్స్‌ను ఒప్పుకోవటం ఒప్పుకోకపోవటం ప్రభుత్వం యిష్టం మీద వుంటుంది.

శ్రీ కె. లక్ష్మీ నారాయణ:- ఆ విషయాలను వారినీ చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీ కె. చంద్రశేఖరరావు:- అధ్యక్షా, జనార్ధన్‌రెడ్డిగారు ఏద్కైతే అడిగారో అది ప్రశ్నకు ఏమాత్రం సంబంధంలేని విషయం. అయినా నేను వారియందు వున్న గౌరవంతో సమాధానం చెప్తాను. బోర్డు రెజల్యూషన్ ఒకటే పాస్ చేయలేదు. సుమారు 30 రెజల్యూషన్స్ పాస్ చేసింది. అవి గవర్నమెంటుకు పంపడం జరిగింది. And they are under active consideration of the Government. నేను జనార్ధన్‌రెడ్డిగారికి తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

## దూర విద్యాశాఖలో భాషను ఎంచుకొనుట

54-

*4718-(ఎక్స్)- సర్వశ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చంద్రయణగుట్ట), ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (యాకుత్‌పురా):- ఉన్నత విద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

) ఉస్మానియా విశ్వవిద్యాలయం, వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం అన్ని ఫ్యాకల్టీలలోని రెగ్యులర్ అభ్యర్థులను అండర్ గ్రాడ్యుయేట్, పోస్టుగ్రాడ్యుయేట్ స్థాయిలలో పరీక్షలు వ్రాయుటకు, వారి బోధనా మాధ్యమంతో నిమిత్తంలేకుండా ఆంగ్లం, ఉర్దూ, తెలుగు, హిందీ భాషలు నాల్గింటి నుండి ఏదైనా ఒక దానిని ఎంచుకొనుటకు అనుమతిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని దూరవిద్యాశాఖ పోస్టుగ్రాడ్యుయేట్ అభ్యర్థులను ఈ నాలుగు భాషలలోని ఒకటి లేక రెండు బాషలలో పరీక్షలు వ్రాయడానికి అనుమతించకుండా నిరోధిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఆ ఒకటి లేక రెండు భాషల పేర్లేమి; ఈ అసమానతకుగల కారణములేవి?

ఉన్నత విద్యాశాఖా మంత్రి శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- (అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

11.10 ఉ. శ్రీ మహమ్మద్ అమనుల్లాఖాన్:- అధ్యక్షా, మంత్రిగారి జవాబులో ఇంగ్లీష్‌లో 'ఎస్ సర్' అని అన్నారు. ఉర్దూలో 'నో సర్' అని వచ్చింది. ఏది నిజం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారు మిస్‌టేక్ జరిగినట్లు ఉంది, చూడండి.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- అధ్యక్షా, నాకు అయితే ఉర్దూ, పూర్తిగా రాదు. సమాధానం మాత్రం క్లియర్‌గా ఉంది.

శ్రీ మహమ్మద్ అమనుల్లాఖాన్:- అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి ఉర్దూ మీద ఎంత ప్రేమ ఉందో చూడండి. ఎంత శ్రద్ధ కనిపిస్తుందో చూడండి.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- అధ్యక్షా, ఆయన ఇంగ్లీష్‌లో చెప్పమంటే ఇంగ్లీష్‌లో చెబుతాను. కరక్టు చేసుకోవాలి.

శ్రీ మహమ్మద్ అమను ల్లాఖాన్:- అధ్యక్షా, ఎవరు చేసుకోవాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారు కరక్టు చేసి ఇవ్వాలి.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:– అధ్యక్షా, మొదటి దానికి 'ఎస్ సర్' అని క్లియర్‌గా చెప్పాను. రెండవ దానికి 'నో సర్', మూడవ దానికి 'డజ్ నాట్ ఎరైజ్'.

శ్రీ మహమ్మద్ అమనుల్లాఖాన్:– అధ్యక్షా, ఏమి గ్రహచారం, ఈ ఉర్దూకి, ఇంగ్లీష్‌లో తీసుకోవాలి. ఉర్దూలో అవసరంలేదు ఎందుకు ఇస్తారు మళ్లీ?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అమనుల్లాఖాన్‌గారు మాట్లాడండి.

శ్రీ మహమ్మద్ అమనుల్లాఖాన్:– ఉస్మానియా యూనివర్శిటీ, వరంగల్‌లోని కాకతీయ యూనివర్శిటీలలో అండర్ గ్రాడ్యుయేటు, పోస్టు గ్రాడ్యుయేటు స్థాయిలో ఇంగ్లీష్ మీడియం చదివిన తరువాత ఉర్దూ మీడియంలో ఇవ్వవచ్చు, ఉర్దూ మీడియం చేసిన తరువాత ఇంగ్లీష్ మీడియంలో ఇవ్వవచ్చు. దానికి సౌకర్యాలు ఉన్నాయి. ఉస్మానియా యూనివర్శిటీలో డిస్‌టెంటు ఎడ్యుకేషన్ అని ఒక డిపార్టుమెంటు ఉన్నది. దానిలో ఈ సౌకర్యం లేదు. ఈ డిస్‌టెంటు ఎడ్యుకేషన్‌లో ఎస్.సి., బి.సి., ఎస్.టి. వాళ్ళు బీద వాళ్ళు డిస్‌టెంటు ఎగ్జామ్ రాసి వాళ్ళు డిగ్రీ తీసుకొంటున్నారు. ఈ సౌకర్యం డిస్‌టెంటు ఎడ్యుకేషన్‌కు లేదు. ఇస్తే ఏమి అవుతుంది? ఉస్మానియా యూనవర్శిటీలో కాని, కాకతీయ యూనవర్శిటీలో కాని డిస్టెన్సు ఎడ్యుకేషన్ ఎందుకు ఇవ్వడం లేదు. ఒకసారి ఇంగ్లీష్ మీడియం చదివిన తరువాత ఈ డిస్టెన్సు ఎడ్యుకేషన్ తెలుగులో ఇవ్వవచ్చు, ఇంగ్లీష్‌లో ఇవ్వవచ్చు, ఈ సౌకర్యాలు ఉర్దూ వారికి హిందీ చదివిన వారికి లేదు. 8 జిల్లాలో ఉర్దూను రెండవ భాషగా చేశారు. చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం రోజు రోజు ఉర్దూ అని, మైనారిటీస్ అని అంటున్నారు.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:– అధ్యక్షా, అండర్ గ్రాడ్యుయేటు, పోస్టు గ్రాడ్యుయేటు విషయంలో బోధనా భాష ఏదైనా కాని ఉర్దూలో, తెలుగులో, హిందిలో కాని ఏ భాషలో అయినా విద్యార్థులు వ్రాసుకొనేదానికి అవకాశం ఉంది. డిస్‌టెన్సు ఎడ్యుకేషన్‌లో ఆ రకంగా సదుపాయాలు ఇవ్వనట్లు అంటున్నారు. దాంట్లో కూడా నాలుగు భాషల్లో ఏ భాషలో అయినా విద్యార్థి పరీక్ష వ్రాయవచ్చు, అందులో ఏరకమైన అబ్జెక్షన్ లేదు. కాని విద్యార్థులు నాలుగు భాషలు ఇస్తే నాలుగు సబ్జెక్టులు వ్రాసే పరిస్థితి అప్పుడుడప్పుడు ఎదురు అవుతుంది. కాబట్టి విద్యార్థులకు మేము ఇచ్చినటువంటి సదుపాయం ఏమంటే మొత్తం మీద విద్యార్థి నాలుగు బాషల్లో ఇంగ్లీష్ తెలుగు, ఉర్దూ హిందీ ఏదో ఒక దాంట్లో మొత్తం అన్ని సబ్జెక్టులు రాసుకొనే అవకాశం విద్యార్థులకు ఉంది.

శ్రీ మహమ్మద్ అమనుల్లాఖాన్:– అధ్యక్షా, బి ప్రశ్నకు 'నో సర్' అంటున్నారు అండీ.

శ్రీ మహమ్మద్ అమనూల్లాఖాన్:- అధ్యక్షా, బీ ప్రశ్నకు 'నో సర్' అంటున్నారు అండీ.

శ్రీ బి.ఎం.సి. బాలయోగి:- అధ్యక్షా, 'నో సర్' అంటే విద్యార్థులు నాలుగు భాషలలో ఒక భాషను ఎన్నుకొని రాయాలి తప్ప నాలుగు భాషల్లో నాలుగు పేపర్లు వ్రాస్తాము అంటే లేదు అని మాత్రం చెప్పాను.

Sri Md. Amanulla Khan:- Whether it is also a fact that the Department of Distance Education of Osmania University does not permit and desists its candidates or post-graduates from writing in one or two languages out of these four languages....

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- అధ్యక్షా, నేను ఎడిటివ్‌గానే చెప్పాను. నేను క్లియర్‌గానే చెబుతున్నాను. ఈ 4 బాషల్లో విద్యార్థి ఏదైనా సరే వ్రాసుకోడానికి అభ్యంతరం లేదు.

### ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు

55-

*3936- సర్వశ్రీ వై. శ్రీనివాసులురెడ్డి (రాపూర్), పి. కనక సుందరరావు (తాడేపల్లిగూడెం), కె. విశ్వనాథం, (ఉంగుటూర్), ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి) జి. వీరశివారెడ్డి (కమలాపురం), జి. విజయరామారావు (గజ్వేల్), ఎస్. విశ్వనాథం (బుగ్గారం ), ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం), బి. సత్యానందరావు (కొత్తపేట్):- ఉన్నత విద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్ర, శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయాలలోని ఇంజనీరింగ్ కళాశాలలో 1994-95, 1995-96 విద్యా సంవత్సరాలలో సీట్ల సంఖ్యను పెంచి, ఎంసెట్ ర్యాకింగ్‌లను పాటించకుండా ఆయా విశ్వవిద్యాలయాల ఉద్యోగుల పిల్లలకు, టి.టి.డి. ఉద్యోగుల పిల్లలకు కేటాయించినందుకుగాను సదరు విశ్వవిద్యాలయాల వైస్-చాన్సలర్ల జీతాలనుండి రూ. 150/- తగ్గించవలసిందిగాను సదరు విశ్వ విద్యాలయాల రిజిస్ట్రార్‌లకు ఒక ఇంక్రిమెంటును నిలుపు చేయవలసిందిగాను ఉప-లోకాయుక్త ఆదేశించినారా;

(ఆ) అయినచో, 1994-95, 1995-96లలో మాత్రమేగాక అటువంటి అనుచిత కార్యాలు 5 సంవత్సరాలకు పైగా జరుగుతున్నవని నిర్ధారించుటకు విచారణను జరుపుతారా?

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- (అ) అవునండి. అయినప్పటికీ ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్లు, రిజిస్ట్రార్లు పై 17-10-1996 తేదీనాటి ఉప లోకాయుక్త ఉత్తరువు అమలును సస్పెండు చేయమని కోరుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్లు దాఖలు చేశారు. హైకోర్టు రిట్ దరఖాస్తుల పరిష్కారం పెండింగులో వుంచి, ఉప లోకాయుక్త జారీ చేసిన ఉత్తరువులను సస్పెండు చేస్తూ, హైకోర్టు 18-11-1996న తాత్కాలిక ఉత్తరువులను జారీ చేసింది.

(ఆ) లేదండి. హైకోర్టు ఆదేశాల దృష్ట్యా ఎటువంటి తదుపరి చర్య తీసుకోలేదు.

శ్రీ పి. కనకసుందరరావు:- అధ్యక్షా, ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో 1994-95, 1995-96లో విద్యా సంవత్సరాలలో సీట్ల సంఖ్యను పెంచి ఎంసెట్ ర్యాంకులను పాటించకుండా ఆయా విశ్వవిద్యాలయాలలో పనిచేసే ఉద్యోగుల పిల్లలకు, టి.టి.డి. ఉద్యోగుల పిల్లలకు సీట్లు ఇవ్వడం జరిగింది. అది తప్పు కాబట్టి ఉపలోకాయుక్త వారు వైస్ ఛాన్సలర్లకు జీతాల నుండి ఒక్కొక్కరికి 150/- రూపాయలు, కట్ చేయాలని, రిజిస్ట్రార్లకు ఒక ఇంక్రిమెంటును కట్ చేయమని ఆదేశాలు ఇస్తే వారు హైకోర్టుకు వెళ్లినందువల్ల ఆ ఆర్డరును సస్పెండు చేశారు. ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటుంది? బి. ప్రశ్నలో 'లేదండి' అంటున్నారు. పరిశీలన 5 సంవత్సరాల నుంచి జరుగుతూవుందా? అవకతవకలు అంటే లేదు అంటున్నారు. హైకోర్టు ఆదేశాలు ప్రకారం హక్కు లేదు అంటున్నారు. 1994-95, 1995-96లో ముందు 5 సంవత్సరాలలో హైకోర్టు ఆదేశాలు ఏమీ లేవు. తప్పులు ఏమి జరిగినా ప్రభుత్వం చర్య తీసుకోవచ్చు. లేదు అంటున్నారు. హైకోర్టు ఆదేశాలు దానికి లేవు.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- అధ్యక్షా ఈ తప్పు వేయడం వైస్ ఛాన్సలర్ల మీద యాక్షన్ తీసుకోవడం ఉపలోకాయుక్త మాట యథార్థం. దాని మీద ప్రభుత్వం యాక్షన్ తీసుకొనేటప్పుడు వారు హైకోర్టుకు వెళ్లడం జరిగింది. హైకోర్టులో స్టే వచ్చింది. హైకోర్టులో తొందరగా స్పీడ్ అప్ చేయమని మేము కూడా పర్స్యూ చేస్తున్నాము. అక్కడ నుంచి వచ్చిన వెంటనే చర్య తీసుకొంటాము.

## జంఝావతి రిజర్వాయరువద్ద వృథాగా ఉన్న యంత్ర సామగ్రి

56-

*6762- శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):- పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విజయనగరం జిల్లాలోని జంఝావతి రిజర్వాయరు నిమిత్తం కొనుగోలు చేసిన కోట్లాది రూపాయల విలువైన బుల్-డోజర్లు, కంప్రెషర్లు, రోలర్లు, టిప్పర్లు, వాటర్ ట్యాంక్‌లు, ట్రక్కులు ఇతర యంత్ర సామాగ్రి వృథాగా పడిఉన్న విషయం వాస్తవమేనా;

(అ) ప్రభుత్వం, వాటిలో క్రొత్తవైన, అసలు వాడని కొన్ని యంత్రాలను అమ్మివేసి మరికొన్నింటిని అక్కడ నుండి తీసుకుపోయిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, మిగిలిన యంత్రాలను పరిరక్షించి, భవిష్యత్‌లో వాటిని ఉపయోగించుటకు తీసుకొన్న చర్యఏమి?

భారీ, మధ్య తరహా సాగునీటి శాఖమంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– (అ) ఈ యంత్రాలలో ప్రాజెక్టు కోసం కొత్తగా సేకరిచినవి, ఇతర ప్రాజెక్టులలో మిగులుగా భావించినవి వున్నాయి.

(ఆ) లేదండి.

(ఇ) లేదండి.

శ్రీ జి. బాబూరావు:– అధ్యక్షా, ఈ ప్రశ్నను కొంచెం తమరు శాంతంగా విని కాస్త సమయం ఇవ్వండి. ఇది రూ. 5 కోట్ల అవినీతి, హైటెక్ కుంభకోణం. ప్రెస్‌లో దీని తాలూకు వచ్చిన కటింగ్స్‌ను మీకు పంపిస్తున్నాను, ''సి.ఎమ్. గారి దృష్టికి యంత్రాల గోల్‌మాల్' (జంఝావతి, వెంగళరాయసాగర్, మడువలసలకు సంబంధించిన), "సి.ఎమ్. దృష్టికి మడువలస అవినీతి'' ఇవన్నీ తమరు ఒక్కసారి పరిశీలించండి. దీనిలో ఫోటోలు సైతం ఉన్నాయి.

(శ్రీ జి. బాబూరావు పంపిన పేపర్ కటింగ్స్‌ను మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అందుకున్నారు)

విజయనగరం జిల్లాలో ఎన్నడూ లేని క్రొత్త ఆనవాయితీ ఇప్పుడు మొదలైనది. కుంభకోణాలు చాలా స్పీడ్‌గా, ఉత్సాహంగా ముందుకుపోతున్నాయి. దీనిని అరికట్టవలసిన అవసరం ఉన్నది. జడ్.పి.పి.లో సిమెంట్, ఐరన్ కుంభకోణంనుండి మొదలుపెట్టిమడువలస యంత్ర సామగ్రి వేలం కుంభకోణం, ఆ తరువాత వరహాలగడ్డ కుంభకోణం, ఇప్పుడు జంఝావతి కుంభకోణం వెలుగులోకి వస్తున్నాయి. ఆ యంత్రాలు ఫోటోలు కూడా ఉన్నాయి, చూడండి. రూ. 55 లక్షల ఖరీదు చేసే బుల్‌డోజర్ ప్రొక్లెయినర్‌లు యొక్క రేటును కేవలం రూ. 1 లాక్షా 50 వేలకే ఫిక్స్ చేశారంటే అర్థం ఏమిటి? రూ. 55 లక్షలు ఎక్కడ, రూ. 11 లక్షా 50 వేలు ఎక్కడ? గత నెల 28వ తేదీనమడువలస యంత్రాలు వేలం వేయటం జరిగింది. దానికి ముందు 21వ తేదీన నేను సంబంధిత అధికారులకు అయ్యా, మీరు ఏ పేపర్లో ప్రకటన ఇచ్చారు, వేలం ఉన్నట్లు ఎవరికీ తెలియదు కనుక ఆపండని చెబితే ఆపలేదు. ఒక అడ్వకేట్ వకాల్తా ఇచ్చి అఫిడవిట్ దాఖలు చేసినా కూడా ఆపకుండా ఈ యంత్రాలను వేలం వేశారు. ఇంచుమించు రూ. 3 కోట్లు ఖరీదు చేసే యంత్రాలను కేవలం రూ. 7 లక్షలకే వేలం వేసి ఇచ్చివేయటం జరిగింది. ఈ విషయాన్ని మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అయినటువంటి కిష్టప్పగారు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోయి కేన్సిల్ చేయమని అన్నారు. కేన్సిల్ చేశారా, లేదా అనేది వేరే విషయం అనుకోండి. జంఝావతి గురించి ఒకటి మనవిచేయదలచుకున్నాను. ఇంచుమించు

ఎన్ని యంత్రాలు వేలానికి ఉన్నాయి? మంత్రిగారు చెప్పిన సమాధానం చూస్తే అవాస్తవం ఆడలేరు, వాస్తవం చెప్పలేదు అని అనిపిస్తోంది. చాలా చక్కగా, చాలా స్మార్ట్‌గా చెప్పారు. నేను అడిగేది ఏమంటే ఈ యంత్ర సామగ్రి ఎప్పటి నుండి వృధాగాపడి ఉంది? ఈ సామగ్రిని 4·11·97వ తేదీన వేలం వేసిన మాట వాస్తవమేనా? అవి ఎన్ని యంత్రాలు? రేటు ఎంతెంత? ఈ వేలం రద్దుచేశారని వింటున్నాము, అది నిజమేనా? రద్దుచేస్తే ఎవరు చేశారు? ఎందుకు రద్దుచేశారు? రద్దుచేసినట్లయితే మరలా వేలంపాట ఎప్పుడు నిర్వహిస్తారు? ఈ సమాధానాలు క్లియర్‌గా రావాలి. ఇది సుమారు రూ. 5 కోట్ల అవినీతి కుంభకోణం. ఒక వార్తాపత్రిక వారు దీనిని వెలుగులోకి తీసుకువచ్చారు. వరహాలగడ్డ వేలంపాట రద్దుచేశారని అంటున్నారు, రద్దుచేశారా? లేదా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, బహిరంగ వేలం 4·11·97వ తేదీ వేస్తామని డేట్ ఇచ్చాము. ఆ రోజు ఎవరూ పాల్గొనలేదు. మరలా వచ్చే నెలలో డేట్ ఇచ్చాము. ఎవరైనా పాల్గొని కావలసిన రేటుకు కొనుక్కోవచ్చు. దానిలో ఎటువంటి అవకతవకలు లేవు. ఆక్షన్ జరిగితే కదా, అవకతవకలు జరిగేది, అక్కడ ఆక్షనే జరగలేదు. 80 రకాల మెషినరీలు ఆ ఆక్షన్‌లో ఉన్నాయి. రేపు బాబూరావు పాల్గొని కొనుక్కున్నా ప్రభుత్వానికి అభ్యంతరం లేదని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. మదువలసకు సంబంధించి ప్లానింగ్ బోర్డ్ ఛైర్మన్, ఎమ్.ఎల్.ఏలు ఇచ్చిన కంప్లైంట్స్ మేరకు అబయన్స్‌లో పెట్టాము. ఇక్కడ నుండి ఇంజనీర్–ఇన్–ఛీఫ్‌ను పంపించి వాల్యుయేషన్ మరలా స్టడీ చేపించి అందులో అవకతవకలు జరిగితే దానిని కేన్సిల్ చేపించి మరలా రిటెండర్స్ పిలుస్తాము.

(అంతరాయం)

శ్రీ జి. బాబూరావు:– ఇది అవాస్తవం సర్. ఆ ఫోటోలు తమరు చూశారు కదా! 4వ తేదీన వేలం కేన్సిల్ చేశామని, దానికి కారణం ఎవరూ పాల్గొనటానికి రాకపోవటమేనని మంత్రిగారు అంటున్నారు. ఇది అన్యాయం, అబద్ధం, సారీ అవాస్తవం. ఆ రోజున అక్కడ పోట్లాటలు, కొట్లాటలు జరిగాయి. ఒక ప్రముఖ నాయకుడు పోయి బాక్సులలో వేసిన కవర్స్ తీసి చింపేశారు. సమాధానం లేకుండా ఎవరూ రాలేదంటే ఎట్లా? వేలంపాటకు ఎవరూ రాకుండా ఎక్కడైనా ఉంటుందా? ఇది నమ్మశక్యమా? ఈ వేలంపాటలన్నీ ప్రాజెక్ట్ దగ్గర వేయకుండా ఒకే ఆఫీసులో, ఒకే స్థలంలో, ఒకే వ్యక్తి పాడటం జరిగింది. ఇది వాస్తవం. ఆ ఫోటోలు చూడండి సర్. మదువలస ఎందుకు కేన్సిల్ చేశారో కూడా చెప్పమనండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– అధ్యక్షా, కోట్ల రూపాయలు కాజేసారు, సర్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా...

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, జంజావతిలో 80 యంత్రాలు పాతవి ఉన్నాయి. 80 యంత్రాలను ఆక్షన్‌కు పెట్టారు. ఓపెన్ ఆక్షన్‌లో ఎవరూ పాల్గొనకపోవడం వలన అప్పుడు ఏదీ డిస్పోజ్ చేయలేదు. వచ్చే నెల 11.12.97న మరలా ఆక్షన్‌కు డేట్ ఇచ్చాము. అందులో ఎవరైనా పార్టిసిపేట్ చేయవచ్చు. ఓపెన్ ఆక్షన్‌లో కూడా అప్పటికప్పుడే డిపాజిట్స్ చేసి పాల్గొనవచ్చు. న్యాయమైన ధరలకు పాడుకుని దీనికి న్యాయం చేయమని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– వరహాలగడ్డ మరొకటి ఉంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– నేను చెప్పాకనా, నువ్వు మధ్యలో లేచి చెబుతావా? ఒకటి అవనీయండి, అయిన తరువాత మరలా అడగండి. మదువలసకు సంబంధించి గౌరవసభ్యులు ప్లానింగ్ బోర్డులో లేవనెత్తిన విషయాన్ని ప్లానింగ్ బోర్డ్ ఛైర్మన్ ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ఆయన ఇంజనీర్–ఇన్–ఛీఫ్‌ను వెళ్లి అండర్ వాల్యుయేషన్ ఏమైనా ఉంటే పరిశీలించి చర్యలు తీసుకోమని చెప్పారు. అందువలన దానిని అబయన్స్‌లో పెట్టాము. లక్ష్మీనారాయణగారు అడిగినటువంటి వరహాలగడ్డ టెండర్స్ గురించి కూడా....

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అడిగిన తరువాత చెప్పండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఏమి అడుగుతారు? జంఝావతి మెషినరీ గురించి చెబుతుంటే మీరు టెండర్స్ గురించి అడుగుతారు, టెండర్స్ గురించి చెబుతుంటే మెషినరీ విషయం అడుగుతారు. అధ్యక్షా, లక్ష్మీనారాయణగారు చెప్పేటువంటి వరహాలగడ్డ టెండర్స్ డిటెయిల్స్ కూడా తెప్పించామని చెప్పాము. అవకతవకలు జెరిగితే దానిని కూడా కేన్సిల్ చేయటానికి ఈ ప్రభుత్వానికి అభ్యంతరం లేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– అవకతవకలు జరిగాయి సర్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మాట్లాడనీయండి.....

(అంతరాయం)

(ఈ సమయంలో శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, శ్రీ కె. బాపిరాజు, శ్రీ జి. బాబూరావులు పోడియంవద్దకు వెళ్లి మిస్టర్ డెప్యూటీ స్పీకర్‌తో వాదులాటకు దిగారు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- కోట్ల రూపాయల్లు పంచుకున్నారు సర్.

శ్రీ డి. బాబూరావు:- కేన్సిల్ చేశామని అంటున్నారు, తప్పు ఉందని అంటున్నారు.

(అంతరాయం)

(కొద్ది విరామానంతరం శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, శ్రీ కె. బాపిరాజు, శ్రీ డి. బాబూరావులు తమతమ సీట్ల వద్దకు వెళ్ళిపోయారు)

11.30 ఉ. శ్రీ కె. లక్ష్మీనారాయణ:- అధ్యక్షా....

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి:- రెండున్నర గంటల నుంచి క్వశ్చన్ అవర్ ఏమిటి సర్?

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- సర్, రాష్ట్రంలో ఏడు కోట్ల మంది ప్రజలు ట్యాక్స్ కడుతున్నారు. కాని వాటిని కొంతమంది ఎమ్మెల్యేలు పంచుకుంటున్నారు. ఎక్కడో రాయలసీమలో విన్నాం కాని అది విజయనగరానికి కూడా ప్రాకింది. ఈ వరహాలగడ్డ రిజర్వాయర్‌కు 42 మంది టెండర్ షెడ్యూళ్ళు వేశారు. ముగ్గురు ఎమ్మెల్యేలు గెస్ట్ హౌస్‌లో కూర్చొని ఆ 42 మంది చేత బలవంతంగా టెండర్లను విత్‌డ్రా చేయించి ఒక్కొక్కరికి 75,000 రూపాయల చొప్పున ఎస్.ఐ. సమక్షంలో చెక్కులు ఇచ్చారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దానికీ, దీనికీ సంబంధం లేదు కదండీ.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- సంబంధం ఉంది సర్. 45 శాతం లెస్‌కు టెండర్ వేసినా దానిని 25 శాతం ఎక్సెస్‌కు ఇప్పించారు. దానివల్ల ప్రభుత్వానికి కోటి రూపాయలు నష్టం సర్. నల్గొండ జిల్లాకు చెందిన రాయ్ చౌదరి ఇచ్చిన చెక్కులు మేము ఇస్తాము సర్. ఎమౌంట్ లేకున్నా చెక్కులు ఇచ్చారు. దీనిపైన హౌస్ కమిటీని వేయమనండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ లక్ష్మీనారాయణగారు వరహాలగడ్డ రిజర్వాయర్ టెండర్ల గురించి చెప్పారు. దాని విలువనే ఒక కోటి 70 లక్షల రూపాయలు. కోటి రూపాయల కుంభకోణం జరిగిందంటున్నారు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- హౌస్ కమిటీని వేయమనండి, మేము ప్రూవ్ చేస్తాము.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- ఈ న్యూస్ ఐటం నా దృష్టికి వచ్చిన వెంటనే ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీని ఎంక్వయిర్ చేసి రిపోర్ట్ ఇవ్వమని చెప్పాను. రిపోర్ట్ రాగానే ఆ విషయం రుజువైతే ఆ టెండర్లను క్యాన్సిల్ చేస్తాము.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:– లేదు సర్. ఇందులో ముగ్గురు ఎమ్మెల్యేలు డబ్బు పంచుకున్నారు. దాని మీద హౌస్ కమిటీని వేయమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– టెండర్లను క్యాన్సిల్ చేస్తామని చెబుతున్నారు కదా.

(ఈ దశలో శ్రీ కె. లక్ష్మీనారాయణగారు స్పీకర్ స్థానానికి వెళ్లి హౌస్ కమిటీని వేయమని డిమాండ్ చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎంక్వయిరీ చేయించి రిపోర్ట్ వచ్చిన తరువాత రుజువైతే క్యాన్సిల్ చేస్తామంటున్నారు కదా.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:– ఎన్ని రోజులలోపల ఎంక్వయిరీ చేయిస్తారో చెప్పమనండి.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:– అయిదారు రోజుల లోపల చేయిస్తాము. ఈ శాసన సభ సమావేశాలు ముగిసే లోపల ఎంక్వయిరీ చేయించి రుజువైతే క్యాన్సిల్ చేయిస్తాము.

(మంత్రిగారు ఇచ్చిన సమాధానంతో సంతృప్తి చెందిన అనంతరం శ్రీ కె. లక్ష్మీనారాయణగారు తన స్థానానికి తిరిగి వెళ్లారు)

శ్రీ జి. బాబూరావు:– టెండర్ బాక్సుల విషయం కూడా చెప్పమనండి సార్.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, చీఫ్ ఇంజనీరు ఆఫీసుతో పాటు ఎస్.ఇ. ఆఫీసులో కూడా టెండర్ బాక్సులను ఏర్పాటు చేస్తాము.

## సాంప్రదాయేతర విద్యుచ్ఛక్తి

57–

*5030– సర్వశ్రీ ఎం. శశిధర్‌రెడ్డి (సనత్‌నగర్), డి. నాగేందర్:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సౌరశక్తినుండి, వాయుశక్తినుండి సాంప్రదాయేతర విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయుటకు వ్యవసాయ, పారిశ్రామిక వ్యర్థాలను పునర్ వినియుక్తంచేసి విద్యుచ్ఛక్తిని తయారు చేయుటకు కూడా ప్రభుత్వం తలపెట్టిందా;

(ఆ) అయినచో, అట్టి పథకాల వివరాలు ఏమి?

ముఖ్యమంత్రి తరఫున భారీ, మధ్య తరహా నీటిపారుదల శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (అ) అవునండి.

(ఆ) 1. నిరంతరంగా సాంప్రదాయేతర ఇంధనం పొందే ప్రాజెక్టులకు అంటే గాలి, బయోమాస్, కో-జనరేషను మునిసిపల్ వ్యర్థ పదార్థాల ఆధారంగా నడిచే ప్రాజెక్టులకు ఈ క్రింది ప్రోత్సాహకాలను ప్రభుత్వం ప్రకటించింది.

| | |
|---|---|
| 1. విద్యుత్ కొనుగోలు ధర | - రూ. 2.25/- |
| 2. పెరుగుదల | - 1997-98 ప్రాతిపదిక సంవత్సరంగా సంవత్సరానికి 5 శాతం. కి.శ. 2000 వరకు ప్రతి సంవత్సరం ఏప్రిల్, 1వ తేదీన సవరించాల్సి వుంటుంది. |
| 3. వీలింగు ఛార్జీలు | - 2 శాతం |
| 4. మూడవ పార్టీ అమ్మకాలు | - ఎపిఎస్ఇబి, హెచ్‌టి టారిఫ్ కంటే తక్కువ కానటువంటి టారిఫ్ అనుమతించడమయింది. |
| 5. బ్యాంకింగు | - 12 నెలల వరకు అనుమతించడమయింది. |
| 6ఏ. కాప్టివ్ వినియోగం | - 2 శాతం బ్యాంకింగు చార్జీలపై సంవత్సరం అంతటా అనుమతించడమయింది. |
| 6బి. మూడవ పార్టీ అమ్మకం | - ఆగస్టు నుండి మార్చి వరకు 2 శాతం బ్యాంకింగు చార్జీలపై అనుమతించడమయింది. |

2. 20 ఎండబ్ల్యు వరకు సాంప్రదాయేతర ఇంధన ప్రాజెక్టులకు మంజూరు ఇవ్వటానికి 'నెడ్‌కాప్' అధికారం కలిగివుంది.

3. సౌర శక్తిచే పనిచేసే పరికరాలు అంటే కుక్కర్లు, లాంతర్లు, ఇళ్ళలోని దీపాలు, వీధి దీపాలు 'నెడ్‌కాప్' ద్వారా సబ్సిడి ధరలకు అమ్మడం జరుగుతున్నది.

4. సాంప్రదాయ విద్యుత్/శిలాజ ఇంధనాలను పరిరక్షించటం కొరకు అన్ని పబ్లిక్ రంగ, పెద్దతరహా, మధ్యతరహా పరిశ్రమలలో సౌరశక్తితో నీటిని వేడిచేసే పద్ధతులను తప్పనిసరిగా వినియోగించాలని ఆదేశాలను జారీ చేయడం జరిగింది.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, మంత్రిగారు ఎ. ప్రశ్నకు 'అవునని' బి-ప్రశ్నకు 'ప్రభుత్వం ఇస్తున్న ఇన్‌సెంటివ్స్' గురించి చెప్పారు. తమరి ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే ఈ సాంప్రదాయేతర ఇంధన ప్రాజెక్టుల క్రింద ఎన్ని ప్రయివేట్ పార్టీలకు అనుమతినిచ్చారు? అందులో ఎన్ని ఎగ్రిమెంట్ అయ్యాయి? సాంప్రదాయేతర ఇంధన ప్రాజెక్టు క్రింద పవర్ జనరేషన్ చేయడానికి సోర్సెస్ ఏమిటి? అలా పవర్ జనరేషన్ ఎంకరేజ్ చేయడానికి ప్రభుత్వం ఇస్తున్న బడ్జెటరీ సపోర్టు ఎంత? ఇన్‌సెంటివ్స్ ఎంత? రాబోయే సంవత్సరానికి దీనిప్పైన బడ్జెట్ ఎలొకేషన్ ఎంత?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గాలి, బయోమాస్, కో-జనరేషన్, సౌర విద్యుత్తు మీద ప్రకటించిన రాయితీలను గురించి చెప్పడం జరిగింది. ఇప్పటివరకు 52.20 ఎండబ్ల్యు ఉత్పత్తి జరిగింది. అదేవిధంగా కో-జనరేషన్‌లో ప్రయివేట్ ఏజన్సీస్ కొన్ని వచ్చాయి. తణుకులోని మెసర్స్ గౌతమీ వారికి లైసెన్స్ ఇవ్వడం జరిగింది. దీనికి రు. 35 లక్షలు ప్లాన్‌లో కేటాయించడం జరిగింది. భవిష్యత్తులో దీనికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి సాంప్రదాయ ఇంధనాన్ని తగ్గించడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

## ILLEGAL TRANSFER OF LAND TO JUARI CEMENT COMPANY CUDDAPAH DISTRICT

58-

*6913-Q.- Sarvasri V. Chennaiah (Kodur) and G. Veera Siva Reddy:- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact that the Texmaco Company at Yerraguntla in Cuddapah District has been taken over by the Juari Cement Company;

(b) whether it is also a fact that the Texmaco Company has transferred over 1200 acres of land occupied by it to the Juari Company; and

(c) if so, the 1200 acres of land which was transferred by the Texmaco Company will be taken over by the Government and handed over to the landlords since the transfer of the land without permission from the Government is illegal as per Section 44 of the Land Acquisition Act?

Minister for Major Industries Sri Basheeruddin Babu Khan:- (a) Yes Sir.

(b) No Sir. The request of the Company is under examination of the Government.

(c) Does not arise.

శ్రీ జి. వీరశివారెడ్డి:- అధ్యక్షా, కడప జిల్లా ఎర్రగుంట్లలోని టెక్స్మాకో కంపెనీ వారి 1200 ఎకరాల భూములను జువారి సిమెంట్ కంపెనీ వారు రు. 135 కోట్లకు ఖరీదు చేశారు. ఆ భూముల కొనుగోలుకు సంబంధించి ఎటువంటి రిజిస్ట్రేషన్ చేసుకోకుండా 14 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఫీజు క్రింద రావలసినది రాకుండా రెండు సంవత్సరాల నుండి ఆ భూముల్లో మైనింగ్ చేస్తున్నారు. ల్యాండ్ ఎక్విజిషన్ యాక్టు సెక్షన్ 44 ప్రకారం ఏ కంపెని అయినా ఏ ఇతర కంపెనీ భూములను కొనడం గాని, దారాదత్తం గాని చేయకూడదు. ప్రభుత్వానికి రావలసిన 14 కోట్ల రూపాయల రాబడిని రాకుండా చేసి కేవలం ఒక అభ్యర్థన పత్రం పంపించి ఆ కంపెని అక్కడ మైనింగ్ చేసుకుంటున్నది. ఇది భూసేకరణ చట్టం ప్రకారం నేరం. నేను రెవిన్యూ మంత్రిగారిని ప్రశ్న అడిగాను. రెవిన్యూ మంత్రిగారే సమాధానం చెప్పాలి. పరిశ్రమల మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. దయచేసి దీనిని పోస్ట్పోన్ చేయండి. లేకపోతే రెవిన్యూ మంత్రిగారి చేత జవాబు ఇప్పించండి. రెవిన్యూ యాక్టు ప్రకారం ఇది చట్టవిరుద్ధం. జువారి కంపెనీ వారు ప్రభుత్వ భూముల్లో మైనింగ్ చేస్తున్నారు. దీనిని పోస్ట్పోన్ చేయండి అధ్యక్షా.

Sri Basheeruddin Babu Khan:- Sir, the question does not arise. The matter is earlier referred to the Revenue Department. But the matter does not pertain to the Revenue Department. The Industries Department is concerned with the matter. Earlier the land has been acquired for Texmaco Company. Earlier the Company set up cement plant. Later the Company has gone sick and the reasons are well known to the Hon'ble Members including the Hon'ble Member who has put the question. Because it has fallen sick the Texmaco Company sold this land to Zuari Agro chemeicals Limited in July, 1995 and they are in possession of the land. This Company has purchased the property and the entire compensation in respect of the land has been paid to the ryots. Therefore, the question of giving the land back to the ryots, does not arise. The said land belongs to the Zuari Agro Chemeicals Ltd. Company. The land is transferred from one management to

another. It is a question of transfer of land. The matter is dealt with under section 44(a) of the Land Acquisition Act. This Government is examining to allow them to transfer the land in the name of new Company. The matter is with overnment and it will be examined.

## గ్రామపంచాయితీలచే కొనుగోళ్లలో అవకతవకలు

59-

*6475- సర్వశ్రీ బి. పుల్లయ్య (మహబూబాబాద్), డి. చినమల్లయ్య (ఇందుర్తి) సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- పంచాయితీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గ్రామపంచాయితీలు, పురపాలక సంఘాలు కొనుగోలు చేయుచున్న విద్యుత్ సామాగ్రి మరియు పరికరాలకు మార్కెట్‌లో ఉన్న ఎం.ఆర్.పి. చిల్లర ధరలకన్నా ఎక్కువ ధరను చెల్లిస్తూ, ప్రజాధనాన్ని దుర్వినియోగ పరముచున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

(ఆ) ప్రజల నుండి, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులనుండి ప్రభుత్వానికి ఏమైనా ఫిర్యాదులందినవా;

(ఇ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యఏమి;

(ఈ) అట్టి అవకతవకలను అరికట్టుటకు ప్రభుత్వం యోచిస్తున్నదా?

పంచాయితీరాజ్ శాఖమంత్రి(డా. కోడెల శివప్రసాదరావు):- (అ) లేదండి.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

11.40 శ్రీ బి. పుల్లయ్య:- అధ్యక్షా, మున్సిపాలిటీలలో, గ్రామ పంచాయితీలలో ఎలక్ట్రిసిటీ గూడ్స్ విషయంలో పెద్దఎత్తున ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు ఎం.ఆర్.పి. కంటే, సాధారణంగా మార్కెట్‌లో వున్న రిటెయిల్ ప్రైస్ కంటే ఎక్కువ ధరతో

ఈ కొనుగోలు జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఈవిధంగా జరుగుతోంది. ముఖ్యంగా మా జిల్లాలో ప్రజాధనం ఎక్కువగా దుర్వినియోగం అవుతోంది. మా తరఫున కూడా ఎన్నో ఫిర్యాదులను పంపించడం జరిగింది. దానిమీద ప్రభుత్వం ఏవయినా చర్యలు తీసుకుంటుందా? లేదంటే, ఒక సభాసంఘాన్ని వేస్తే మేము రుజువు చేయడానికి సిద్ధంగా వున్నాం.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, నాకున్న సమాచారం ప్రకారం మున్సిపాలిటీలలో, గ్రామ పంచాయితీలకు కావలసిన ఎలక్ట్రికల్ గూడ్స్‌ను కొనుగోలు చెయడానికి జిల్లా స్థాయిలో కలెక్టర్ నాయకత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. డిపిఓ కన్వీనర్‌గా వుంటారు. ఎం.ఆర్.పి.ను దృష్టిలో వుంచుకొని టెండర్లను పిలవడం జరుగుతుంది. తక్కువ రేట్లు కోట్ చేసిన వారికి టెండర్లు యివ్వడం జరుగుతుంది. ఖమ్మం, వరంగల్ జిల్లాలో టెండర్స్ సిండికేట్‌గా ఏర్పడి ఎం.ఆర్.పి. కంటె ఎక్కువగా కోట్ చేయడం జరిగిందనే విషయం మా దృష్టికి రాలేదు. మున్సిపాలిటీలు, గ్రామ సర్పంచుల అవసరాల మేరకు డిపిఓ కొనుగోలు చేయడం జరుగుతోంది. ఎక్కడయినా అవకతవకలు జరిగినట్లు తెలిస్తే, మాదృష్టికి తీసుకవస్తే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సభాసంఘం రుజువు చేస్తామని వాళ్ళు అంటున్నారు కదా సార్. రుజువు చేస్తామని సభాసంఘాన్ని అడిగారు, కాబట్టి సభాసంఘాన్ని వేయండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- టెండర్లలో ఎం.ఆర్.పి. కంటే ఎంత ఎక్కువ చెల్లిస్తున్నారో చెప్పమనండి అధ్యక్షా.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, సభాసంఘాన్ని వేయమని కోరుతున్నారు.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- గౌరవసభ్యులకు యింతకుముందే జిల్లాస్థాయిలో వీటిని కొనుగోలు చేయడానికి ఒక కమిటి వుందని చెప్పాను. టెండర్స్‌ను పిలిచినపుడు కొంతమంది సిండికేట్‌గా ఏర్పడి ఎం.ఆర్.పి. కన్నా ఎక్కువగా రేట్లను కోట్ చేశారని చెబుతున్నారు. అటువంటి టెండర్లను ఫైనలైజ్ చేయలేదు, ఎటువంటి కొనుగోలు జరుగలేదని మనవి చేస్తున్నాను. అవకతవకలు జరిగినట్లు మా దృష్టికి వస్తే, తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- గౌరవ కాంగ్రెస్‌పక్ష నాయకులు, సభ్యులు ఆరోపణ చేస్తున్నారు. సభాకమిటీ వేస్తే రుజువు చేస్తామని అంటున్నారు. సభాసంఘాన్ని వేసి, విచారించి వాస్తవాలను వెలికితీయండి. ఇందుకు ప్రభుత్వం వెనక్కు పోవడం ఎందుకు?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాధనం దుర్వినియోగం జరుగుతోందని యిందులో మెన్షన్ చేశారు. ఎక్కడా స్పెసిఫిక్‌గా ఒక ప్రాంతంలో అని చెప్పలేదు. నేను కోరేదేమంటే, రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధంగా జరుగుతోందని చెప్పడానికి వీలులేదు. ఎక్కడయినా దుర్వినియోగం జరిగినట్లు గౌరవసభ్యులు నా దృష్టికి తీసుకవస్తే, ఒక ఉన్నతాధికారి చేత విచారణ చేయించి, దోషులుగా రుజువు చేయబడిన వారిమీద తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఖమ్మంజిల్లాలో గిరిజనుల భూవివాదాలు

60-

*6639- సర్వశ్రీ కె. బొజ్జి (భద్రాచలం), ఎస్. వెంకటవీరయ్య (పాలేర్), పాటూరు రామయ్య, ఎం.ఎ. గఫూర్, డి. రాజగోపాల్ (అచంట), ఎన్. రామమోహన రావు (మంగళగిరి):- రెవెన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) దమ్మాపేట్ మండలం లచ్చాపురం గ్రామంలోవలెనే, హక్కుల రికార్డులను తారుమారు చేయుటక్కై రెవెన్యూ అధికారులను ప్రభావితం చేస్తున్న గిరిజనేతరుల కారణంగా సత్తుపల్లి, పెనుబల్లి, వెంసూరు, దమ్మాపేట, అశ్వారావు పేట, కల్లూరు మండలాలలోని గిరిజనులు తమ భూమిపై హక్కులు కోల్పోతున్నారనే విషయం వాస్తవమేనా;

(ఆ) 1997, ఫిబ్రవరిలో జిల్లా పాలానాదికారులకు భూసమస్యలపై వేలాది అర్జీలు సమర్పింపబడినవను విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఈ విషయమై ఏదైనా విచారణను నిర్వహించి చర్యను తీసుకొన్నారా;

(ఈ) అయినచో, అందుకు సంబంధించిన వివరములేవి?

రెవెన్యూ శాఖమంత్రి శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- (అ) లేదండి. దమ్మపేట మండలం, లచ్చాపురం గ్రామంలోని హక్కుల రికార్డును తారుమారు చేసే సంఘటన ఏదీ జిల్లా పరిపాలన యంత్రాంగం దృష్టికి రాలేదు.

(ఆ) అవునండి. భూమి సంబంధిత అనేక సమస్యలను తెలియజేసే ఒక పుస్తకాన్ని ఖమ్మం జిల్లా కలెక్టరుకు సమర్పించడం జరిగింది.

(ఇ, ఈ) సంబంధిత మండల రెవిన్యూ అధికారులు ఈ పిటిషన్లను పరిశీలిస్తున్నారు. నియమాల ప్రకారం వీరిపై చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ ఎస్. వెంకటవీరయ్య:- అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో వున్న భూసమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకరావడానికి, యిరవై వేల ఒక వంద ఎకరాల మిగులు భూమి విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకరావడానికి పదునాలుగువేల దరఖాస్తులతో ఒక వినతి పత్రాన్ని ఫిబ్రవరిలో ఆయనకు సమర్పించడం జరిగింది. జిల్లా ప్రణాళికా సంఘం మీటింగ్‌లో మా జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుగారు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక కమిటీని వేయడం జరిగింది. అదేవిధంగా ఆర్.డి.ఓ. లెవెల్‌లో ప్రత్యేకంగా ఈ దరఖాస్తులను పరిశీలించడానికి ఒక కమిటీని వేశారు. వాస్తవంగా గిరిజనుల భూములకు సంబంధించి 1/70 యాక్టు వున్నప్పటికీ కొన్ని గ్రామాలలో రికార్డులను తారుమారు చేస్తున్నారు. లచ్చాపురం గ్రామంలో చంటి అనే వ్యక్తి భూమికి సంబంధించిన రికార్డులను తారుమారు చేస్తే, 20 సంవత్సరాల క్రితం ఒక దరఖాస్తును రెవెన్యూ అధికారులకు సమర్పించినా యింతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. 1/70 యాక్టు వున్నప్పటికీ గిరిజనుల భూములను గిరిజనేతరుల భూములుగా తారుమారు చేస్తున్నారు. ఈవిధంగా చేయడం వల్ల గిరిజనులకు, గిరిజనేతరుల మధ్య వివాదాలు రావడానికి అవకాశం వుంది. జాయింట్ కలెక్టర్ మరియు ఆర్.డి.ఓ. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీలు ఒక టైము బౌండ్ ప్రోగ్రామును ఫిక్సు చేసి ఈ సమస్యలను పరిష్కరించాలని నిర్ణయించడం జరిగింది. అయితే దాని ప్రకారం సమస్యలు పరిష్కరించబడలేదు. భూసమస్యలను పరిష్కరించడానికి మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో సర్వేయర్లను ఏర్పాటు చేస్తే, సర్వే జరిపిన తర్వాత యిద్దరూ వేరువేరు వివరాలు చూపించడం వల్ల వివాదాలు వస్తున్నాయి.

11.50 ఉ. శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, 766 కేసులకు సంబంధించిన రిప్రజెంటేషన్స్ జిల్లా యంత్రాంగానికి ఇవ్వడం జరిగింది. అన్ని రిప్రజెంటేషన్సు పరిశీలించడం జరిగింది. 77 కేసులను సెటిల్‌మెంట్ చేశారు. వాటిలో ఫారెస్టుకు, రెవెన్యూకు సంబంధించినవి కొన్ని కేసులు ఉన్నాయి. ఫారెస్టుకు సంబంధించిన వాటిలో బౌండరీస్‌కు సంబంధించినవి ఉన్నాయి. వాటన్నిటిని డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషన్ చాలా ప్రొంప్టుగా కనుక్కోవడం జరిగింది. ప్లానింగు బోర్డు మీటింగులో వాటి మీద చర్చ జరిగింది. తరువాత డివిజనల్ లెవెల్‌లో మీటింగు కండక్టు చేసి మిగిలిన కేసులను పరిష్కరిస్తాము. మిగిలిన పెండింగు కేసులను త్వరలో పరిష్కరిస్తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## జీరో అవర్

శ్రీ ఎమ్. కోదండ రెడ్డి:- అధ్యక్షా, ఈ రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో సాలీనా సుమారు రెండు వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు నష్టము వస్తున్న విషయము ఈ సభ ముందు మా పార్టీ పక్షాన తెలియచేయాలనుకున్నాను. ఈ

సభలో ముఖ్యమంత్రిగారు కూడ ఉంటే బాగుండేది. నేను మీద్వారా ఆర్థిక శాఖమంత్రిగారికి మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు దీనికి సంబంధించి చాలా సందర్భాలలో చాలా సమయం తీసుకుని చెప్పారు. ఈ శాసన సభలో, సెక్రటేరియలట్‌లో, రాష్ట్రం నలుమూలలా సభలు సమావేశాలు పెట్టి కొన్ని పత్రాలు పంచడం జరిగింది. రాష్ట్ర ఖజానాను ఏ విధంగా పెంచాలని, రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలని పలు సందర్భాలలో చెప్పారు. మరియు బడ్జెట్ సమావేశాలలో కూడ చెప్పారు. అందువల్ల శాసన సభలో ముఖ్యమంత్రిగారు, ఆర్థికశాఖ మంత్రిగారు, ఎక్సైజ్ శాఖమంత్రిగారు కూడ ఉంటే బాగుంటుందని' మా పార్టీ భావిస్తోంది. ఈ రెండు వేల కోట్ల రూపాయలు ఏ విధముగా నష్టం జరిగిందో చెప్పాలనుకున్నాము. ఈ అక్రమ సారా వ్యాపారము రాష్ట్రములో చాలా పెద్దయెత్తున జరుగుతోంది. అక్రమసారాను అరికట్టాలని ప్రభుత్వానికి ఎన్నో సూచనలు చేశాము. రెండు సంవత్సరాల 11 నెలల్లో ఈ ప్రభుత్వము ఎన్నడూ మా సూచనలను పట్టించుకోలేదు. చివరకు మొన్న ఆధారాలతో సహా చీప్ లిక్కర్ గురించి ఎంతమంది మంత్రులకు సంబంధాలున్నాయో, ఎంతమంది శాసన సభ్యులు ఈ వ్యాపారము చేస్తున్నారో, ఏ ఏ రాజకీయ పక్షాలకు సంబంధం ఉన్నదనేది ఒక వార్తా పత్రికలో వివరాలతో వచ్చింది. దాని పైన రాష్ట్రంలో అన్ని రాజకీయ పక్షాలు స్పందించి దాని పైన వివరాలు రాబట్టడానికి చాలా ప్రయత్నాలు చేశారు. దానిలో మా పార్టీ పక్షన మేము ముఖ్యమంత్రిగారిని అడిగాము. ఈ అక్రమ వ్యాపారంలో ఎవరికి సంబంధం ఉందో బయట పెట్టమని ప్రభుత్వాన్ని కోరాము. ఆ రోజు ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. ఆ రోజు దానికి సరైన సమాధానం రాలేదు. ఆఖరికి శాసనసభ ముగించే సమయానికి సంతకం లేని, ఏవిధమైన ప్రభుత్వ ఆమోదము లేని లిస్టు శాసనసభ ముందు ఉంచి వెళ్ళి పోయారు. స్పీకర్‌గారు మాట్లాడుతూ దాని వివరాలు కావాలంటే మరొక సంధర్భంలో అడగమని, ప్రభుత్వము తప్పకుండా సమాధానము ఇస్తుందని నమ్మకముగా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇంత పెద్ద ఎత్తున నష్టం జరుగుతుంటే మాకంటే ముందు ప్రభుత్వం స్పందించాలి.

(అంతరాయము)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— డబ్బు ఉంటే కద సర్ మిగతా విషయాలు.

శ్రీమతి యన్. లక్ష్మీపార్వతి:— అందరికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. మొన్న స్పీకర్‌గారు పర్మిషన్ ఇచ్చారు. ప్రభుత్వం సైడు నుంచి ఏమీ రాలేదు.

శ్రీ ఎమ్. కోదండ రెడ్డి:— సర్, ఒక లిస్టు ఇచ్చారు. దానిలో కొన్ని పేర్లు కొట్టివేసి చేతితో వ్రాసిన వ్రాతలు ఉన్నాయి. శ్రీ నర్సింహారెడ్డి, బైరెడ్డి రాజశేఖర రెడ్డిగారు, భూమా నాగిరెడ్డిగారి భార్య దాని మీద అబ్జక్షన్ చేశారు. కోదాడ శాసన సభ్యుడు శ్రీ చందర్‌రావు కూడా అబ్జక్షన్ చేశారు. దాని పైన విచారణ జరిపించమని అన్నాము. ఈ లిస్టు సరైనది కాదు. సరైన లిస్టు పెట్టాలి. మరియు ముఖ్యమంత్రిగారు

మాట్లాడుతూ ఎంత పెద్ద వార్మైనా, ఎవర్మైనా సరే వదలిపెట్టమని వారి భరతం పడతామని ప్రభుత్వపరంగా చెప్పి నాలుగురోజులు అయింది. ఇప్పటివరకు దాని ఊసు ఎత్త లేదు. అసలైన లిస్టును సభ ముందు పెట్టాలి. శ్రీ వైరెడ్డి రాజశేఖర రెడ్డి జీరో అవర్‌లో మాట్లాడతూ తన నిజాయితీని ప్రూవ్ చేసుకోవడానికి విశ్వ ప్రయత్నము చేశారు. దీనిలో ప్రభుత్వాధికారులు పెద్దయెత్తున లంచాలకు అలవాటు పడ్డారని, మా వాళ్లు కూడ ఈ వ్యాపారము చేస్తుంటే వాళ్ల మీద చర్య తీసుకోమన్నాననే కక్షతో నా పేరు కలంతో వ్రాశారని అభియోగం చేశారు. సిబిఐ ఎంక్వైరీ పెట్టమని అడగటం జరిగింది. రాష్ట్రంలో మొట్టమొదటి నుంచి చీప్ లిక్కర్ వ్యాపారము కృష్ణా జిల్లాలో ఎక్కువగా జరుగుతోంది. ముందు దానిని అరికట్టండి. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన లిస్టులో శ్రీ భూమా నాగిరెడ్డి, ఎమ్.పి. గారి పేరు ఉన్నది.

(అంతరాయము)

దానిప్పైన సుబ్బారెడ్డిగారు పత్రికా ప్రకటన చేస్తూ "అవును అక్రమ మద్యం వ్యాపారము చేశాము. సురేందర్‌బాబును ట్రాన్స్‌ఫర్ చేయించాము. చీప్ లిక్కర్ వ్యాపారము చేయకపోతే మా మనుగడ లేదని" అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రొహిబిషన్ పెట్టినప్పుడు, మద్య నిషేధం సడలించిన తరువాత మేము సాక్ష్యాధారాలు లేకుండా మాట్లాడటం లేదు. శాసనసభలో దానిప్పైన ఎప్పుడైతే మాట్లాడారో, సమావేశం అవ్వాలన్నారో ఈ మధ్య కాలంలో ప్రభుత్వం ఒక జి.ఓ. విడుదల చేసింది. దాని యొక్క జి.ఓ. నెం. 1251, తేదీ 19-7-1997. దీనికి ఒక కమిటీ వేశారు. ఈ కమిటీ గ్త్రైడులైన్సు మీరు తయారు చేయమన్నారు. రాష్ట్రంలో స్టార్ హోటల్సుకు కాని, టూరిస్టులకు కానీ, క్లబ్‌లకు కాని...

12.00 మ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కోదండ రెడ్డిగారూ, జీరో అవర్‌లో మీరు ఇంతసేపు మాట్లాడితే ఎట్లా? మీరు ఇంత సేపు మాట్లాడితే వేరే వారు కూడా మాట్లాడతారు. మీరు సీనియర్, మీకు నేను చెప్పవలసిన అవసరం లేదు. డ్రాఫ్ట్ మీద మాట్లాడండి. 2.00 గం.లకు హౌజ్‌ను ఎడ్జర్న్ చేయవలసి వుంది.

శ్రీ యం. కోదండ రెడ్డి:- అధ్యక్షా, నేను బురద చల్లడానికి మాట్లాడడం లేదు. ఐదు వేల కోట్ల రూపాయల మేరకు ఈ రాష్ట్ర ప్రజల నడ్డి విరిగే విధంగా కొత్తగా పన్నులు వేస్తున్నారు. అందువల్ల సాలీనా రెండు వేల కోట్ల రూపాయల మేరకు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు, దీనిని ఆపండి అని ప్రభుత్వానికి మేము మొరపెట్టుకొంటే తప్పా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు 12 అయింది, కమిటీ హాల్‌లో తెన్నేటి విశ్వనాథంగారి ఫోటో ఆవిష్కరణ వుంది. అందువల్ల ఇప్పుడు టీ బ్రేక్ వుంటుంది కాబట్టి తొందరగా ముగిస్తే బాగుంటుంది....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- లిస్టు ఉంది, దానిని బయటపెట్టమన్నాం....

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా...

శ్రీ యం. కోదండ రెడ్డి:- అశోక్ గజపతిరాజుగారూ, మీరు తప్పకుండా జవాబు చెప్పండి. అయితే నేను పూర్తి చేసిన తరువాత మాట్లాడండి, ఓపిక వుండాలి...

(అంతరాయం)

శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- అధ్యక్షా...

శ్రీ యం. కోదండ రెడ్డి:- ఈ జి.ఓ.ను ఆధారం చేసుకొని సర్క్యులర్ నెం. బి 100/97/సి.ఆర్. డేటెడ్ 17.9.97ను జారీ చేశారు.

'A.P. Travel and Tourism Development Corporation Limited are permitted to buy permissible quantities of IMFL from the retail dealers in order to cater to the needs of the tourists'-- ని ఒక సర్క్యులర్ జారీ చేశారు. అసలు ప్రభుత్వ విధానం ఏమిటి? ప్రొహిబిషన్‌ను ఎత్తివేసిన తరువాత చట్టంలో చేసిన మార్పులు ఏమిటి? చట్టానికి అనుగుణంగా కాకుండా చట్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వం సర్క్యులర్ ఇచ్చి - టూరిస్టు హోటల్స్‌ను ఎవరైతే నిర్వహిస్తున్నారో వారి దగ్గర, ఒక్కొక్కరి దగ్గరనుంచి 50 లక్షలకు తక్కువ కాకుండా ఎక్సయిజ్ మినిస్టరుగారు డబ్బు తీసుకొని చట్టానికి వ్యతిరేకంగా పర్మిషన్ ఇచ్చారు...

(అంతరాయం)

నా దగ్గర ఆధారాలు ఉన్నాయి, నేను నిరాధారంగా మాట్లాడడంలేదని మనవిచేస్తున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- జీరో అవర్‌లో ఎంతసేపు మాట్లాడతారు...

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- దయచేసి కూర్చోండి, సమాధానం చెపుతాను...

శ్రీ యం. కోదండ రెడ్డి:- నేను వట్టిగా ఎలిగేషన్స్ చేయడం లేదు. ఎక్సయిజ్ మినిస్టరుగారు చట్టానికి, గైడ్‌లైన్స్‌కు వ్యతిరేకంగా సర్క్యులర్ జారీ చేసి ఎక్కడైతే చట్టపరంగా పర్మిషన్ ఇవ్వకూడదో, ఎక్కడైతే మద్యం విక్రయించకూడదో అలాంటి చోట్ల

నేషనల్ ప్రైవేటపై ఎక్కడపడితే అక్కడ విక్రయించడానికి సర్క్యులర్ ద్వారా పర్మిషన్ ఇచ్చి 10 కోట్ల రూపాయలు ఎక్సైజ్ మినిస్టరుగారు ముడుపులు తీసుకొన్నారు ··

(ఈ సందర్భంలో మైక్ కనక్షన్ తొలగించబడింది)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్·– ఎంతసేపండీ ··

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఒక్క సెంటెన్స్ చెప్పనివ్వండి· కంక్లూడ్ చేయనివ్వండి···

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఐ యామ్ సారీ, ఈ పద్ధతిగా మాట్లాడితే ఎట్లా ఏమీ కంక్లూజన్ అండ్ జీరో అవర్‌లో

శ్రీ పి· అశోక్ గజపతి రాజు:– అధ్యక్షా, ఇది ఎట్లా ఉందంటే Lack of issue is an issue. అట్లా తయారైపోయింది మన పరిస్థితి···

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– కోదండ రెడ్డిగారికి అవకాశం ఇవ్వండి, లాస్ట్ సెంటెన్స్ చెప్పనివ్వండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చరిత్ర చెపుతుంటే ఎలా? ఇదే వారికి ఛాన్స్ ఇవ్వాలి కదా?

శ్రీ పి· అశోక్ గజపతి రాజు:– మనకు రూల్స్ ఉన్నాయి· ఎవరైనా అయినా ఏ గౌరవ సభ్యులైనా ఆరోపణ చేసేటప్పుడు తమకు నోటీసు ఇచ్చి, తమద్వారా సభ్యులకు గానీ, మంత్రులకు గానీ నోటీసు ఇస్తే – ఇటీజ్ ఫెయిర్ ప్లే· వారికి రూల్స్ తెలియక కాదు· అయితే వారి ఉద్దేశం ఏమిటంటే నేను ఇంతకు ముందే చెప్పి ఉన్నాను– Lack of issue is an issue–– అని· సభను గందరగోళంలోకి తీసుకువెళ్ళాలనే ఉద్దేశంతో ఇలాంటి ఆరోపణలు చేస్తూ వస్తున్నారు· వారు ఏమంటున్నారంటే 5 వేల కోట్ల రూపాయల మేరకు అదనపు పన్నుల్ని ఈ ప్రభుత్వం విధించింది అని ఆయన పదేపదే ఇక్కడ ఆరోపణ చేయడం జరుగుతోంది· గౌరవ సభ్యులకు తెలిసిందే, మన బడ్జెటరీ ఫిగర్స్ కూడా రిఫ్లెక్ట్ అయినవి· రెండు వేల కోట్ల రూపాయల మేరకు వేయడం నూటికి నూరుపాళ్ళ వాస్తవం· 5 వేల కోట్ల రూపాయలు అనడం అభూత కల్పన తప్ప అంతకన్నా ఏమీలేదన్న విషయం వారికి తెలిసివుండీ మాట్లాడుతున్న విషయం కూడా తమకు తెలియనిది కాదు···

శ్రీ కె· బాపిరాజు:– పన్ను వేయకుండానే రాజ్యం నడుపుతున్నారా?

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- ఇదివరకు సభలో ఒక రోజు పూర్తిగా చర్చ వచ్చింది, చర్చించారు. ఒక లిస్టును గౌరవ ముఖ్యమంత్రిగారు బయటపెట్టారు. గౌరవ సభ్యులు చాలా మంది రకరకాలుగా మాట్లాడారు. మాట్లాడలేదని ఎవరూ అనేలేదు. అయితే ఒకటి మాత్రం ఉంది. ఇవే మాటలు బయట చెపితే వారికి రాజ్యాంగ ప్రొటెక్షన్ ఉండదు. They are open for defamation suit. Both criminal and civil liability is there. ఇక్కడ మాట్లాడితే మాత్రం రాజ్యాంగ ప్రొటెక్షన్ ఉంటుంది కనుక ఈ సమయాన్ని దుర్వినియోగం చేసి...

(అంతరాయము)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అసెంబ్లీ రికార్డ్సు తీయండి తెలుస్తుంది..

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా, ఇది వారి సంస్కృతి... కన్నా లక్ష్మీనారాయణగారు మాకు నీతులు చెపుతున్నారు. ఆయన మంత్రిగా వున్నప్పుడు ఇక్కడ చెప్పు తీసి మమ్మల్ని కొడతామని బెదిరించిన పెద్దమనిషి, మేము అపొజిషన్‌లో వున్నప్పుడు..

Sri Kanna Lakshminarayana:- He has gone on record.

Sri P. Ashok Gajapathi Raju:- I have gone on record, quoting the record of the House. I have not made any baseless allegations. ఈ సంస్కృతిని పాటించే పెద్దలు మాకు నీతులు చెపుతుంటే మేము నవ్వాలో, ఏం చేయాలో మాకు అర్థంకావడం లేదు. ఒకటి మాత్రం స్పష్టం చేయదలచు కొన్నాను. చట్ట వ్యతిరేకమైన ఏ చర్యనైనా ఈ ప్రభుత్వం హర్షించదు, సహించదు అనే విషయం మాత్రం స్పష్టంగా, నిర్భయంగా, నిర్మొహమాటంగా చెపుతున్నాను. జనార్ధన్ రెడ్డిగారి లాగా మేము పిరికిపందలం కాదు. సమయాన్ని మేము వృథా చేయము. గౌరవ సభ్యులు చెప్పింది అంతా నోట్ చేసుకొన్నాం, ఖచ్చితంగా చట్టరీత్యా చర్య తీసుకొంటామని నేను తమద్వారా గౌరవ సభకు మనవిచేస్తున్నాను. తమరికి ఒక విజ్ఞప్తి. కొందరు
12.10 వ్యక్తుల పైన ఆయన అభాండం వేశారు. వారు సభలో ఉన్నారు. వారికి
మ. న్యాయబద్ధంగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, He has gone on record. నాకు అవకాశం ఇవ్వాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రఘురాం:- అధ్యక్షా....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కోదండరెడ్డిగారిని కంప్లీట్ చెయ్యనివ్వండి. తరువాత కన్నా లక్ష్మీనారాయణగారికి ఇవ్వండి.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ. సభ్యుడు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ పోడియం వద్దకు వెళ్లి తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలంటూ గౌ. ఉపసభాపతిని అడుగసాగారు.)

శ్రీ పి. అశోకగజపతిరాజు:- నేను ఆరోపణ చెయ్యలేదు. వారు చేసింది చెప్పాను. ఎందుకు అనేది రికార్డు చూడాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రఘురాం:- ఒకవేళ కోదండరెడ్డిగారు చెప్పదలుచుకున్నది ఇంకా ఏదయినా ఉంటే, పూర్తిగా చెప్పనివ్వండి. ఎప్పుడయినా సరే నేను చెప్పడానికి రెడీ.

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణ తనకు అవకాశం ఇవ్వాలని అంటూ పోడియం వద్ద కూర్చున్నారు.)

శ్రీ ఆర్. రవీంద్రనాథ్ (తెనాలి):- ఇది బాగాలేదు అధ్యక్షా, నేను మాట్లాడాలని లేస్తే, మైక్ ఇవ్వరు. మైక్ ఇస్తే ఏదో ఒకటి ఇట్లాగే ఉంటుంది. ప్రశాంతంగా ఇంతవరకూ ఒక్కసారి కూడా మైక్ ఇవ్వలేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కోదండరెడ్డిగారిని కంక్లూడ్ చెయ్యనివ్వండి. వారు పూర్తి చేసిన తరువాత చెప్పమనండి.

శ్రీ ఎన్. రఘురాం:- అధ్యక్షా, వారిని ఎలవ్ చేస్తే చెయ్యండి. దేనినయినా ఫేస్ చెయ్యడానికి నేను రెడీ. నాకు అవకాశం ఇస్తే చెబుతాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, గంటల తరబడి మాట్లాడితే ఎట్లా? ఎంత సేపు సర్?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- కూర్చోండి. ప్లీజ్. కోదండరెడ్డిగారు చెప్పండి.

(శ్రీకన్నా లక్ష్మీనారయణ తమ స్థానంలోకి వెళ్లారు.)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను. ఆనాడు ముఖ్యమంత్రిగారు సభకు చెప్పిన ప్రకారం ఒరిజినల్ లిస్టు బయట పెట్టాలి. రఘురాం, ఎక్సైజ్ మినిస్టర్‌గారి మీద ఒక ఆరోపణ వచ్చింది. సర్క్యులర్ ఇష్యూ

చేశారు. దీనికో లావాదేవీలు చేశారు. నైతిక బాధ్యత వహించి ఆయన రాజీనామా చెయ్యాలి. ఈ మొత్తం వ్యవహారం మీద మాతో పాటు వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు, విరతరించారో రెడ్డిగారు కూడా సి.బి.ఐ ఎంక్వయిరీ అడిగారు. మేము సి.బి.ఐ ఎంక్వయిరీ వెయ్యమని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:– జీరో అవర్‌లో వచ్చిన అంశానికి సంబంధించి ఆయన ఆరోపణలు చేస్తున్నారు. సి.బి.ఐ. ఎంక్వయిరీ ప్రసక్తే లేదు. లిస్టు మొన్ననే పెట్టాము. ఇంకో లిస్టు లేదు. Whether you like it or not – that is the only list. That is what I have to say. Nothing more I have to add.

శ్రీ ఎన్. రఘురాం:– అధ్యక్షా, ఈ శాసన సభ మొదలయిన రోజు సంతాపానికి సరిపోయింది. రెండవ రోజు నుంచి ఈ విషయం మీద పత్రికలలో ఏదో కథనం వచ్చిన దాని మీద హౌస్‌లో రెయిజ్ చేశారు. ఆ రోజున అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. దాని మీద మీరు చర్చకి ఎలవ్ చేశారు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పడం కూడా జరిగింది. ఆ రోజున ముఖ్యమంత్రిగారు సభలో ఒక లిస్టు ఉంచడం జరిగింది. ఆ రోజు నుంచి దానిని ఆపకుండా మళ్ళీ ఏ రోజు చూసినా ఏదో ఒక సందర్భంలో ఇక్కడ కాని బయట పత్రికలలో కాని అదే విషయాన్ని పదేపదే వారు చెబుతూ, ఏదో లేని దాన్ని ఉన్నట్లు ఉన్న దాన్ని లేనట్లు భ్రమింప చేయాలనే ఉద్దేశం తప్ప, ఇందులో ఏమీ లేదు. రెండవ విషయం తెలియచేస్తున్నాను. అసలు ఎందుకో గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మద్యం విషయాన్ని, ఎక్సైజ్ విషయాన్ని పదేపదే సభ్యులు రెయిజ్ చేస్తున్నారు అనే దానికి నేను బయట శాసన సభ్యులు, మంత్రులతో మాట్లాడితే, చర్చిస్తే, అంటున్నారు – ఏమీ లేదు దీనిలో, ఈ ప్రభుత్వం చాలా కరెక్ట్‌గా వ్యవహరిస్తోంది. ఈ రోజు కాంగ్రెస్ వారు పాత కాలం నుంచి ఈ వ్యాపారాలతో, చాలా వ్యాపారాలతో సంబంధం ఉన్నవారు ఉన్నారు, వారి వృత్తి, బ్రతికి పోతుందని, గవర్నమెంట్ కరెక్ట్‌గా వ్యవహరించడం వల్ల, ఏంచెయ్యాలో ఏం చెయ్యాలో తెలియని పరిస్థితిలో ఈ విధంగా గగ్గోలు పడుతున్నారు' అని అనడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు:– చెవిలో పువ్వు....

శ్రీ ఎన్. రఘురాం:– మంత్రులు ఆ రకంగా అన్న తరువాత అప్పుడు నాకు ఒక ఆలోచన వచ్చింది. నిజంగా ఈ కేసుని ఈ కోణంలో నుంచి దర్యాప్తు చేస్తే ఎవరు దొరకుతారు అనిపిస్తోంది.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ. సభ్యుల నుండి అభ్యంతరాలు)

రెండవ విషయం. నేను అన్ని విషయాలు సభ ముంద్దు ఉంచడం జరిగింది. ఆ రోజున ముఖ్యమంత్రిగారు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా సభ ముందు పెట్టడం జరిగింది. ఈ రోజున గల విధానం ఏమిటి, గత కాలంలో ఉండే విధానం ఏమిటి అనేది చెప్పారు. ఎక్కడా కూడా లిక్కర్ కన్‌సంప్షన్‌ను ప్రమోట్ చెయ్యడం లేదు. రెగ్యులరైజ్ మాత్రం చేస్తున్నాము అని చెప్పడం జరిగింది. ఇ.ఎన్.ఎ బేస్డ్ లిక్కర్, ఆర్.ఎస్.బేస్డ్ లిక్కర్ అమ్మకం జరిగేది. ఈ రోజున ఐ.ఎం.ఎఫ్.ఎల్ మాత్రమే అమ్ముతున్నాము. గత కాలంలో ఇ.ఎన్.ఎ. ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ బేసిస్డ్ లిక్కర్ అని పాలసీగా పెట్టడం జరిగింది. ఆ రోజుకీ, ఈ రోజుకి పెద్దలందరూ చెబుతున్నారు. దాదాపు 20 శాతం వృద్ధి ఉంది, పర్సంటేజ్ పరంగా పెరుగుతుంటే, కన్‌సంప్షన్ పెరగదా అని వారు అనడం జరుగుతోంది. ఆ రోజున చేప్ లిక్కర్ ఉంది, సారా ఉంది, ఐ.ఎం.ఎఫ్.ఎల్ ఉంది, బీర్ ఉంది. ఈ రోజున ఐ.ఎం.ఎఫ్.ఎల్, బీర్ మాత్రమే అమ్మకం జరుగుతోంది. ఐ.ఎం.ఎఫ్.ఎల్ 3 లక్షల కేసులు ప్రతి నెలా అమ్ముడు పోయేవి. ఈ రోజు 7 లక్షలు, 8 లక్షల కేసుల వరకూ అమ్ముడు పోతోంది. అంతే కాదు. మరొక విషయాన్ని నేను స్పష్టం చేస్తున్నాను. గత కాలంలో, గత సంవత్సరంలో, ఏ సంవత్సరంలోను లేని విధంగా ఈ ఏడు నెలల కాలంలోనే రు. 900 కోట్ల రెవెన్యూ వచ్చింది. ఇంకా 5 నెలల కాలం ఉంది. రు. 1300 కోట్ల నుంచి రు. 1400 కోట్ల వరకూ రాబోతోంది. ఆ రోజుకీ ఈ రోజుకీ తేడా స్పష్టంగా కనిపిస్తుంటె, గతంలో ఈ విధంగా ఉండేది, రు. 2000 కోట్లు భోజనం చేస్తున్నారు అని ఇక్కడ రెయిజ్ చేస్తే, ప్రజలు నమ్మడానికి వెర్రిబాగుల వారు కాదు. చైతన్యవంతులయినారు. గతం నుంచీ ప్రజలను మభ్యపెడుతూ వస్తున్నారు. ఇంకా ఈ రోజుకీ గమనింపు లేకపోతే ఎవరు వారిని సేవ్ చేస్తారని తెలియచేస్తున్నాను మరొక విషయం

12.20 కోదండ రెడ్డిగారు మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ మంత్రిగారు రు. 50 లక్షలనో

ఓ. ఎంతో మొత్తం ఇక్కడ అన్నారు, పేపర్లలో కూడా వచ్చింది. మంత్రిగారు ప్రతి దానికి రు. 50 లక్షలు తీసుకుంటున్నారని, మొత్తం రు. 10 కోట్లు ఎక్సైజ్ శాఖ మంత్రిగారికి ముట్టచెప్పారని, ఆ మేరకు ఈ టూరిజమ్ యూనిట్స్‌కి ఇచ్చారని అన్నారు. నేను దానికి తెలియజేస్తున్నాను. టూరిజమ్ యూనిట్స్ ఏవైతే ఉన్నాయో టూరిజమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారి యొక్క క్యాటరింగ్ యూనిట్స్ కాని, వారి మేనేజ్‌మెంట్ క్రింద ఉన్న యూనిట్స్ కాని టూరిజమ్ ఎంకరేజ్‌మెంట్ కోసం, ఈ రాష్ట్రంలో టూరిజమ్ డెవలప్‌మెంట్ కోసం టూరిజమ్ డిపార్టుమెంట్ నుంచి మా దగ్గర అడిగిన మాట వాస్తవం. అయితే నేను కాని, ముఖ్యమంత్రిగారు కాని ఏమాత్రం కూడా ప్రస్తుత నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ ఇచ్చేది లేదని స్పష్టం చేశాము. నేను స్పష్టంగా తెలియజేస్తున్నాను చట్టం ఏదయితే అడ్మిట్ చేస్తుందో పర్మిజబుల్ క్వాంటిటీ మాత్రమే క్యాటరింగ్ యూనిట్స్ సర్వ్ చేయాలి తప్ప మరొక రకంగా జరగడానికి వీలు లేదని కరకుగా చెప్పడం జరిగింది. ఆ మేరకు వారికి ఉత్తరువులు జారీ చేయడం జరిగింది.

క్రింది లెవల్లో అనేక రకాలుగా మిస్‌యూజ్ జరుగుతోందని మా దృష్టికి వస్తే దానికి ఆనందరావుగారిని ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేయడం జరిగింది."

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, తమరు గుండె మీద చేయి వేసుకుని చెప్పండి. మీ జిల్లాలో ఎలా ఉంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మధ్యలో నన్నెందుకు లాగుతారు?

శ్రీ ఎన్. రఘురామ్:- నేను చెబుతాను కొద్దిగా ఓపిక పట్టండి. దయచేసి వినండి.

(అంతరాయం)

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- అయిపోయింది కదా సర్, ఇంకా ఎందుకు? లక్షలాది మంది విద్యార్థులకు సంబంధించిన సమస్య ఉంది. మమ్ములను చెప్పనివ్వండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- నాకు అవకాశం ఇవ్వండి. నేను మాట్లాడాలి.

మిస్టర్ స్పీకర్:- అవర్ అయిపోనివ్వండి. అవకాశం ఇస్తాను.

శ్రీ కె. రామకృష్ణ:- జీరో అవర్ అయిపోయాక లక్ష్మీనారాయణగారిని మాట్లాడమనండి.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- బార్ షాపులకు ఎట్లా పర్మిషన్ ఇచ్చారు సర్?

శ్రీ ఎన్. రఘురామ్:- అధ్యక్షా, నాకు కాస్త అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ కె. రామకృష్ణ:- జీరో అవర్ అయిన తరువాత వారికి అవకాశం ఇవ్వండి సర్. మాకు అభ్యంతరం లేదు. జనార్ధన్‌రెడ్డిగారికి చెప్పండి. కూర్చోమని. జీరో అవర్ మాకు ఇంపార్టెంట్ ఉంది. ముఖ్యమైన సమస్య చెప్పాలి.

(at this juncture, Sri K. Lakshminarayana sat at the Podium demanding opportunity to speak)

Sri Ch. Vidyasagar Rao:- Sir, Point of Order, please.

(Interruptions)

Mr. Deputy Speaker:- The House is adjourned for half-an-hour tea break.

(The House then adjourned at 12.25 p.m., for half-an-hour tea break)

(సభ తిరిగి మధ్యాహ్నం 1·05 గంటలకు ప్రారంభమైనది)

(మిస్టర్ స్పీకర్ అధ్యక్షస్థానంలో వున్నారు)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, కన్నా లక్ష్మీనారాయణగారిని వుద్దేశించి ఆర్థికశాఖ మంత్రిగారు ఆ విధంగా మాట్లాడడం జరిగింది· మాకు అవకాశం యివ్వండి·

మిస్టర్ స్పీకర్:- ఏమీ అనలేదు కదా!

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:- జీరో అవర్ తరువాత అవకాశం యివ్వండి·

శ్రీ కె· రామకృష్ణ:- అధ్యక్షా, జీరో అవర్‌లో నాకు అవకాశం యివ్వారు·

Sri P. Ashok Gajapathi Raju:- Sir, one submission A lot of business is there to be transacted today. How can we justify in this House when the incident he is referring to relates to the last Assembly.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- లాట్ ఆఫ్ బిజినెస్ చేయాలని మంత్రిగారికి వుండి వుంటే అట్లా మాట్లాడేవారు కాదు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, వారు చెప్పిన మాటలు రికార్డులోకి పోయాయి· మమ్మల్ని కూడా రికార్డులోకి పోనీయండి·

శ్రీ కె· రామకృష్ణ:- అధ్యక్షా, జీరో అవర్ తరువాత యిస్తే మాకు అభ్యంతరం లేదు·

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు మధ్యాహ్నం 1·05 గంటలయింది· జీరో అవర్ కంటిన్యూ చేద్దాము·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక్క నిముషం·

Mr. Speaker:- What is your objection? He has not said anything. I heard it.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, నాకు ఎంత బాధ కలిగివుండాలి?

మిస్టర్ స్పీకర్:- చెప్పండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, అశోక్ గజపతిరాజుగారు అసెంబ్లీ ప్రొసీడింగ్స్ గురించి, అసెంబ్లీని స్టాల్ చేసిన దాన్ని గురించి నీతులు చెబుతూవుంటారు. ఆయన కోట్ చేసిన యిన్సిడెంట్ ఏమిటి? పత్రికల్లో 1993లో వచ్చిన యిన్సిడెంట్ గురించి వారు రిఫర్ చేశారు.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- ఈ హౌస్ రికార్డుల్లో వచ్చింది సర్.

మిస్టర్ స్పీకర్:- కన్నా లక్ష్మీనారాయణగారూ, నేను చెప్పేది వినండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అశోక్ గజపతిరాజుగారు కోట్ చేసిన యిన్సిడెంట్ కన్నా లక్ష్మీనారాయణగారు మంత్రిగా వుండగా...

మిస్టర్ స్పీకర్:- వారు గత అసెంబ్లీ ప్రొసీడింగ్స్ కోట్ చేశారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఆ సందర్భం, ఈ సందర్భం ఒకటేనా?

మిస్టర్ స్పీకర్:- సందర్భం వేరు. లాస్ట్ అసెంబ్లీలో యిలా అన్నారు అని వారన్నారు. మీరు ఏదన్నా చెప్పేది వుంటే చెప్పండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, కన్నా లక్ష్మీనారాయణ ఎప్పుడో ఏదో అన్నారు అంటూ వారన్నారు. ఎందుకు అన్నాను సర్? ఎందుకు అన్నానో, ఎందుకు అనవలసి వచ్చిందో చెప్పమనండి సర్.

మిస్టర్ స్పీకర్:- దిస్ ఈజ్ నాట్ ఫర్ డిబేట్. మంత్రిగారు ఏదో కోట్ చేశారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, నేను అలా ఎందుకు అనవలసివచ్చిందో
1.10 ఉ. చెప్పమనండి. ఇది మొదటిసారి కాదు, మూడుసార్లు అన్నాడు. అందుకే నేను ఇంత పట్టు పడుతున్నాను. ఆయన ఎందుకు అనవలసి వచ్చింది చెప్పాలి. ఎన్నో నీతులు

చెప్పే అశోక్‌గజపతిరాజుగారు ఆ రోజున పేపర్‌లో వచ్చిన ఒక అసత్యమైన వార్తను పట్టుకొని ఈ రోజున దానిని కోట్ చేయడం ఎంతవరకు సబబు? ఇఫ్ ఇట్ ఈజ్ ఎ ఫ్యాక్ట్, అది చెప్పమనండి. ఇప్పుడు వాళ్ళే గవర్నమెంట్‌తో ఉన్నారు కదా చెప్పమనండి. అది నిజమయితే చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది జీరో అవరా సార్?

Mr. Speaker:- Yes. Still we are in Zero Hour. That is the fate of the Assembly. We cannot say anything. We cannot help it.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అసెంబ్లీ స్టార్ట్ అయి 8 రోజులయింది. మనం ఏ విధంగా చేస్తున్నామో అన్నీ కూడ బయటకు పోతున్నాయి. టి.వి.ల ద్వారా ప్రతి ఒక్కరు చూసుకొంటున్నారు. ఈ 8 రోజుల్లో అజెండాలోని ఏ ఒక్క అంశం చర్చించలేదు ఈ రోజు కూడ ఇప్పటికీ ఇంకా జీరో అవర్‌లోనే ఉన్నాం. నేను మిమ్మల్ని కోరేది...

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అందుకు కారణం ఎవరో చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు గట్టిగా మాట్లాడితే, గట్టిగా అరిస్తే రాష్ట్ర మొత్తం వినబడి ప్రజలు నమ్ముతారనుకోవడం చాల పొరపాటు పడుతున్నారు. ఇప్పుడు నేను చూస్తున్నాను నేను మాట్లాడుతుంటే లేచి, గట్టిగా మాట్లాడటం, ఎంత గట్టిగా మాట్లాడితే అంత బాగా ప్రజలు నమ్ముతారనుకోవడం పొరపాటు. ప్రజలు వాస్తవాల్నే నమ్ముతారు. ఈ రోజు టైమ్ ఎంత వేస్ట్ అయిందో చూస్తున్నాం. కాబట్టి ఇప్పుడైనా కనీసం మీరు గట్టిగా ఉండి బిజినెస్‌ను నడిపించమని, శాసనసభ అంటే ప్రజల్లో అపఖ్యాతిపాలు కాకుండా, ఎం.ఎల్.ఎ.లు అంటే ప్రజల్లో అసహ్యం కల్గించకుండా, గౌరవం కలిగించేలా మీరు బిజినెస్‌ను నడిపించాలని, అదే విధంగా ఇందుకు ఫ్లోర్ లీడర్స్ సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్... సార్... అశోక్‌గజపతిరాజుగారు మాట్లాడుతూ.

(అంతరాయం)

Mr. Speaker:- It is not good. Mr. K. Ramakrishna....

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్ ముఖ్యమంత్రిగారు ఏమి మాట్లాడారు సార్...

మిస్టర్ స్పీకర్:- సహకరించమని అడుగుతున్నారు. మీరు సహకరించండి. ఇలా అయితే బిజినెస్‌ను కంప్లీట్ చేసుకోలేం. ఏమి మాట్లాడుతున్నారండి? ఆయనేమి తప్పు మాట్లాడలేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్ మిమ్మల్ని గట్టిగా ఉండమని అనడం మీకు వార్నింగ్ ఇస్తున్నాడా? నాకు అర్థం కావడం లేదు.

Mr. Speaker:- You may interrupt in any way. He advised you. He sought your co-operation. What is wrong in it? I don't understand.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్... ముఖ్యమంత్రిగారు సరిగా జవాబు చెప్పకుండా తప్పించుకొనిపోతున్నాడు. మద్యం స్మగ్లింగ్ చేసే విషయంలో...

Mr. Speaker:- That is not the point now. Please take your Seat. It is already 1.15 now.

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, మీ ద్వారా ముఖ్యమంత్రిగారి...

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

Mr. Speaker:- I called Mr. Ramakrishna.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, మద్యం స్మగ్లింగ్ విషయంలో....

Mr. Speaker:- I am sorry Janardhana Reddy garu. Let us go for Zero Hour. He has just sought your co-operation. He has not said anything.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆయన కోఆపరేషన్ కావాలి సార్ ముందు.

Mr. Speaker:- Please allow other Members to speak. This is very bad. He has not said anything wrong.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, ఇప్పుడు ఈ మద్యం విషయంలో వైన్ షాప్‌లలో అమ్మడానికి పర్మిషన్ ఎట్లా ఇచ్చారో చెప్పమనండి....

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- సార్, అసెంబ్లీ స్టార్ట్ అయి 8 రోజులయింది. బి.ఎ.సి.లో మాట్లాడుకున్న తరువాత ఫ్లోర్ లీడర్స్ అంతా మాట్లాడుకున్న తరువాతే మీరు బిజినెస్ ఫైనలైజ్ చేశారు. దాని ప్రకారం కరవుపైన చర్చ జరగవలసి ఉంది. ఫస్ట్ రోజున మాకు అజెండా పంపిస్తూ కరవుపైన షార్ట్ డిస్కషన్ ఉందన్నారు. ప్రతి రోజు మా రిలీఫ్ కమిషనర్, కన్సర్న్డ్ ఆఫీసర్స్ అంతా మార్నింగ్ 10 గంటల నుండి రెండు గంటల వరకు 8 రోజుల నుండి ఛాంబర్స్‌లో కూర్చొని ఎప్పుడు డిస్కషన్‌కు వస్తుందా, ఎప్పుడు జావాబు చెప్పిస్తారా అని ఎదురుచూస్తున్నారు. బయట లక్షలాది జనం ఈ కరవుపైన ప్రభుత్వం ఏమి చర్య తీసుకోబోతున్నది, శాసనసభ్యులందరూ కలుసుకొని మాట్లాడుకొని ఏమి చర్యలు తీసుకొంటారు అని ఎందుకు చూస్తూ ఉన్నారు. మార్నింగ్ వచ్చినతరువాత ఏ ఒక్క ప్రజా సమస్య మీద డిస్కషన్ పెట్టారో చెప్పమనండి. ప్రతి రోజూ ఏదో ఒక సమస్య తీసుకొనిరావడం, బురద చల్లడం, వెళ్లిపోవడం. నిన్న పార్లమెంట్‌లో కూడ వీళ్ల పార్టీ వాళ్లు ఇదే విధంగా స్టాల్ చేశారు. ఏ విధంగా అయినా సరే ఈ దేశాన్ని ఆ పార్టీ వాళ్లు సర్వనాశనం చేద్దామని చూస్తున్నారు....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు, రెవెన్యూ మినిస్టర్‌గారు మాట్లాడతారు, అశోక్‌గజపతిరాజుగారు మాట్లాడతారు....

మిస్టర్ స్పీకర్:- మిస్టర్ రామకృష్ణ....

(అంతరాయం)

Mr. Speaker:- How can you prolong it? They are seeking co-operation from all the Leaders. I am also appealling. Please co-operate with the Chair. Even by 1-15 we are not in a position to complete even Zero Hour.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్... ఇవ్వండి.

Mr. Speaker:- I don't permit. At least we must have finished Zero Hour by now.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, వీళ్లకు అవసరం వచ్చినపుడు అర్ధరాత్రి 12 గంటల వరకు కూర్చొన్నాం...

Mr. Speaker:- It is very bad. You spoke yesterday about half-an-hour. Yesterday we have discussed. Every-day you are stalling by this way. It is not your property. Please take your seat.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగాం):- సార్, మేము కూడ సమస్యలు గురించి చెప్పాలా, వద్దా? రోజూ ఇదేనా?

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు నుండి తీవ్ర అంతరాయం)

Mr. Speaker:- People are observing us. Please take your seats. The House belongs to everybody.

శ్రీ కె. రామకృష్ణ:- ప్రతి రోజూ క్వశ్చన్ అవర్ జరగనీయడం లేదు. అసలు కరవు సమస్య గురించి మాట్లాడనీయడం లేదు...

(Sri P. Janardhan Reddy was still agitating with his demand)

Mr. Speaker:- I don't allow you. I don't allow even the Government to reply.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, మద్యం విషయంలో కమీషనర్ లిస్టు ఇచ్చారు. దాని మీద రూలింగ్ ఇస్తామన్నారు.

Mr. Speaker:- Yes. I will give my ruling. You cann't demand. In fact, I wanted to give yesterday itself. But one of the leaders suggested to give today. I will give by the end of this day.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరు అదే రోజు ఇస్తామన్నారు.

Mr. Speaker:- Yes. I have already stated the reasons why I did not give earlier. I will give my ruling today. Please take your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్... సార్...

Mr. Speaker:- Please take your seat. This is not good.

శ్రీ కె. రామకృష్ణ:- జనార్ధన్‌రెడ్డిగారూ, అయిపోయింది కదా కూర్చోండి...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఫైల్స్ మీద మంత్రిగారు సంతకం పెట్టారు...

Mr. Speaker:- There must be some time limit. In Zero hour the Minister has replied for half-an-hour. Our time is only five hours in a day.

శ్రీ కె.రామకృష్ణ:- మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ రోజు అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్, పి.డి.ఎస్.యు, విద్యార్థి జనతాదళ్ ఆధ్వర్యంలో...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, మేము ప్రొటెస్టు చేస్తాం. లిస్టు ఇవ్వమంటే లిస్టు ఇవ్వలేదు.

Mr. Speaker:- I am very sorry. You cann't protest to re-open the same issue in the same Session.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మళ్లీ రేపు ఇస్తారా? సార్, అవకాశం ఇవ్వండి.

Mr. Speaker:- I am sorry. Let us follow the principles. Every day you are protesting. Everyday you are wasting the time of the House.

శ్రీ కె. రామకృష్ణ:- సార్, మేము మాట్లాడిన తరువాత మాట్లాడవచ్చు కదా! మధ్యలో ఇదేమిటి?

Mr. Speaker:- Mr. Ramakrishna - You go ahead.

1.20 మ. శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఈరోజు అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్, పిడిఎస్‌యు, జనతాదళ్ వారి ఆధ్వర్యంలో వేలాదిమంది విద్యార్థులు రాష్ట్ర రాజధాని నగరానికి, అసెంబ్లీ వద్దకు రావడం జరిగింది. ముఖ్యంగా ఈరోజు పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్స్ పెంచాలని కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కరువు పరిస్థితి ఏర్పడినందున లక్షలాది మంది విద్యార్థులు స్కాలర్‌షిప్స్ కొరకు, హాస్టల్‌సీట్ల కొరకు అప్పుయి చేసుకొన్నారు. వారందరికీ స్కాలర్‌షిప్స్, హాస్టల్‌సీట్లు ఇవ్వాలని కోరుతున్నాను. బీసి విద్యార్థులకు ఇప్పటివరకు రీఇంబర్స్‌మెంట్

చేయలేదు. చాలాచోట్ల కోట్ల రూపాయలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. అది వెంటనే చెల్లించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. విద్యార్థులందరూ హాస్టల్స్ రద్దు చేస్తారని ఆవేదన చెందుతున్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే ఒక స్పష్టమయిన ప్రకటన చేయాలని కూడా కోరుతున్నాను. ఇంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా వున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, గ్రామాలలో వున్న స్కూల్స్‌లో కూడా వేలాది లెక్చరర్ పోస్టులు, టీచర్ పోస్టులు భర్తీచేయనందున సక్రమంగా విద్య అందే సౌకర్యం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటివరకు కొన్ని వేల టీచర్‌పోస్టులు భర్తీచేసింది. ఇంకా ఇప్పుడు ఉన్న టీచర్‌పోస్టులు కూడా భర్తీచేయాలని మీద్వారా మనవిచేస్తున్నాను. 8వ తరగతి, 9వ తరగతికి డిటెన్షన్ పాలసీ తేవడం వలన కొంత ఇబ్బంది ఉంది. సక్రమంగా టీచర్స్ లేని ఈ పరిస్థితిలో డిటెన్షన్ పాలసీ పెట్టడం వలన వేలాదిమంది విద్యార్థులు నష్టపోతారు. మునిసిపాలిటీ టీచర్‌పోస్టులు భర్తీచేస్తామని పదేపదే ప్రకటన చేస్తున్నా ఇంతవరకు చేయలేదు. వీటన్నింటిపైన ముఖ్యమంత్రిగారు మాట్లాడాలని కోరుతున్నాను. ఈ స్కాలర్‌షిప్స్, హాస్టల్ సిబ్బంది వేతనాలు పెంచాలి. ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు కాబట్టి వారు ఒక ప్రకటన చేస్తే బాగుంటుంది. వీటిని తప్పకుండా కన్సిడర్ చెయాలని కోరుతూ, ముఖ్యమంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, ఇది మూడు డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన ప్రశ్న వేశారు. రెంటిలో ప్రధానంగా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ప్రశ్న ఉత్పన్నం చేశారు. హాస్టల్స్ క్లోజ్ చేసే ప్రతిపాదన ఉందా అని అడిగారు. చాలాసార్లు చెప్పాము. మొన్న అసెంబ్లీలో ప్రశ్న వేస్తే దానికి సమాధానం చెప్పాము. అలాంటి ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదు. ప్రభుత్వం వద్ద సాంఘిక సంక్షేమ వసతిగృహాలు రద్దుచేసే ప్రతిపాదన లేదు. ఇంతకుముందు ఎడ్వర్టైజ్‌మెంట్ కూడా ఇచ్చాము. క్లస్టర్ ఆఫ్ హాస్టల్స్‌ను రెసిడెన్షియల్ స్కూల్స్‌గా కన్వర్ట్‌చేసి ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను ఎస్.సి బాలబాలికలకు అందుబాటులోకి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాము. మండల కేంద్రాలలోనూ, హాస్టల్స్ రద్దు చేసే ప్రసక్తి లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్.సి. ఎస్‌టి, బిసిలకు 4 వేల హాస్టల్స్ వున్నాయి. ఇప్పటికి దాదాపు 18 వేల ఖాళీలు అందులో వున్నాయి. ఎక్కడయినా ఎడ్మిషన్ లభించలేదని స్పెసిఫిక్‌గా మాదృష్టికి తెస్తే తప్పకుండా ఎడ్మిషన్లు ఇప్పించే ఏర్పాటు చేస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. 1996-97 సంవత్సరంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్కాలర్‌షిప్స్‌ను పెంచడం జరిగింది. భారతప్రభుత్వం ఇచ్చిన పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ను మన రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేస్తున్నాము. రేట్లు కూడా మోడిఫై చేయడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. డిటెన్షన్ సమస్య గురించి స్కూల్ ఎడ్యుకేషన్ మంత్రిగారు చెబుతారు.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- అధ్యక్షా, గౌరవసభ్యులు లేవనెత్తిన డిటెన్షన్ పద్ధతి ఈ విద్యాసంవత్సరంలో లేదు. వారు మంచి సలహా చెప్పారు. ఏదన్నా వుంటే వచ్చే సంవత్సరం అన్ని పార్టీలను సంప్రదించి, వారి సలహా తీసుకొని మంచి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారిని కలవడానికి....

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- స్కూల్ టీచర్స్ విషయం గౌరవసభ్యులు అడిగారు. ఇప్పటికి 45 వేల టీచర్‌పోస్టులు భర్తీచేయడం జరిగింది. ఇంకా 7, 8 వేల టీచర్‌పోస్టులు భర్తీచేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియదేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారిని కలవడానికి రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులయిన సర్పంచి, మండల ఛైర్మన్, మునిసిపల్ ఛైర్మన్, మేయర్లు, కార్పొరేటర్లు కలసి వేలాదిమంది ఈరోజు రాష్ట్ర రాజధానికి వచ్చి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వారికి కొన్ని అధికారాలు కావాలనే ఉద్దేశ్యంతో పెద్దఎత్తున తరలివచ్చారు. వాస్తవంగా ఇది చాలా తీవ్రమయిన పరిస్థితి. మంచినీళ్ల బోర్ చెడిపోతే గ్రామ సర్పంచికి ఒక నట్టుకొనే అధికారం లేదు. ఇటువంటి అనేక సమస్యలు ప్రభుత్వదృష్టికి తేవడానికి హైదరాబాదు తరలి వచ్చారు. ప్రధానంగా కొన్ని డిమాండ్లు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

(1) స్టేట్ ఫైనాన్స్ కమీషన్ నివేదిక బహిరంగపరచి అమలుచేయాలి.

(2) నివేదికలో పేర్కొన్న ప్రకారం స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులు, విధులు అధికారాలు అన్నీ రాష్ట్రప్రభుత్వం ఇవ్వాలి.

(3) 73-74 రాజ్యాంగ సవరణ చట్టం సమర్థవంతంగా అమలుచేయడానికి తృతీయ రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించబడిన స్థానికసంస్థలకు ఆ విధమయిన అధికారాలు బదిలీ చేయడానికి రాష్ట్ర హైకోర్టు జడ్జిద్వారా ఉన్నత న్యాయ కమిటీని నియమించాలి.

(4) స్థానికసంస్థలను నిర్వీర్యపరుస్తున్న జి.వో. ఎంఎస్. నెం. 125, 176లను పూర్తిగా రద్దుచేసి స్థానికసంస్థలకు కేంద్రప్రభుత్వం నేరుగా ఇచ్చే నిధులకు రాష్ట్రప్రభుత్వం అడ్డుపడకుండా ఉండాలి.

(5) కేంద్రప్రభుత్వ ఇతరనిధులు జన్మభూమి కార్యక్రమాలకు మళ్లించకుండా గ్రామ పంచాయతీలకు ఇవ్వాలి. ఇప్పటివరకు వివిధ స్థాయిలలో రాష్ట్రప్రభుత్వం మేయర్లు, సర్పంచులతో చర్చించి ఆమోదించిన డిమాండ్లను వెంటనే అమలు జరుపుతామని నిర్దిష్టమయిన హామీతో జి.వో. రిలేజ్‌చేసి అమలుచేయాలి.

బిల్డింగ్‌ప్లాను నిబంధనల అమలులో మునిసిపల్ ఛైర్మన్లు, మేయర్ల సలహాలు అమలు చేయాలి. ట్రెజరీలకు సంబంధించిన అధికారాలు గ్రామపంచాయతీలకు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రధాన డిమాండు, ఈరోజువరకు ఉన్న చెక్కులను డ్రా చేయకుండా ట్రెజరీలకు ఆర్డరు పంపినదానిని వెంటనే విత్‌డ్రా చేయాలి. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా

ప్రతినిధులకు ఇచ్చే అధికారాల గురించి ప్రభుత్వం స్పందించి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ విషయం మీద ప్రభుత్వం నిర్దిష్టమయిన సూచన చేయాలనే, అందుకోసం స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఇచ్చే నివేదిక అమలుచేస్తామని హామీ ఇవ్వాలి. వారి బాధను, ప్రజలకు సేవ చేయాలనే కోరికను మన్నించి రాష్ట్ర పంచాయతీ సంస్థల విషయంలో ప్రభుత్వం ముందుకు రావాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. కోడెల శివప్రసాద రావు:- అధ్యక్షా, గ్రామ పంచాయతీ సర్పంచులు వారి సమస్యల గురించి 14వ తేదీన సవివరంగా చర్చించారు. అనేక సమస్యలకు పరిష్కారం తెలియజేయడం జరిగింది. దానికి వారు సంతృప్తి తెలియజేస్తూ, కృతజ్ఞతలు కూడా చెప్పారు. స్టేట్ ఫైనాన్స్ కమీషన్ గురించి నివేదిక రావడం జరిగింది. దానిని క్యాబినెట్ సబ్‌కమిటీ చర్చించడం కూడా జరిగింది. దానిపై ఎక్స్‌పర్ట్ కమిటీ రికమండేషన్స్ కూడా ఇచ్చారు. దీనిని చట్టసభలో ప్రవేశపెట్టి గౌరవసభ్యులు సూచనలు తీసుకొని అమలుచేస్తామని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఇది డిప్లమో కంప్యూటర్స్ స్టూడెంట్స్‌కు సంబంధించిన విషయం. రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్‌లో ఈ కోర్సును ప్రతిభావంతులయిన స్టూడెంట్స్ మాత్రమే ఎంట్రెన్స్‌లో సెలక్టయి దాదాపు 12 వందలమంది వున్నారు. దీనికి ఈ 1990-91 సంవత్సరం నుండి మరొక 20 సీట్లు పెంచగా మొత్తం 1221 మంది ఈ కోర్సు చదువుకొంటున్నారు. అయితే వీరు హయ్యర్ ఎడ్యుకేషన్ కోసం, ఇంజనీరింగ్ సీట్లకోసం గొడవచేస్తే ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి జెఎన్‌టియులో 30 సీట్లు కేటాయించారు. వారికి కేవలం 3 శాతం మాత్రమే కేటాయింపు జరిగింది. 97 శాతం మంది స్టూడెంట్స్ ఈ కోర్సు పూర్తయిన తరువాత వృధాగా హయ్యర్ ఎడ్యుకేషన్‌కు అవకాశాలు లేక ఉన్నారు. మన రాష్ట్రవిధానం కూడా కంప్యూటర్‌ను డెవలప్ చేయాలనే ఆలోచన ఉన్న ముఖ్యమంత్రిగారు రాష్ట్ర పరిపాలన కంప్యూటర్ ద్వారా జరుగుతోందని చెబుతున్నారు. ఈ కంప్యూటర్‌లో ఉత్తీర్ణత పొందుతున్న స్టూడెంట్స్‌కు వారికి 650 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గత కొద్దిరోజులుగా అనేకధర్నాలు, రాస్తారోకోలు, ప్రభుత్వానికి మెమొరాండం ఇవ్వడం కూడా జరిగింది. ఆర్‌ఇసిలో మిగిలిన డిపార్ట్‌మెంట్స్‌కు 50 సీట్లు కేటాయిస్తున్నారు. వీళ్లకు కూడా రీజనల్ ఇంజనీరింగ్ కాలేజీలలో 50 సీట్లు కేటాయించాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఎస్.వి. యూనివర్సిటీ, నాగార్జున యూనివర్సిటీ వారికి సంబంధించి 6550 సీట్లు పెంపుదల చేస్తే కంప్యూటర్ స్టూడెంట్స్‌ను ఎక్కువ ప్రోత్సహించినట్లు అవుతుంది. సమస్య పరిష్కరం అవుతుంది. దీనిపైన ప్రభుత్వం ఏమి యోచిస్తున్నది? వందలాది కంప్యూటర్ స్టూడెంట్స్ సమయం వృధా కాకుండా దీనిమీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటుంది? మిగిలిన యూనివర్సిటీలలో అవకాశం కల్పించి, ఇంజనీరింగ్ సీట్లు కేటాయించి ఆదుకోవాలనే దానికి ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకొంటుంది? సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డాక్టర్ పి. వెంకటరత్నయ్య:- అధ్యక్షా, విద్యార్థుల నుండి ప్రజా ప్రతినిధులు నుండి అర్జీలు అందాయి. దానిని పరిశీలించి 200 మంది, అంతకుమించి ఉన్నారు, కంప్యూటర్ సీట్లు 30 మాత్రమే ఉన్నందున 1200 సీట్ల రేషియో ప్రకారం 180 సీట్లు కేటాయించకుండా 200 మందికి సీట్లు ఇవ్వాలని మేము రికమండ్ చేయడం జరిగింది. దానిని ఎఐసిసికి పంపాము. అక్కడనుండి శాంక్షన్ అయి వచ్చిన వెంటనే తప్పకుండా ఇవ్వడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

1.30 మ శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- నేను అడిగిన ప్రశ్న వేరు. వారు చెప్పిన సమాధానం వచ్చిన వేరు మిగిలిన కోర్సుల నుండి వచ్చే సమస్య కాదు. కంప్యూటర్ కోర్సుల నుండి వచ్చినవారికి తరువాత పి జి. ఇంజనీరింగ్‌లో సీట్లు కేటాయించాలని వారు రిక్వెస్ట్ చేస్తున్నారు. 1,220 మందికి 30 సీట్లు మాత్రమే కేటాయించారు. అది 650 అయితే న్యాయంగా ఉంటుందని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనికి స్పష్టమయిన సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ పి. వి. రత్నయ్య:- గౌరవసభ్యులు చెప్పింది పరిశీలించి ఎన్ని ఎక్కువ సీట్లు కల్పించడానికి అవకాశం ఉంటుందో అన్ని సీట్లు కల్పించేందుకు ప్రయత్నం చేస్తాము.

డా. డి శివరాం:- అధ్యక్షా, ఇప్పుడు చెప్పే విషయం ఫిషరీస్ మినిస్టర్‌కి సంబంధించింది. మన రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది ఫిషర్‌మెన్ రిజిష్టర్డ్‌వారు బ్రతుకుతున్నారు. వారి జీవితం దుర్భరంగా ఉంటోంది. ఏ రోజుకారోజు చేపలను పట్టుకొని బ్రతుకుతున్నారు. ఈ మధ్యకాలంలో మెకనైజ్డ్ బోట్స్ వచ్చి వీరి జీవితాలను కొల్లగొట్టడం జరిగింది. మన ప్రభుత్వం ఏ.పి. మెరైన్ రెగ్యులేషన్ యాక్ట్ పెట్టింది. 10 కి. మీ. రేడియస్ లోపల అంటే కోస్టల్ లైన్‌కి ఈ మెరైన్ బోట్స్ రాకుండా ఉండాలని ఒక రూల్ ఉంది. అది సరిగ్గా కంట్రోల్ చేయనందున వారు కోస్టల్ లైన్‌కి దగ్గరకువచ్చి చేపలు పట్టడం, వారు వేసుకొన్న వలలు తద్వారా తెగడం, నష్టం జరుగుతోంది. ఈ హౌజ్‌లో అష్యూరెన్స్ కూడా దీనికి సంబంధించి ఇవ్వడం జరిగింది. ఒక మరపడవలో మెరైన్ పోలీస్ ద్వారా పెట్రోలింగ్ చేయిస్తామన్నారు. ఈ రోజు నా నియోజక వర్గంలో 20 ఫిషర్‌మెన్ గ్రామాలు ఉన్నాయి. వారంతా ఎంతో ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై మంత్రిగారు ప్రభుత్వం ఆలోచించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆశిస్తున్నాను. చేస్తామని చెప్పడం కాదు. చేయాలని అడుగుతున్నాను. దీనికి సరయిన సమాధానం చెబుతారా? ఏమయినా చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. వీరారెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పిన విషయం వివరంగా నోట్ చేసుకున్నాను. ఫిషరీస్ డెప్యూటీకమీషనర్‌ని పిలిపించి, చర్చించి వెంటనే తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎ. బ్రాహ్మణయ్య (బందరు):- అధ్యక్షా, మచిలీపట్టణం నియోజకవర్గంలో 'ఎలకలదిండి' గ్రామానికి సంబంధించిన మత్స్యకార్మికుల విషయం. 21.9.97న వేపల వేటకు వెళ్ళినవారు సముద్ర మధ్యలో వెళ్ళిన తరువాత తుఫానువల్ల నలుగురు మత్స్య కార్మికులు వాటిలపల్లి నాంచార్లు, లంకె వెంకటేశ్వరరావు, మోపిదేవి శ్రీనివాస్ రావు, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు జాడ తెలియలేదు. శవాలు కూడా దొరకలేదు. రెండు నెలల కాలం పూర్తి అయ్యింది. ఈ విషయం కలెక్టర్‌కి, ఆర్.డి.వొ.కి చెప్పడం జరిగింది. కాని ఇంతవరకూ ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం ఏమీ అందివ్వలేదు. కేవలం ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం ఇచ్చారు. ఆ నలుగురు వ్యక్తులు 30 సంవత్సరాలలోపు ఉన్న మత్స్య పారిశ్రామికులు. గత సంవత్సరం, తూర్పు, పశ్చిమ గోదావరిలో సంభవించిన పెను తుఫానువల్ల మత్స్య పారిశ్రామికులు చనిపోతే లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అదీకాకుండా వెంటనే రు. 5,000/- మంజూరు చేశారు. కృష్ణా జిల్లాలో, నా నియోజకవర్గంలో ఈ చనిపోయిన మత్స్య పారిశ్రామికులకు ప్రభుత్వపరంగా ఆర్థికసహాయం అందలేదు. ఈ సందర్భంగా మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే, గతంలో ఉభయ గోదావరి జిల్లాలో ఏ ఉత్తర్వు ప్రకారంగా లక్ష రూపాయలు ప్రకటించారో, వెంటనే రు. 5,000/- ఇచ్చారో అదే విధంగా వీరికి కూడా ముఖ్యమంత్రిగారు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- గౌరవసభ్యులు మిస్సింగ్ ఫిషర్‌మెన్ గురించి చెప్పారు. ఈ విషయంలో కలెక్టర్‌తో రిపోర్ట్ తెప్పించుకొని, నిర్ధారణ అయిన తరువాత తప్పకుండా సహాయం చేస్తాము.

శ్రీ హెచ్. అప్పయ్యదొర (టెక్కలి):- అధ్యక్షా, గత సమావేశంలో కూడా ఈ విషయం ప్రస్తావించడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో చెప్పుకోదగ్గ పరిశ్రమ ఏదయినా ఉన్నది అంటే, అది ఆముదాలవలస షుగర్ ఫ్యాక్టరి. 1962లో అక్కడ ఉత్పత్తి ప్రారంభమయ్యింది. షుమారు 10,000 కుటుంబాల వారు ఈ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో సభ్యులుగా చేరి షుగర్ ఉత్పత్తిలో పాలుపంచుకుంటున్నారు. వారికి గత మూడు సంవత్సరాల నుండి షుమారు 4 కోట్ల 50 లక్షల రూపాయలు బకాయి ఉంది. అంతేకాకుండా అక్కడున్న 1000 మంది కార్మికులకి రెండు సంవత్సరాల బకాయి ఉంది మంత్రిగారు అంగికరిస్తున్నారు. ఇప్పుడు అక్కడ సీజన్ వచ్చింది. 1994-95 సంవత్సరంలో దీని కెపాసిటి 1000 టన్నుల నుండి 1250 టన్నులకు పెంచడానికి వర్కింగ్ క్యాపిటల్ రు. 4,50,00,000/- ఖర్చు పెట్టారు. సొసైటీలో వర్కింగ్ క్యాపిటల్ లేదు. అంత ఖర్చు పెడితే షుమారు 11 శాతం దిగుబడి వచ్చినా, ఈ ఫ్యాక్టరీ మాడ్రనైజేషన్ చేసిన తరువాత 7.11 శాతంకి పడిపోయింది. ఇది మోడ్రనైజేషన్ ఫలితం. గత సంవత్సరం

1.40 మ. 64 వేల క్వింటాళ్ల ఉత్పత్తి జరిగింది. ఈ సంవత్సరం సొసైటీ పరంగా నడుస్తున్న ఈ ఫ్యాక్టరీకి చెరకుని ఇవ్వడానికి రైతులు అంగీకరించడం లేదు. 10 వేల మందికి గత సంవత్సరం బకాయిలు ఉంది హడావిడిగా పత్రికలలో ప్రకటనలు చేస్తూ మూడు రోజులలో ఇస్తున్నామనే, నాబార్డ్ నుండి ఇస్తామని అంటున్నారు. ఇప్పటికి ఆరు మాసములైనా ఇవ్వలేదు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు అనేక ప్రకటనలు చేస్తున్నారు.

రైతుల కడుపుకాలే పరిస్థితులను ప్రభుత్వం చూడడం లేదు. ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకొని రైతులకు, ఫ్యాక్టరీ కార్మికులకు న్యాయం కల్పచేయాలని మీ ద్వారా కోరుతున్నాను. కృష్ణా జిల్లాలో హనుమాన్ జంక్షన్ కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ వారికి అపెక్స్ బ్యాంకు ద్వారా ప్రతి సంవత్సరం రెండున్నర కోట్ల రూపాయలు మీరు ఇస్తున్నారు. అదే విధంగా ఇక్కడ ఇవ్వడానికి మీకున్న అభ్యంతరమేమిటో అర్థం కావడం లేదు. అక్కడ ఉన్న ఫ్యాక్టరీ అసెట్స్ విలువ 32 కోట్ల రూపాయలు. కేవలం నాలుగున్నర కోట్ల రూపాయలు ఋణం రూపంలో ఇచ్చి ఈ ఫ్యాక్టరీని ఆదుకోవాల్సినదిగా కోరుతూ, ఫ్యాక్టరీని క్లోజ్ చేయకుండా చూడాల్సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఏదో చూస్తాను, చేస్తానని అంటున్నారు కానీ ఏమీ చేయడం లేదు. దీని విషయమై ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించి తప్పకుండా ఈ ఫ్యాక్టరీకి న్యాయం చేస్తారని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పెద్దలు అప్పయ్యదొరగారు ఆవేదనతో మాట్లాడుతూనే ఆరోపణలు చేశారు. వారి జిల్లాకి సంబంధించిన శాసనసభ్యులు శ్రీ భద్రయ్యగారు ఈ విషయమై ప్రస్తావించారు. నేను సమాధానం చెప్పడం జరిగింది. వారు అన్నీ వాస్తవమైన విషయాలే చెప్పారు. నాలుగున్నర కోట్ల రూపాయలు అవసరము ఉన్న మాట వాస్తవమే. దీనికి గాను అన్ని రకాల చర్యలు తీసుకొంటున్నారు. ఎందుకంటే 'బి' క్యాటగిరీలో ఉన్న ఫ్యాక్టరీలకు ఫైనాన్షియల్‌గా వారికి వసతులను కలుగచేసి అభివృద్ధి చేయాలనే ప్రయత్నంలో ఉన్నాము. హనుమాన్ షుగర్ ఫ్యాక్టరీ, జంపని షుగర్ ఫ్యాక్టరీ, పాలేరు షుగర్ ఫ్యాక్టరీ, ఆముదాలవలసకి నిధులు అవసరం ఉంటాయని ప్రపోజల్స్ తెప్పించి గవర్నమెంట్ గ్యారెంటీ ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఈ ఫ్యాక్టరీలకు నెట్ వ్యాల్యూ లేదు కాబట్టి స్టేట్ గవర్నమెంట్ కౌన్టర్ గ్యారెంటీ ఇస్తే తప్ప లోన్స్ మంజూరు చేయలేమని 'నాబార్డ్' కండిషన్స్ పెట్టింది. కౌన్టర్ గ్యారెంటీకి స్టేట్ గవర్నమెంట్ అనుమతి తీసుకొని ఈ ప్రపోజల్స్ 'నాబార్డ్'కి పంపించడం జరిగింది. 18 ఫ్యాక్టరీలలో నాలుగు 'సి' క్యాటగిరీలో ఉన్నందున వాటిని క్లోజ్ చేయడం జరిగింది. మిగిలిన 14 ఫ్యాక్టరీలలో 8 ఫ్యాక్టరీలు 'ఎ' క్యాటగిరీలోనూ, మిగతా 6 ఫ్యాక్టరీలు 'బి' క్యాటగిరిలో గుర్తించి 14 ఫ్యాక్టరీలలో 13 ఫ్యాక్టరీలు చక్కగా ఫంక్షన్ చేస్తున్నాయి. మహారాష్ట్ర, గుజరాత్, యు.పి.లతో పోలిస్తే అన్నిటికీ చక్కగా పేమెంట్ చేయడం జరిగింది. వారు చెప్పినట్లు ఇంప్రూవ్‌మెంట్‌కి వర్కింగ్ క్యాపిటల్ ఉపయోగించడం వల్ల ఈనాడు నిధుల కొరత ఏర్పడింది. వాస్తవము. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి బాకీ లేదు. ఫైనాన్షియల్ అసిస్టెన్స్ చేయడానికి పూర్తిగా అవకాశం ఉంది. 'నాబార్డ్' అసిస్టెన్స్ నిమిత్తం వెళ్లాము. సాంక్షన్ అయిన వెంటనే పేమెంట్స్ చేసి యాక్టివిటీలు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ హెచ్. అప్పయ్యదొర:- సాధ్యమైనంత త్వరలో చేస్తాము. అతిత్వరలో చేస్తాము. వెంటనే చేస్తామని మంత్రిగారు సమాధానం చెపుతున్నారు. సాధ్యమైనంత త్వరలో అంటే 25 సంవత్సరాలా? అతి త్వరలో అంటే 30 సంవత్సరాలా వెంటనే అంటే

10 సంవత్సరాలా? అని ఏమైనా వారి డిక్షనరీలో ఉందా? ఈ వెంటనే అనే పదానికి మీరు రూలింగ్ ఇవ్వాలి. ప్రజలకు సంబంధించిన వ్యవహారాలలో ఈ సాధ్యమైనంత త్వరలో, అతి త్వరలో అన్న ఈ పదాలతో చాలా కష్టపెడుతున్నారు. దయచేసి తమరు రూలింగ్ ఇవ్వాలి. ఇస్తే సంతోషిస్తాను.

Mr. Speaker:- I will appoint an expert Committee.

శ్రీ కె. విద్యాధరరావు:- దురదృష్టమేమంటే శ్రీకాకుళం జిల్లా సహకార బ్యాంకు యొక్క వయబిలిటీ సరిగా లేదు. గత సంవత్సరం కూడా శ్రీకాకుళం జిల్లాలో ఇక్కడ అప్రూవ్ చేసిన డబ్బు రిలీజ్ చేయకపోతే ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకొని ఒక కోటి రూపాయలు ఒక పర్యాయం 90 లక్షల రూపాయలు మరో పర్యాయం రిలీజ్ చేయడం వల్ల గత సంవత్సరం పేమెంట్స్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం అడిషనల్ అమౌంట్ సాంక్షన్ చేశారు. కృష్ణా జిల్లా సహకార బ్యాంకు లాగా ఇక్కడ వయబిలిటీ లేదు. నాబార్డ్ సాంక్షన్ చేస్తే తప్ప శ్రీకాకుళం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఫైనాన్స్ చేసే పరిస్థితిలో లేదు. దీని గురించి స్టేట్ అపెక్స్ బ్యాంకు ద్వారా నాబార్డుకి రికమండ్ చేసి, స్టేట్ గవర్నమెంట్ గ్యారెంటీ ఇచ్చి అతి త్వరలో ఈ సీజన్ క్రషింగ్ మొదలయ్యేలోపు రైతులకు పేమెంట్ చేయాలనుకొంటున్నాము.

మిస్టర్ స్పీకర్:- పిటీషన్స్.

## అర్జీలసమర్పణ

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ కోటా క్రింద గుంటూరు ఆర్.టి.సి. బస్ స్టాండులో పబ్లిక్ టెలిఫోన్స్ ఇచ్చారు. ఈ రోజు అక్కడ టెండర్స్ పేరుతో వారి కడుపు మీద కొట్టే ఆలోచన జరుగుతోంది. వారందరూ ఆవేదన చెందుతున్నారు. వారు ఇచ్చిన పిటీషన్ని మీకు పంపిస్తున్నాను. మీరు సంబంధిత అధికారులకు పంపించి వారికి న్యాయం చేయాల్సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(పిటీషన్ను గౌ. సభాపతికి పంపడం జరిగింది.)

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, ముడిదె శ్రీనివాస్ అనే ఆయన వరంగల్లోని ఆర్.టి.సి.లో కళాసీగా పని చేస్తు మృతి చెందాడు. ఈయన భార్య ముడిదె సునంద, బి.ఎ. పరీక్ష పాస్ అయ్యింది. ఈమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈమె ఆర్.టి.సి.లో కండక్టర్ ఉద్యోగానికి పెట్టుకోగా, ఆమె యొక్క ఎత్తు సరిపోదన్న నెపంతో ఆమెకు ఉద్యోగం ఆర్.టి.సి. వారు ఇవ్వడం లేదు. ఆమె బజారున పడే దుస్థితి ఉంది. వెంటనే ఆమెను కాపాడాలి. ఆ కండక్టర్ ఉద్యోగానికి గాను, ఆమెకు రిలాక్సేషన్ ఇచ్చి భర్తీ

చేసుకోవాల్సినదిగా ఆమె పిటీషన్ పెట్టుకోవడం జరిగింది; ఈ పిటీషన్ని పరిశీలించి ఆమెకు తగు న్యాయం చేయాల్సినదిగా కోరుతున్నాను. ఈమె కరీంనగర్ జిల్లా, కమాలాపురం మండలంలోని గునిపర్తి గ్రామానికి చెందినదని తెలియజేస్తున్నాను.

(పిటీషన్ని గౌ. సభాపతికి అందజేయడం జరిగింది.)

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, అనెంప్లాయిడ్ హెల్త్ అసిస్టెంట్స్ ఎంప్లాయిమెంట్ నిమిత్తం ఎదరు చూస్తున్నారు. ఈ తరుణంలో హెల్త్ అసిస్టెంట్స్గా రిటైర్డ్ అయినవారి పోస్టులన్నీ రెవిన్యూ సిబ్బందితో అంటే రిటైర్డ్ విలేజ్ అసిస్టెంట్స్తో భర్తీ చేయాలని నిర్ణయం తీసుకొన్నారు. అలా చేయవద్దని వీరు పిటీషన్ని పెట్టుకొన్నారు. దయచేసి దీనిని పరిశీలించాలని కోరుతున్నాను.

(పిటీషన్ని గౌ. సభపతికి అందజేయడం జరిగింది.)

శ్రీ ఎస్. వెంకట వీరయ్య:- అధ్యక్షా, ఇంజనీరింగ్లో పాలిటెక్నిక్ డిప్లమా హోల్డర్స్ 350 సీట్లు పెంచాలని రాష్ట్ర వ్యాప్తముగా ఆందోళన చేస్తున్నారు. ఈ అకాడెమిక్ ఇయర్ నుండి వచ్చేట్లు చర్యలు తీసుకోవాలని కూడావారు కోరుతున్నారు. వారి పిటీషన్ని మీకు పంపించడం జరుగుతోంది. ఇదే విషయమై శ్రీమతి లక్ష్మీపార్వతిగారు మాట్లాడారు. 350 సీట్లు పెంచేట్లు మంత్రి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటీషన్ను గౌ. సభాపతికి అందజేయడం జరిగింది.)

శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు (అల్లవరం):- తూర్పు గోదావరి జిల్లాలోని ఉప్పలగుప్త మండలంలోని గోపవరం గ్రామంలోని దళిత వాడ వారు ఇళ్ల గురించి అభ్యర్థించారు. 1981 లో లోకాయుక్త వారు కూడా ఇళ్ళు ఇవ్వమని ఆదేశించారు. అయినప్పటికీ ఇంత వరకు ఇవ్వలేదు వారు పిటీషన్ ఇచ్చారు. తప్పకుండా వారికి ఇళ్ళు ఇవ్వాల్సినదిగా కోరుతున్నాను.

(పిటీషన్ను గౌ. సభాపతికి అందజేయడం జరిగింది.)

1.50 శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి:- అధ్యక్షా, ఇదివరకు కూడా తిరుమల తిరుపతి మ. దేవస్థానానికి సంబంధించిన కళ్యాణ మండపాల నిర్వహణకు సంబంధించి నేను చెప్పడం జరిగింది. అవి నిరుపయోగంగా పడి వున్నాయి. వాటి నిర్వహణ బాధ్యతను సంబంధిత అధికారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ వాటి నిర్వహణ బాధ్యతను సంబంధిత అధికారులకు అప్పగించలేదు. అక్కడ వున్నటువంటి వస్తు సామాగ్రి, ఫ్యాన్లను దొంగలు ఎత్తుకు పోతున్నారు. మొన్న నా నియోజక వర్గంలో వర్ని మండల హెడ్ క్వార్టర్స్లో ఒక అబ్బాయిని కిడ్నాప్ చేయడం జరిగింది. అక్కడ లైట్స్ లేకపోవడం

మూలంగా అతనిని కిడ్నాప్ చేసి హత్య చేయడానికి వీలు కలిగింది. కనుక ఈలాంటి కళ్యాణ మండపాలన్నింటినీ సంబంధిత అధికారులకు అప్పగించి అజమాయిషీ చేయించవలసిందిగా తమద్వారా కోరుతున్నాను.

(పిటీషన్ అధ్యక్షుల వారికి అందజేయబడింది.)

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- హైటెక్ సిటీకి సంబంధించిన 304 సమాధానం రాలేదండీ.

మిస్టర్ స్పీకర్:- ఆన్సర్ బిగిన్ అయినప్పుడు పెడతారు. డిస్కషన్‌మొదలు అయినప్పుడు పేపర్స్ పెట్టడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముసునూర్‌కు సంబంధించి యిచ్చారు. ఇది రెండవ 304.

Mr. Speaker:- They will be supplied. Second matter under under Rule 304, I think it was posted yesterday. మాకు యిచ్చారు. మా దగ్గర పేపర్స్ వున్నాయి. పంపిస్తాను. We will distribute. We will look into the matter.

శ్రీ టి. సత్యనారాయణ మూర్తి:- అధ్యక్షా, హైకోర్టు జడ్జిమెంటు వచ్చింది. రెండు కలిపి పెట్టమంటారా? లేక రిపోర్టు ఒక్కటే పెట్టమంటారో తెలిపితే, ఎలా అంటే అలా చేస్తాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- గవర్నమెంటు హైకోర్టు రిపోర్టు అది అంటూ హైకోర్టు ద్వారా తప్పుడు రిపోర్టు తెప్పించు...

Mr. Speaker:- Let us not go into the details.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎ.సి.బి. రిపోర్టు కావాలి.

శ్రీ టి. సత్యనారాయణ మూర్తి:- నేను రిపోర్టు తమకు సబ్మిట్ చేస్తాను.

శ్రీ కె· బాపిరాజు:- అధ్యక్షా····

Mr. Speaker:- It is our duty to supply to you. He is ready with all the papers.

శ్రీ కె· బాపిరాజు:- హైకోర్టు జడ్జిమెంటు కాపీ పెట్టమనండి·

మిస్టర్ స్పీకర్:- వారు హైకోర్టు జడ్జిమెంటు కాపీ అడుగుతున్నారు·

శ్రీ టి· సత్యనారాయణ మూర్తి:- అది ఇంకా రాలేదు· వచ్చిన తరువాత తమకు యివ్వడం జరుగుతుంది·

## సభాపతి రూలింగ్:
## సభ్యులకు అందచేయబడిన పత్రముల ధృవీకరణపై

Mr. Speaker:- Sri Ch. Vidyasagar Rao raised a point of order whether the Memo and list of names supplied by the Chief Minister during the course of discussion on a news item published on 18-11-1997 requires authentication.

According to Rule 296 of the Rules of Procedure and Conduct of Business, any paper or document laid on the Table shall be duly authenticated by the Member presenting it. There is no second opinion about this. But in the instant case when the House was discussing the news item published in a newspaper about alleged smugglers of I.M.F.L. into A.P. State, Sri P. Janardhan Reddy and others requested to supply them copies of list of names involved in such activities. The Chief Minister spontaneously responded and supplied a few Xerox copies of a Memo in C.No. 3124/97/BPE/B5, dated 30-8-97 and the list of alleged bootleggers and smugglers communicated to all the Assistant Commissioners of Prohinition by the Excise Department as desired by Hon'ble Members. As Hon'ble Members are aware since this is a document supplied by the Chief Minister instantaneously in the open House, I feel, he is responsible for its authenticity.

In all such cases, I feel that the Member or Minister who gives such information takes responsibility for its contents, and the House has to take cognizance of the same eventhough there is no authentication as such.

## సభాసమక్షములో ఉంచిన పత్రములు

**Mr. Speaker:- All papers included in the agenda are deemed to have been laid.**

1. re: Audit Report of APSRTC for 1994-95.

A copy of the Annual Accounts together with the Audit Report of the A.P. State Road Transport Corporation for the year 1994-95 as required under Section 33 (4) of Road Transport Corporation Act, 1950.

2. re: 11th Annual Report of APTEX

A copy of the 11th Annual Report of the A.P. State Textile Development Corporation Limited (APTEX) for the year 1985-86 together with the Audit Report thereon in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

3. re: Chirala Co-operative Spinning Mills Ltd.

A copy of the Notification issued in G.O.Rt.No. 540, Industries and Commerce (TEX) Department, dt. 6.8.1997 declaring Chirala Co-operative Spinning Mills Limited, Chirala Prakasam Dist., as Relief Undertaking for one year, as required under Section 6 of the A.P. Relief Undertakings (Special Provisions) Act, 1971.

## ప్రభుత్వ బిల్లు
## 1997, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ) బిల్లు

Dr. Metla Satyanarayana Rao:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 1997".

Mr. Speaker:- Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 1997."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## సభా కార్యక్రమము

Sri Gade Venkat Reddy:- Sir, eventhough we have no right to comment on the ruling from the Chair...

Sri K. Vidyadhara Rao:- He is commenting.

Mr. Speaker:- He said 'No'.

శ్రీ. గాదె వెంకట రెడ్డి:- అధ్యక్షా, తమరిని రెక్వెస్టు చేస్తున్నాను. ఇక్కడ సప్లయ్ చేయబడే డాక్యుమెంట్ ఏదైతే వుంటుందో అది అథెన్‌టిక్ అంటున్నారు. దానిని నేను ఒప్పుకుంటున్నాను. అయితే నా మనవి ఏమిటంటే సార్, మీరు ఒకసారి దీనిని పరిశీలించండి. ఇలాంటివి మరల రిపీట్ కాకుండా చూడండి. ఇందులో సంతకం అనేది ఏమీ లేదు. ఇది మంచి పద్ధతి కాదు. హౌస్‌ను ఇన్సల్ట్ చేసినట్లు అవుతుంది. ఇవ్వబడిన డాక్యుమెంట్స్ కూడా గుమాస్తాతో సంతకం చేయబడి, అది కూడా కరెక్షన్స్‌తో కూడిన డాక్యుమెంటును మీరు యిక్కడ యివ్వడం జరిగింది. ఇది చాలా అన్యాయం. We request the Hon'ble Speaker to give a direction to place a proper paper. మీరు ఏవిధంగా జి.ఓలు, మెమోలు యిక్కడ యిస్తున్నారో ఆ

పద్ధతిలో దీనిని యిక్కడ ప్లేస్ చేసి అందరినీ గౌరవించాలని కోరుతున్నాను. We are not going to comment on the ruling from the Chair. We have no right to comment. We request you to give a direction to the Government.

Mr. Speaker:- I will tell you. Cases arising instantaneously are different from ordinary cases. In ordinary cases we will give some time to place the papers on the Table of the House. If any Member takes the responsibility and places the information, the House has to take conginizance of it. If you want any information to be placed on the Table of the House, you give time to the Government and the Government may do it.

Sri Gade Venkat Reddy:- Sir, in this case, since the beginning, i.e., 9 '0' clock, we are demanding to place on the Table of the House the list of persons which has appeared in the papers. మేము మొదటి నుంచి అడుగుతున్నాము. అప్పటికి 5 గంటలు గడచిపోయింది. సభను 5 గంటలు నడిపిన తరువాత సి.యం.గారు సాయంకాలం వచ్చి తరువాత లిస్టులు యిచ్చారు. మాకు ఒక్క మెమో కూడాయివ్వలేదు. విఠల్ రెడ్డిగారికి మాత్రం యిచ్చారు. This practice is very bad. We request the Hon'ble Speaker to give direction not to supply such papers in future to the House without the signature of the Minister.

Sri P. Ashok Gajapathi Raju:- On demand by the Members, when a paper is laid on the Table of the House...

Mr. Speaker:- It is not laid on the Table of the House. It is supplied to the Members directly by the Chief Minister.

Sri P. Ashok Gajapathi Raju:- Any Member, while presenting, has to authenticate it. We cannot give unauthenticated documents. It is on demand it was done. Discussion was going on and it was done on the demand of the members. You have upheld the conventions of the House. It is nothing but indirectly questioning the ruling, which is incorrect.

Mr. Speaker:- They are not questioning.

Sri K. Bapi Raju:- Sir, again the Minister is saying something...

Mr. Speaker:- I replied him. Why should you reply again?

Sri Gade Venkat Reddy:- Sir, we are not questioning the ruling from the Chair. I have made it very clear.

Mr. Speaker:- I have also made it clear. He got some doubt. Therefore, he asked and I have replied.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరు యిచ్చిన రూలింగ్ గురించి ప్రశ్నించడం లేదు. ఇక్కడ సి.ఎం.గారు డాక్యుమెంటు యిచ్చారు. అదేకాకుండా ఇంకా నలుగురు కమీషనర్స్ నాలుగు లిస్టులు యిచ్చారు. దానిని గూర్చి అడుగుతున్నాము. కోదండరెడ్డిగారు జీరో అవర్‌లో దీనిపైన ఏమి చర్య తీసుకున్నారని అడిగారు. మా ఇష్యూపై మళ్లీ ఎప్పుడు అవకాశం యిస్తారు?

(Interruptions)

Mr. Speaker:- That is a different matter. The House is adjourned to meet again at 4.00 P.M. today.

(The House then adjourned at 2.01 P.M. to meet again at 4.00 P.M. on 25.11.1997.)

(సభ తిరిగి సాయంత్రం 4.00 గం.లకు సమావేశమయినది)

(ఉప సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

సభా కార్యక్రమము

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, అధ్యక్షా రైతుల మీద జరిగిన దాడి ... వారి మీద లాఠీచార్జి చేసి అరెస్టు చేశారు. మంత్రిగారి సమాధానం కావాలి....

(అంతరాయం)

(కాంగ్రెస్, సి.పి.ఐ, సి.పి.ఐ(యం), బి.జె.పి. పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈవినింగ్ అజెండా అందరికి తెలుసు. మీరందరూ ఇలా మాట్లాడితే నాకు అర్థం కావాలికదా?

(అంతరాయం)

ఐ రిక్వెస్ట్ ది మినిస్టర్ ఫర్ యానిమల్ హజ్బెండ్రీ టు మూవ్ ది మోషన్. ఇవినింగ్ అజెండా అందరికి తెలుసు. మీకు ఇచ్చాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ మధ్యనే పంచాయితీరాజ్‌శాఖామంత్రిగారు ప్రజా ప్రతినిధులకు కొన్ని హక్కులు ఇచ్చామని చెప్పారు. అవి నామమాత్రంగా హక్కులు. సరయిన హక్కులు కాదు. రాష్ట్రంలో సర్పంచులు, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, కౌన్సిలర్లు, ఈ ప్రజా ప్రతినిధులంతా వారియొక్క హక్కుల గురించి రాజధానికివచ్చి ప్రభుత్వంతో కలిసి సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రయత్నం చేస్తూఉంటే, ప్రభుత్వం వారిని కొట్టించి, పోలీస్‌స్టేషన్‌లో లాకప్‌లోపెట్టడం జరిగింది. రైతుల సమస్యల గురించి వస్తే వారి మీద లాఠీఛార్జీ జరిగింది. ఆ విషయం చెప్పమనండి. హోమ్ మినిస్టర్‌గారు వచ్చారు. వారిచేత చెప్పించండి.

(అంతరాయం)

## ప్రభుత్వ బిల్లులు

### (1) 1997, ఆంధ్రప్రదేశ్ అటవీ (సవరణ) బిల్లు

Sri N. Ramakishan Rao:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Forest (Amendment) Bill, 1997 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

(అంతరాయం)

అజెండా ప్రకారంగా చేయాలి. ఇవినింగ్ అజెండా మీకు తెలుసు. ఎప్పుడంటే అప్పుడు వేయడం కాదు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఇప్పుడే జరిగిన దాని మీద... ప్రజాసమస్యలు చెప్పుకోడానికి వీలు లేదా? లాఠీఛార్జి చేసి జైళ్ళపాలు చేస్తారా? హోమ్ మినిస్టర్‌గారిని చెప్పమనండి.

శ్రీ ఎన్. రామకిషన్‌రావు:- షామిల్స్ రెగ్యులరైజ్....

(అంతరాయం)

సవరణ చెయడానికి ఈ బిల్లును తేవడం జరుగుతోంది. మొట్టమొదటిసారి ఆంధ్రప్రదేశ్‌లో 1967 సంవత్సరంలో అటవీ చట్టం తెచ్చాము. దీనిలో కొంత సవరణలు తెస్తూ ఈ చట్టం తీసుకురావాలని....

(అంతరాయం)

సుప్రీంకోర్టు గత సంత్సరం ఇచ్చిన తీర్పును.. ఈ షామిల్స్ ఎన్ని ఉన్నాయి, వీటిని రెగ్యులరైజ్ చేశారాలేదా అని అడిగారు.

(అంతరాయం)

అమెండ్‌మెంట్‌బిల్లు తేబోతున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ స్థాపించినా ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి ఉండాలి. ఆ రెగ్యులేషన్ తీసుకురావడానికి ఈ చట్టం తీసుకువచ్చాము. అదేవిధంగా సోదా చేయడానికిగాని, ఏదయినా క్రిమినల్ ప్రొసీడింగ్స్ తీసుకొనే అధికారం ఇంతవరకూ ఒక ఏ.సి.ఎఫ్ అధికారికి ఇవ్వడం జరిగింది. ఆ పైన ఇప్పుడు రేంజర్ గెజిటెడ్ అధికారి హోదాకలవారు. అందుకే వారికి అప్పగించడానికి ఈ చట్టం తీసుకురావడం జరిగింది...

(అంతరాయం)

Mr. Deputy Speaker:- The questin is:

"That the Andhra Pradesh Forest (Amendment) Bill, 1997 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker:- There are no amendments to Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2, 3, Clause 1, Enacting Formula, Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Clauses 2, 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri N. Ramakishan Rao:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Forest (Amendment) Bill, 1997 be passed.

(Pause)

The motion was adopted and the Bill was passed.

## (2) 1997, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందుమత సంస్థలు మరియు ఎండోమెంట్ల (సవరణ) బిల్లు.

Sri S. Satyanarayana Rao:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 1997 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved. Now, discussion on the Bill.

(Interruptions)

(కాంగ్రెస్, సి.పి.ఐ, సి.పి.ఐ(యం), తెలుగుదేశం (ఎన్.టి.ఆర్) పార్టీలకు చెందిన గౌరవ శాసనసభ్యులందరూ పోడియం వద్దకు వచ్చారు.)

(అంతరాయం)

శ్రీ ఎస్. సత్యనారాయణరావు:- ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్‌కి ప్రభుత్వం ఇచ్చే డబ్బు ఏమీ లేదు. అంతా ఇన్‌స్టిట్యూషన్స్ మీద రావాలి. ఇ.వో. జీతాలు ప్రభుత్వ ట్రెజరీస్ నుండి రావాలని వారు సుప్రీంకోర్ట్‌కి వెళ్ళడం, సుప్రీంకోర్ట్ ఆర్డర్ ఇవ్వడం తరువాత ట్రిబ్యునల్‌కి వెళ్ళడం, వారు కూడా ట్రెజరీస్‌వారే ఇవ్వాలని అనడం, కాబట్టి అడ్మినిస్ట్రేటివ్ ఫండ్ తయారుచేయడానికి అమెండ్‌మెంట్ కావలసి వచ్చింది. అమెండ్‌మెంట్ తెచ్చాము. ఛాన్స్ లేదు...

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇవినింగ్ అజెండా తెలుసు... ఇప్పుడు హోమ్ మినిస్టర్ లేరు...

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- వచ్చి, ఇప్పుడే వెళ్ళారు...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి అందరూ మీ మీ స్థానాలకు వెళ్ళండి.

(పోడియంవద్దనున్న సభ్యులందరూ తమ తమ స్థానాలను చేరుకున్నారు)

(అంతరాయం)

4.10 సా. | మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి

Sri P. Ashok Gajapathi Raju:- Sir, we are supposed to take up Government Bills in the evening session. It is our Constitutional responsibility to pass the Bills. We are prepared to take up the Government Bills. There is nothing more and nothing less.

1997, ఆంధ్రప్రదేశ్ అటవీ (సవరణ) బిల్లు:-(చర్చ కొనసాగింపు)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, చాల బాధాకరమైన విషయం.

(అంతరాయం)

ఈ మధ్యనే రాష్ట్రంలోని సర్పంచ్‌లు, మండల ప్రెసిడెంట్లు ఇంకా మునిసిపల్ ఛైర్మన్లు, మేయర్లు తమ సమస్యల గురించి విన్నవించుకోడానికి రాష్ట్ర రాజధానికి వస్తే పంచాయతీరాజ్ మంత్రిగారు లోకల్ బాడీస్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. వారు పరిష్కరించారో లేదో తెలియదు కాని మళ్ళీ వారం తిరగకముందే వారందరు వచ్చి తమ సమస్యలను విన్నవించుకోడానికి ప్రయత్నిస్తే వారిని అరెస్ట్ చేసి అంబర్‌పేట్ పోలీసు స్టేషన్‌కు తీసుకుపోయి వారి మీద లాఠీఛార్జి చేయడం జరిగింది. గత ప్రభుత్వమున్నప్పుడు ఎవరైనా తమ సమస్యలను విన్నవించుకోడానికి సెక్రటేరియట్, అసెంబ్లీకి వచ్చి విన్నవించుకోనేవారు. కాని, ఈ ప్రభుత్వం వారి సమస్యలను విన్నవించుకోనీయకుండా ఎందుకు చేస్తోందో, ఇలా ఎందుకు భయపడుతోందో నాకు అర్థం కావడం లేదు. వారి సమస్యలు ఏమిటో తెలుసుకొని పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వర రావు:- ఈ శాసనసభలో చాలా కాలంనుండి చూస్తున్నాను. కాని ఇటువంటి బాధాకరమైన పరిస్థితి చూడలేదు. నిన్ననే సర్పంచులు తరఫున ప్రభుత్వమిచ్చిన స్టేట్‌మెంట్‌కు కాంప్లిమెంట్ ఇచ్చాము. ఈరోజున ఎన్నికైన ప్రజా ప్రతినిధులు తమ సమస్యల గురించి చెప్పుకోడానికి వస్తే అరెస్ట్‌చేశారు. అశోక్‌గజపతి రాజుగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. హౌస్ ఆర్డర్‌లో లేనప్పుడు దయచేసి బిల్లులు పాస్ చేయించకండి. మాలాంటి వారికి అర్థమయ్యేటట్లు చెప్పనివ్వండి. త్వరపడి ఏ బిల్లూ పాస్ చేయకండిWe are ready to co-operate in passing the Government Bills. At the same time, we are unable to know as to what is happening in the House. Every body is talking in their own way. The purpose of passing This Bill will be defeated. We would like to know the reasons for passing of the Bill when the House was not in order. We will co-operate with you, please understand us. Let there be statement from the Government.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- ప్రభుత్వం ఈ విషయంలో త్వరపడకుండా జాగ్రత్తతో వ్యవహరించి వుండవలసింది. మునిసిపల్ ఛైర్మన్లు, మేయర్లు, సర్పంచులు, మండల ప్రెసిడెంట్లు అందరూ వచ్చారు. ప్రభుత్వం వారి వారి అభిప్రాయాలను వినవలసిన అవసరముంది. వారికి కొన్ని ఆదాయవనరులు లోకల్ సెస్ లాంటివి తీసేశారు. కనీసం వీధి

ట్రైట్లు కొనడానికి కూడా వీలు లేని వారి పరిస్థితి, చాలాబాధాకరం. వారి సమస్యలకు ఒక పరిష్కారం చూపించాలి. అన్నింటికి కర్ఫ్యూ పరిష్కారమంటే మంచిది కాదు. అరెస్టుల వల్ల ఏ సమస్యా పరిష్కారం కాదు. ముఖ్యమంత్రిగారిని ఉదయం అడిగితే మధ్యాహ్నం మాట్లాడదామన్నారు. కాని ఇలా చేయడం సమంజసం కాదు. వారితో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించండి.

హడావిడిగా బిల్లులు పాస్ చేస్తే ప్రభుత్వానికి వచ్చేదేమిటి? అది శాసనసభకు ప్రతిష్టా? క్లాజువారీ చర్చ మూడు సార్లు జరగాలి. ఇలా బిల్లులు పాస్ చేస్తే శాసనసభకు అర్థం ఏమిటి?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, అనావృష్టి వల్ల రైతులు చాల బాధలు పడుతున్నారు; వారికి గిట్టుబాటు ధరలు లభించడం లేదు. కరెంటు సమస్యలున్నాయి. గీతకారుల సమస్యలు, రైతుల సమస్యల గురించి శాసనసభ జరిగేటప్పుడు మా బి.జె.పి. ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. మా రాష్ట్ర శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో వారి సమస్యల గురించి విన్నవించుకోడానికి లారీలలో వస్తున్న వారిని ఎక్కడికక్కడే ఆపేశారు. వారందరినే అరెస్టు చేసి నానా భీభత్సం సృష్టించారు. ప్రజా సమస్యలపై ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు. వాటిని పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైంది. స్పీకర్‌గారు అనుమతించినప్పుడు పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదు. ఎవరైనా ధర్నాలు, పికెటింగ్‌లు చేసుకోవచ్చు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు స్పందించే అవకాశాలు కల్పించాలి. ర్యాలీల నిషేధాన్ని తొలగించాలి. ప్రతి చిన్న విషయానికి తప్పు పడుతున్నారు. ఈ పద్ధతి మంచిది కాదు. సభ ఆర్డర్‌లో ఉన్నప్పుడే ఏదైనా చర్చకు తీసుకోవాలి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, కరవు మీద మాట్లాడడానికి అవకాశమిచ్చారు, సంతోషం. ఏదైనా అత్యవసర విషయం చర్చకు వచ్చినప్పుడు అవకాశమివ్వాలి. హిట్లర్ ప్రభుత్వంలో కూడా ఇలా జరిగివుండకపోవచ్చు. జనార్ధన్‌రెడ్డిగారు అక్రమ మద్యం గురించి మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో వున్న కరవు పరిస్థితుల గురించి, రైతుల సమస్యల గురించి చర్చించవలసి వుంది. మీరు ఇలా టైం వేస్ట్ చేస్తున్నారని చెప్పారు. ఈనాడు రాష్ట్రంలో వున్న కరవు పరిస్థితుల గురించి, పవర్ సప్లయ్ గురించి అడగడానికి వచ్చిన 200 మంది సర్పంచులను, వెయ్యి మంది రైతులను కొట్టి, జైళ్లలో పెట్టించడం వంటి దురదృష్టకరమైన సంఘటన ఈ ప్రభుత్వంలోనే జరిగింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రతినిధులు తమ సమస్యలను విన్నవించుకోడానికి ప్రభుత్వం దగ్గరకు వస్తుంటే ర్యాలీలు చేయకూడదని, ధర్నాలు చేయకూడదని వారిని నిరోధిస్తున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని రైతుల మీద లాఠీ ఛార్జి చేస్తున్నారు. వారి సమస్యలను పరిష్కరిస్తే వాళ్ళ శాంతంగా వెళ్లిపోతారు. ఇలా చేయడం సమంజసం కాదు. వెంటనే ఆ చర్యలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

4.20 ఈరోజు సర్పంచులను ఎందుకు అరెస్టు చేశారో చెప్పమనండి. దీనిమీద మేము
సా. డిమాండ్ చేస్తున్నాం. నిరంకుశమయిన విధానాలను, ధర్నాలను, ర్యాలీలను కంట్రోలు చేయడానికి తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. ఉపసంహరించుకోకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, శాసనసభలో మనకు హక్కులతోబాటు కొన్ని బాధ్యతలు కూడా వున్నాయి. గత ఏడు రోజుల నుంచి ఎజెండాలోని ఒక్క అంశం కూడా టచ్ చేయలేదు. ఒక్క బిజినెస్ కూడా ట్రాన్సాక్ట్ చేయలేదు. ఎపుడు పడితే అపుడు, ఎవరు పడితే వాళ్ళు, మొత్తం రోజును జీరో అవర్ క్రింద మార్చేస్తున్నారు. ఈరోజు మధ్యాహ్నం రెండు గంటల వరకు కూడా జీరో అవర్‌ను కొనసాగించాం. బయట ప్రజలు ఏమనుకుంటారు? వారి సమస్యలను యిక్కడ చర్చించడానికి మనం ఎక్కడ సమయం యిస్తున్నాం. ఎవరంతకు వాళ్ళు వారి పర్సనల్ యిగోను సంతృప్తిపరచడానికి ఈ హౌస్‌కు వస్తున్నటువంటి వాతావరణం యిక్కడ వుంది. 17వ తారీఖున మూడు రోజులు ఈవెనింగ్ సిట్టింగ్స్ పెట్టుకోవాలని బి.ఎ.సి.లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ప్రజలకు సంబంధించిన సమస్యలను చర్చించడానికి నిర్ణయించాం. మనం ఎంటైర్ స్టేట్‌ను రిప్రజెంట్ చేస్తున్నాం. ప్రజలకు సంబంధించిన చట్టాలను యిక్కడ చేస్తున్నాం, వాటిని కూలంకషంగా చర్చించాలి, తర్వాత బిల్లులను పాస్ చేయాలి. విధిలేని పరిస్థితుల్లో ప్రజల సంక్షేమం కోసం కొన్ని కఠినమయిన నిర్ణయాలు ప్రభుత్వం తీసుకొంటోంది. సభా సమయాన్ని వినియోగించుకోకుండా, ఎవరు పడితే వాళ్ళు లేచి మాట్లాడడం, అన్ని సందర్భాలను జీరో అవర్ క్రింద ట్రీట్ చేయడం, ఆవిధంగా చేసి హీరోయిజం చూపిస్తే హౌస్ నడవడం కష్టం. మాకు కొన్ని హక్కులున్నాయి.

Sri A.J.V.B. Maheshwar Rao:- Sir, you must protect the rights of the treasury bench Members.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూర్):- అధ్యక్షా, రాజ్యాంగపరంగా గ్రామ సర్పంచులను ఎన్నుకొన్న తర్వాత, వారి అధికారాలు హరించుకపోతున్నాయని వారు రిప్రజెంట్ చేస్తే, పంచాయితీరాజ్ మినిష్టర్‌గారు ఒక స్టేట్‌మెంట్ కూడా యివ్వడం జరిగింది. రాష్ట్రంలోని అనేక జిల్లాలనుంచి యిక్కడకు వారు వచ్చారు. వాళ్ళ సమస్యలను ప్రభుత్వానికి తెలిపి, వాటిని పరిష్కరించుకోవడం కోసం వాళ్ళు యిక్కడికి వస్తే, లాఠీఛార్జి చేయడం, అరెస్ట్ చేయడం తీవ్రమయిన విషయం. ఈవిధంగా ఎందుకు జరుగుతోందో అర్థం కావడం లేదు. ఆమరణ నిరాహారదీక్ష కూడా వాళ్ళు విరమించుకున్నారు. అనేక సందర్భాలలో వారి స్టేట్‌మెంట్స్ విన్నాం. వాళ్ళను చర్చలకు పిలిపించి మాట్లాడవలసిన అవసరం ఈ ప్రజాస్వామ్యంలో వుంది. కాని లాఠీ ఛార్జీలతో, అరెస్ట్ చేయడంతో వారి సమస్యలు పరిష్కారం కావు. ఈ లాఠీ ఛార్జి మీద ప్రభుత్వం స్టేట్‌మెంట్ యివ్వాలి, బేషరతుగా క్షమాపణ చెబుతూ, వాళ్ళందరినీ రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ· మాధవరెడ్డి:- మున్సిపలు ఛైర్మన్లు, సర్పంచులు వారి సమస్యలను ప్రభుత్వానికి చెప్పుకోవడం కోసం వచ్చిన సందర్భంలో జరిగిన సంఘటన గురించి గౌరవ సభ్యులు యింతకు ముందు చెప్పారు· ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులన్నా, ముఖ్యంగా స్థానికసంస్థలంటే మాకు గౌరవం, విశ్వాసం వున్నాయి· గతంలో కూడా మున్సిపలు అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు కాని, పంచాయితీరాజ్ మంత్రిగారు కాని ఎన్నో సందర్భాలలో వాళ్ల నుంచి రెప్రజెంటేషన్లను తీసుకొని ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించిన విషయం మీకు తెలుసు· ఈరోజు కూడా సర్పంచులు రిప్రజెంట్ చేశారు· మీరు ఎవరైనా ప్రతినిధులను పంపించండని ప్రభుత్వపరంగా రిక్వెస్ట్ చేశాం· కాని వాళ్లు వినలేదు· సర్పంచుల మీద, మున్సిపలు ఛైర్మన్ల మీద, మేయర్స్ మీద ఎటువంటి లాఠీఛార్జ్ జరుగలేదు· కేవలం పోలీసు కస్టడీలో వున్నారు, అయితే వారందరిని విడుదల చేయడం జరిగింది· ఎవరి స్థలాలకు వారు వెళ్లిపోవడం కూడా జరిగిందని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను· జనార్ధన్‌రెడ్డిగారు కాని, యితరులు గాని ఆందోళన చెందనవసరం లేదు· విఠల్‌రెడ్డిగారు ఈ విషయం గురించి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకవచ్చినప్పుడు వెంటనే అధికారులతో మాట్లాడి వాళ్లను విడుదల చేయించడం జరిగింది· రైతుల విషయం గురించి అడిగారు· ఈ విషయం గురించి వెంటనే అధికారులతో మాట్లాడి వాళ్లను కూడా విడుదల చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను·

(అంతరాయం)

ర్యాలీలు, ధర్నాల గురించి మనకు తెలుసు· గతంలో సెక్రటేరియేట్ వద్ద ధర్నాలు చేసేవారు· కాని ఆ మధ్యన విద్యార్థుల సమస్యల మీద ఎబివిపి వాళ్లు 'ఛలో సెక్రటేరియేట్' కార్యక్రమంలో బస్సులను పగులగొట్టడం, కార్లను ధ్వంసం చేయడం వల్ల గందరగోళం చేసిన విషయం మీకు తెలుసు· ధర్నాలను చేయడం కోసం ఇందిరా పార్కు దగ్గర ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించడం జరిగింది· ర్యాలీల వల్ల ట్రాఫిక్ సమస్యలు ఎదురై ఎన్నో అవస్థలకు గురి కావలసివస్తోంది· మొన్న కొన్ని సంఘటనలు జరిగాయి· వీటన్నింటినీ దృష్టిలో వుంచుకొని ఒక నోటిఫికేషన్ యిష్యూ చేయడం జరిగింది· ర్యాలీలను నిర్వహించడానికి వీలులేదు· ఎక్కడయినా సమావేశాలు జరపాలంటే అందుకు అనుమతి యివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను·

Mr. Deputy Speaker:- I request the Minister for Endowments to move the motion for consideration of the Bill.

(Interruptions)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, we have passed the Bill relating to forest. There is no way of going back to it.

శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు:- అధ్యక్షా, ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్‌కు గవర్నమెంట్ ఒక్క పైసా కూడా యివ్వదు· కమిషనర్‌గారి జీతం నుంచి అటెండర్ జీతం వరకు····

(అంతరాయం)

Sri P. Nageswara Rao:- Sir, the House is not in order. It has no validity.

Mr. Deputy Speaker:- Please resume your seats.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారు·

(అంతరాయం)

శ్రీ పి· అశోక్‌గజపతిరాజు:- స్పీకర్ సార్, వారు కూర్చోరా? మీకు చాలా మర్యాద వుంది మాకు కూడా తెలుసు· తెలియక కాదు, ఎవరికి మర్యాద వుందో యిక్కడ అందరికీ తెలుసు· మనం రోజు నిరూపిస్తున్నాం, టి·వి·ల ద్వారా ప్రజలు కూడా చూస్తున్నారు· మన మాటలు, తీరు అన్నీ కూడా టి·వి·లో· కనబడుతున్నాయి· సాయంత్రం నాలుగు గంటల నుంచి హౌస్‌లో కూర్చున్నాం· బిల్లులను శాసనసభా పద్ధతిలో పాస్ చేయడానికి సమయం కేటాయించాం· అయితే దురదృష్టవశాత్తు మళ్ళీ కొందరు జీరో అవర్‌లోలాగా ఏదో మెన్షన్ చేశారు· యిది మన కర్మ సార్!

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ బిల్లు ఆల్‌రెడీ పాస్ అయింది· యింకేమి మాట్లాడుతారు·

(అంతరాయం)

శ్రీ పి· అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, మనం బిల్స్ తీసుకోవడంకోసం కూర్చున్నాం· The Bill has already been passed. I do not understand the reason for going back to the first Bill. తమరి దయతో మొదటి బిల్లు యింట్రొడ్యూస్ అయింది, కన్సిడరేషన్‌లోకి కూడా తీసుకోవడం జరిగింది· తమరు సేలియంట్ ఫీచర్స్‌ను వివరించమంటే, గౌరవ మంత్రివర్యులు వాటిని వివరించారు·

(అంతరాయం)

హౌస్ ఆర్డర్‌లో లేదంటే···· కేకలు వేసేవాళ్ళు వేస్తూనే వున్నారు. పోడియం వద్దకు పోయేవాళ్ళు, పోడియం వద్దకు పోతున్నారు· బిల్లును కన్సిడర్ చేసిన తర్వాత, హౌస్ ఓటింగ్ జరిగిన తర్వాత, దాన్ని పాస్ చేసిన విషయం మీకు తెలియనిది కాదు· యిపుడు రెండవ బిల్లుకు వచ్చాం·

(అంతరాయం)

శ్రీ పి· నాగేశ్వరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్· It should go on record. We don't accept it. Give me a chance. What is this, Sir?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- వాళ్ళు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటున్నారు కదా సార్·

శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు:- బిల్లు యింతకుముందే పాస్ అయింది అధ్యక్షా·

Sri P. Nageswara Rao:- It has no validity. Let me go on record. We are ready to co-operate with you. **ఫారెస్టు బిల్లును** చర్చించాలి· సార్, బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం యిచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను· మీ రూలింగ్ కోరుతున్నాం సార్· హౌస్ ఆర్డర్‌లో లేనపుడు ఏ విషయం పైనా అయిన చర్చ జరిగినట్లయితే it has no validity. మీకు కూడా యిబ్బందికరమయిన పరిస్థితి కనబడుతోంది·But we will co-operate in transacting the Government business. దయచేసి ఒకసారి వెంకటరెడ్డి
4·30 సా· గారిని మాట్లాడనివ్వండి· కొద్దిగా తెలుగుకు, ఇంగ్లీషుకు తేడాలున్నాయి· మీరు కూడ ఒకసారి చూడండి· దీనికి దానికి సంబంధం లేకుండా ఉంది· కరెక్టు చేసుకొని ఇంట్రొడ్యూస్ చేయమనండి· కొన్ని పేరాలు ఒమిట్ అయ్యాయి·

Sri Gade Venkat Reddy:- I do not want to go into the controversy as to whether the Bill was passed or not. But we must be thankful for opening the Bill once again for discussion.

Sri P. Ashok Gajapathi Raju:- I am raising Point of Order. The Bill has been considered, we have voted for it and it has been passed. Once the Bill has been passed, where is

the question of discussion on the Bill? పాస్సైన తరువాత ఏమిటిది?
ఏదో అప్రస్తుత ప్రసంగాలు వారికి అలవాటే వారిని చెప్పనివ్వండి

శ్రీ గాదె వెంకటరెడ్డి:- నేను 1967లో శాసనసభకు ఎన్నిక అయ్యాను· ఈ పద్ధతిలో హౌసు ఆర్డరులో లేనపుడు బిల్లు పాస్ అయిందని ప్రభుత్వము చెబుతోంది· ఈ విధంగా ఎప్పుడు జరగలేదు· ఇద్ది కొత్త సంప్రదాయము· లెజిస్లేటివ్ మినిస్టర్‌గారు బిల్ పాస్ అయిందని కొత్తగా భాష్యం ఇస్తే చేయగలిగింది లేదు· హౌసు ఆర్డరులో లేనప్పుడు ఏ కార్యక్రమం జరిగినా అప్పుడు వాలిడిటీ ఉండదని స్పీకర్‌గారు రూలింగు ఇచ్చారు దట్ ఈజ్ ఎ ఫండమెంటల రూలింగు కాబట్టి బిల్లు పాస్ అయిందని చెబితే అర్థం లేదు··

(అంతరాయము)

అధ్యక్షా, మీరు ఫారెస్టు బిల్ పైన మాట్లాడమని అనుమతి ఇచ్చారు· శాసనసభ నాలుగు గంటలకు సమావేశం కాగానే ఒక సమస్య వచ్చింది· ఆ గందరగోళములో ఎవరు ఏమి మాట్లాడుతున్నారో మాకు అర్థం కాలేదు· ఫారెస్టు మినిస్టరుగారు ఈ బిల్లును ఏ కారణము చేత, ఎందుకు చేస్తున్నారో చెప్పినప్పుడు గందరగోళం కారణముగా మాకు వినపడలేదు· ఈ బిల్లు విషయంలో ప్రభుత్వ ఉద్దేశ్యము ఏమిటో చెబితే సూచనలు ఇస్తాము·

శ్రీ పి· అశోకగజపతిరాజు:- గౌరవ మంత్రివర్యులు అన్నీ చెప్పారు· బిల్లు పాస్ అయిన తరువాత అడిగితే ఏమి చెప్పాలి·

శ్రీ ఎమ్· కోదండరెడ్డి:- చట్టాలలో లోపాలున్నాయని కోర్టు ఎత్తి చూపింది· ఈ లోపాలు ఉండకుండా చట్టాలు చేసుకోవాలని మనము శాసనసభలో ప్రయత్నం చేస్తాము లొసుగులు ఉన్నాయని కోర్టు ఎత్తి చూపింది· మీకు వాటి పైన ఇన్స్ట్రక్షన్ చేయటానికి ఆంధ్రప్రదేశ్ పరిధిలోనె ఉండాలని, అందరి అభిప్రాయాలు సూచనలు దృష్టిలో ఉంచుకొని సమర్థవంతమైన చట్టాలు చేస్తే బాగుంటుంది· నాకు చాలా బాధగా ఉంది· రెండవసారి తప్పు చేయడం మంచి పద్ధతి కాదు· ఏది ఏమైనా అటవీ శాఖ మంత్రి ఈ బిల్లు ఎందుకు పెట్టవలసి వచ్చిందనే విషయాన్ని రణగొణ ధ్వనుల మధ్య చెప్పారు· మాకు అర్థం కాలేదు· బిల్ నెం· 24/1997 సవరణ ఏ సందర్భంలో చేయవలసి వచ్చిందో ఒక కారణము చెప్పారు· ఉన్నత న్యాయస్థానములో సవాలు చేయబడితే ఒక రిట్ పిటిషన్ వేయబడ్డదనే మాట చెప్పారు ఆ రిట్‌పిటిషన్ ఎందుకు వేయబడిందో, ఏమి సవాలు చేయబడిందో అనేది స్పష్టముగా లేదు· దీనిలో కేవలం రిట్‌పిటిషన్ నెంబర్లు మాత్రం ఉన్నాయి· ఈ అటవీ సంపదను కాపాడటానికి ప్రయత్నమ్ము చేయవలసిన ఉద్దేశ్యము ఈ అటవీ సంపదను కాపాడటానికి చట్టము చేస్తే దీనిలో 29వ సరిచ్ఛేదము - హెచ్ సవరణలో సహాయక అటవీ సంరక్షణ అధికారికి బదులు అటవీ రేంజి అధికారి అను పదము ఉంచడానికి ఉద్దేశించినట్లైదని

చెప్పడం జరిగింది. ఈ అటవీ సంపద ఏ విధముగా కొల్లగొట్టబడుతోందని, దీని పైన ఎన్నో సంధర్భాలలో చర్చ జరిగింది. ఈ అటవీ సంపదను కాపాడటానికి ప్రభుత్వం ఇంకా ఎన్నో చర్యలు తీసుకోవాలి. దానికి అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకొని, మా ఉద్దేశ్యాలు, సూచనలు పొందుపరచి, న్యాయస్థానాలు వేలెత్తి చూపకుండా, ఏ మాత్రం లొసుగులు లేకుండా ఈ చట్టాన్ని సవరణ చేయవలసి ఉందని మనవి చేస్తున్నాను. కేవలం
4.40 సా. అధికారికి అధికారాలను అప్పచెప్పినంతమాత్రాన కొన్ని ప్రయోజనాలు సమకూరతాయనే మాట నమ్మడానికి మేమ్మెతే తయరుగాలేము. అధికారులకు ఇదివరకున్న అధికారాలే చాలా వున్నాయి. ఈ అదనపు అధికారాలను దుర్వినియోగం చేయకుండా చూడవలసిన అవసరం కూడా వుంది. రంపపు మిల్లుల స్థాపన విషయంలోను, పేద ప్రజానికం ఎడల ఈ చట్టాన్ని అధికారులు దుర్వినియోగం చేసిన సందర్భాలు కూడా చాలా వున్నాయి. పేదలపైన హెరాస్‌మెంట్ జరిగింది. పేదల, హరిజనుల ఇళ్ళకు వెళ్ళి, ముందుగా ఉత్తర్వులు ఏవీ లేకుండానే వారిని హింసించడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలో నేను స్వయంగా చూశాను. అందువల్ల ఈ బిల్లు విషయంలో మంత్రిగారు పట్టుదలకు పోకుండా ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. అటవీ శాఖ మంత్రిగారి వారి అనుభవాలేమిటి? మంత్రిగారు ఏవిధంగా చేయాలనుకుంటున్నారు అనేది మరలా చెబితే తప్పు లేదు. దయచేసి అందరి అభిప్రాయాలు విన్న తరువాత అయినా వారు చెప్పాలి. వారు చాలాకాలంగా అటవీ శాఖను నిర్వహిస్తున్నారు. ఒక అధికారికి యింకా ఎక్కువ అధికారాలు యివ్వడం వల్లనో, యింకొక రకంగా చేయడంవల్లనో వొనగూడేది ఏమీ లేదు. ఏది ఏమైనా అధికారికి అదనంగా యిస్తున్న అధికారాల వల్ల అధికార దుర్వినియోగం జరగకుండా చూడాలని మనవి చేస్తున్నాను. సవరణ ఏదయితే తెచ్చారో, ఆ సవరణను మేము వ్యతిరేకిస్తున్నాము. మేము అడిగిన దానికి జవాబు వస్తే మరలా మాట్లాడడానికి అవకాశం వుంటుంది. ఇది చిన్న బిల్లు కనుక సెలెక్టు కమిటీకి పోవాలనుకోకుండా శాసనసభలోనే వివరణ యిస్తే బాగుంటుందని మనవి చేస్తూ, ఈ బిల్లుకు చేసిన సవరణను వ్యతిరేకిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లులో బేసిక్‌గా మంచి ఆలోచనే వుంది. అయితే బిల్లును ప్రవేశపెట్టిన విధానం లోపభూయిష్టంగా, లొసుగులతో కూడి వున్నది. ఈ విషయం స్పష్టంగా అర్థం అవుతోంది. స్టేట్‌మెంట్ ఆఫ్ అబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌కు సంబంధించి ఏ కారణంవల్లలో కానీ యింగ్లీష్ వెర్షన్‌లో వున్న పాయింట్స్ కొన్ని తెలుగు వెర్షన్‌లో మెన్షన్ చేయలేదు. అంతకు ముందు వున్న జడ్జిమెంట్‌ను డిస్కస్ చేస్తూ హైకోర్టు జడ్జిమెంట్ యిచ్చిందనే అభిప్రాయం యింగ్లీష్ వెర్షన్‌లో వుండగా, తెలుగు వెరషన్‌లో లేకపోవడానికి కారణం ఏమిటి? దీన్ని క్లారిఫై చేయవలసిన అవసరం వుంది.

ప్రధానంగా ఆలోచన మంచిదే అయినా ఆచరణకు సంబంధించినంతవరకు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ యొక్క చిత్తశుద్ధిని శంకించవలసిన అవసరం వుందని మాత్రం నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మూడవ పాయింట్‌కు సంబంధించి రేంజర్స్‌గా పేరు

మార్పు బాగానే వుంది. అందులో అభ్యంతరపెట్టవలసింది ఏమీ లేదు. రేంజర్స్‌కు ఎక్కువ అధికారాలు కల్పించే విషయానికి సంబంధించి, వారికి రెండు సంవత్సరాల క్రితమే గజిటెడ్ హోదా కల్పించడం జరిగింది. వారికి కొన్ని కనీసాధికారాలు కూడా లేని మాట నిజమే. చిన్న చిన్న విషయాల కోసం డియఫ్‌వో దగ్గరకో, మరొక చోటికో పోవలసిన పరిస్థితి వుంది. వారికి నిర్దిష్ట అధికారాలను కల్పించడంలో తప్పు లేదు. అటువంటి అధికారాలు యివ్వడం అవసరమేనని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినంతవరకు, మొత్తం రీఆర్గనైజ్ చేసే పద్ధతి. రీకన్‌స్ట్రక్షన్ చేసే పద్ధతికి సంబంధించి, ఈ రాష్ట్రంలో వున్న ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌ను ఏ విధంగా పునర్వ్యవస్థీకరించాలనే దానికి సంబంధించి ఒక నివేదిక తయారు చేయబడి ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో వుంది. ఆ నివేదికలోని అంశాలు సక్రమంగా అమలుజరుగుతే అనేక రకాలుగా ముందుకు పోవడానికి అవకాశం వుంది. గత 20 సంవత్సరాల కాలం క్రితం వున్న సిబ్బంది తప్ప, క్రొత్తగా సిబ్బందిని పెంచడంకోసం చర్యలు తీసుకోకపోవడం వల్ల అటవీ సంపద అనేక రకాలుగా దుర్వినియోగం కాబడుతూ, నష్టం జరుగుతోంది. రీఆర్గనైజేషన్ మెథడ్స్‌ను యింప్లిమెంట్ చేయవలసిన అవసరం ఎంతయినా వుంది.

రంపపు కోతకు సంబంధించి ప్రభుత్వ ఆలోచన మంచిదే. కానీ ఆచరణలో ప్రభుత్వ వుద్దేశం అమలుజరగడం లేదు. అనేక చెట్లను బాహాటంగా నరుకుతూ, ప్రభుత్వ ధనాన్ని, అటవీ సంపదను కొల్లకొట్టడం జరుగుతోంది. ప్రజాప్రతినిధులు, ప్రజలు ఫిర్యాదులు చేసినప్పటికీ అటవీ శాఖ ఏమాత్రం పట్టించుకోకుండా నిద్రపోతున్న పరిస్థితి వుంది. ఎవరయితే అటవీ శాఖాధికారులు వున్నారో, వారే అటవీ భక్షణ కార్యక్రమం చేపట్టడం జరుగుతోంది. అటువంటి వాటిని ప్రక్షాళన చేయవలసిన అవసరం వుంది. కృష్ణా జిల్లాకు సంబంధించి ఒక అటవీ శాఖాధికారి చర్యలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడం జరిగింది. ఆ అటవీ శాఖధికారి పెద్ద ఎత్తున బాహాటంగా దోపిడీ చేస్తున్నా, అటవీ సంపదను అక్రమ రవాణా, విక్రయం చేస్తూ వున్నా ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం సరియయిన పద్ధతి కాదు. ప్రభుత్వం తన వుద్దేశాలకు అనుగుణంగా ఖచ్చితమైన, నిర్దిష్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని తమ ద్వారా మనవి చేస్తూ, ఈ బిల్లును సపోర్టు చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశపెట్టిన పద్ధతి మాత్రం ఏమాత్రం బాగాలేదు. ఇదివరకు వున్న విధానాన్ని ప్రభుత్వం లేదా డిపార్ట్‌మెంట్ ఎందుకో ఉల్లంఘిస్తోంది. పూర్వపు చట్టంలో ఏమి వుందనేది, ఇప్పుడు ఏవిధంగా మార్చబోతున్నారనేది, ఎందుకు మార్చవలసి వచ్చిందో వివరణ యివ్వవలసి వుంటుంది. ఇదివరకు అలా సప్లయ్ చేసేవారు. అది క్రమంగా పోయింది. ఎమెండ్‌మెంట్ మాత్రమే యిస్తున్నారు. శాసనసభ్యులకు మూల చట్టాలు అన్నీ యిచ్చిందీ

లేదు· తెలుగులో చట్టాలు లేవు· ఎమెండ్‌మెంట్ మాత్రం యిస్తున్నారు· మూలచట్టంలో ఏముంది అని అడిగితే లైబ్రరీలో చూసుకోండని సమాధానం వస్తుంది· ఇంతమంది లైబ్రరీలో చూడడానికి ఎంత టైమ్ కావాలి? ఎప్పుడు చూస్తారు? ఇటువంటి చర్చలు కూడా వస్తున్నాయి·

రంపపు మిల్లులు ఒక ప్రాంతంలో పెట్టడాన్ని నిషేధించడానికి మాత్రమే ప్రభుత్వానికి అధికారం వుందని, రాష్ట్రం మొత్తం అనేదాన్ని 'చెల్లుబాటు' అని హైకోర్టు కొట్టివేసిందని చెబుతున్నారు· మొత్తం రాష్ట్రానికి వర్తించే విధంగా అధికారం తీసుకుంటామని ప్రభుత్వం అంటోంది· సోదా చేసే విషయంలో రేంజర్ కూడా సోదా చేయవచ్చు· మరొక విషయం అందుకు సంబంధించిన పరిశ్రమలను నిషేధించవచ్చు· పరిశ్రమలు నిషేధించవచ్చు అనే విషయంలో కొంత అనుమానం కలుగుతోంది· సుత్తి చేతపట్టుకోవడానికి కూడా వుండదు· గడ్డపార, సుత్తి, కొడవలి పట్టుకోవద్దని అన్న తరువాత రైతు వ్యవసాయం ఏరకంగా చేస్తాడు? కార్మికుడు పని ఎట్లా చేస్తాడు? అడవిలోకి పోవడాన్ని నిషేధించడం అంటే అర్థం వుంది· నిషేధ వస్తువుల పేర్లు చెప్పి భవిష్యత్తులో సుత్తి చేతిలో వుంటే కూడా అరెస్టు చేయవచ్చు· ఆ పరిస్థితి వుంది· అటువంటి వారిపై కేసులు పెడితే ఎవరు దిక్కు? పనిముట్ల విషయం చెప్పడం చాలా చిల్లర వ్యవహారం లాగా వుంది· కొంతవరకు ఈ రకంగా లోపభూయిష్టంగా వుంది· అడవులు వున్న ప్రాంతాలు, అడవులు లేని ప్రాంతాలు కూడా వున్నాయి· అడవులు లేని ప్రాంతంలో నిషేధించవలసిన అవశ్యకత గానీ అవసరం గానీ లేదు·

రంపపు మిల్లుల కొరకు పర్మిషన్ తీసుకోవాలంటే, కనీసం నాగలి కోసుకోవాలంటే మీ అధికారుల చుట్టూ తిరిగి లంచం చెల్లించక తప్పదు అనే పరిస్థితి వుంది· ఇది లంచగొండి తనాన్ని తగ్గించుకునే పనా? ఇది పని భారం, ఫైల్సు తగ్గించుకునే పనా? బాగా ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను· ఈ చట్టంలో ఈ లోపాలున్నాయి· ఈ లోపాలను తొలగించడానికి మంత్రిగారు ఏమి ప్రయత్నం చేస్తారు? పనిముట్లను అడవిలోకి పట్టుకుపోతే తప్పు· అడవిలేని ప్రాంతంలో, రాష్ట్ర వ్యాపితంగా పట్టుకోకూడదు అని అంటే, అది ఎందుకనేది నాకు అర్థం కావడం లేదు· అందుకని వివరించి చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను·

4·50 సా· శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మొదట 1967లో చట్టంగా తెచ్చారు· తరువాత సవరణలు తెస్తున్నారు· నేను కోరేది సామాన్య ప్రజలు, ముఖ్యంగా గ్రామాలలో కుల వృత్తి మీద ఆధారపడిన వారు ఉన్నారనేది గుర్తించాలి· కమ్మరి, కుమ్మరి, వడ్రంగి వంటి చేతి వృత్తుల మీద ఆధారపడి బ్రతుకుతున్న వారికి, ప్రతి దానికీ చట్టం తెచ్చి, బ్రతకనీయము అంటే ఎట్లా? వారికి స్వేచ్ఛగా బ్రతికే అవకాశం ఇచ్చే బాధ్యత, కర్తవ్యం ఈ ప్రభుత్వానికి ఉంది· దొంగతనంగా అడవులను కొల్లగొట్టే స్మగ్లర్స్‌ని అరికట్టాలి· అది చెయ్యరు· దొంగ రవాణా లారీలను పట్టుకోలేరు· అది ప్రభుత్వానికి చేత కాదు· ఫారెస్టు

డిపార్ట్‌మెంట్‌లో చిత్తశుద్ధి గల అధికారులు కరువు అయిపోతున్నారు· లోపభూయిష్టంగా ఉన్న చట్టాలని తీసుకుని, కొందరు స్వార్థపరులు న్యాయస్థానానికి పోవడం జరిగింది· వారికి అనుకూలంగా జడ్జిమెంట్ వచ్చిందా, వ్యతిరేకంగా వచ్చిందా అనేది మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి· ప్రజాస్వామ్య పద్ధతిలో ఏ చిన్న విషయానికయినా కానీ న్యాయస్థానానికి వెళ్ళేందుకు కొన్ని హక్కులు కల్పిస్తారు· కొండను త్రవ్వి ఎలుకను పట్టుకునే పరిస్థితి రాకూడదు· సామాన్యులకు రక్షణ కల్పించాలి· అటవీ సంపదను దొంగిలించే వారిని, స్మగ్లర్స్‌ని, పర్మిషన్ లేకుండా అడవులలో సామిల్స్ పెట్టుకునే వారిని శిక్షించే అధికారం మనకు ఉంది· వాటిని ఉపయోగించుకోండి· అట్లా కాక ప్రతి చిన్న విషయానికీ అమెండ్‌మెంట్ తేవడం అనే పద్ధతి మంచిది కాదు· మా పార్టీ తరఫున ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను· సమగ్రంగా చర్చించి, సమగ్ర బిల్లును తెస్తేనే అటవీ సంపదను కాపాడుకోగలుగుతాము· ముఖ్యమంత్రిగారు చెబుతూ ఉంటారు· గ్రీన్ సిటీ, క్లీన్ సిటీ అంటారు· గ్రీనరీ ఎక్కడుంది? వర్షాలు లేవు· కరువుతో ప్రజలు, రైతులు బాధపడుతున్నారు, గ్రీనరీని పెంచాలి· స్మగ్లర్స్‌ను అరికట్టవలసిన అవసరం ఉంది· సామాన్యుల మీద కక్ష సాధింపు ఉండరాదు· కుల వృత్తులను పోషించాలి· కమ్మరి, కుమ్మరి, వడ్రంగి వంటి కుల వృత్తులు చేసుకునే వారిని పోషించే బాధ్యత ప్రభుత్వానికి ఉంది· సామాన్యుల మీద చర్యలు తీసుకోకుండా ఉండాలి· అవినీతి అధికారులు ఉండడం వలనే ఈ ఇబ్బందులు వస్తున్నాయి· జవాను నుంచి మొదలుకుని మామూలు అధికారులు కూడా ఎంతోమందిని వేధిస్తున్నారు· ఫారెస్ట్ అధికారులతో ఇటువంటివి తనిఖీ చేయించే అధికారాలు ఇచ్చారు· ఇటువంటివి సక్రమంగా చూడవలసిన బాధ్యత ఉంది ఎవరు పడితే వారు దోచుకునే పద్ధతికి, లంచాలు తీసుకునే పద్ధతికి స్వస్తి చెప్పడానికి ఏం చర్యలు తీసుకుంటారు? చట్టాలు అమలు చెయ్యాలి· సమగ్రంగా అమలు చెయ్యాలి· సమగ్ర బిల్లు తేవాలి· చట్టాలు చేసినంత మాత్రాన కాదు· వాటిని అమలు చెయ్యాలి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, గందరగోళం మధ్యన అధికారపార్టీ బిల్లును చదవడం జరిగింది· ఇప్పటికే సవరణల మీద సవరణలు వస్తున్నాయి· ఇంకా తప్పులు చేస్తున్నామని కోర్టులు చెబుతున్నాయి· మరొకసారి కోర్టు వేలెత్తి చూస్తే పరిస్థితి లేకుండా చూడాలి· జరుగుతున్న నష్టాన్ని ప్రభుత్వం గుర్తించాలి· అటవీ సంపదను అటవీ శాఖ అధికారులే ఎక్కువగా కొల్లగొడుతున్నారనేది ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాలి· దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్లు, అటవీ శాఖ అధికారులకే ఫుల్ పవర్స్ ఇస్తే, ఒక చెట్టు కూడా మిగలకుండా పోతుందనేది వాస్తవం· ప్రతిదీ ఇట్లా నిఘా వేసుకుంటే పోతే పూర్తిగా కలప వ్యాపారం రాష్ట్రంలో మరుగుపడుతుందనేది వాస్తవ విషయం· కోర్టు తప్పు పట్టకుండా సవరణ ఉండేట్లు చూసుకోవలసిన అవసరం ఉంది· అటవీ సంపద రక్షించకపోతే, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితి ఉంటుంది· అది రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకునే విషయంలో బిల్లులో ఏమీ కనిపించడం లేదు· కనుక ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను·

శ్రీ ఎం· కాశిరెడ్డి (కనిగిరి):- అధ్యక్షా, యాక్టు 1 ఆఫ్ 1967, అమెండ్‌మెంట్స్ ఆఫ్ 29, 62లను నేను బలపరుస్తున్నాను· అసిస్టెంట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌కి ఉండే అధికారాలను, ఫారెస్ట్ రేంజర్స్‌కు బదిలీ చేస్తూ, వారి 'సా మిల్లులను చెక్ చేసే అధికారం ఇవ్వడం చాలా సమంజసం· ముఖ్యంగా అడవులు అంతరించిపోతున్నాయి· దాదాపు పూర్తిగా అంతరించిపోయే పరిస్థితిలో, వర్షాలు లేక - వస్తే కరువు లెకపోతే వరదలు ఈ రకంగా ఉంది, గత సంవత్సరం అక్టోబరులో వచ్చిన భారీ వర్షాలా వల్ల, ఇప్పుడు ఉన్న కరువు పరిస్థితుల వల్ల ఉన్న పరిస్థితిని మనం గమనించాలి· అడవులు పూర్తిగా అంతరించిపోతున్న పరిస్థితిలో రంపపు మిల్లులు ప్రధానమైనవి· వంట చెరకుకు వాడుకునేది చాలా తక్కువ· అడవులు పూర్తిగా పోతున్నాయి అంటే, రంపపు మిల్లుల మీద సర్మైన నియంత్రణ లేకపోయినందు వల్లనే· కలప కోసం మొత్తం అడవులు అంతరించిపోతున్నాయి· దీనికి కారణం జనాభా పెరుగుదల· ఇళ్ల తయారీలో అనేక రకాలుగా కలప అవసరం ఉంటుంది· కలప వాడకాన్ని దాదాపు తగ్గించి ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలి· సిమెంట్‌తో దర్వాజాలు హవుసింగ్ డిపార్ట్‌మెంట్‌లో పెడుతున్నారు· దీనిని హవుసింగ్ కాలనీలో ఇంప్లిమెంట్ అయ్యే విధంగా చెయ్యాలి· కలప ఉపయోగించి చేసే ఫర్నిచర్‌ను ప్లాస్టిక్‌కు కన్వర్ట్ చేసే విధానం రావాలి· ఇప్పటికే అడవులు తగలబెట్టే విధానం చూస్తే, ఏ మాత్రం కంట్రోల్ చెయ్యలేకపోతున్నాము· అడవులను తగలబెట్టినందు వల్ల వర్షాలు బాగా వస్తాయి· పచ్చిక వస్తుంది అనే మూడనమ్మకం గ్రామీణ ప్రాంతాలలో ఉంది· దానిని నివారించడానికి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కానీ, రాజకీయ పార్టీలు కానీ ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు· అడవులను తగలబెట్టినందువల్ల రాలినటువంటి విత్తనాలు రీప్రొడక్షన్ వల్ల తిరిగి అడవులు పెరిగే అవకాశం లేకుండా పోతోంది· అడవి జంతువులు నశించి పోతున్నాయి· ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి· రంపపు మిల్లులను సక్రమంగా నియంత్రించి, వచ్చే కలప కానీ, టిల్స్ కానీ నియంత్రించే విధంగా మంత్రిగారు డిపార్ట్‌మెంట్‌ని రెవ్యూ చేసేటప్పుడు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను·

శ్రీ పి· పురుషోత్తమ రావు:- అధ్యక్షా, మంత్రిగారు బిల్లును ఏ ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టినా కూడా, క్రింది అధికారులకు చర్య తీసుకునే అధికారం ఇవ్వడం జరిగింది· ఫారెస్ట్ మినిస్టరుగారు చాలా మంచి వారు· కానీ వారి మంచితనంతో డిపార్ట్‌మెంట్‌లో పని ఎప్పుడూ జరగదు· ఐ·ఎ·ఎస్· ఆఫీసర్‌ను డి·ఎఫ్·వొ గా వేస్తేనే, అధికారాలున్నా కూడా కంట్రోల్ చెయ్యలేని పరిస్థితి ఉంది· తెలంగాణా ప్రాంతంలో సా మిల్స్ 20 శాతం అడవులలో ఉండి, అక్కడ కలపతోనే పని జరుగుతోంది· మంత్రిగారికి తెలుసు· వారికి అధికారాలు ఇస్తే, చిన్న వారిని హెరాస్ చేస్తారు· వీటిని అరికడతారా, సామరస్యంగా పని చేస్తారా, బ్యాన్ చేస్తారా, ఇంపోజ్ చేస్తారా, మూత వేస్తారా అనే విషయంలో నమ్మేది కాదు· ఇప్పటికే ఎన్నో అధికారాలు ఉన్నాయి· ఇప్పుడయినా వారిని కూర్చోబెట్టి, మాట్లాడాలి· రాష్ట్రంలో ప్రపంచ బ్యాంక్ నిధులు రు· 350 కోట్లతో చెట్లు నాటే కార్యక్రమం చేస్తున్నామని అన్నారు· క్రింది అధికారులకు అధికారం ఇచ్చినంత మాత్రాన లంచగొండితనం పెరగడం తప్ప ఏమీ కాదు·

5·00 సా· శ్రీ ఎన్· రామకిషన్‌రావు:- అధ్యక్షా, కోదండ రెడ్డిగారు మాట్లాడుతూ ఈ అధికారాలు రేంజర్ అఫీసర్లకు ఎందుకు ఇచ్చారని అడిగారు· ఎందుకంటే మనకు గతంలో గజిటెడ్ అధికారులు తక్కువలో తక్కువ హోదాలో ఉన్న అధికారులు ఒక ఎ·సి·ఎఫ్· ఉన్నారు· ఆయనకు ఇచ్చాము· అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో ఇచ్చాము· ఒక్కొక్క జిల్లాలో 2, 3, 4 డివిజన్స్ ఉంటాయి· ఒక్కో డివిజన్ అధికారి క్రింద దాదాపు 8, 10 రేంజర్స్ ఉంటారు· 1993వ సంవత్సరంలో మనం రేంజర్స్‌కు కూడా గజిటెడ్ హోదా కల్పించాము· వారు ఆ రేంజ్‌లో పరిమితమయ్యి ఉంటారు కాబట్టి సునాయంగా ఎవరికైనా అందుబాటులో ఉంటారనే ఉద్దేశ్యంతో ఎ·పి·ఎఫ్‌కి ఇచ్చిన అధికారాలను సెర్చ్ వారెంట్ క్రిమినల్ ప్రొసీడింగ్స్ తీసుకోవడానికి రేంజర్స్ అందుబాటులో ఉంటారని, దగ్గరగా ఉంటారనే ఉద్దేశ్యంతో రేంజర్స్‌కు అధికారాలు ఇవ్వడం జరిగింది· ఆయన గజిటెడ్ అధికారి అయ్యాడు· డి·ఎఫ్·ఒ జిల్లా హెడ్ క్వార్టర్సులో ఉంటారు· లేకపోతే డివిజన్ హెడ్ క్వార్టర్సులో ఉంటారు· రేంజర్ తాలూకా హెడ్ క్వార్టర్సులో ఉంటారు· అందుకే ఈ అధికారాలు ఇచ్చాము· సి·పి·ఐ· సభ్యులు సుబ్బరాజుగారు మాట్లాడుతూ హైకోర్టు జడ్జిమెంట్ ఎందుకిచ్చారన్నారు? ఒక రిజర్వ్ ఫారెస్టుకి 5 కి·మీ· దూరంలో ఉన్న దానికి వర్తిస్తుందని మిగతావి రాష్ట్రంలో ఎక్కడ సామిల్స్ పెట్టినా కాని ఈ రూల్సు వర్తించవని అన్నప్పుడు హైకోర్టుకు వెళ్లారు· ఆ వాదనలు విన్న తరువాత హైకోర్టు తీర్పు ఇచ్చింది· మీరు తీసుకున్న ఈ నియమాలు వేరే ప్రాంతాలలో వర్తించవు అన్నారు· సుప్రీం కోర్టు 1996లో అడిగారు· ప్రతి రాష్ట్రాన్ని అడిగారు· రాష్ట్రంలో ఉన్న సా మిల్స్ ఎన్ని? వారు చేస్తున్న యాక్టివిటీస్ ఏమిటి? వారికి టింబర్ ఎక్కడి నుంచి వస్తుంది? మీ రాష్ట్రం నుంచి వస్తుందా, లేకపోతే ఎక్కడి నుంచి వస్తుంది? మీ రాష్ట్రంలో ఎవైలబిలిటీ ఉన్నదా అని అడుగుతున్నారు· సా మిల్ పెట్టుకునే అధికారం రిజర్వ్ ఫారెస్టులో 5 కి·మీ· దగ్గర ఉన్న వాటికి ప్రభుత్వం లైసెన్సు ఇస్తున్నది· గ్రామ పంచాయతీలలో కాని, లేకపోతే మండలాలలో కాని హైదరాబాదు, పెద్ద పెద్ద సిటీలలో సా మిల్స్ పెట్టుకోవడానికి పర్మిషన్ తీసుకునే అవసరం లేదు· అందుకొరకు ప్రభుత్వానికి ఎన్ని సా మిల్స్ ఉన్నాయో లెక్కలు తెలియడం లేదు· ఇవ్వలేకపోతున్నారు· టింబర్ ఎక్కడ నుంచి వస్తున్నదో లెక్కలు ఇవ్వలేకపోతున్నారు· అందుకొరకు ఈ యాక్టు పెడుతున్నాం· ఈ సా మిల్స్ వారు ఎక్కడి నుంచి టింబర్ తెస్తున్నారు, నెలకు ఎంత బిజినెస్ చేస్తున్నారు, ఈ యాక్టివిటీస్ అన్ని సుప్రీం కోర్టుకు పంపించవలసిన అవసరం ఉంది· వారు అడిగారు· మన రాష్ట్రంలో 3445 సా మిల్స్ ఉన్నాయి· అడవులు తరిగిపోతున్నాయి· అడవులు పెంచాలి· పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని రోజు రోజుకూ పెరిగిపోతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని చెట్లు నాటే బాధ్యత మన అందరి మీద ఉంది· ప్రభుత్వం మీద ఉంది· అడవుల రక్షణ కొరకు సా మిల్స్ రెగ్యులరైజ్ చేయడానికి ఎక్కడ సా మిల్స్ పెట్టినా లైసెన్సు తీసుకుని పెట్టాలని అంటున్నాము· అదే విధంగా దాని లెక్కలు కూడా ఎప్పటికప్పుడు సబ్మిట్ చేయమని అడుగుతున్నాము·

రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ చట్టం ఎందుకొరకు తెచ్చారన్నారు. రెగ్యులర్చైజ్ చేయడానికి, వారు చేస్తున్న బిజినెస్‌ను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి ఈ చట్టాలు తెచ్చాము. బాల్‌రెడ్డిగారు ఈ బిల్‌ను అపోజ్ చేస్తున్నామన్నారు. ఎందుకో వారికే తెలియాలి. న్యాయంగా చూస్తే అడవులను రక్షించే బాధ్యత మన అందరి పైన ఉంది. పర్యావరణాన్ని రక్షించే బాధ్యత ఉంది. ఇష్టం వచ్చినట్లు చెట్లు కొట్టుకుని సా మిల్స్‌కి తీసుకుపోతున్నారు. కోసుకుంటున్నారు. కులవృత్తుల వారు ఉన్నారన్నారు. గతంలో కుల వృత్తులు ఉన్నప్పుడు సా మిల్స్ లేవు. ఇప్పుడు సా మిల్స్ వచ్చాయి. సా మిల్స్ లేనప్పుడు గొడ్డళ్ళతో పగులగొట్టే వారు. నాగళ్ళు కాని ఇతర పరికరాలు చెక్కేవారు. ఇవ్వాళ ప్రతిదీ కూడా సా మిల్‌కు తీసుకుపోయి, దొంగతనంగానో మరో రకంగానో కోసుకుంటున్నారు. అటువంటప్పుడు చెట్లు దుర్వినియోగం అవుతున్నాయి కాబట్టి దాని మీద ఈ ఎమెండ్‌మెంట్ యాక్టు తీసుకువస్తున్నాము. రేంజర్స్‌కు కూడా పర్మిషన్ ఇవ్వడం జరిగింది.

లక్ష్మీపార్వతిగారు చెట్లు పెంచాలన్నారు. ఆ ఉద్దేశ్యంతోనే సా మిల్స్‌కి పెడుతున్నాము. కాశిరెడ్డిగారు చెప్పారు. అడవులు కాలబెడుతున్నారన్నారు. ఆ విధంగా జరగకుండా ఉండాలనే రేంజర్ అందుబాటులో ఉంటారు. ఫారెస్టర్ అందుబాటులో ఉంటారు. వారు దానిని జాగ్రత్తగా చూసుకుంటారు. పురుషోత్తమరావుగారు అన్నారు. వారికి తెలుసు. మేమంతా కరీంనగర్ జిల్లా అటవీ ప్రాంతం నుంచి వచ్చిన వారమే. అడవులు ఎలా, ఏమి చేస్తున్నారనే విషయం తెలుసు కాబట్టి చట్టాలు తేవలసిన అవసరం చాలా ఉంది. తెచ్చినప్పుడే అడవులను కాపాడగలుగుతాము. పార్యవరణాన్ని కాపాడగలుగుతాము. ఆల్ రెడీ ఈ బిల్ పాస్ చేశాము కనుక అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– సర్ ఒక మాట.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంకా ఏముందండి. బిల్ ఆల్‌రెడీ పాసయింది. ఒకసారి పాస్ అయిన బిల్ మళ్ళీ పాస్ చేస్తే బాగుండదు

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– సర్. నేను చెప్పిన ఒక విషయానికి మంత్రిగారు అన్సర్ చెప్పలేదు. లెజిస్లేచర్ సెక్రటరీగారు దీనికి సమాధానం చెప్పాలి. నేను సెక్రటరీగారిని అడుగుతున్నాను. అసలు ఈ బిల్లుకు ఎమెండ్‌మెంట్ తెచ్చినప్పుడు ఒరిజినల్ సెక్షన్ ఏముంది, ఎమెండ్‌మెంట్ ఏమి ఉంది, ఎందువల్ల ఈ మార్పులు తీసుకువచ్చారన్నది ఇదివరకు ఇచ్చేవారు. అలా ఇవ్వకపోవడంలో ఎందుకు ఇబ్బంది ఉంది? మీరు డిపార్టుమెంటుని అడిగారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గవర్నమెంట్ ఇవ్వాలి

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- మనం గవర్నమెంట్‌ని అడగాలి కదా? అలా అయితేనే తీసుకుంటాము, లేకపోతే లేదని చెప్పాలి· ఆ పని ఎందుకు జరగడం లేదు? దయచేసి ఇకపైన అయినా ప్రవేశపెట్టినప్పుడు ఆ వివరాలు లేకపోతే మాకు సరయిన వివరణ రాదు· ఏ కారణం చేత అన్నది తెలియడం లేదు·

మంత్రిగారు రేంజర్‌కి అధికారాలు ఇస్తున్నామన్నారు· ఆయన కాపాడాలి అన్నారు· బాగానే ఉంది· సుత్తి, బాడిస, ఉలి అన్ని తీసి వేస్తున్నాము అన్నారు· రంపం మిల్స్‌కు అనుమతి ఇస్తున్నామన్నారు· మీరు చూడండి·

శ్రీ గాదె వెంకట రెడ్డి:- మళ్ళీ ఇదంతా ఏమిటి సర్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్లారిఫికేషన్ అడుగుతున్నారు· బిల్ ఈజ్ ఓవర్·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- "సోదా వారెంటును జారీ చేయవచ్చును· అటవీ రేంజ్ అధికారుల పదవులను గెజిటెడ్ పదవులుగా పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం 1993 సంవత్సరంలో ఉత్తరువులు జారీ చేసింది· పైన పేర్కొనిన 62వ పరిచ్ఛేదమును తగు విధంగా సవరించడం ద్వారా, సదరు పరిచ్ఛేదము ద్వారా కలపపై గుర్తు వేయుటకు గోతులను లేక యంత్రములను ఏర్పాటు చేయుటకు, కలపపై ఏవేని గుర్తులను మార్చుటకు లేక కలిగించుటకు లేక కలపపై గుర్తు వేయుటకు ఉపయోగించెడి సుత్తెలను లేక పరికరములను స్వాధీనమునందు కలిగియుండుటకు లేక మోసికొని పోవుటకు నిషేధించవచ్చును" అంటే సుత్తి, బాడిస, ఉలి అన్నిటి మీద నిషేధం పెడుతున్నారా? అందుకని వీటిని నిషేధించడం ఏమిటో నాకు అర్థం కాదు· గొడ్డలి మీద కూడా పడుతుంది వేటు···

5·10 సా·

శ్రీ ఎన్· రామకిషన్ రావు:- టింబర్ ఎక్కడైతే ట్రాన్స్‌పోర్ట్ చేస్తారో దానిమీద హామర్ గుర్తు పెడతారు· ఆ గుర్తు వున్న టింబర్‌ను ట్రాన్స్‌పోర్ట్ చేయాలి· అంతేతప్ప వేరే ఏమీలేదు· ఉలి, సుత్తి మీద ప్రొహిబిషన్ ఏమీ లేదు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- మీరు చూడండి· "···· కలపపై గుర్తువేయుటకు ఉపయోగించెడి సుత్తెలను లేక పరికరములను స్వాధీనమునుందు కలిగియుండుటను లేక మోసికొనిపోవుటను బేషరతుగా నిషేధించవచ్చును లేక నిర్దిష్టపరచబడునట్టి షరతులకులోను చేసి క్రమబద్ధము చేయవచ్చును·" అన్నారు···

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటరెడ్డిగారూ బిల్ ఆల్‌రెడీ పాస్ అయింది. దానినే మళ్ళీ పాస్‌చేయమంటారా?···

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇట్లా మాట్లాడితే ఎట్లా?

శ్రీ కె· బాపిరాజు:- ఆర్ వి ఫూల్స్?···

శ్రీ గాదె వెంకటరెడ్డి:- తమరు రూలింగ్ ఇవ్వవలసిన అవసరం ఉంది· ఎందుకంటే ఇందాకా in the midst of uproar and wnen the House is not in order they had passed the Bill మీరు చెప్పారు. మళ్ళీ రీఓపెన్ చేసి డిస్కషన్ స్టార్ట్ చేయమన్నారు· అందరూ మాట్లాడారు· అన్ని రాజకీయ పార్టీలవారూ మాట్లాడిన తరువాత క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వమంటే బిల్లు పాస్ అయింది కాబట్టి అవకాశం ఇవ్వము అంటే ఎట్లా? బిల్లు పాస్ అయింది కాబట్టి వద్దు అంటే I cany say that this is a mockery. It is not an Assembly and this House is functioning in an anti democratic way.

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఒక బిల్లును రెండుసార్లు పాస్ చేయమంటే ఎట్లా?···

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధంగా, చట్టానికి విరుద్ధంగా, నియమనిబంధనలకు విరుద్ధంగా శాసనసభలో ఇదివరకు ఇలా జరగలేదు· దీనిమీద మీరు రూలింగ్ ఇవ్వాలి··

(అంతరాయం)

బిల్లు పాస్ అయిందా? కాలేదా? బిల్లు పాస్ అయిందని రూలింగ్ ఇవ్వండి. ఇందాకా బిల్లు పాస్ అయినట్లు లెక్కా? అందువల్ల ఈ విషయమ్మై రూలింగ్ ఇవ్వాలని స్పీకర్‌గారిని కోరుతున్నాను·

శ్రీ పి· అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా, బిల్లు పాస్ అయినా తమరు దయతో క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం ఇచ్చారు·

(శ్రీ కె· బాపిరాజు, శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్ మొదలైన వారినుంచి అభ్యంతరం)

Mr. Deputy Speaker:- What is this, you please take your seats.

Sri Gade Venkat Reddy:- This is not the way of functioning of the House. Let them reopen the Bill and then go ahead.

Sri P. Ashokgajapathi Raju:- When the Bill is already passed where is the question of passing it again?

(Interruptions)

If they feel that they were insulted, I have nothing to say.

శ్రీ డి. రాజగోపాల్:- ఇందాకా హౌస్ ఆర్డర్‌లో ఎక్కడుంది?

శ్రీ డి. నాగేందర్:- ఏదోవిధంగా అయిందే లెక్కా?...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఒకసారి పాస్ అయిన బిల్లును మళ్ళీ పాస్ చేయడం ఏం బాగుంటుంది?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీరు బిల్లుపై చర్చించమని చెప్పారనే మేము భావించాం, అందుకు మీకు థాంక్స్ కూడా చెప్పాం అశోక్ గజపతి రాజుగారు కూడా చాలా విశాల భావంతో - ఆయనకు మామీద కోపం వచ్చినా నేను చెప్పేది ఏమిటంటే వారు ఇటువైపు వున్నప్పుడు చూశాం, మిమ్మల్ని అక్కడినుంచి ఎత్తుకుపోయిన టైంలో కూడా చూశాం మళ్ళీ బిల్లు పాస్ అయింది చూశాం ఎందుకంటే హౌస్ ఆర్డర్‌లో లేకపోతే బిల్లు పాస్ అయినట్లు కాదు. ఇది ఫండమెంటల్ పాయింట్ When the House is not in order whatever the business that took place is null and void and it is not valid. That is my objection. ఒకవేళ దీనిని మీరు ఓవర్ రూల్ చేస్తే దయచేసి చెప్పండి, We will protest and and we will go out. We don't want to participate in such a situation. It is very anti-democratic. మీద్వారా లేక శాసన సభా వ్యవహారాల మంత్రి ద్వారా ఇది మాకు క్లియర్ అయితే ఇప్పుడు మేము చేసిన చర్చ అంతా మాకరీగా భావించి మేము మీకు క్షమాపణ చెప్పి బయటకు పోతాం. మీ ఆన్సర్ కోసం చూస్తున్నాం. Let it be very clear.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా, ఎజెండాలో ఒకటి వుంటే మనం వేరే చర్చలు చాలా చేస్తున్నాం. అట్లా చాలా చర్చలు అవుతున్నాయి, ఇది ఒక్కటే కాదు. గౌరవ సభ్యులు పాల్గొనాలంటే పాల్గొంటున్నారు, లేక అక్కరలేకపోతే అక్కరలేదు అనుకొంటున్నారు. రన్నింగ్ కామెంటరీ చేసే వారు చేస్తున్నారు. ఇవన్నీ మనం వింటున్నాం. నేను ఒక విషయం తమద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. నాకు ఏనాడూ కోపం రాదు, రాకూడదు అని దేవుడిని ప్రార్థిస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్:- మీకు రాదు కాని ఎదుటి వాడికి వచ్చేటట్లు చేస్తారు....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాఘవరెడ్డిగారూ, టెక్నికల్‌గా పాస్ అయింది, మళ్ళీ పాస్ చేయడం కాదు....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- బిల్లును చర్చకు పెట్టారు, తమరు బిల్లును చర్చకు పెట్టి అన్ని పార్టీలవారూ మాట్లాడిన తరువాత దాదాపు బిల్లు పాస్ అయ్యే దశలో మళ్ళీ మంత్రిగారు లేవడం వల్ల మళ్ళీ మొదటికి వచ్చి దాదాపు ఇంకో బిల్లు పాస్ అయ్యేంత సమయం పట్టింది. అంతా ఉరికే ఎందుకు కూర్చున్నారు అనే విధంగా చేశారు. ఇది ఎట్లా వుందంటే మా ఊర్లో ఒకాయన వుండే వాడు గొడవ పెట్టుకొనేందుకు. ఆయన ఒక మాట అంటే ఇంకొకాయన గంట సేపు పంచాయతీ పెట్టుకొనేది. ఈ గంటసేపు అయిన తరువాత మళ్ళీ మొదటి ఆయన లేచి ఒకటి అనేది, దానివల్ల మళ్ళీ గొడవ మొదలు. ఇక్కడ కూడా అట్లాగే అవుతున్నట్లు కనపడుతున్నది. ఇది సమయం పోగొట్టే కార్యక్రమమే అవుతుంది తప్ప దీనివల్ల ఉపయోగం లేదు. అసలు బిల్లు పాస్ అవడం అంటే మూడు రీడింగ్స్ జరగాలి, మొదట కన్సిడరేషన్, తరువాత క్లాజువారీ చర్చ, ఆ తరువాత ఫైనల్ చర్చ. ఇలా మూడు రీడింగ్స్ జరగాలి, మొదట కన్సిడరేషన్, తరువాత క్లాజువారీ చర్చ, ఆ తరువాత ఫైనల్ చర్చ. ఇలా మూడు రీడింగ్స్ జరగాలి. అసలు ఏడు నిమిషాలలో మూడు బిల్స్ పాస్ కావడం అంటే మూడు రీడింగ్స్ జరిగాయా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రెండు బిల్స్...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధికార పక్ష సభ్యులు ఎందుకు మాట్లాడారో చెప్పమనండి..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బిల్ పాస్సైనట్లు అల్‌రెడీ ప్రెస్‌కు పోయింది..

శ్రీ పి· అశోక్ గజపతి రాజు:- రీడింగ్స్ జరగక కాదు, రీడింగ్స్ అయ్యాయి· మేము కూడా హౌస్‌లో వున్నాం· అయితే కొందరు విన్నారు, కొందరు వినలేదు· ఇందాకా నేను వినలేదు కనుక ఇంకోసారి పాస్ చేయమంటే - How can I marry the same person once again? సెమ్ పర్సన్‌ను రెండోసారి మేరేజ్ చేసుకోవాలంటే నేను ఏం అనాలి?·

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, శాసనసభ్యుడిగా నాకు మీ అంత అనుభవం లేకపోవచ్చు· మాధవరెడ్డిగారు అశోక్ గజపతి రాజుగారిని 'కరక్ట్ చేసే ప్రయత్నం చేశారు· కానీ వారి మాట లెజిస్లేటివ్ ఎఫైయిర్స్ మినిస్టరుగారు వినలేదు· వినకుండా వారి మొండి వాదన వారికి వుంది· నేను మూడుసార్లు శాసన సభ్యుడిగా ఎన్నికయ్యాను· ఈ 13 సంవత్సరాల కాలంలో ఈవిధంగా బిల్లు చర్చకు వచ్చిన తరువాత ఇలా అవమానకరమైన విధంగా - రాష్ట్ర శాసనసభలో మిగతా పార్టీలనే కాదు, శాసనసభా సాంప్రదాయాలను, స్పీకర్‌గారి హోదాను కించపరిచే విధంగా, లెజిస్లేటివ్ ఎఫెయిర్స్ మినిస్టరుగారు ఇచ్చిన వివరణ వారియొక్క హోదాను మంటగలిపే విధంగా ఎన్నడూ జరగలేదు· అంతేకాకుండా బిల్లు పాస్ అయిందో లేదో అన్న అంశం ఇంతగా చర్చించ వలసింది కాదు· కొంత మంది అరెస్టు అయ్యారని సభలో అల్లరి జరుగుతుండగా బిల్లు పాస్ అయింది అంటున్నారు· కానీ స్పీకర్‌గారు మరొకసారి చర్చకు అనుమతించారు, అంటే మీ మనసులో ఈ బిల్లు పాస్ కాలేదన్న భావన ఉంది· అందువల్ల సభ్యుల నుంచి, ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీల సభ్యులనుంచి వారి అభిప్రాయాలు విన్నారు· అయితే అటునించి వత్తిడి వచ్చేసరికి మళ్లీ మొదటికి వచ్చి బిల్లు పాస్ అయింది అంటున్నారు· ఇది సరైన పద్ధతి కాదు· అందువల్ల మీరు వెంటనే హౌస్‌ను ఎడ్జోర్న్ చేసి ఇక్కడ ఏం చర్చ జరిగిందో రికార్డ్సు చూసి రూలింగ్ ఇవ్వండి· మీరు ఎన్నో సందర్భాలలో బిల్లు పాస్ కాలేదు, చర్చించండి అన్నారు· వెంకటరెడ్డిగారు మాట్లాడారు, రాఘవరెడ్డిగారు మాట్లాడారు, ఇప్పుడు క్లారిఫికేషన్స్ అడుగుతామంటే క్లారిఫికేషన్ ఏమిటండీ అని మీరు అంటున్నారు· బిల్ పాస్ అయిన తరువాత క్లారిఫికేషన్స్ ఏమిటండీ? ఒకవేళ బిల్ పాస్
5·20 సా· అయితే తరువాత మాట్లాడింది అంతా రికార్డుల్లోకి పోతుందా, లేదా? నిన్న పార్లమెంట్‌లో చేసినట్లుగా చేయకండి· ఇక్కడ శాసనసభ చాల చక్కగా ఉంది· It is a failure on the part of the Minister for Legislative Affairs. దీని గురించి మీరు రేపు రూలింగ్ ఇవ్వండి· ఈ విధంగా మమ్మల్ని అవమానపరచకండి· శాసనసభ సాంప్రదాయాలను మంట గలిపే విధంగా ఈ రోజు ప్రయత్నం జరిగింది అని నేను మనవి చేస్తున్నాను·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- సార్, గౌరవనీయులైనటువంటి లెజిస్లేటివ్ అఫేయర్స్ మినిస్టర్‌గారు ఎంతో అనుభవం ఉన్న వారు· నేను నూతనంగా వచ్చిన శాసనసభ్యురాలిని· చివరికి నాకు కూడ బిల్ ప్రవేశపెట్టిన దాంట్లో ఉన్న లోపం అర్థం అయింది అంటే···

(అంతరాయం)

ప్రతిపక్ష సభ్యులందరూ కూడ ఒక విషయమై చర్చించేటప్పుడు హడావుడిగా బిల్‌ను ప్రవేశపెట్టి, పాస్ చేసుకోవడం జరిగింది· అయితే మంత్రిగారు ఇందులో మిమ్మల్ని కూడ ఇన్‌వాల్వ్ చేస్తున్నారు· తప్పును మీ మీదకు నెట్టుతున్నారు· ఈ రోజు ప్రతిపక్ష సభ్యులందరూ ఇది అన్యాయం, చర్చ జరిగిన తరువాత బిల్‌ను ఆమోదించమని కోరుతున్నారు· ప్రతిపక్ష సభ్యులు కోరినట్లుగా చేసి శాసనసభకు గౌరవం ఇచ్చే విధంగా తిరిగి బిల్‌ను పాస్ చేయించవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ పి· చంద్రశేఖర్:- అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులందరూ తిరిగి ఇంటర్‌డక్షన్ ఇవ్వమని అడిగినపుడు మీరు అందుకు ఒప్పుకొన్నారు· దాని తరువాత క్లాజ్‌వారీ చర్చ జరిగింది· దాని తరువాత బిల్ పాస్ చేయమని మంత్రిగారిని రిక్వెస్ట్ చేశారు· దాని తరువాత వాయిస్ ఓటింగ్ పెట్టారు· నేను చెప్పేది ఏమిటంటే, టెక్నికల్‌గా చర్చ చేసుకొనే దాని కన్నా, సభ్యుల కోరిక మేరకు చర్చకు అనుమతి ఇచ్చారు, దానికి మంత్రిగారు జవాబు ఇచ్చారు కాబట్టి, The motion for passing the Bill has already been adopted. అంటే అయిపోతుంది నా దృష్టిలో·

శ్రీ కె· బాపిరాజు.- దయచేసి ఒక నిమిషం సార్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవసరం లేదండి బాపిరాజుగారు

శ్రీ కె· బాపిరాజు:- అధ్యక్షా గౌరవనీయులైన శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారు మాట్లాడుతూ··

(డాక్టర్ డి· శివరాం, శ్రీ ఎం· కాశిరెడ్డిల నుండి తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, గౌరవనీయులైన నాగేశ్వరరావుగారు, రాఘవరెడ్డిగారు వంటి పెద్దలందరూ కూడ మాట్లాడారు· లెజిస్లేటివ్ అఫేయర్స్ మినిస్టర్‌గారు ఇచ్చిన వివరణ ఏమిటంటే, ఒకసారి బిల్ పాస్ అయిన తరువాత మళ్లీ ఎందుకు అన్నారు· అది చెప్పినప్పుడు, గొడవ జరుగుతున్న సందర్భంలో బిల్ పాస్ అయింది కాబట్టి, తిరిగి చర్చించాలని పదే పదే అడుగగా, తమరు దయతో మళ్లీ డిస్‌కషన్ స్టార్ట్ చేయమన్నారు· ఇట్ ఈజ్ ఆన్ రికార్డ్· డిస్‌కషన్ ప్రారంభించాం· తరువాత మీరు మనసు మార్చుకొని ఉండవచ్చు· అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ కూడ పదే పదే జనం వింటున్నారు, చూస్తున్నారు అని చెప్పి జ్ఞాపకం చేస్తున్నారు· ఆ జనం ఉభయుల్ని చూస్తూ ఉన్నారు· లెజిస్లేటివ్ అఫేయర్స్ మినిస్టర్‌గారు నా కంటె ఎక్కువ ఏమీ చదువుకోలేదు· ఆయన పి·యు·సి· పాస్ అయితే నేను ఫేయిల్ అయ్యాను· అది తప్ప మా ఇద్దరిలో ఏ ఛేంజ్ లేదు· ఆయన, నేను లెజిస్లేటివ్ అఫేయర్స్ మినిస్టర్‌గా ఉన్నాం· ఈ రీతిగా శాసనసభను నడిపించుకోవాలందే ఇది విధానం కాదు· దయచేసి మళ్లీ బిల్ పాస్ చేసుకొని, హుందాగా అసెంబ్లీ గౌరవాన్ని కాపాడండి· లేదంటారా, మీరు పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న పద్ధతిలో మీరు బిల్ పాస్

అయిందని అనిపించుకోండి. మేమందరూ వాకౌట్ చేస్తాం· కాని ఇది మంచిది కాదు· ఈ సిస్టమ్ ఏ మాత్రం మంచిది కాదని లెజిస్లేటివ్ అఫేయర్స్ మినిస్టర్‌గారికి సలహా ఇస్తున్నాను····

(అంతరాయం)

సార్, పెళ్లి ఎన్నిసార్లు చేసుకొంటామంటున్నారు· పెళ్లిళ్లు ఏమిటి? ఈ పద్ధతులు ఏమిటి? ఏమి మాట్లాడుతున్నారండి?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I have a submission. We can go to the second Bill. There are no amendments. Everybody was given an opportunity. What more do they want? We can go to the Endowments Bill.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బిల్ ఈజ్ అడాప్ట్‌డ్ అండి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- దీని సంగతి ఏమిటో తేలవలసిందే· ఈ పద్ధతులకు మేము ఒప్పుకొనేది లేదు· ఏది అయితే అది అయింది· మీరు ఓపెన్ చేసి, చర్చించిన తరువాత, మంత్రిగారు జవాబు ఇచ్చిన తరువాత బిల్ పాస్ కాకుండానే బిల్ పాస్ అయిందని ఎట్లా చెపుతారండి? ఎవరు చర్చించమని అడిగారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు అడిగారు కదండి· మీరు క్లారిఫికేషన్స్ అడుగతామంటే ఇచ్చాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- మమ్మల్ని పోడియం దగ్గరకు తీసుకొని వచ్చేటట్లు చేసి, మమ్మల్ని సస్పెండ్ చేశాక, ఆ లెజిస్లేటివ్ అఫేయర్స్ మినిస్టర్‌గారితోనే పాస్ చేయించుకోండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాఘవరెడ్డిగారు వినండి··· ప్లీజ్ ఒక నిమిషం కూర్చోండి·

(కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్ట్ పార్టీ సభ్యులందరూ లేచి అంతరాయం కల్గించసాగారు)

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- సార్, ఈ పెండమోనియం ఏమిటి సార్?

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- సార్, ఈ బిల్లులో ఏమైన అమెండ్‌మెంట్స్ ఉన్నాయా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏమి లేవండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- సార్, మీకు మనవి చేసేదేమిటంటే, ఈ బిల్ గురించి మళ్లీ ఇంకో విశ్లేషణకు పూనుకోకండి· బిల్ మీద మాతో చర్చ చేయించారు· ఈ చర్చ అర్ధ గంట చర్చనా, లేక క్లారిఫికేషన్సా? ఏ చర్చ చేయించారు మాతో, మీ ఉద్దేశ్యంలో బిల్ పాస్ కాలేదనే చర్చించడానికి అనుమతి ఇచ్చారు· ఒక పొరపాటును సరిదిద్దుకోవడానికి మళ్లీ పొరపాటు చేస్తే బాగుండదని నా రిక్వెస్ట్· కాబట్టి హౌజ్‌ను అడ్జర్న్ చేయండి· లేకపోతే బిల్ పాస్ అయిందో, లేదో మీరు ఒక రూలింగ్ ఇవ్వండి· ఆ విధంగా చేయకపోతే మన శాసనసభ సాంప్రదాయాలకు ఇది చాల మచ్చగా మిగిలిపోతుంది· కాబట్టి హౌజ్‌ను అడ్జర్న్ చేయండి, ఆ తరువాత రూలింగ్ ఇవ్వండి···

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బాపిరాజుగారు కూర్చోండి·

శ్రీ కె· బాపిరాజు:- కూర్చొనే ప్రసక్తే లేదు·

(కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్ట్ పార్టీ సభ్యులు నిలబడే ఉన్నారు)

శ్రీ పి· అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా,··· బిల్ పాస్ అయిన తరువాత···

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, మళ్లీ ఆయన ఛైర్‌ను మిస్‌గైడ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు···

శ్రీ పి· అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, నేను మిస్‌గైడ్ చేయడం లేదు···

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- మీరు హౌజ్‌ను అడ్జర్న్ చేయండి·

శ్రీ పి అశోక్‌గజపతి రాజు:- ఇందులో ఒక డిస్‌ప్యూట్ ఉంది అధ్యక్షా···

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి రాఘవ రెడ్డిగారు···

శ్రీ కె· బాపిరాజు:- మేము కూర్చోము·

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- ఒక డిస్ప్యూట్ ఉంది అధ్యక్షా, కొందరు సభ్యులు....

(కాంగ్రెస్-ఐ, సి.పి.ఎం, సి.పి.ఐ, పార్టీలకు చెందిన గౌరవసభ్యులు సర్వశ్రీ కె. బాపిరాజు, డి. నాగేందర్, ఎన్. వరదరాజులు రెడ్డి, డి.ఎస్. రెడ్యానాయక్, ఎం. కోదండ రెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ, డి. రాజగోపాల్, ఎన్. రాఘవ రెడ్డి, పి. పురుషోత్తమ రావు, వై. కిష్టారెడ్డి, శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి తదితరులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి అధ్యక్షస్థానంలో వున్న డెప్యూటీ స్పీకర్‌తో వాదించసాగారు)

(మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా, ఒక డిస్ప్యూట్ వచ్చింది.

Mr. Speaker:- Please resume your seats. Let me take a decision.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- ఎట్లా పాస్ చేసుకుంటారో చూద్దాము. ఎంత మందిని సస్పెండ్ చేసుకున్నా ఫరవాలేదు. ఇది పాస్ కావడానికి వీలులేదు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అశోక్‌గజపతి రాజుగారు చేసిన అవకతవకలు.....

మిస్టర్ స్పీకర్:- దయచేసి మీ సీట్లలో కూర్చోండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- కావాలంటే సస్పెండ్ చేయండి. అంతవరకు వెళ్లము. బిల్ చర్చకు పెట్టి సమాధానం చెప్పి పాస్ అయింది అంటారేమిటి?

Sri Gade Venkat Reddy:- Sir, one submission.

Mr. Speaker:- I heard your submission.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the dispute is very simple. Some Members feel that the Bill has not been passed.

(Repeated interruptions)

Mr. Speaker:- I request all the Members to see that the House is run. Let us not waste the time. Please resume your seats. Let me give a ruling.

(Interruptions continued)

Mr. Speaker:- I have followed your discussions and counter discussions. Please resume your seats. Let us not waste the time of the House.

(Interruptions)

Mr. Speaker:- Since the debate has been reopened as the Bill has been passed in a hurry, let us pass the Bill once again.

(All the Opposition Members resumed their seats)

Mr. Speaker:- Now the question is:

"That the Andhra Pradesh Forest (Amendment) Bill, 1997 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

(Clauses)

Mr. Speaker:- There are no amendments to clauses 2 and 3, clause 1, Enacting Formula and Long Title. Now the question is:

"That clauses 2 and 3, clause 1, enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 and 3, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri N. Ramakishan Rao:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Forest (Amendment) Bill, 1997 be passed".

Mr. Speaker:- Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Forest (Amendment) Bill, 1997 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 1997, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్లు (సవరణ) బిల్లు (చర్చ కొనసాగింపు)

శ్రీ సింహాద్రి సత్యనారయణ రావు:- అధ్యక్షా, ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్ ప్రభుత్వానికి ఒక్కపైసా కూడా భారం లేని శాఖ ఇది. కమీషనర్, డెప్యూటీ కమీషనర్, గుమాస్తాలు, ఇ.వోల జీతాలు గానీ సంస్థనే భరిస్తుంది. ఒక్కపైస కూడా ప్రభుత్వం భరించే విధానం లేదు. ఇదివరలో కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్, డెప్యూటీ కమీషనర్, రీజనల్ జాయింట్ కమీషనర్, క్లర్కులు, అటెండర్లు కొంతమంది జీతాలు ఎడ్మినిస్ట్రేషన్ ద్వారా ముందే కన్సాలిడేటెడ్ ఫండ్ గవర్నమెంట్ ద్వారా చెల్లించి ఆయా ఇనిస్టిట్యూషన్స్‌తో రికవరీ చేయించే వాళ్ళం. అయితే ఇ.వోలు సుప్రీంకోర్టుకు వెళ్ళి మా జీతాలు కూడా గవర్నమెంటే ఇవ్వాలి ఇనిస్టిట్యూషన్స్ ద్వారా అయితే ఆలస్యం అవుతోందనీ వాదించినందున ఇ.వోల జీతాలు గవర్నమెంట్ ట్రెజరీల ద్వారా చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కూడా అదే ఆర్డర్లను ఇంప్లిమెంట్ చేయాలని చెప్పడం జరిగింది. ఇందులో ఇ.వోలకు మూడు గ్రేడులుగా క్యాడర్‌స్ట్రెంగ్త్ ఫిక్స్‌చేయడం జరిగింది. ఇందులో 7 శాతం సాలరీ కన్సాలిడేటెడ్ గవర్నమెంట్ ద్వారా చెల్లించి, ఎడ్మినిస్ట్రేటివ్ బొండ్ ఎం.ఎం ద్వారా రికవరి చేయాలనే ఉద్దేశ్యంతో యాక్చుయల్ ఎక్స్‌పెండిచర్ పెంచి ఇంతవరకు పెట్టే మాగ్జిమం ఎమవుంట్ 15 శాతం చేయడానికి సెక్షన్ 29 మరియు సెక్షన్ 25 ప్రకారం ప్రభుత్వం పే చేస్తుంది కనుక కొంత ఇనిస్టిట్యూషన్స్ నుండి నిధులు, కొంత గవర్నమెంట్ ట్రెజరీస్‌కు కొంత చెల్లించాలనే విధానం ఉంది కనుక ఈ బిల్లును పాస్ చేయాలని కోరుతున్నాను.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఈ బిల్లు దేవాలయాలకు ఇంకా ఫైనాన్షియల్ బర్డెన్ అవుతుంది అనేది ప్రధానమయిన కారణం. కానీ మనం చరిత్ర తీసుకొంటే ఈ రాష్ట్రంలో మొత్తం దేవాలయాలు 32 వేలయితే అందులో 6 ఎ, 6 బి, 6 సి ఉన్నాయి 6 ఎ 12 వేలు, 6 బి 13 వేలు, 6 ఎ 740 ఉన్నాయి ఇందులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్ I, II, III ఉంది. వాళ్ళకు వాళ్ళకు జీతాలు ఇచ్చే విషయంలో ప్రధానంగా 1996 నుండి వీరిని గవర్నమెంట్ ఉద్యోగులుగా నిర్ణయించడం జరిగింది ఇ.వో.ల జీతాలు గానీ, సిబ్బంది జీతాలు గానీ టెంపుల్‌ఫండ్ నుండి ఇవ్వాలనే మాట మొదటినుండీ వస్తున్నది ఇది కాక సుమారుగా 325 ఎకరాలు ఈ రాష్ట్రవ్యాప్తంగా వున్న దేవాలయాలకు ఉంది అర్చకుల ఆధీనంలో వున్నవాటికి కాంప్రమైజ్ కావడానికి ప్రపోజల్స్ వచ్చాయి ఒక లక్ష ఎకరాలు ఈ విధంగా వుందనే విషయం మీకు తెలుసు. దేవాలయాల కంట్రోలు ఆదాయం, దేవాలయాలకు సంబంధించి సక్రమంగా రావడంలేదు, పేమెంట్ జరగడం లేదు జనరల్ యాక్ట్ ప్రకారం సబ్‌లీజుకు పెద్ద పెద్ద రైతులకు ఇచ్చుకొని దేవాలయాలకు గండికొడుతున్నారు అనేది అందరికీ తెలిసిన విషయమే. దీనిని మార్చడానికి అవకాశం లేకుండా పోయింది కౌలు పెంచడానికి కూడా అవకాశం లేకుండా పోయింది దీనిని రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా చేస్తేనే దేవాలయాల ఆదాయం పెరగడానికి అవకాశం కలుగుతుంది. ఈనాడు మొత్తం దేవాలయాల మీద వచ్చే కంట్రిబ్యూషన్ 11 కోట్ల రూపాయలు అని నాకు తెలిసిన సమాచారం. దీనిని 7 శాతం పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నారు. They are taking advantage of Section 13 of the Tenancy Act. ప్రభుత్వోద్యోగులకు టెంపుల్స్ నుండి కన్సాలిడేటెడ్ ఫండ్ తెచ్చి ఆ డబ్బు చెల్లిస్తామని చెప్పడం ధర్మం కాదు. ఇ.ఓ.లు ఈ రాష్ట్రంలో ఉన్నది 740
5.40 మంది మాత్రమే. అర్చకులు, గుమాస్తాల వంటి దేవాలయ సిబ్బంది వేలాదిమంది
సా. ఉంటారు. వీరందరినీ మరచి ఇ ఓ.లకు 7 శాతం నుండి 15 శాతంకు జీతభత్యాలు పెంచటం న్యాయం కాదని మనవిచేస్తున్నాను ఈ విషయంలో సుప్రీంకోర్టు అర్చకుల వెల్ఫేర్ కోరి ఒక జడ్జిమెంట్ కూడా ఇవ్వటం జరిగింది అదేగాక ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ 30 శాతం మించకూడదని ప్రభుత్వం ఒక ఆర్డర్ ఇచ్చింది. అయితే ఈనాడు ఆ ఆర్డర్‌ను పాటించకుండా దేవాలయాలు 80 శాతం కూడా ఖర్చుపెట్టే పరిస్థితి నెలకొని ఉంది ఇదికాక కొన్ని దేవాలయాలలో అర్చకులు లేక దేవునికి నైవేద్యం కూడా పెట్టడం లేదు అక్కడ పనిచేసే గుమాస్తాలకు కూడా జీతాలు కూడా చేయటంలేదు ఈ డబ్బు అంతా

*An asterisk before the name indicates confirmation by the Member.

740 మందికే మేము జీతాలు ఇస్తాము మిగిలిన గుమాస్తాలకు, అర్చకులకు, తక్కినవారందరికే దేవాలయాల నుండే పే చేయాలనే మాట ధర్మంగా లేదు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకుని సమగ్రమైన ఎండోమెంట్ చట్టం తీసుకురావాలని కోరుతున్నాను. సమగ్రమైన ఎండోమెంట్ చట్టం అంటే 7 శాతం నుండి 15 శాతమునకు ఇన్‌క్రీజ్ చేయటం కాదు. ఈ విధంగా చేసినంతమాత్రాన సమస్య పరిష్కారం కాదు. ప్రభుత్వం 8.10.97న జి.ఓ. నంబర్ 857 ప్రకారం అర్చకుల వెల్ఫేర్ ఫండ్ క్రింద రూ.75 కోట్లు పెట్టాలని నిశ్చయించింది. అయితే ఈనాడు ప్రభుత్వం రిలీజ్ చేసిన ఎమౌంట్ రూ. 10 కోట్లు మాత్రమేనని మనవిచేస్తున్నాను. ఈ దేశంలో ఉన్న 32,000 దేవాలయాలలో ఉన్న వేలాదిమంది అర్చకుల యొక్క వెల్ఫేర్ చూడకుండా, వారికి సరైన జీతాలు ఇవ్వకుండా, వారి పొట్ట గడవకుండా చేయటం మంచిది కాదు. వారు బాగుంటేనే దేవాలయాలు కూడా బాగుంటాయని, వారి బాగోగులను చూడటానికి ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ సక్రమమైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. వారి యొక్క స్థితిగతులు కూడా మనము ఆలోచించాలి. 8-97 నాడు జి.ఓ. నంబర్ 858ని ఇష్యూ చేశారు. అది రేషనలైజ్ పేస్కేల్స్ రిలేటింగ్ టు ఆల్ ఎంప్లాయీస్. ఇ.ఓ.ల కొరకు 7 శాతం నుండి 15 శాతమునకు పెంచటం మంచిది కాదు. ఈ ఒక్క ఎమండ్‌మెంట్ కాదు, సమగ్రంగా రెవ్యూ చేయాలి. అర్చక సంఘం వారు అంతా ఛీఫ్ మినిస్టర్‌కు రిప్రజంటేషన్ చేయటం జరిగింది. దేవాదాయశాఖ మంత్రిగారిని కూడా వారు కలిశారు. రెవ్యూ చేయండి, ఆలోచించండి. ఒక్క ఇ.ఓ.లకే, 740 మందికి సుమారు రూ. 25 కోట్లు ఖర్చుచేయటం మంచిది కాదు. నా లెక్క ప్రకారం ఇ.ఓ.లకు శాలరీస్‌కు సంబంధించినంతవరకు రూ.11 కోట్ల కంటే ఎక్కువ కాదు. పేచనుకోవటం మిగిలిన డబ్బు కన్సాలిడేటెడ్ అమౌంట్‌కు పే చేసే దానిని గవర్నమెంట్‌కు పంపేటట్లు చేస్తారు. దీనివల్ల టెంపుల్స్ యొక్క అభివృద్ధి కుంటుపడుతుంది. టెంపుల్స్‌కు కనీస సౌకర్యాలు లేకుండా ఉండగా ఈ డబ్బును కన్సాలిడేటెడ్ ఫండ్‌కు జమ చేయటం ధర్మంగా లేదు, పద్ధతి కాదు. మంత్రిగారు ఈ టెంపుల్స్ బాగుండాలని, ధూపదీప నైవేద్యములతో పూజ ఎల్లప్పుడూ జరగాలని అనుకునేవారు. అటువంటి వారు కాబట్టి ఇవన్నీ సమగ్రంగా ఆలోచించాలి. మీ టైమ్‌లో బ్రహ్మాండంగా అర్చకులకు ఇబ్బంది లేదు, టెంపుల్స్‌కు ఇబ్బంది లేదు, ఆదాయం బాగా వస్తోంది, మిస్‌అప్రాప్రియేషన్ కావటంలేదు అనిపించేలా పేరుప్రఖ్యాతులు తీసుకువస్తారని ఆశిస్తున్నాను. ఇప్పుడున్న మంత్రిగారు దేవాదాయ మంత్రిగా గత మూడుసార్లు అనుభవం ఉన్నదని బాపిరాజుగారు చెబుతున్నారు. అందువల్ల తెలుగుదేశం ప్రభుత్వం మీ మీద ఉంచిన విశ్వాసం కాపాడాలని కోరుతున్నాను. దేవాలయాలకు వచ్చే ఫండ్స్ మొత్తం దేవాలయాల బాగోగులకే వదిలిపెట్టాలి, మిగిలిన ఖర్చు కొరకు గవర్నమెంట్ ఫండ్స్ నుండి నిధులు ఇవ్వండి. కనుక ప్రస్తుతానికి ఈ బిల్లును విత్‌డ్రా చేసి సమగ్రమైన బిల్లు తీసుకురావాలని మనవిచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. ఆంజనేయులు (పెందుర్తి):- అధ్యక్షా, ఈ బిల్లు అడ్‌హాక్ అరేంజ్‌మెంట్‌లాగా కనపడుతున్నది. ఇప్పుడు ఉన్నటువంటి చట్టం ఈనాడు ఉన్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా లేదని అందరూ ఆంగీకరిస్తున్న విషయం. కాబట్టి చట్టాన్ని సమగ్రంగా ఆలోచించి రివ్యూ చేయవలసినది పోయి ఏదో ఒక చిన్న సమస్య కోసం ఈ బిల్లు, చట్ట సవరణలు తీసుకురావటం న్యాయం కాదని మనవిచేస్తున్నాను. ఏదేమైనప్పటికీ 7 శాతం నుండి 15 శాతం పెంచుతామని అంటున్నారు, దానియొక్క ఇంప్లికేషన్స్ వారు ఆలోచించలేదని చెప్పనుగాని ఇది రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలలో పనిచేసేటువంటి సిబ్బంది ఒక తీవ్రమైన ఉద్యమాన్ని తీసుకురావటానికి కారణభూతమవుతుంది అని మనవిచేస్తున్నాను. వారు అప్పుడే నోటీసు కూడా ఇచ్చారు. దేవాలయాలలో పనిచేసే సిబ్బంది చాలా ఎక్కువ సంఖ్యలో ఉంటారు. వారి సంఖ్య ఆలోచించకుండా తక్కువ మంది ఉండే ఇ.ఓ.ల కొరకు 7 నుండి 15 శాతం పెంచటం సబబుకాదు, ఆచరణలో కూడా ఇబ్బందులు ఏర్పడతాయి. యాక్ట్‌లో ఇంకో ప్రొవిజన్ ఉంది, మొత్తం సిబ్బందియొక్క జీతాలు 30 శాతం కంటే మించకూడదనే ప్రొవిజన్ ఉంది. గతంలో 7 శాతం ఉన్నపుడు మిగిలిన 23 శాతంతో వారు అందరూ సర్దుకునేవారు. ఈ బిల్లు తీసుకువచ్చిన తరువాత వచ్చే ఆదాయంలో 15 శాతం ఎండోమెంట్‌లో పనిచేసే అధికారులకు కేటాయిస్తే మిగతా 15 శాతములోనే దేవాలయాలలో పనిచేసేటువంటి, ఎక్కువ సంఖ్యలో ఉన్నటువంటి ఉద్యోగులందరూ సరిపుచ్చుకోవాలి. దానివలన అక్కడ పనిచేసే ఉద్యోగులకు నష్టం జరుగుతుంది. ప్రయారిటీ బాధ్యత మాత్రమే ప్రభుత్వం తీసుకుంటుంది, భారం మాత్రం దేవాలయాల మీద పడబోతోంది. అందువలన మిగిలిన ఉద్యోగులను ఆందోళనకు దించినట్లు అవుతుంది. ఇక్కడ ప్రభుత్వ విధానము ఏమిటి? ఈ దేవాలయాలనుండి వచ్చేటువంటి ఆదాయనికి ఖర్చు చేయటానికి దేనికి ప్రయారిటీ ఇవ్వబోతున్నారు? వెంకటరెడ్డిగారు చెప్పినట్లు 80 శాతం వరకు ఉద్యోగుల కొరకే ఖర్చుచేయబోతున్నారా? దేవాలయాలకు ప్రజలు రావటం అనేది వ్యక్తిగత విశ్వాసంకు సంబంధించిన విషయం. దేవాలయాలకు యాత్రికులు వస్తూంటారు, వారికి తగినటువంటి సౌకర్యాలు కల్పించాలి, అది ప్రధానంగా చేయాలి. దైవదర్శనం చేసుకోవటానికి వచ్చే వారికి తగినటువంటి సదుపాయాలు లేకపోతే ఎట్లా? దేవాలయాలనుండి వచ్చినటువంటి ఆదాయాన్ని ముందుగా వారి యొక్క సదుపాయాల కల్పన కొరకు ఖర్చుచేయాలి. ఎంత ఆదాయం వస్తున్నప్పటికీ ఈరోజు దేవాలయాలు జీర్ణావస్థకు చేరుకున్నాయి. దేవునికి వందల, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ ఆదాయం మాత్రం చాలా తక్కువగా వస్తోంది. ఈ ఆదాయాన్ని పెంచటానికి కృషి చేయాలి. దేవాలయాలలో రెండు భాగాలుగా పనిచేస్తున్నారు. ఎండోమెంట్ అధికారులు చేసే పని పర్యవేక్షణ మాత్రమే. అక్కడ పనిచేసే వందలాది మంది అర్చకులు కానీయండి, ఉద్యోగులు కానీయండి చాలా ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. మొత్తం ఆదాయాన్ని తెచ్చి అక్కడ పనిచేసే ఉద్యోగుల కొరకు ఖర్చుచేయాలనుకుంటున్నారు. అందులోనూ నిత్యం పనిచేసే సిబ్బందికి

అన్యాయం చేసి మొత్తం ఆదాయం ఖర్చుచేయటానికి సిద్ధమవుతున్నాము. ఇది ప్రభుత్వ పాలసీ అని నేను అనుకోను. ఉదాహరణకు సింహాచలం దేవస్థానం క్రింద లక్షలాది రూపాయలు తెచ్చిపెట్టే భూమి ఉంది. అక్కడ జీడిపప్పు పండే నేలకు కౌలు కేవలం రూ. 1.20 మాత్రమే. ఇది ఎనేళ్ల నుండి తీసుకుంటున్నాము? ముందు వాటిని గురించి ఆలోచించండి. ఆదాయం ఎట్లా పెంచుకోవాలో ఆలోచించండి. ఆదాయం వచ్చిన తరువాత ఎట్లా ఖర్చుచేయాలో ఆలోచిద్దాం. ఉన్న ఆదాయమే తక్కువ అయినప్పుడు అందులో ఇ.ఓ.లకు 7 శాతం నుండి 15 శాతం పెంచటం సబబుగా లేదు. ఒక రకంగా ఇన్‌డైరెక్ట్‌గా అక్కడ రోజు దేవునికి సేవచేసే, యాత్రికులకు సేవ చేసే ఉద్యోగులను డీమోరలైజ్ చేసినట్లు అవుతుంది. ఇప్పటికే వారికి జీతభత్యాలు సక్రమంగా లేవు. ఈ విషయాన్ని గత సంవత్సరం ఈ అసెంబ్లీలోనే మనం చర్చించాము. అప్పుడు మంత్రిగారు హామీ కూడా ఇచ్చారు. హామీ ఇచ్చినప్పటికీ పరిస్థితిలో ఎటువంటి మెరుగుదల లేదు. వారు ఈ నెలలోనే ఆందోళన చేయబోతున్నారు. ఈ దశలో అర్చకుల జీతాలు పెంచకుండా,

5.50 సా. ఇతర విషయాల గురించి ఆలోచించకుండా ఈనాటి పరిస్థితులకు అనుగుణంగా ఈ బిల్లు లేదు. కాంప్రెహెన్సివ్‌గా ప్రభుత్వ ఉద్యోగులను, ఎండోమెంట్ ఉద్యోగులను ఇతర బోర్డుల వారిని అందరినీ పిలిచి ఆలోచించి ఆదాయం ఎట్లా పెంచుకోవాల ఆలోచించి ఆ విధంగా చేస్తే బాగుంటుంది. దీనికి ప్రియారిటీ మొదట ఇస్తే బాగుంటుంది. దీనికి ప్రియారిటీ మొదట ఇస్తే బాగుంటుంది. అడాహాక్ అరేంజ్‌మెంట్స్ చేస్తే చాలా నష్టపోతాము. ఆదాయం గురించి, సిబ్బంది గురించి ఆలోచించకుండా చేయవద్దని మనవి చేస్తున్నాను. ముందుగా దేవాలయాలలో పని చేసే అర్చకుల, సిబ్బంది యొక్క జీవన పరిస్థితులను జీతభత్యాల విషయం ముందుగా మాట్లాడి బిల్లుని పాస్ చేసుకోండి. ఈ విషయమై మంత్రిగారు హామీ ఇచ్చి, వారంతరితో మాట్లాడిన తరువాత ఈ విధంగా చేస్తే బాగుంటుంది. అర్చకులకు, సిబ్బందికి అన్యాయం చేస్తే బాగుండదు. ప్రస్తుతానికి ఈ బిల్లుని ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. సమగ్రంగా ఈ చట్టంలో సవరణలు తీసుకువచ్చే భాగంలో ఒకటి రెండు నెలలలో సమగ్రమైన చర్చలు జరిపి మొత్తం చట్టాన్ని మార్చే విధంగా, సిబ్బంది జీతభత్యాల గురించి ఆలోచించి, సవరణ తీసుకువస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మేము తెలుగుదేశం పార్టీ వారికి మిత్రులం. మిత్రుల మాట వినకపోతే ఏదో పంచతంత్రంలో లాగా.... ముందుగా దీనిని ఉపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, ఈ బిల్లు పాస్ అయితే రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాల సిబ్బంది చాలా ఆందోళన చెంది ఉద్యమించడానికి ఏర్పడతారు. ఈ విషయమై ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలి. కేవలం ఇ.ఓ.ల. జీతభత్యాలు 7 శాతం నుండి 15 శాతంకి పెంచి, ఇ.ఓ.లను అభివృద్ధి చేసి, వేలాది మంది దేవాలయ సిబ్బంది యొక్క

అభివృద్ధిని పరిశీలించకుండా చేయడం బాగా లేదు. ఈ విధంగానే బిల్లు పెట్టడం కూడా బాగా లేదు. దేవాలయాల ద్వారా వేలాది రూపాయలు ప్రభుత్వం ఏ విధంగా ఆదాయం రాబట్టాలో, వచ్చే ఆదాయాన్ని ఎట్లా ఖర్చు చేయాలో ఆ విధంగా ఆలోచించడం లేదు. ఈనాడు ఈ విధంగా ప్రభుత్వం ఇటువంటి యాక్షన్ తీసుకొంటే లక్షలాది రూపాయలకు గండి పడేట్లు కనిపిస్తున్నది. ఈనాడు వస్తున్న ఆదాయాలు దేవాలయాల అభివృద్ధి చేయడానికి ఉపయోగపడాలి. సిబ్బంది యొక్క కనీస అవసరాలు తీర్చే విధంగా మినిమం వేజస్ కల్పించాలి. క్రింది స్థాయి ఉద్యోగులు ఉన్నారు వారికి రక్షణ కల్పించాలి. వీరందరూ అల్పాదాయ వర్గాల వారు. వీరికి ప్రభుత్వం రక్షణ కల్పించకుండా కేవలం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు చేయడం బాగా లేదు. ఈనాడు ఎక్కడైతే ఆదాయాలకు గండి కొడుతున్నారో అక్కడ అట్లా చేయకుండా ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. దేవాలయాల ద్వారా వస్తున్న ఆదాయాలతో ప్రజల అవసరాలు తీర్చుటకు, కాలేజీలు, స్కూల్స్, ఆసుపత్రులు నిర్మించుటకు ఉపయోగించవచ్చు. దేవాలయాలకు వస్తున్న ఆదాయాలను వినియోగించుకోకుండా చేస్తున్నారు. క్రింది స్థాయి సిబ్బందికి జీతాలు కూడా ఇప్పించడం లేదు. అనేక మంది ల్యాండ్‌లార్డ్స్ దేవాలయ భూములను తక్కువ ధరకు లీజ్‌కి తీసుకొన్నారు. వారు కోట్లాది రూపాయలు ఈ భూముల ద్వారా ఆర్జిస్తున్నారు. వంశపారపర్యంగా కూడా కొంత మంది సేద్యం చేసుకొంటూ వస్తున్న ఆదాయాన్ని దేవాలయాలకు చెల్లించడం లేదు. ఈ బిల్లు వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. క్రింది స్థాయి సిబ్బందంతా ఏకమవుతున్నారు. తొలుత వీరికి రక్షణ కల్పించి జీతాలు ఇచ్చి ఆ పిదప ఈ బిల్లుని పెట్టాలని కోరుతున్నాను. ఇప్పుడైనా మంత్రిగారు ఈ బిల్లుని ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దేవాలయంలో అర్చకులకు, క్రింది స్థాయి ఉద్యోగులకు కనీస వేతనాలు ఇప్పించిన తరువాతే ఈ బిల్లుని పెడితే బాగుంటుంది. మంత్రిగారన్నా, ముఖ్యమంత్రిగారన్నా మాకు గౌరవం ఉంది. ఈ బిల్లుని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ దేవాలయాలకు సంబంధించిన బిల్లు లోపభూయిష్టంగా ఉంది. ఈ రోజు అర్చకుల బ్రతుకు చీకటి బ్రతుకైపోయింది. వీరి విషయమై ప్రభుత్వం శ్రద్ధ చూపించడం లేదు. అర్చకులు భక్తి, శ్రద్ధలతో భగవంతుని పూజిస్తారు. ఈ దేవాలయాలలో పనిచేస్తున్న అర్చకులు పనికిరాని వారనీ, వీరు దేవుని పూజించగల్గుతారా అనే అనుమానం మీకు ఉంది. వీరే కనుక లేకపోతే దేవాలయాల ఆస్తులు, దేవుళ్లు మనకు అగుపించే వారు కాదు. మీరు నియమించే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఎలా ఉన్నారంటే ఛార్జి తీసుకొన్నవెంటనే అర్చకులను అదుపులో పెట్టి, భయపెట్టి వారికి జీతాలను ఇవ్వకుండా ఇబ్బందులను కల్గిస్తూ, అన్ని దేవాలయాలలో ఉన్న ఆస్తులను అమ్ముకొంటున్నారు. ప్రభుత్వం ఇ.ఓ.లను రక్షిస్తోంది. కేవలం వారు అడ్మినిస్ట్రేషన్ విషయాలలో ఇన్‌వాల్వు కమ్మన్నా వారు వేరే విధంగా వెళుతున్నారు. మన

ప్రభుత్వం ఏమీ చేయడం లేదు. గుడిమల్కాపూర్‌లోని కోయిల రంగస్వామి దేవాలయం సర్వే నెం. 285 మరియు 286లో ఆరెకరాల భూమి ఉంది. దాని ప్రక్కనే హిందూ స్మశాన వాటిక కూడా ఉంది. దాంట్లో మూడెకరాల భూమిని లే అవుట్ చేసి ఇ.ఓ. అమ్ముకొంటున్నాడు. ఈ విషయం మంత్రిగార్కి గతంలో చెప్పాను. కమీషనర్‌గార్కి కూడా చెప్పినా ఎటువంటి చర్య గైకొనలేదు. సీతారాంబాగ్ దేవాలయంకి సుమారు 30 ఎకరాల భూమి ఉంది. దీనిని అక్కడ ట్రస్ట్ క్రింద ఉన్న అతను అమ్ముకొంటున్నా చర్యలు తీసుకోవడం లేదు. అసిస్టెంట్ కమీషనర్ స్థాయిలో ఉన్న ఒకతన్ని అక్కడ వేశారు. ఆయన కూడా ఏమీ చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయమై మంత్రిగార్కి కూడా చెప్పాను. తాను మహారాష్ట్రలో ఉన్న యాక్ట్ ప్రకారంగా కోర్టు ఉత్తర్వుల ప్రకారంగా ఏమాత్రం యాక్షన్ తీసుకోడానికి వీలు లేని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఈ విషయమై గత 13 సంవత్సరాల నుండి నేను చెపుతున్నాను. నేను మూడు పర్యాయాలు ఎం.ఎల్.ఎగా గెలిచి ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను. అది పుణ్యక్షేత్రం. అటువంటి దేవాలయాలను కాపాడుకొందామంటె ప్రభుత్వం ఏమీ చేయడం లేదు. దేవాలయాల ఆస్తులకు కోట్లాది రూపాయల విలువ ఉంది. డబ్బు రూపంలో, భగవంతునికి సమర్పించే రూపంలో మనకు డబ్బు వస్తుంది. దానిని ఎట్లా సద్వినియోగం చేయాలన్న విషయమై ఒక ట్రస్ట్ బోర్డు వేస్తారు. ఈ ట్రస్ట్ బోర్డుని పార్టీ రాజకీయాలకు అతీతంగా వేయాలి. కానీ ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వం పార్టీలకు సంబంధించిన సభ్యులను వేస్తున్నారు. దీనిని ఒక పంథాగా పెట్టుకొన్నారు. దీనితో అవి సర్వనాశనం ఔతున్నాయి. దేవాలయాల అభివృద్ధి సాగడం లేదు. ఎంతో మంది భక్తులు ఉన్నారు. కనీసం ఆ ట్రస్టుల్లో వారికి అవకాశం ఇవ్వండి. వారిని మెంబర్స్‌గా వేయండి. మేము అధికారంలో ఉన్నాం కాబట్టి మేము చెప్పిన వారే ట్రస్ట్ బోర్డులో ఉండాలని అనుకొంటున్నారు. ఇది బాగాలేదు. కనీసం ఆయా నియోజక వర్గం యొక్క శాసనసభ్యుని సూచన ప్రకారంగానైనా ఆయా నియోజక వర్గాలలోని దేవాలయాలకు ట్రస్ట్ బోర్డుని వేయండి. శాసనసభ్యుడు సూచించిన వ్యక్తి పేరు మీరు వేయడం లేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడూ అట్లాగే నడిపారు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా అదే విధంగా చేస్తున్నారు. ట్రస్ట్ బోర్డుని నియమించి సద్వినియోగం చేస్తున్నారని మీరు అనుకొంటున్నా అది దుర్వినియోగం ఔతోంది. దేవాలయాల అభివృద్ధి జరగడం లేదు. దేవాలయాల అభివృద్ధిని మనం అకాంక్షిస్తే నిజమైన భక్తులను, మంచి వారిని, దేవాలయాలను అభివృద్ధి చేసేవారిని ఆ ట్రస్ట్‌లో సభ్యులుగా నియమించాలి. అయితే ఈవేళ దేవాలయాలు ఏమైతే వున్నాయో వాటికి

6.00 సా.

లక్షలాది, కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ, వాటిని పునర్నిర్మించడంలోనూ, పునరుద్ధరించడంలోనూ ఎటువంటి చర్యలూ తీసుకోబడటంలేదు. ఆ భూములను అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోవడంలేదు, వాటికి సరిహద్దులను కూడా ఏర్పాటు చేయకపోవడం వల్ల చాలా నష్టపోవలసి వస్తున్నది. అక్కడ వున్న ఇ.ఓ. బ దొంగ డాక్యుమెంట్స్‌ను సృష్టించి దేవాలయ భూములను అమ్ముకుంటున్నారని కూడా తమ

దృష్టికి తెస్తున్నాను. ఇదివరలో కూడా అనేక సార్లు ఈ విషయాన్ని యిక్కడ ప్రస్తావించడం జరిగింది. రాంబాగ్, అత్తాపూర్ విలేజ్‌కు చెందిన దేవాలయపు భూములు వందలాది ఎకరాలు ఈ రోజు మనం రక్షించుకోలేకపోతున్నాం. అలాగే చెన్నకేశవాలయం, చాంద్రాయణ గుట్టలో వున్నది. దానికి 100 ఎకరాలకు పైగా దేవాలయ భూమి వుంది. అలాగే ఫలక్‌నుమాకు చెందిన మల్లికార్జున స్వామి దేవాలయానికి వున్న వందలాది ఎకరాల భూమిని కూడా ఈనాడు మనం రక్షించుకోలేక పోతున్నాము. ఈ విషయాలను గూర్చి నేను గత 10 సంవత్సరాలుగా యిక్కడ చెపుతున్నప్పటికీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం మూలంగా దేవాలయ భూములన్నీ అన్యాక్రాంతం అయిపోవడం జరిగింది. దేవాలయాలు ప్రభుత్వం కూడా ఆదాయాన్ని కోల్పోవడం జరిగింది. ఇక ఈ సవరణ ఇ.ఓ.లకు యింకా మంచి అవకాశాలను కల్పిస్తోంది. వారిని దొంగతనాలకు ప్రోత్సహించేదిగా వుంది.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

నిజానికి ట్రస్టుబోర్డులు, ఇ.ఓలు దేవాలయాల ఆదాయాలను రక్షించేందుకు సహాయపడవలసివుంది. అందువల్ల ట్రస్టు బోర్డు సభ్యులను మంచివారిని వేయవలసి వుంది. అందువల్ల ఈ బిల్లును సమగ్రంగా ఆలోచించి చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

ఇప్పుడు మీరు చేసిన బిల్లు ద్వారా ఇ.ఓకు యిచ్చే ఆదాయం 7 శాతం నుంచి 15 శాతానికి పెంచడం జరిగిందనీ, ట్రిబ్యునల్ కూడా దీనిని ఒప్పుకుందనీ అంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదని నాఅభిప్రాయం. ప్రభుత్వం దేవుడంటే శ్రద్ధా భక్తులు కలవారిని అర్చకులుగా నియమించాలనీ, వారి పట్ల శ్రద్ధాభక్తులను చూపుతూ, వారికి రక్షణ కల్పించాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి:- ఈరోజు 65వ పరిచ్ఛేదము క్రింద ప్రభుత్వం ఎండోమెంట్స్ అధికారాలను విస్తృతం చేసేందుకు, ఆదాయం పెంచేందుకు ఒక సమగ్రమైన బిల్లుమ చేయాలి. అలా సమగ్ర పరిశీలన చేయకుండా, ఈ దేవాదాయ, ధర్మాదాయ శాఖలో వున్న లొసుగులను సవరించకుండా, మళ్లీ ఈ బిల్లును చేయడం సమంజసం కాదు. ఈనాడు మీరు చేసిన ఈ బిల్లు ద్వారా ప్రభుత్వోద్యోగులకు వేలాది రూపాయలు చెల్లించవలసి వస్తున్నది. అయితే నిజానికి ఈ సొమ్ము దేవాలయాలకు ఎక్కడ నుంచి వస్తున్నది అన్నది మరచిపోతున్నారు. హిందువులు, క్రైస్తవులు, ముస్లిములు అందరూ వాళ్లకు సంబంధించిన దేవాలయాల ఆదాయాలను కాపాడుకోవలసి వుంది. అయితే ఇతర

మతాల వారు తమ తమ దేవాలయాలకు సంబంధించిన ఆదాయాలను చక్కగా కాపాడుకుంటున్నారు· హిందూ దేవాలయాలకు సంబంధించి మనం గమనించినట్లయితే ఆయా ఆస్తులు రక్షించుకోవడంలో మనం విఫలురం అవుతున్నాం· అధ్యక్షా, మీరే మాట్లాడినట్లయితే ఎలాగండి· మేము చెప్పేది వినండి· మీరు వినకపోతే ఎలాగండీ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టరుగారు వింటున్నారు·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- వారు మీ ద్వారా వింటారు· మొట్టమొదట ఈ దేవాలయాలకు భక్తులైన వ్యక్తులు కొందరు తమ తమ ఆస్తులను త్యాగం చేయడం ద్వారా ఆదాయాలు ఏర్పడ్డాయి· మరి అలాంటి దేవాదాయ, ధర్మాదాయాలను ప్రభుత్వం రక్షించవలసిన బాధ్యత కలిగి వుంచి· కానీ ఈనాడు భక్తుల సంఖ్య పెరగడంతో ఆస్తులు, ఆదాయం పెరిగినప్పటికీ ఆయా ఆస్తుల గూర్చి పోరాటాలు, భక్తులకు బదులుగా బోక్తలు పెరిగారు· నిజానికి భక్తులైన పూజారులు, ఆచార్యులు ఎవరైతే వున్నారో వారు తిండికి లేకుండా సంసారాలను ఈదలేక బాధలు పడుతున్నారు· భక్తిలేని భోక్తలు అధికారుల రూపంలో దేవాలయాల ఆస్తులను కాజేస్తున్నారు· నేను దీనిని ప్రత్యక్షంగా చూసాను· 1982లో మంగళగిరిలో ఎండోమెంట్స్ అధికారి ఒకతను దేవాలయ గోడలకు సున్నం వేశానని 10 వేల రూపాయల బిల్లు వ్రాశాడు· అలాగే నిత్యనివేదన నిమిత్తం ఎంతో ఖర్చు చేశానంటూ వ్రాత పూర్వకంగా బిల్లులు చూపాడు· అయితే నిజానికతడు అక్కడ సున్నం వేయటం గానీ, నిత్యం భగవంతునికి నివేదనకు ప్రసాదాలకు ఖర్చుచేయడంగానీ చేయలేదు· అంతా మోసం చేశాడు· ఈవిధంగా దేవాలయ ఆదాయాలకు గండి కొట్టి, తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు· నిజమైన భక్తులుగా వున్న ఉద్యోగుల పరిస్థితులు సరిగాలేక, ఆదాయం లేక అల్లాడిపోతున్నారు· కనుక ఖచ్చితమైన ఉద్యోగులను నియమించడం ద్వారా, దేవాదాయాన్ని, ప్రభుత్వాదాయాన్ని పెంచుకోవలసిన అవసరం ఎంతైనా వుందని తమద్వారా మనవి చేస్తున్నాను· వేలాది ఎకరాల దేవాలయభూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది· మరి ఈనాటి ఈ బిల్లులో ఎటువంటి సవరణ తీసుకు రాబడలేదు· వున్న ఉద్యోగులు మోసం చేస్తున్న వారికి ఇంకా ఎక్కువ సంగ్రహించేందుకు అవకాశం కల్పిస్తున్నది· ఉద్యోగులు ఆయా దేవాలయాల భూములను దుర్వినియోగం చేయడాన్ని ప్రభుత్వం గమనించి వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది· రాజులు, భక్తులు యిచ్చిన ఈ దేవాలయ భూములను రక్షించవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద వుంది· ఈనాడు కౌలుకీయబడిన దేవాలయభూముల నుండి ఒక్క పైసా కూడా ఆదాయం దేవాలయాలకు చాలా చోట్ల అందడం లేదు· మరి అటువంటి వాటిని ఖండిస్తూ, దేవాలయాదాయాన్ని పెంచేవిధంగా ప్రభుత్వం బిల్లు చేయవలసి వుంది· ఈనాడు చేయబడిన బిల్లు ఆ విధంగా సవరణ చేయబడలేదు· ప్రస్తుతం వున్న అధికారులు దేవాదాయాన్ని సంగ్రహించి మోసం చేస్తున్నారు· అట్టివారినుండి ఈ ఆస్తులను కాపాడే విధంగా మీరు చర్యలు తీసుకోవాలి· ఇతర మత సంస్థలు ఏవిధంగా తమతమ దేవాలయాల ...లను, సంస్కృతిని కాపాడుకుంటున్నాయో, అదే విధంగా హిందూ సంస్కృతిని,

దేవాలయాలను, వాటి ఆస్తులను పరిరక్షించవలసిన బాధ్యత మనకు, ఈ ప్రభుత్వానికి వుంది. కనుక దేవాలయ ఆదాయాన్ని కాపాడేవిధంగా, ఈ బిల్లు తోడ్పడేట్లుగా లేదుగనుక, ఈ లొసుగులను మీరు సవరించలేదు కనుక, ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ ఎం. కాశిరెడ్డి:- అధ్యక్షా, యాక్ట్ 30 ఆఫ్ 1987లోని సెక్షన్ 29, 65, 69 సవరణలను తెలియజేస్తూ, ఇప్పుడు ఇ.ఓల సాలరీస్‌ను 15 శాతానికి పెంచుతూ చేయబడిన ఈ దేవాదాయ, ధర్మాదాయ శాఖా బిల్లును నేను సమర్థిస్తున్నాను.
6.10 సా. ఈ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సుకు సరైనటువంటి జీతాలు లేకపోతేనే అవినీతి అనేది జరుగుతున్నది. గత పీరియడ్ మొత్తం కూడా అవినీతి ఆస్కారనికి కూడా ఇది ఒకటి కారణం. కేవలం నామమాత్రం జీతాలు ఇస్తే వెట్టిచాకిరీలాగ వాళ్ళు చేయాలంటే అడ్డదారులు తొక్కుతున్నారు. ఇది ఒకటి మనం ప్రత్యేకంగా గుర్తు వుంచుకోవాలి. వందల కోట్ల రూపాయలు, వేల కోట్ల రూపాయల ప్రాపర్టీలు దేవాలయాలకు ఉన్నాయి. పూర్వం మహారాజులు అంతా ఆధ్యాత్మిక చింతనతో, దైవచింతనతో దేవాలయాలకు ఇస్తే అవి అన్యాక్రాంతమై, భూకబ్జాలు చేస్తూ ఎక్కడెక్కడికోపోయి అక్కడ కనీసం నైవేద్యం పెట్టే దిక్కు లేనటువంటి పరిస్థితిలో ఈ దేవాలయాలు ఉన్నాయి. అటువంటి పరిస్థితుల్లో దేవాలయాల ఆదాయంలో 15 శాతం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు చెల్లించడం అనేది కొంతవరకు మంచిది. పూర్తి కాలం పనిచేయడానికి దేవాలయాలలో ఉన్నటువంటి ఆస్తుల మొత్తాన్ని పర్యవేక్షించి ఆదాయాన్ని పెంచడానికి ఇది చాలా మంచిది. కనిగిరి నియోజకవర్గంలో మిట్టపాలెంలో నారాయణస్వామి టెంపుల్ ఉంది, 15 సంవత్సరాల నుంచి ట్రస్టుబోర్డు అధ్యక్షుడిగా ఉంటే ఒక రూపాయి కూడా జమ చేయలేదు. 1985లో ట్రస్టుబోర్డు యొక్క అవినీతి చర్యలు అక్కడ ఉండే భక్తులు దృష్టికి తీసుకొనివస్తే అతన్ని రద్దు చేశారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును మొదలు అపాయింటు చేసిన తరువాత సంవత్సరానికి 10 లక్షల రూపాయలు ఆదాయం వస్తే ఈ విధంగా మనం కొంత రెక్టిఫై చేసుకోడానికి అవకాశం ఉంది. ఇంకా ఎండోమెంట్సు డిపార్టుమెంటును స్ట్రెంగ్తెన్ చేసుకోడానికి చాలా మార్గాలు ఉన్నాయి. కందుకూరు రెవెన్యూ డివిజన్ ఉంటే రెవెన్యూ డివిజన్ మొత్తానికి కలిపి ఒకే ఎండోమెంట్సు ఇన్‌స్పెక్టరు ఉన్నారు. 24 మండలాలకి ఒక ఇన్‌స్పెక్టరు ఉంటే అక్కడ ఆస్తుల మొత్తం ఎవరి ఆధీనంలో ఉన్నాయి? అతను కమిటీ వేయాలన్నా, ఎక్కడన్నా ఫ్రాడు జరుగుతూవుంటే విజిట్ చేయడానికి ఎక్కడ అవకాశం ఉంది? ఇంత పెద్ద ఎండోమెంట్సు ఆస్తులను పరిరక్షించడానికి ఒక్క ఇన్‌స్పెక్టరు కూడా లేరు. మంత్రిగారికి నేను రిప్రజెంటు చేశాను. 14 మండలాలకు ఒక్క ఇన్‌స్పెక్టరు ఉంటే, ఈ విధంగా మీ డిపార్టుమెంటు ఎట్లా ప్రోత్సహిస్తుంది? అక్కడనే సరిగా ఆదాయం లేకపోయి మొత్తం ఆస్తులు భుజించే పరిస్థితి వస్తూవుంది. ఏ దేవాలయానికి ఆస్తులు ఉండవు, అక్కడ రిజిష్టర్సు లేవు. రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఎంత ఆస్తులు దేవాలయాల క్రింద

ఉన్నాయో అనేది సర్వే నెంబర్ల వారిగా రిజిష్టరు చేసి దానిని కంప్యూటరైజేషన్ చేసి అక్కడ ఉండేటటువంటి ఆస్థులయొక్క ఆదాయాన్ని పెంచే మార్గం కూడా చేయాలి. మా నియోజకవర్గంలో శివాలయం ఉంటే ఆస్థిని ఇతరులు అనుభవిస్తున్నారు. వెంటనే అసిస్టెంటు కమీషనర్‌ను పిలిపించి స్వాధీనంలోకి తీసుకోవలసిందిగా చెప్పాము. ఆ లెక్కలో మండలానికి 10 కోట్లు, 20 కోట్ల రూపాయల ఆస్థులు ఉన్నాయి. కాని ఎండోమెంట్సు డిపార్టుమెంటు దేవుడిని గాలిలో వదిలి వేసేటటువంటి పరిస్థితులో ఉంది ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు రెస్పాన్సుబిలిటీ ఫిక్సుఅప్ చేస్తున్నారు, దీనివల్ల ఫుల్‌టైమ్ ఇ.ఓ.లకు అవకాశం ఉంది. ఇన్‌స్పెక్టర్లు ఇంకా అదనంగా పోస్టులు మంజూరు చేసి ఉన్నటువంటి వేలాదికోట్ల రూపాయల ఆస్థులను రక్షించి ఆదాయాన్ని సమకూర్చే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, ఇప్పుడు ఉన్న చట్టానికి 15 శాతం పెంచేవానికి సవరణ తీసుకొచ్చారు. అక్కడ ఉన్న క్లర్కులు కాని ఇతరులు కాని జీతాలు లేక కనీసం సంవత్సరానికి ఒకసారి జరిగే జాతర్లు కాని ఉత్సవాలు కాని జరిగితే భక్తులు ఇచ్చిన కానుకలలో తీసుకొనే పరిస్థితి ఈ రోజు వుంది. మంత్రిగారికి, పెద్దలకు వాళ్ళ అందరికి తెలుసు. రైతులు పంటలు చేతికి వచ్చిన తరువాత ఏవిధంగా సంతోషంగా ఉంటారో ఆ విధంగానే చిన్న చిన్న దేవాలయాలలో పనిచేసే ఉద్యోగస్థులు సంవత్సరానికి ఒకసారి వచ్చే జాతర కాని ఉత్సవాలు కాని ఎప్పుడు వస్తాయో చూసి ఆ సందర్భంలో వచ్చిన డబ్బులు వాళ్ళు అందరూ కూడా తీసుకొనే పరిస్థితి ఉంది. కాని సంవత్సరంలో అందరికీ కూడా 6, 7 నెలలకు జీతాలు రావడం జరుగుతూంది. అంజయ్యగారి టైములో పంచాయితీలకు గ్రాంటు-ఇన్-ఎయిడ్ ఇస్తేనే ఈ మండలాల్లో కాని జిల్లా పరిషత్తులలో కాని ఉద్యోగస్థులు మనగల పరిస్థితి ఉంది. ఇవాళ మున్సిపాలిటీలలో జీతభత్యాలు అన్నీ మున్సిపాలిటీల ఆదాయంలో తీసుకోన్నప్పుడు ఆ ఆదాయం జీతభత్యాలకే పోతుంది. ప్రభుత్వం వారు గుర్తించక ఈ 15 శాతం దేవాలయాల ఆదాయం నుంచి తీసుకోవడం మంచిపద్ధతి కాదు. ఇప్పటికి చాలా మందికి తిండి లేక కనీసం దేవాలయాలు మెయిన్‌టైన్ చేసే దానికి వంశపారంపర్యంగా ఉన్నవారికి ఆదాయం ఏమి లేదు. దేవాలయ భూములు అన్నీ కబ్జాలలోనే ఉన్నాయి. భూముల ఆదాయం సరిగా రాదు. ఇటువంటి పరిస్థితులలో దానిని రెగ్యులర్ చేయక సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పి కళ్ళుతుడిస్తే ఏడ్చింది అని చెప్పి చేయడం మంచిది కాదు. దీనిని మేము వ్యతిరేకిస్తున్నాము. దీనిని మళ్ళీ ఒకసారి విచారణ చేయండి. 15 శాతం కాకుండా ప్రభుత్వపరంగా ఏవిధంగా భరాయిస్తారో ఆలోచన చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, దేవాదాయ శాఖ తీసుకొచ్చినటువంటి బిల్లు చాలా లోపభూయిష్టమైన బిల్లుగా నేను భావిస్తున్నాను. రాష్ట్రంలో కోటి రూపాయలు

ఆదాయం ఆర్జించేటటువంటి దేవాలయాలు ఉన్నాయి. వెయ్యి రూపాయలు ఆదాయం కూడా లేని దేవాలయాలు ఉన్నాయి. దేవాలయాల ఆదాయము 15 శాతానికి పెంచి అక్కడ డబ్బును ప్రభుత్వానికి జమ చేసుకొని ఇ.ఓ.లకు జీతాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని బిల్లు పెట్టడం సమంజసం అయినది కాదు. ఈ ఇ.ఓ.ల మీద ఈ ప్రభుత్వానికి ప్రేమ ఎందుకో కాని పర్టిక్యులర్‌గా వాళ్ల జీతాలను ప్రభుత్వం చెల్లించే విధంగా దేవాలయాలకు ఆదాయం లేకున్నా ఇచ్చే విధంగా బిల్లును తేసుకురావడం అనేది చాలా అన్యాయం నిజంగా మీకు చిత్తశుద్ధి వుంటే దేవాలయాల్లో ఉన్నటువంటి ఉద్యోగుల అందరికి చేయండి. కొన్ని దేవాలయాల్లో జీతాలు లేక ఎంతోమంది ఉద్యోగస్థులు పనిచేస్తున్నారు. భవిషత్తులో మాకు మేలు జరుగుతుందని ఉద్దేశ్యంతోటి. ఇటువంటి చిరుఉద్యోగులను గురించి ఆలోచించకుండా దేవాలయాల మీద పెత్తనం చేసే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ను గురించి ఈ ఆదాయాన్ని 15 శాతానికి పెంచివేస్తూ ప్రభుత్వం జీతాలు ఇవ్వాలనేది సర్నెనది కాదు. అన్నవరం, వేములవాడలలో కోటి రూపాయలకు పైనే ఆదాయం వస్తుంది. ఇందులో తిరుపతి-తిరుమల దేవస్థానం వస్తుందో రాదో కాని కోటి రూపాయలు ఆదాయం ఉంటే 15 లక్షల రూపాయలు మీరు తీసుకొని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్నుకు జీతాలు ఇవ్వాలని ఆలోచన చేయడం దేవాలయాల అభివృద్ధికి ఆటంకం కలిగేటటువంటి విధానం. ప్రభుత్వం నిజంగా ఈ బిల్లు తీసుకురావలంటే ప్రభుత్వపరంగా నిధుల నుంచి ఇవ్వండి. రాష్ట్రంలో ఉన్నటువంటి వాళ్ల అందరికి ప్రభుత్వం ఇచ్చి తరువాత అక్కడ నుంచి వసూలు చేసే పద్ధతి పెట్టినా ఏమీ లేదు. అందుకని నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. కొన్ని దేవాలయాల్లో కనీసం నైవేద్యం పెట్టే పరిస్థితి లేదు. కనీసం పూజాపునస్కారాలకు డబ్బు లేక అక్కడ ఉన్న పూజారులకు తిండి కూడా లేదు. అటువంటి సందర్భంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్నుకు మేలు చెయడానికి తీసుకొని వచ్చిన ఈ బిల్లు ప్రగతిపథం అయినది కాదు. ప్రత్యేకంగా దీని మీద చర్చ చేసే అవసరం లేదు. విత్‌డ్రా చేసుకొంటే బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఈ బిల్లు పైన నేను తీవ్రమైన ఆక్షేపణ తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో వేలాది దేవాలయాలు ఉంటే కేవలం 8 దేవాలయాలకు సంబంధించినటువంటి వారు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు తీసుకుంటూ హాయిగా ఉన్నటువంటి పరిస్థితి ఉన్నది. ఇవాళ వేలాది మంది దీని మీద ఆధారపడిన వాళ్లు జీతాలు లేక ఇతరత్రా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఉంది. అన్ని ప్రాంతాలలో ఉన్నటువంటి అర్చకుల దగ్గర నుంచి స్టాఫ్ అందరికి కూడా ఒకే యూనిఫార్మిటీ ఉండేటటువంటి పద్ధతిలో రెమ్యునరేటివ్ ఫండు ఏర్పాటు చేయమని సుప్రీం కోర్టు డైరెక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. దేవాలయాల చట్టం నెం. 57 క్లాజ్ (2)(ఎ)(1) ప్రకారం ఆదాయంలో 30 శాతం ఖర్చు పెట్టాలని అనే అవకాశం ఉన్నది. అందువల్ల కేవలం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్నుకే కాకుండా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అర్చకులకు,

స్టాఫ్‌కు అందరికి కూడా ఒక కామన్ గుడ్‌ఫండ్ లాగా ఏర్పాటు చేసి ఆ వచ్చే ఆదాయన్ని ఖర్చు పెట్టడానికి కావలసిన పద్ధతులు చేస్తే అందరికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.
6.20 సా. ఆ రకంగా చేయమని కోరుతున్నాను. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న పరిస్థితిలో కమీషనర్‌గారు వారిని పిలిచి చర్చలు జరపాలి. గతంలో కొన్ని అంశాలు గవర్నమెంట్ దగ్గరకు వెళ్ళకుండా కమీషనర్‌గారి పరిధిలోనే ఆమోదించబడినవి వున్నాయి. ఇప్పుడు గవర్నమెంట్‌కు పంపుతాము అనే పరిస్థితి సరైనది కాదు. హెచ్ఆర్ఏ, డిఏ వంటి చిన్న చిన్న సమస్యలు కమీషనరేట్ పరిధిలోనే పరిష్కరించడానికి అవకాశం ఉంది. ట్రస్ట్‌బోర్డులకు సంబంధించినంతవరకు ఇప్పటికి ట్రస్ట్‌బోర్డులు వేసి మూడు సంవత్సరాలు అయింది. మేము ఉన్న ఈ పరిస్థితిలో ట్రస్ట్‌బోర్డు వస్తుందా రాదా అనే అనుమానం ఉంది. ఏ రకమయిన వివాదం లేకుండా సక్రమంగా వున్నవాటికి కూడా జాప్యం చేస్తున్నారు. వీటిపై వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు సమస్య ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు ఇచ్చే జీతాలు ప్రభుత్వం తాము ముందుగానే తీసుకొంటాము అని అంటున్నారు. ప్రారంభంలో ఈ ధర్మాదాయ సంస్థలను భక్తులు ఏర్పాటుచేసుకొన్నారు. యాత్రికులు భక్తితో వేసే డబ్బులతో వారికి సౌకర్యాలు కల్పించే పేరుమీద అధికారులను ప్రవేశపెట్టారు. అయ్యా, మంత్రిగారు వినడం లేదు. యాత్రికులకు సౌకర్యాలు కల్పించేందుకు అధికారులను ప్రవేశపెట్టాము. అధికారుల జీతాలకు 80 శాతం పోతోంది. అది వున్న తరువాత వేరే కమిటీ వచ్చింది. దానిని డిక్రేట్ చేయడానికి ఆదాయం కొద్దిగా వచ్చినా కూడా ఒక కమిటీ వేసుకొని అది కూడా అధికారపార్టీ వారే దానికి అధ్యక్షులుగా ఉంటారు. ఎవరయినా మిగతావాళ్ళు దేవుని సేవ చేయడానికి వీలులేదు. ఇది దేవునిమీద భక్తి లేక ప్రసాదం మీద భక్తి ఆలోచించాలని కోరుతున్నాను. ఇది ప్రసాదం మీద భక్తే కానీ దేవుని మీద భక్తి కాదు. దీనిని మెయ్యడానికి కావలసిన పనులు చేస్తున్నారు. ఎక్కడ ఏమి చేసినా తప్పుడు చేయకుండా ఉండేది ఆయనే. ఎవరినీ ఏమీ అనడు కనుక దేవునికి నోరు లేదు కనుక మెదలకుండా మేయవచ్చు అని అందరూ ఆశపడుతున్నారు. ఎవరయితే యాత్రికులు భక్తితో వస్తున్నారో వారికి సౌకర్యాలు కల్పించేపని తగ్గుతోంది. అది డిపార్ట్‌మెంట్ అర్థం చేసుకోవాలి. అట్లాగే ఆస్తులు. పెద్దపెద్దలు స్వాధీనం చేసుకొంటే నేను శాసనసభకు వచ్చినరోజు నుండీ ఇప్పటివరకు 25 సంవత్సరాల నుండీ చర్చ జరుగుతోంది. వారు పేదవాళ్ళు కాదు. పెద్దల చేతుల్లో ఉంది. ఎవరయినా వారిని వెళ్ళగొట్టి గలిగారా? తొలగించితే అది పేదవాడిని. ఈ 10 శాతం 15 శాతం అవుతుంది. పేదవాడి చేతుల్లో ఉంటే వాళ్ళను తొలగించడానికి అందరూ ప్రయత్నం చేస్తున్నారు తప్ప పెద్దవాళ్ళ జోలికి ఎవరూ వెళ్ళలేదు. వీడికి ఏ హక్కు లేదు; ఆయన మాత్రం కబ్జా కలిగి వుంటారు. దీనిని తొలగించడానికి ఏమిచర్య తీసుకొంటున్నారో మంత్రిగారు చెప్పాలి. మిగతా దేవుళ్ళ [illegible]

షాపులు వేలం వేస్తారుగానీ యాదగిరి గుట్ట దేవస్థానం వద్ద వేలం వేయని రహస్యం ఏమిటో మంత్రిగారు చెప్పాలి. మీ ఇష్టం వచ్చినవారికి కేటాయించే పద్ధతి ఎందుకు ఉన్నదో మంత్రిగారు చెప్పాల్సి ఉంది.

ఈ రకంగా ఎవరికి వేలయింది వారు వేసే పద్ధతిలో ఈ దేవాలయంలో ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వున్నారు. ఆయన ఎన్నిసార్లు సస్పెండ్ అయ్యారు? అక్కడి నుండి ఇక్కడకు వచ్చారు. ఇవన్నీ ఆలోచిస్తే దీంట్లో జరిగిన అవకతవకలు, దీంట్లో జరిగిన అవినీతి మరొకదాంట్లో లేదు. దేవుడికి ఆరగింపు చేయబోతే నూనెకు నూనె, నెయ్యికి నెయ్యి, పరవాణ్ణం, లడ్డూలు చేతనయిన కాడికి పోతోంది, ఇవన్నీ రుజువు చేస్తాను. దేవాలయాలలో ఎక్కువ కనిపిస్తున్నది ఏ భక్తి, దేవునిమీద భక్తా, ప్రసాదం మీద భక్తా అనే విషయం గమనించాలి. వీటిని దృష్టిలో పెట్టుకొని భక్తి వున్నవారినే కమిటీలో వేయండి. ఎవరయినా సేవ చేయాలనుకొనేవారికి, యాత్రికులకు సౌకర్యం కల్పించాలనుకొనే వారిని వేయండి. అధికారపార్టీ కార్యకర్తలకు ఆవాసం అయిన తరువాత ఆ కమిటీ ఎక్కడ బ్రతుకుతుంది? పేరు చెప్పడానికి మాత్రమే దేవుడు తప్ప ప్రతివారు ఇది ఒక ఆదాయ వనరుగా భావిస్తున్నారు. ఒకసారి నేను మంత్రిగారి దగ్గరకు వెళ్లి అక్కడ ఒక గ్రామంలో దేవాలయం కట్టుకున్నారు. కమిటీ వేయండి అని అంటే అది నా చేతుల్లో లేదు. ముఖ్యమంత్రిగారి చేతుల్లో ఉందని అంటే నేను రామరామ అనుకొన్నాను. దీనికి ఇంత దరిద్రం పట్టిందా అని చప్పుడు చేయకుండా ఊరుకొన్నాను. ఈ పరిస్థితి ఉంటే దేవుళ్లను ఉద్ధరిస్తామని అంటే భక్తులు నమ్మే పరిస్థితి ఉందా అని మంత్రిగారికి మనవిచేస్తూ, ఈ 7 శాతం నుండి 15 శాతం వేసుకొంటే అది 15 శాతం నుండి 80 శాతానికి పెరిగే అవకాశం ఉంది. మిగతా ఉద్యోగుల గురించి కూడా ఇది కుదించవలసిన పరిస్థితి వస్తుంది. మీరు చెల్లిస్తే చెల్లించండి. లేకపోతే 7 శాతం ఉండాలని పెట్టండి. కర్తవ్యనిర్వహణలో అనవసరంగా తొందరపాటు చేసుకొని మిగతా ఉద్యోగులను ఎండగట్టవద్దని మనవిచేస్తున్నాను.

శ్రీ సింహాద్రి సత్యనారాయణ రావు:- అధ్యక్షా, ఇప్పటివరకు వెంకటరెడ్డిగారు, రాఘవరెడ్డిగారు, రెడ్యానాయక్‌గారు, బాల్‌రెడ్డిగారు, ఆంజనేయులుగారు చాలామంది గౌరవ శాసనసభ్యులు మాట్లాడారు. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ తక్కువ ఆదాయం వస్తున్నది. ఎండోమెంట్స్ భూములకు ఒక్కబస్తా చెల్లించే విషయం చెప్పారు. రక్షిత కౌలుదారి చట్టం క్రింద ఒక్క బస్తా చెల్లించినా కూడా కేసు డిఫాల్ట్ అవుతుంది. ఈ యాక్ట్ ప్రకారం కౌలు చెల్లించినపుడు వారిని తొలగించడానికి వీలులేదు. సర్సైన టైంలో సర్సైన కౌలు చెల్లించేదానికి సంబంధించి రూల్ 30 ఆఫ్ 82 క్లాజ్ (1) పెట్టాము. దానిప్రకారం దేవాలయం కౌళ్లు, అందులో క్లాజు (2) ప్రకారం ఎవరయితే చిన్నరైతులు

వున్నారో వారు కొనుగోలు చేసుకొంటే మార్కెట్‌రేటులో మూడవవంతు చెల్లించితే సరిపోతుందని పెట్టడం జరిగింది పెద్దభూస్వాములు దీనిపై హైకోర్టుకు వెళితే క్లాజు (2) చెల్లదనే కౌలుదారుకు పేదవాడు, భాగ్యవంతుడు అనే బేధం లేదని దానిని రద్దు చేయడం జరిగింది. సుప్రీంకోర్టుకు వెళ్ళాము అక్కడ అది పెండింగ్‌లో వుంది ఈ మధ్య చీఫ్ జస్టిస్ ఆఫ్ హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చారు. 6 సంవత్సరాల తరువాత మళ్ళ డిపార్ట్‌మెంట్ పర్మిషన్ తీసుకొని దాన్ని ఉండవచ్చు లేకపోతే తొలగించవచ్చు అని రీసెంట్‌గా ఒక డెసిషన్ వచ్చింది. ఇ.వోలకు, డి సిలకు అందరికీ ఇనస్ట్రక్షన్స్ ఇచ్చాము అయితే 6 సంవత్సరాల కాలం తరువాత దానిని కౌలుకు తిరిగి ఇవ్వకుండా పబ్లిక్ ఆక్షన్ ద్వారా వారు పాడుకొన్నప్పుడు మాత్రమే ఇవ్వాలని ఇనస్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఏ ఎండోమెంట్స్ ప్రాపర్టీ అయినా పబ్లిక్ ఆక్షన్ ద్వారా అమ్మాలనే, నెగోషియేషన్ క్రింద అమ్మవద్దనే సెక్షన్ ఉంది. దీనివలన ఆదాయం వస్తుంది. దీనివలన ఆక్రమించుకొన్న భూములను తిరిగి తీసుకోంటున్నాము. ఈ భూములలో ఒక్క బస్తా, రెండు బస్తాలు ఇచ్చేవారు తొలగిపోయారు. పబ్లిక్ ఆక్షన్ ప్రకారం ఎవరయితే లీజుకు తీసుకొన్నారో వారికి హైకోర్టు డెసిషన్ ప్రకారం వేలం పెట్టి కౌలు ఎక్కువ చేయడానికి చర్యలు తీసుకొంటున్నాము. ఆవిధంగా ఆదాయం పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. గ్రాబింగ్ కేసుల మీద శ్రద్ధ తీసుకొంటున్నాము. ఒక ఆలయానికి 6 ఎకరాలు ఉండే అక్కడ పబ్లిక్ ఆక్షన్ వేసినప్పుడు 90 లక్షలు వచ్చింది అది అక్కడ డిపాజిట్ చేయబడింది. నిరుపయోగంగా వున్నదానిని వేలంవేసి ఆ డబ్బు డిపాజిట్ చేశాము. అలాగే సింహాచలం దేవస్థానానికి మహారాజులు 11 వేల ఎకరాలు ఇచ్చారు. ఇప్పుడు అది 300 ఎకరాలు మాత్రమే ఉంది. దీనిపై హౌసింగ్ కమిటీ వేసి ఎంక్వయిరీ చేయిస్తున్నాము. కొద్దిరోజులలో ఆ నివేదిక సభముందుకు వస్తుంది. అందులో సక్సెస్ అయితే కొన్ని కోట్ల రూపాయలు దేవస్థానానికి వస్తుంది. ఈ రకంగా ఇమ్మూవబుల్ ప్రాపర్టీ విషయంలో తీవ్రమయిన శ్రద్ధ తీసుకొని పబ్లిక్ ఆక్షన్ ద్వారా చేస్తున్నాము. గుంటూరులో కూడా ఒక స్థలం ఉంటే పబ్లిక్ ఆక్షన్ ద్వారా అమ్ముతున్నాము ఆ రకంగా అన్ని సేల్స్ కూడ పబ్లిక్ ఆక్షన్‌కు

6.30 సా. తీసుకురావటం జరుగుతుంది. ఏమైనా ఉన్నా సరే రెవ్యూ సబ్మిట్ చేస్తే సరిచేయడం జరుగుతుంది. అర్చకుల విషయంలో అన్యాయము అవుతుందని.

సుప్రీం కోర్టు అర్చకులకు వెల్ఫేర్ ఫండు క్రింద వారి మ్యారేజీస్‌కు కాని, ఆపదలు వచ్చినా కాని, ఏమైనా సాదకబాధకాలు ఉంటే డెబ్బైకోట్ల రూపాయలు డిపాజిట్ చేయమని చెప్పింది. వాటిలో ఇప్పటికి దాదాపు పదకొండు కోట్ల ఇరవై ఆరు లక్షల రూపాయలు డిపాజిట్ చేయడం జరిగింది. అర్చకులను ఇబ్బంది పెట్టాలని కాదు. ఇ.ఓ.లు టెంపుల్సు నుండి శాలరీ తీసుకొనే వారు. వారికి ట్రెజరీస్ ద్వారా జీతాలు ఇవ్వమని సుప్రీంకోర్టు డెసిషన్ ఇవ్వడం వలన ఎండోమెంట్సు డెవలప్‌మెంటు ఫండులో నుండి తీసుకొని తరువాత ప్రభుత్వం రికవరీ చేయడం జరుగుతుంది. ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా తీసుకుంటే ఆలస్యము అవుతుందని ఎండోమెంటు డెవలప్‌మెంటు తీసుకొని తరువాత కన్సాలిడేటెడ్ ఫండ్‌కు గవర్నమెంటు రికవరీ చేయడం జరుగుతుంది. దీనిలో తేడా ఏమీ లేదు. కొంతమంది

పాయింటవుట్ చేశారు. అర్చకుల జీతాలకు కూడా ఒక కమిటీ ఏర్పాటు చేసి దానిని కూడ డిస్పోజ్ చేయడం జరుగుతుంది. అ జీతాలు కూడా ఇస్తారు. ఇంట్రెస్టు కూడా వెల్ఫేర్ ఫండ్‌లో చేరుస్తారు. అంతేకాకుండా ఐదువేల రూపాయలు ఆదాయము వచ్చే టెంపుల్స్‌కు ఇది వర్తిస్తుంది. ఐదువేల రూపాయల కంటే తక్కువ ఆదాయము వచ్చే వాటికి ఇది వర్తించదు. 24వేల టెంపుల్సుకు కంట్రిబ్యూషన్ లేదు. వాటి జోలికి ప్రభుత్వము వెళ్ళదు. ఐదు వేల రూపాయలలోపు ఉంటే టచ్ చేయదు. సుప్రీంకోర్టు డెసిషన్ ప్రకారం ప్రభుత్వానికి చెల్లించాలని ఉద్దేశ్యం కాని వేరే తేడా లేదు. 15 శాతం రాదు. 7 శాతం కానీ, 8 శాతం కాని కావచ్చు. అందులో పర్సెంటేజ్ ఫిక్స్ చేసి తీసుకుంటారు. కాని ఎక్కువ లేదు. దీని వల్ల ఎవరికి ఇబ్బంది లేదని, అందరు సహకరించి ఈ బిల్ పాస్ చేయాలని కోరుకుంటున్నాను.

*శ్రీ గాదె వెంకట రెడ్డి:- సుప్రీంకోర్టు డెసిషన్ ఆధారంగా చేసుకొని కాంప్రహెన్సివ్‌గా ఉండేలా తీసుకువస్తే బాగుంటుందని అనుకుంటున్నాము. The point for consideration is for the purpose of enhancing the payment of salaries of the Executive Officers you are bringing this legislation. 740, 750 మందికి దేవాలయాల నుంచి డబ్బు ఇచ్చి, 7 శాతం, 15 శాతం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు ఇస్తామంటే మిగిలిన స్టాఫ్ పరిస్థితి ఏమిటి? దీని గురించి రెవ్యూ చేయండి, ఆలోచించండి. దీని విషయంలో రీకన్సిడర్ చేయండి. సమగ్ర విచారణ జరిపించి అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన పద్ధతిలో చేయమని కోరుతున్నాను. మెజారిటీ ఉంది పాస్ చేస్తామంటే ఏమి చేయాలి?

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:- అధ్యక్షా, 7 నుంచి 15 శాతానికి పెంచడం బాగానే ఉంది. ముప్పయి శాతానికి మించి మనం జీతాలకు వాడుకోకూడదని టెక్నికల్ పాయింటు ఉంది. అక్కడ ఉన్న ప్రొవిజన్ ప్రకారం ఇ.ఒ.కు గవర్నమెంట్ లయబిలిటీ తీసుకుని చేసినపుడు, మిగతా స్టాఫ్ 15 వేలమంది దేవాలయాలలో పని చేసే వారు ఆందోళన చెందుతున్నారు. మినిస్టరుగారికి దీని విషయమై ఒక నోటీసు కూడ ఇచ్చారు. వీరి రక్షణ గురించి ఏమైనా ప్రొవిజన్ పెడతారా? వారిని ఎలా ఆదుకుంటారు? మిగతా వారి కోరికలను కాపాడితే బాగుంటుంది. కావాలంటే శాతాన్ని పెంచండి.

*An asterisk before the name indicates confirmation by the Member.

Mr. Deputy Speaker:- The question is:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 1997 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE - 2

Mr. Deputy Speaker:- There are no amendments to Clause 2 and it is before the House. The question is:

"That the Clause 2 do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clause 2 was added to the Bill.

CLAUSE - 3

Sri S. Satyanarayana Rao:- Sir, I beg to move:

"That in Clause 3 for" of actuals subjects to a maximum of fifteen percentum"

read " of the actual expenditure incurred towards such services subject to a maximum of fifteen per centum."

Mr. Deputy Speaker:- Amendment moved. The question is:

"That in Clause 3 for " of actuals subject to a maximum of fifteen per centum"

read "of the actual expenditure incurred towards such services subject to a maximum of fifteen per centum."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Deputy Speaker:- The question is:

"That Clause 3 as amended do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clause 3 as amended was added to the Bill.

Mr. Deputy Speaker:- There are no amendments for Clause 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clause 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Clause 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri S. Satyanarayan Rao:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 1997 be passed.

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 1997 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(3) 1997, ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల శాసనాల (సవరణ) బిల్లు.

Sri P. Ashok Gajapathi Raju:- (Deputising the Chief Minister) Sir, I beg to move:

"That the Andhra Pradesh Civil Courts Laws (Amendment) Bill, 1997 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the salient features are very simple. The pecuniary jurisdictin of the district magistrate has been raised from Rs. 1.00 lakh. Then the limited jurisdiction of the Subordinate Judges has been enhanced from Rs. 1.00 lakh to Rs. 5.00 lakhs. Further, the designation of the Judicial Officers in the State is proposed to be changed as suggested by the High Court. All this has been done in consultation with the High Court. I would like to submit that the rupee has lost its value and that the property value has gone up over the years, prices have also

been increased. Taking all these into consideration, they have suggested and we have accepted. I do not presume that there would be any controversy in passing this Bill. I also look forward for suggestions, if any.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:- అశోక్ గజపతిగారు, మంచి బిల్లులు తీసుకువస్తే సపోర్టు చేస్తాము. This is a good piece of legislation and we are supporting it. మంచి బిల్లులు వస్తే సపోర్టు చేస్తాము. చెడ్డవి వస్తే అరుస్తాము. ప్రత్యేకించి సిటీలలో ఈ మధ్య హైదరాబాదుకు సంబంధించినంత వరకు రిజిస్ట్రేషన్ ఫీజు విపరీతంగా టాక్సులు ఇంపోజ్ చేసి పెంచారు. రిజిస్ట్రేషన్ ఫీజులు 60, 70 శాతం అంటున్నారు. అందువల్ల వాల్యుయేషన్ పెంచడం వలన ఈ కోర్టుల్లో జ్యురిస్‌డిక్షన్ పెంచడానికి అభ్యంతరం లేదు. దీనికి ఒక చిన్న అభిప్రాయం ఉన్నది. ప్రతి దానికి జిల్లా కోర్టుకు, సిటీసివిల్ కోర్టుకు వెళ్ళకుండా క్రింది కోర్టులకు ఈ లక్షన్నర రూపాయలు ఎన్‌హాన్స్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మరియు కోర్టుల పేర్లు చేంజ్ చేయాలని హైకోర్టు సజెస్టు చేసింది కాబట్టి మేము సపోర్టు చేస్తున్నాము. If the Government is going to pass this Bill, I request the Government to enhance the limit from Rs. 1.00 lakh to Rs.2.00 lakhs.

6.40 సా. శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించినంత వరకు కొంచెం పునరాలోచన చేయవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు భూముల విలువ తీవ్రంగా పెరిగాయి కాబట్టి చిన్న చిన్న భూములు కూడా ఐదు లక్షల రూపాయలు విలువ చేస్తున్నాయి. సిటీ సివిల్ కోర్టులు కావచ్చు, జిల్లా కోర్టులు కావచ్చు జిల్లా కేంద్రాలలో ఉంటాయి. ఐదు లక్షల రూపాయల విలువ కంటే ఎక్కువ వున్న వాటిపై జిల్లా కోర్టులకు వెళ్ళాలంటే ఆర్థిక భారం, కాలయాపన అయ్యే అవకాశముంది. ఛీఫ్ జడ్జి, అడిషనల్ ఛీఫ్ జడ్జి కోర్టులలో ఇప్పటికే అనేక కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. వీటిని కూడా అక్కడికి పంపాలంటే వారికి చాలా భారమయ్యే పరిస్థితి ఉంది. దానివల్ల కక్షిదారులకు కష్టం. ఒక వేళ ఛీఫ్ జడ్జి హోదా పెంచాలనుకుంటే రు. 50 లక్షలు అంతకన్నా ఎక్కువ విలువ వున్న వాటిని ఆయన పరిధి క్రిందకు తెచ్చి మిగిలినవి లోకల్ కోర్టుల పరిధిలోకి తెస్తే బాగుంటుంది. ఇకపోతే రెంట్ కంట్రోల్ యాక్టు అమలుకు సంబంధించినంత వరకు ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయి. రెంట్ కంట్రోల్ అప్పిలేట్ కోర్టులు ఏర్పాటు చేయని కారణంగా కక్షిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

ఈ జడ్జీలను నియమించడంలో కూడా సీనియారిటీని దృష్టిలో పెట్టుకొని కొన్ని గ్రైడ్‌లైన్స్ ఫ్రేం చేస్తే బాగుంటుంది. ఐదు లక్షల రూపాయల విలువకు సంబంధించినంతవరకు సాధారణ, గ్రామీణ ప్రజలను, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సరి చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- స్పీకర్ సర్, ఈ బిల్లును హైకోర్టు సూచనల మేరకు కొన్ని విషయాలను పొందుపరుస్తూ తీసుకువచ్చామన్నారు. జడ్జీల హోదాల విషయంలో అభ్యంతరం ఉండదు. కాని ఈ మధ్యనే రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచారు. కోర్టు ఫీజు కూడా పెరిగింది. డిస్ట్రిక్ట్ లెవెల్‌లో డిస్ట్రిక్ట్ జడ్జి, సబ్ జడ్జి, డిస్ట్రిక్ట్ మున్సిఫ్ ఈ మూడు క్యాటగిరీలకు సంబంధించి రు. ఐదు లక్షల పైన, రు. 1 నుండి 5 లక్షల వరకు మరియు రు. 1 లక్ష లోపుగా నిర్ణయించారు. మున్సిఫ్ కోర్టులకు రు.1 లక్షకు కుదిస్తే పేద వారికి, అమాయకులకు, లా తెలియని వారికి డిస్ట్రిక్ట్ కోర్టుకు, సబ్ కోర్టుకు వెళ్ళడానికి ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. రిజిస్ట్రేషన్ ఫీజులు కూడా పెంచారు కాబట్టి ఆ కోర్టుల చుట్టూ వారు తిరగాలంటే ఎంతో వ్యయ, ప్రయాసలకు లోను కావలసి వుంటుంది. పైగా ఆ కోర్టులలో కేసులు సంవత్సరాల తరబడి డిస్పోజ్ కాకుండా ఉండడం వల్ల కక్షిదారులకు, ప్రభుత్వ లావాదేవీలకు కూడా నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడింది. ఏదైనా ఒక యాక్టు చేస్తే అది ప్రజా ప్రయోజనాలను కాపాడే విధంగా, ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలి తప్ప తాత్కాలిక ప్రయోజనాలను ఆశించి చేస్తే ప్రజలకు, క్లయింట్స్‌కు ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయి. మున్సిఫ్ కోర్టులకు లక్ష రూపాయల లోపు గాకుండా ఐదు లక్షల రూపాయల లోపు పెడితే బాగుంటుంది. ఎందుకంటే సబ్ కోర్టులు, డిస్ట్రిక్ట్ కోర్టులు క్రిమినల్ కేసులు తదితర అన్ని రకాల కేసులు చూస్తుండడం వల్ల ఎన్నో కేసులు పెండింగ్‌లో ఉంటాయి. కాబట్టి కోర్టులలో కేసులు సత్వరంగా పరిష్కరించబడాలంటే, సాధారణ ప్రజలకు అనువుగా మున్సిఫ్ కోర్టులలో ఐదు లక్షల రూపాయల లోపు విలువకు సంబంధించినవి చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ.జె.వి. బుచ్చిమహేశ్వర రావు:- అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ సివిల్ కోర్ట్స్ యాక్టు, 1972 అండ్ ది ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ఏరియా) స్మాల్ కాసెస్ కోర్ట్స్ యాక్టు, 1330 ఎఫ్. ను మంత్రిగారు ప్రవేశపెట్టడాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను ఈ రోజుల్లో భూముల విలువ పెరిగడం వల్ల కోర్టు వివాదాల్లోను, వ్యాజ్యాల్లోనూ చిక్కుకున్న సాధారణ, పేద ప్రజలు ఎక్కడో దూరప్రాంతాలల్లో వున్న కోర్టులకు పోకుండా ఆయా జడ్జీలు హోదాలను పెంచుతూ, ఆయా కోర్టుల పరిధిని పెంచడం, లక్ష రూపాయల లోపు వున్న వ్యవహారాల పరిష్కారాన్ని మున్సిఫ్ కోర్టుల జడ్జీలకు అవకాశం ఇవ్వడం ఎంతైనా సమర్థనీయం. హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయాధీశుల డిసిగ్నేషన్లను మార్చడం కూడా సమర్థనీయం. ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- It is better to consult the High Court because it is dealing one constitutional body with another and nobody is against it. The Munsif Magistrate is sought to put from existing Rs. 50,000 to Rs. 1.00 lakh in this piece of Legislation. We will takeup all the suggestions of the Members and we will consult the High Court. Therefore, I request this August House to pass this Bill.

శ్రీ డి. చిన్నమల్లయ్య:- వారు చేసిన ప్రకారం మాకు అభ్యంతరం లేదు. కాని అనేక జిల్లాలలో మున్సిఫ్ కోర్టులు కనీసం తాలూకా స్థాయిలో కూడా లేవు. ప్రభుత్వం మండలానికొకటి చొప్పున ఏర్పాటు చేస్తామని చెప్పింది. కాబట్టి మున్సిఫ్ కోర్టులకు మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తే ప్రజలకు అనుకూలంగా ఉంటుంది.

Mr. Deputy Speaker:- Now the question is:

"That the Andhra Pradesh Civil Courts Law (Amendment) Bill, 1997 be taken into consideration"

(Pause)

The Motion was adopted and the Bill was considered.

Clause 2 and 3, Clause 1, Enacting Formula and Long title

Mr. Deputy Speaker:- There are no amendments to Clauses 2, 3, 1, Enacting Formula and Long Title.

The question is:

"That the Clauses 2, 3, 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The Motion was adopted and the Clauses 2, 3, 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Ashok Gajapathi Raju:- I beg to move.

"That the Andhra Pradesh Civil Courts Law (Amendment) Bill, 1997 be passed".

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Civil Courts Law (Amendment) Bill, 1997 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

(4) 1997, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకముల పన్ను (రెండవ సవరణ) బిల్లు.

Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1997.

Sri P. Ashoka Gajapathi Raju:- (Deputising the Chief Minister) Speaker Sir, I beg to move.

"That the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1997 be taken into consideration".

Mr. Deputy Speaker:- Motion moved. Now discussion.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, this Bill is a very simple and there were always problems as regards packaging material and this Bill is intended to give clarity. The High

Court has given a ruling that the PVC cloth, Water Proof cloth etc. will come under the declared goods. Therefore, the declared goods cannot suffer more than 4% taxation. Hence, it is brought down to 4%. It is just like retionalisation.

6.50 సా. శ్రీ కె. బాపిరాజు:- స్పీకర్ సార్, యిపుడు ముఖ్యమంత్రిగారి తరపున ఆర్థిక శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం వచ్చింది. దీనికంటే ముందు, ఛీఫ్‌విప్‌గారు కొద్ది సమయం ముందు మాట్లాడిన విషయాలను జ్ఞాపకం చేసుకోవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఈ శాసనసభ ఏడు రోజులు నడిచింది, మనం సరైన విషయాలను ప్రస్తావించలేకపోయామని ఆయన బాధను ఎక్స్‌ప్రెస్ చేశారు. ఆ విషయంలో అశోక్‌గజపతిరాజుగారు కూడా రియాక్టై, చాలా బాధగా మాట్లాడుతూ, మిమ్ములను, మమ్ములను ప్రజలందరూ చూస్తున్నారు, సమయం వృథా అయిపోతోందని ఆయన బాధ పడ్డారు.

(అంతరాయం)

చంద్రశేఖర్‌రెడ్డికి తెలియదు పాపం, 89-94లో ఈ శాసనసభలో మీ పాతవాళ్లు ఒక చరిత్రను సృష్టించారు. ఒక బిల్లును, డిమాండును డిస్కస్ చేయకుండా మొత్తం గిలిటిన్ చేసి ఒక చరిత్రను సృష్టించారు. ఈ విషయాలన్నీ మీకు తెలియవు.

(అంతరాయం)

యిపుడు ఈ బిల్లును పెట్టారు. ఈ విషయాలను ఎందుకు చెబుతున్నానంటే, ఎంత ధైర్యం వీళ్లకు ఈ బిల్లును పెట్టడానికి ! ఎందుకంటే, ప్రజలకు ఒక్క రూపాయి ట్యాక్స్ కూడా ఎవరి నెత్తిమీద వేయమని ప్రగల్భాలు పలికి, అధికారంలోకి వచ్చి, ప్రత్యేకంగా ప్రొహిబిషన్ గురించి మాట్లాడి, ఈ ప్రొహిబిషన్ వల్ల సంసారాలు బాగుపడడానికి, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా వుండడానికి అని చెప్పి, ఈరోజు నేషనల్ హైవేల మీద వున్న వాటికి లైసెన్సులు యిచ్చిన విషయం గురించి చెప్పవలసిన బాధ్యత వుంది. ఎంత ధైర్యం వుంటే ఈ బిల్లును పెడతారు? అంటే మోరల్ వ్యాల్యూస్‌కు స్వస్తి చెప్పేశారు. అడిగే నాథుడు ఎవ్వడు లేడని, గతంలో టి.వి.లు లేవని కదా ఈవిధంగా చేశారు. గతంలో కూడా ఈ బిల్లును పెట్టినపుడు అశోక్‌గజపతిరాజుగారు చెప్పారు, ఒక్క రూపాయి ట్యాక్స్ కూడా ఎవ్వరిమీద భారం వేయమని చెప్పారు. కాని అక్షరాలా ఈరోజు రూ. 483 కోట్లు వేశారు. ఆయన కమర్షియల్ ట్యాక్స్ మినిష్టర్‌గా వున్నపుడు చేశారు ఈవిధంగా. ప్రొహిబిషన్ మీద విశ్వాసంతో ఈ రాష్ట్ర ప్రజలను కాపాడుతామని ఏ బిల్లు ద్వారా అన్నారో, అదే బిల్లును పాపం మళ్లీ పెట్టుకున్నారు. యింతకు ముందు మేము పదవులను

వదులుకున్నాం, ప్రభుత్వాలను వదులుకున్నాం. కాని యిటువంటి బిల్లులను పెట్టలేదు. సేలియంట్ ఫీచర్స్ గురించి చెబుతూ, చివరిలో కోర్టు ఆదేశాల ప్రకారం నాలుగు శాతం కంటే ఎక్కువగా ట్యాక్స్ వేయడానికి వీలులేదని చెప్పారు. సెంట్రల్ యాక్టు ప్రకారం షెడ్యూల్డ్ రూల్స్‌ను రికగ్నైజ్ చేయనపుడు ఆటోమేటిక్‌గా కోర్టువాళ్ళు యిచ్చిన ఉత్తర్వులు మేరకు పివిసి క్లాత్‌గాని, వాటర్‌ప్రూఫ్ క్లాత్‌గాని, టార్పాలిన్, రెక్సిన్‌గాని యిటువంటివాటిపై నాలుగుశాతం కంటే ఎక్కువగా ట్యాక్స్ వేయడానికి వీలులేదని చెప్పారు. సెంట్రల్ యాక్టు ప్రకారం షెడ్యూల్డ్-I రూల్స్‌ను రికగ్నైజ్ చేయనపుడు ఆటోమేటిక్‌గా కోర్టువాళ్ళు యిచ్చిన ఉత్తర్వులు మేరకు పివిసి క్లాత్‌గాని, వాటర్‌ప్రూఫ్ క్లాత్‌గాని, టార్పాలిన్, రెక్సిన్‌గాని యిటువంటివాటిపై నాలుగుశాతం కంటే ఎక్కువ వేయడానికి వీలులేదని అన్నారు. ఎందుకంటే షెడ్యూల్-I నుంచి షెడ్యూల్-3ను తీసుకున్నారు కాబట్టి ఆటోమేటిక్‌గా పెంచడానికి వీలులేదు. ఈ విషయాన్ని ఎందుకు నొక్కిచెబుతున్నానంటే, తమరు కమర్షియల్ ట్యాక్స్ మినిష్టర్‌గా వున్నపుడు, సార్, మీకు డబ్బు గురించి త్రస్టు ఎక్కువగా వుంది, మీ యింటిగ్రిటీ గురించి ఎవ్వడూ క్వశ్చన్ చెయ్యడు కాని, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన ఆర్థికవనరులకోసం, అర్జెంట్‌గా ట్యాక్స్‌లను పెంచితే ఆదాయం రాదు. రాజావారు కాబట్టి జనంలో తిరగాలని నొక్కి చెప్పాను. Lower the tax and the effective vigilance will give you more revenue. నా సలహా తీసుకుంటామని చెప్పి, యధాప్రకారం ట్యాక్స్‌ను పెంచి, నెత్తిమీద వేసి కూర్చున్నారు. గత్యంతరం లేక నాలుగు శాతం వేశారే తప్ప లేకపోతే యింకా still lower the tax. I am telling you and I am assuring you with my little experience, you will definitely get more revenue. గత్యంతరం లేక కోర్టు ఆర్డర్స్ యిచ్చినందుకు నాలుగు శాతానికి వేశారు. మిగతా విషయంలో హైకోర్టు దాకా వెళ్ళారు. రెక్టిఫై చేశారు, యిది విచిత్రమయినది. లిక్కర్ కంటే ప్యాకేజీకు ఎక్కువ రేటు వుండేది. బ్రాంది రేటు రూ. 30 వుంటే, సీసా ప్యాకేజీ రేటు రూ. 70 వుండేది. ఎందుకంటే, అట్టకు ఒక రేటు, బాటిల్‌కు ఒక రేటు వుండేది. అది రెక్టిఫై చేశారు.

(అంతరాయం)

బాలయోగి, పెద్ద పార్లమెంటు హౌస్ నుంచి చిన్న అసెంబ్లీకి వచ్చావు. దయచేసి పెద్ద మనసుతో బ్రతుకు, పదవితోబాటు బుద్ధి కూడా పెరగాలి.

(సభలో నవ్వులు)

విద్యాధరరావు ఏమంటున్నాడో నాకు అర్థం కావడం లేదు. అతని మాట నాకు అర్థం కాదు సార్. అగ్రికల్చర్ పోర్ట్‌ఫోలియోకు వచ్చావు, సెరికల్చర్‌కు వచ్చేదాకా నీ బ్రతుకు అంతే, కూర్చో. మనం పాత ఫ్రెండ్స్ కదా!

శ్రీ కె. విద్యాధరరావు:- నేను సెరికల్చర్‌కు వెళ్ళవచ్చునేమోగాని, అసలు మద్యం కంటే సీసా ప్యాకేజీ ధర ఎక్కువగా పెట్టి అమ్మేవిధంగా జి.ఓ. యిచ్చి తట్టి నెత్తిన పెట్టుకొని వెళ్ళిపోయాడు సార్!

(అంతరాయం)

శ్రీ కె బాపిరాజు:- నేను జీ.ఓ. యిచ్చానా? అపుడు నేవు గోళికాయలు ఆడుకుంటున్నావేమో!

శ్రీ కె. విద్యాధరరావు:- జీ.ఓ. నెంబరు గుర్తు లేదేమో. జీ.ఓ. నెంబర్ 376 అని గుర్తు తెచ్చుకోమనండి సార్!

శ్రీ కె. బాపిరాజు:- విద్యాధరరావు ఆవిధంగా ఆవేశంగా మాట్లాడాడేగాని, ఆలోచన లేని మనిషి కాదు. It was I who had revoked that in the interest of the Government.అసెంబ్లీలో రెక్విష్ట్ చేసిన వ్యక్తి. మీకు తెలియకపోతే నేనేమిచేయను. In the interest of the Government I have done that.

(అంతరాయం)

శ్రీ కె విద్యాధరరావు:- మా ఒత్తిడితో, మేము చూపించిన సాక్ష్యాధారాలతో ప్రభుత్వం భయపడేలా చేశాం సార్.

Sri K. Bapi Raju:- Let it go on records, Sir. మన అగ్రికల్చర్ మినిష్టర్‌గారు, హోం మినిష్టర్‌గారు వీళ్ళందరూ బాధ పడుతున్నారు. ఆంధ్రరాష్ట్రంలో ఆడపిల్లలు పడే బాధ, మద్యం లైసెన్సు గురించి వారు పెట్టిన కన్నీళ్ళను చూసి నేను పదవి వదులుకున్నాను సార్. వీళ్ళయితే శుభ్రంగా ..... మిమ్మలను ఆ ఏడుకొండలవాడు కూడా కాపాడలేదు. ఈ బిల్లు వల్ల ఆదాయం వస్తుందని ఆనందపడకండి. ఈ బిల్లుతోబాటు ఒకసారి గ్రహించుకోవాలి, ఈ వేస్ట్‌జీని కవర్ చేసుకొని మనం జాగ్రత్తగా ఎక్కువ ఆదాయం తేసుకరాగలుగుతాం అని ఫైనాన్స్ మినిష్టర్‌గారు సాటిస్ఫై అవుతున్నారు. అలా కాదు, దీనితోబాటు, ఎక్కడయితే బూట్‌లెగ్గర్స్ అనామకంగా అమ్ముతున్న సరుకును దృష్టిలో వుంచుకొని ఆలోచిస్తే బాగుంటుంది. ఈ బిల్లు వల్ల బ్రెవరీస్ కార్పోరేషన్ నుంచి మీరు పొందేది కేవలం 25 శాతం మాత్రమే. 75 శాతం అనేకమంది ద్వారా అమ్ముతున్నారు. అందరూ తలవంచుకునే పరిస్థితుల్లో అమ్ముతున్నారు. ఆ 75 శాతాన్ని ఏవిధంగా అరెస్ట్ చేయాలో ఆలోచిస్తే ఎక్కువ డబ్బు వస్తుంది. కేవలం బిల్లు పెట్టి ఆనందపడితే సొమ్ము వీధిలో వుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నెక్స్ట్, సుబ్బరాజుగారూ మాట్లాడండి···

శ్రీ కె· బాపిరాజు:– బాపిరాజు, సుబ్బరాజు, అశోక్ గజపతిరాజు – వేరే, ఇంకెవరున్నారు· ఇకపోతే ఈ విషయంలో అశోక్ గజపతిరాజుగారికి నా సలహా ఏమిటంటే ఈ టాక్సేషన్‌ను తగ్గించి, విజిలెన్స్ ఎఫెక్టివ్‌గా పనిచేసేట్లు చూసి, మంచిగా పనిచేసే ఆఫీసర్స్‌ను ఎంకరేజ్ చేసి, కరప్ట్ ఆఫీసర్స్‌ను దూరంగా ఉంచాలి· అడ్మినిస్ట్రేషన్‌లో మంచి ఆఫీసర్ ప్రక్కన వుంటే ప్రాపర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి···

శ్రీ డి· రాజగోపాల్:– మీలాగానా?

శ్రీ కె· బాపిరాజు:– నీకెందుకయ్యా? నువ్వు ఎట్లా బ్రతికినా వాళ్ళ చంకనో, నా చంకనో తప్ప స్వయంగా బ్రతకలేవు···

(నవ్వులు)

అధ్యక్షా, నన్ను డిస్టర్బ్ చేస్తున్నారు· అశోక్ గజపతి రాజుగారికి నా సలహా ఏమిటంటే ఈ బిల్లుతో సాటిస్ఫై అవ్వడం కంటే టాక్సేషన్‌ను తగ్గించి, ఎఫెక్టివ్ విజిలెన్స్‌తో సక్రమంగా టాక్సుల్ని రాబట్టుకొని రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకొనే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను·

శ్రీ ఎస్· రాఘవరెడ్డి:– ఒక క్లారిఫికేషన్· అన్ని సరకులపై 4 పర్సెంట్ పన్నును చూపి[illegible]· అయితే అసలు గతంలో ఏ వస్తువులపై ఎంత పన్ను వుండింది, ఇప్పుడు వాటిపై హెచ్చిందా, తగ్గిందా, పెరిగితే ఎంత పెరిగింది, తగ్గితే ఎంత తగ్గింది, ఈ బిల్లు వల్ల [illegible] పెరుగుతుందా, తగ్గుతుందా, పెరిగితే ఎంత పెరుగుతుంది, తగ్గితే ఎంత తగ్గు[illegible]నే వివరాలేమే లేకుంటే ఎట్లా?

శ్రీ కె· సుబ్బరాజు:– అధ్యక్షా, గాజు సీసాలు, గోనె సంచుల గురించి బిల్లులో పేర్కొన్నారు· సింగిల్ పాయింట్‌గా తెస్తూ, పన్ను రేటును కూడా తగ్గించడం మంచిదే అని నేను అభిప్రాయపడుతున్నాను· ఇక పి·వి·సి బట్ట, నీరుదిగని బట్ట, టార్పాలిన్ మరియు రెగ్జిన్ ఇలాంటి వాటికి సంబంధించి కాకుండా గత బడ్జెట్ సమావేశాల సందర్భంలో సేల్స్ టాక్స్‌కు సంబంధించిన బిల్స్ వచ్చినప్పుడు ప్రతిపక్షాలు ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తులను కూడా దృష్టిలో పెట్టుకోవాలి· అట్లాగే అందరికీ అందుబాటులో వున్న పద్ధతిలో పన్ను శాతాన్ని తగ్గించి, చట్టాన్ని పటిష్టంగా అమలుపరిచి సక్రమంగా పన్నుల్ని వసూలుచేయడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిందిగా మేము సూచించాం· అయితే

ఆనాడు మా మాట వినలేదు. ఈరోజు హైకోర్టు డైరెక్షన్ ప్రకారం 4 శాతానికి తగ్గించవలసిన పరిస్థితి వచ్చిందనేది మాత్రం మానవిచేస్తున్నాను. అందువల్ల ఏ చర్య తీసుకొన్నా ప్రభుత్వం ఆలోచించి తీసుకోవలసిన అవసరం ఉంది. ఈరోజున మిగతా విషయాలలో హైకోర్టు డైరెక్షన్ ఇవ్వకపోయినప్పటికీ ఇలాంటివి అనేకం వున్నాయి. ఈనాడు సామాన్య రిక్షా కార్మికుడు తొక్కే రిక్షా టైర్లపై మన రాష్ట్రంలో 10 శాతం అమ్మకపు పన్ను ఉంది. భారత దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి వాటిపై 4 శాతం, 5, లేక 7 శాతానికి మించి లేదు. అందువల్ల ఇలాంటి వస్తువులను కూడా దృష్టిలో పెట్టుకొని వాటిపై పన్ను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ బిల్లును బలపరుస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, నేను మంత్రిగారిని వివరాలు అడిగాను. అసలు ఇలాంటి బిల్లు తెచ్చినప్పుడు పొరుగు రాష్ట్రంలో పన్ను ఎంత శాతం వుంది, మన రాష్ట్రంలో ఎంత శాతం వుంది, బిల్లువల్ల ఆదాయం ఎంత పెరుగుతోంది లేక ఎంత తరుగుతోంది అనే వివరాలు ఇవ్వకుండా పన్ను తగ్గించామంటే సరిపోదు. ఎందుకంటే పొరుగు రాష్ట్రాలలోనూ, మన రాష్ట్రంలోనూ వివిధ వస్తువులపైవున్న పన్ను తేడాను బట్టి కూడా ఇక్కడి సరకులు అక్కడా, అక్కడి సరకులు ఇక్కడా అమ్మడం జరుగుతుంది. కాబట్టి మీరు పన్నును పెంచామనో, తగ్గించామనో కాగితంపై చూసి మురిసిపోతే కాదు. అందువల్ల ఏ వస్తువుపై ఎంత పన్ను వుంది, అదేవిధంగా ఇతర రాష్ట్రాలలో వాటిపై ఏంత శాతం పన్ను వుంది, బిల్లు తేవడం వల్ల ఆదాయం పెరుగుతుందా, తరుగుతుందా అనే వివరాలు అందజేయాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, పి వి.సి. బట్ట, నేరుదిగని బట్ట, టార్పాలిన్ మరియు రెగ్జిన్ ప్రఖ్యానించబడిన సరుకులు, కావున వాటిపై పన్ను రేటు 4 శాతమునకు మించరాదని గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఇలా తీర్పు వచ్చినందుకే మన ఆర్థిక శాఖా మాత్యులు పన్నును 4 శాతానికి తగ్గించారు. అయితే ఈ ప్రభుత్వం వచ్చిన మూడు సంవత్సరాలలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అధికంగా పన్నులు పెంచింది. వారే ఒప్పుకొంటున్నారు. మద్యము, సిమెంటు మరియు ఇతర సరుకులను ప్యాకింగు చేయుటకు ఉపయోగించెడి గాజు సీసాలు, గోనె సంచులు మొదలైనటువంటి కంటెయినర్లపై పన్ను విధింపు పద్ధతి చాలా చికాకుపుట్టించే సమస్యగా తయారైందని అన్నారు. అయితే నేను మనవిచేసేది ఏమిటంటే ఈ ప్రభుత్వం పన్నులు పెంచి ప్రజలకు చికాకుపుట్టించే ప్రభుత్వంగా తయారైంది. అశోక్ గజపతి రాజుగారు పన్నుల్ని పెంచుతున్నారే తప్ప పెంచిన పన్నుల్ని ఏనాడూ తగ్గించిన పాపాన పోలేదు. అయితే ఈనాడు అదృష్టవశాత్తూ న్యాయధీశుడి ఉత్తర్వులవల్ల తగ్గించడం జరిగింది. న్యాయాధీషుడు ఉత్తర్వుల ఇచ్చారు కాబట్టి గొప్పగా, గౌరవంగా చెపుతున్నారు కాబట్టి ఈ బిల్లును మేము సమర్థిస్తున్నాం. ఇది మీ గొప్పతనం కాదు, న్యాయాధీషుడి గొప్పతనం. ప్రజలకు

వచ్చిన తీర్పు ఇది. మీరు ఎన్నికలు రాకముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోయి పన్నులు పెంచారు. మీరు 5 వేల కోట్ల రూపాయల పన్నులు వేశారని కాంగ్రెస్‌వారు చెపుతున్నారు. మేము కూడా అదే చెపుతున్నాం. అయితే రెండు వేల కోట్ల రూపాయల మేరకే పన్నులు వేశామని మీరు అంటున్నారు. కాని వచ్చే సంవత్సరం వరకూ మీ టార్గెట్ 5 వేల కోట్ల రూపాయల దాకా వుంటుంది. అలాకాకుండా మీరు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఆ టార్గెట్‌ను తగ్గిస్తారా అని అడుగుతున్నాను. లేకుంటే ప్రజలు మళ్ళీ కోర్టుకు పోవాలా? కోర్టు తీర్పు వస్తేనే తగ్గిస్తారా అని అడుగుతున్నాను. నేను ఎక్సయిజ్ మినిస్టరుగా బాగా ఎఫెక్టివ్‌గా పని చేశాను. సేల్స్ టాక్స్ మినిస్టరుగా బాగా ఎఫెక్టివ్‌గా పని చేశాను అని బాపిరాజుగారు చెపుతుంటారు. అతనికంటే ఎఫెక్టివ్‌గా మీరు పని చేసి చూపండి. ప్రజలపై 5 వేల కోట్ల రూపాయల మేరకు పన్నులు వేయకుండా పన్నుల భారం తగ్గించండి. అప్పుడు మా పార్టీ తరఫున మిమ్మల్ని అభినందిస్తామని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

Dr. G. Vijaya Rama Rao:- Mr. Deputy Speaker Sir, I rise to support this Bill. Though it is very simple Bill, the main objective of this Bill is to rectify and to collect the tax in a proper way. There were also several loopholes in levying the tax on varities of containers particularly on these gunny bags, bottles etc. Several containers though they are sold out separately, the tax on these items is only about 4% and when the container is being sold out with contents, the rate is being collected at low cost while the trader is charged more. Therefore, in order to safeguard taxation and to avoid escapism from these loopholes, the Bill is brought before this august House which would enable the Government to increase their revenue. As a result of this Bill, the people of the state will not be taxed more as alleged by Hon'ble Friends. Hence I support this Bill.

7.10 రా. శ్రీ పి. పురుషోత్తమ రావు:- అధ్యక్షా, వేరే ఉద్దేశ్యం కాదు. అంతే కాకుండా టాక్స్ తగ్గించారు. దీనిలో చెప్పేది ఏమీ లేదు. అయితే మనం ఒకటి జ్ఞాపకం ఉంచుకోవాలి. సుప్రీం కోర్టు అదేశాలు, హైకోర్టు అదేశాలు లేకపోతే వరల్డ్ బ్యాంక్ అదేశాలు మాత్రమే పాటించడం ఈ బిల్ ఉద్దేశ్యం లాగా కనిపిస్తున్నది. రోడ్ కార్పొరేషన్

టేక్స్ కాని ఇవన్నీ కూడా చూసినప్పుడు - దయచేసి ఈ ఆదేశాలతో టేక్స్ పెట్టుకుంటూ పోతుంటే శాసన సభ్యులం మనం ఇక్కడ ఉండి; ప్రభుత్వం ఎలా నడుస్తున్నదీ మన యొక్క చిత్తశుద్ధి ఏమిటనేది ప్రజలు గమనిస్తున్నారు. ఇవన్నీ కూడా ప్రజలు అనుకుంటున్నారు. వరల్డ్ బ్యాంక్ ఆదేశాల ప్రకారంగా మనం చట్టాలు రూపొందించుకుంటున్నామని కనుక దయచేసి ఇక ముందు రిపీట్ కాకుండా చూడండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా 5 గురు గౌరవ సభ్యులు ఈ బిల్ పైన చర్చలో పాల్గొన్నారు. విలువైన సలహాలు ఇచ్చినందుకు వారికి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అయితే ముఖ్యంగా ఏమిటంటే we are now in the process of settling of unsettling laws and unsettling of settling laws. ఆ టెండెన్సీ ఉన్నంత సేపు...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మేము అభినందిస్తున్నాము. మరలా వారలా చెబుతున్నారు.

శ్రీ పి. పురుషోత్తమ రావు:- మనం మన కర్తవ్యాన్ని నిర్వహించకూడదని పురుషోత్తమ రావుగారు అంటుంటే నాకు ఆశ్చర్యం కలుగుతోంది.

Sri P. Ashok Gajapathi Raju:- They have their own duty to perform and we have our own duty to perform. What is declared is clearly defined. Only the interpretation changes the meaning. It is very clear the percentage of various commodities goods have come down. The containers other than gunny bags have come down from 9% to 4%, gunny bags from 9% to 4%, HTPE & PPI remains at 4%, P.Bags from 10% to 4% and PVC cloth, water proof cloth etc. have come down from 15% to 4%.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- టోటల్ ఆర్థిక వివరణ ఉండాలి. అది ఈ బిల్‌లో లేదు.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- చెప్పాను కదా - 9 శాతం, 9 శాతం, 10 శాతం, 15 శాతం అని ఆర్థిక వివరణ ప్రతి వస్తువుకు చేయాలంటే ఇటీజ్ నియరింగ్ ఇంపాజిబుల్. మేజర్ కమొడిటీస్‌కైతే చేయవచ్చు.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- బిల్‌లో టోటల్ ఆర్థిక వివరణ ఉండాలి ఆర్థిక సంబంధమైన బిల్లులు పెట్టినప్పుడు ఎంత తగ్గుతుంది, ఎంత పెరుగుతుంది అన్న వివరణ ఉండాలని చెబుతున్నాను

శ్రీ పి. అశోకగజపతి రాజు:- ఆర్థిక వివరణ మనం పన్నులు వేసేటప్పుడు ఇస్తాము. తగ్గించినప్పుడు అక్కర్లేదు.

శ్రీ కె బాపిరాజు:- తగ్గించినా యూ ఆర్ గోయింగ్ టు గెట్ మోర్ మనీ

శ్రీ పి. అశోకగజపతి రాజు:- తగ్గించినప్పుడు అక్కర్లేదు. విజయరామారావుగారు మాట్లాడుతూ సింపుల్ బిల్ అన్నారు. ట్రేడర్స్ మిస్చీఫ్ జరుగుతోందని పెద్దలు తెలియజేశారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సర్...

(అంతరాయం)

శ్రీ పి. అశోకగజపతి రాజు:- సర్ ఇక్కడ కూడా ఐ యామ్ నాట్ ఎలౌడ్ టు టాక్.

Sri Gade Venkat Reddy:- What the Finance Minister said is that it is a question of financial implications.

(Interruptions)

శ్రీ గాదె వెంకట రెడ్డి:- మీరు చెప్పిన దానికి ఫైనాన్షియల్ ఇంప్లికేషన్స్ ఉండవలసిన అవసరం ఉంది. తగ్గినప్పుడు పెట్టవలసిన అవసరం లేదనే పాయింట్ చెబుతున్నారు. తగ్గినా ఉండాలి పెరిగినా ఉండాలి. పెట్టనక్కర్లేన్నది ఎక్కడా లేదు.

Sri P. Ashok Gajapathi Raju:- When estimates cannot be made, what has to be done sir?

శ్రీ కె. బాపిరాజు:- యు క్యాన్ ఇమాజినెట్.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- ఇమాజిన్ అంటే మరలా మీ ఆగ్రహానికి గురైపోతాను.

శ్రీ డి. నాగేందర్:- మీరు ఎన్ని సార్లు మాట్లాడారు, ఎంత సేపు మాట్లాడారు అన్నది నేను నిముషాలలో సహా చెప్పగలను.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- అధ్యక్షా, నాగేందర్‌ని నాకు టైం కీపర్‌గా ఉంచుకుంటే ఇబ్బంది ఉంటుంది. టైం కీపింగ్ మైనస్ రన్నింగ్ కామెంటరీ అంటే ఇంకో రకంగా ఉంటుంది. రాఘవరెడ్డిగారు స్టేట్‌మెంట్ ఆఫ్ డిఫరెంట్ స్టేట్స్ అడిగారు. అది చాలా బల్క్ అవుతుంది. Each state has a different set of commodities and as per the availability position more or less the condition is same. In some places they may differ. బద్దం బాల్ రెడ్డిగారు రు. 5 వేల కోట్లకు పన్నులు వేశారని అన్నారు. సత్య దూరమైన విషయం అని తమరి ద్వారా సగౌరవంగా ఆయన నమ్మినా, నమ్మకపోయినా ఆయనకు గుర్తు చేసే బాధ్యత నాది. అది సత్య దూరం. సుబ్బరాజుగారు రిక్షా టైర్స్ గురించి రేట్స్ ఆర్ హై అన్నారు. I will look into them Sir. బాపిరాజుగారు 7 రోజులు he said. It is a fact that we have not been able to discuss. People are watching us, that is also a fact. Most of the demands were not discussed. I agree with him. అన్నారు. స్పెసిఫిక్‌గా ఏదయినా ఉంటే చూడండి. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. డిక్లేర్ గూడ్స్ డెఫినిషన్ మాడిఫై అయింది కనుక మీ గొప్పతనం ఏమీ లేదన్నారు. Yes I agree with him. The Courts are settling certain unsettled laws and settling of unsettled laws. This is a legal process. There is no problem on that score.

శ్రీ కె. బాపిరాజు:- ధైర్యం ఉంది. మీకున్న ధైర్యం మాకు లేదు.

పి. అశోకగజపతి రాజు:- మిత్రులు ఆయన కమర్షియల్ టాక్సెస్ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన ప్రదర్శించిన ధైర్యం నాకు లేదు. అది ఒప్పుకుంటాను. రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ టాక్సెస్ మేము ఇవ్వలేకపోయాము. ఇవ్వము.

Sri K. Bapi Raju:- I have withdrawn that, you please verify the record.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- అధ్యక్షా, ఆయనకు అలాగ అర్థం అవుతుంది. నాకు ఇంకో రకంగా అర్థం అవుతుంది. రికార్డులు చూస్తే నిజం బయటపడుతుంది. ఒకవిషయం మాత్రం స్పష్టంగా చెప్పగలను. బాపిరాజుగారు కమర్షియల్ టాక్సెస్ మినిస్టర్‌గా ఉన్న రోజులలో ఏ బిల్ ప్లాసిట్ చేసినా ఇలా జా కింద బాక్స్‌లాగ లేవలేదు.

లేవి క్లియర్‌గా వారెక్కడ తప్పో చెప్పాము. బాపిరాజుగారికి నేను క్వశ్చన్ వేశాను. How many stays were given by the Government? The Government is not empowered to give stays. చట్ట వ్యతిరేకంగా ఎన్ని స్టే లిచ్చారో ఆయన కూడా ఈ హౌస్‌లో సమాధానం ఇచ్చారు.

శ్రీ కె. బాపిరాజు:- నేను ఎన్.టి.రామారావుగారికి కూడా ఇచ్చాను.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- బాపిరాజుగారు చేసినా, ఎన్.టి.రామారావుగారు చేసినా అది చట్ట వ్యతిరేకం. దానిలో అనుమానం నాకు లేదు.

శ్రీ కె. బాపిరాజు:- అవన్నీ ఇప్పుడు వసూలు చేయండి.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- అలాంటి ధైర్యం నాకు లేదు. అలాంటి ధైర్యం నాకు వద్దు. ఆ బాటిలింగ్ ప్యాకేజింగ్ ఆర్డర్ మాకు ఈరోజుకు తలకాయ నొప్పి తెచ్చిన ఆర్డర్. అది కూడా వారి ప్రసాదమే. The container of the contents are taxed at different rates. స్ప్లిటింగ్ ఆఫ్ అకౌంట్స్ ఈరోజుకూ నడుస్తోంది. దానిని కూడా ఇప్పుడే కరక్టు చేయగలుగుతున్నాము. గతంలో కూడా ప్రయత్నించాము. గతంలో ప్రయత్నం జరగలేదని కాదు. We were not able to correct it. సంతోషం.
7.20 రా. Now we are able to correct it. We will try to collect taxes correctly. I have answered each and every point. అంతే కాదు ఎవరూ కూడా ఎమెండ్‌మెంట్స్ ప్రతిపాదించలేదు కనుక అందరూ ఆమోదిస్తున్నారని భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఒక రిక్వెస్ట్ సర్. వ్యవసాయానికి ఉపయోగించే పి.వి.సి పైపుల పైన కొంత తగ్గిస్తారా? టాక్స్ ఎక్కువగా ఉంది అని అడుగుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- పి.వి.సి పైపులు చాలా విషయాలలో వాడతారు. ఈ బిల్డింగ్‌కు వేసే వైరింగ్‌కు కూడా పి.వి.సి పైపులు వాడతారు. దానికి కరెక్టు డెఫినిషన్ ఇవ్వగలిగితే బాగుంటుంది. ఇక్కడ చిన్న కన్నం ఇస్తే ఏనుగులు వెళ్ళిపోతాయి. టక్సేషన్‌లో ఆ ఇబ్బంది ఉంది. డెఫినిషన్ వారు పెద్దలు ఇవ్వగలిగితే మేము పరిశీలిస్తాము. అప్పుడు we can consider. Until then we can't consider. I request the Hon. Member to send his definition so that we can have a look at it. I agree to have a look at it. అధ్యక్షా, అందరి సలహాలు మంచివే. ఆలోచిస్తాను. దయచేసి ఈ బిల్లును అందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఒక క్లారిఫికేషన్ సర్. గౌరవ మంత్రిగారు చెబుతున్నారు. రు. 5 వేల కోట్లకు పెంచలేదన్నారు. ఈ మూడు సంవత్సరాలలో రు. 5 వేల కోట్లు పెంచారని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. అయితే మీరు లిక్కర్ ఎక్కడైతే నిషేధించారో, ఇప్పుడు సడలించిన తరువాత గౌరవ ఎక్సయిజ్ శాఖామంత్రిగారు చెబుతున్నారు. రు. 1300 కోట్ల ఆదాయం మనకు వస్తుందని అన్నారు. రాబోయే రోజులలో రు. 2 వేల కోట్లు రావచ్చని అనుమానం ఉంది. ఈ రు. 2 వేలు కోట్లు పెంచిన దానిని తగ్గించమని చెబుతున్నాను. ఏ రకంగా అయితే కోర్టు ఆదేశం ప్రకారం మీరు టాక్స్ తగ్గిస్తున్నారో ఆ ప్రకారం రు. 2 వేల కోట్లు తగ్గిస్తారా? మంత్రిగారు జవాబు చెప్పాలి. ఆ పెంచినవి కూడా తగ్గించమని అడుగుతున్నాను. ప్రజలకిచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోండి. తగ్గించమని చెప్పినా కూడా సమాధానం చెప్పరు.

Mr. Deputy Speaker:- Now the question is:

"That the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1997 be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clauses

Mr. Deputy Speaker:- There are no amendments to clauses 2 to 4, clase 1, Enacting Formula and Long Title. Now the question is:

"That clauses 2 to 4, clause 1, Enacting Formula and Long Title to stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 to 4, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1997 be passed."

Mr. Deputy Speaker:- Motion moved. Now the question is:

"That the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1997 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## (5) 1997, ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు (సవరణ) బిల్లు.

Sri S. Chandramohan Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Khadi and Village Industries Board (Amendment) Bill, 1997 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

శ్రీ ఎస్. చంద్రమోహన రెడ్డి:- అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యం ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ బోర్డు ఉంది. దీనికి ఇప్పటివరకు సంబంధిత మంత్రి చైర్మన్‌గా, 4గురు అనధికారులు డైరెక్టర్లుగా, మిగతా 5 మంది అఫిషియల్స్ డైరెక్టర్లుగా ఉంటూ వచ్చారు. సంబంధిత మంత్రి చైర్మన్‌గా ఉంటే దీనికి ఫుల్‌టైం కంట్రిబ్యూట్ చేయలేరు కాబట్టి నానఫిషియల్ చైర్మన్‌ని నామినేట్ చేయాలని దీని ఉద్దేశ్యం. గతంలో మంత్రి చైర్మన్‌గా, 4 గురు అఫిషియల్స్, 5 గురు నానఫిషియల్స్ డైరెక్టర్లుగా ఉన్నారు. దానితో అడిషనల్ డైరెక్టర్, డైరెక్టరాఫ్ ఇండస్ట్రీస్, ఎ.పి., ఇన్‌ఛార్జి ఆఫ్ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ ఉన్నారు. జాయింట్ సెక్రటరీ డెప్యూటీ సెక్రటరీ టు గవర్నమెంట్, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్ట్‌మెంట్, ఇన్‌ఛార్జ్ ఆఫ్ గవర్నమెంట్ ఇండస్ట్రీస్ ఆయన ఒక డైరెక్టర్‌గా ఉన్నారు. జాయింట్ సెక్రటరీ/డెప్యూటీ సెక్రటరీ టు గవర్నమెంట్, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ఆయన ఒక డైరెక్టర్‌గా ఉన్నారు. ఛీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ ఒక

డైరెక్టర్‌గా ఉన్నారు. దానికి బదులు కేవలం ఛైర్మన్‌ని మాత్రమే నానఫిషియల్‌ని నామినేట్ చేయడం జరుగుతుంది. అదే విధంగా వైస్ ఛైర్మన్‌ని కూడా మిగతా ముగ్గురు డైరెక్టర్స్ ఉంటారు. ఎక్స్పెండిచర్ అదనంగా ఛైర్మన్‌ని నామినేట్ చేసే దానికి రు. 1.80 లక్షలు ఖర్చవుతుంది. సభ్యులు చర్చించి దీనిని పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు నానఫిషియల్ ఛైర్మన్ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎందుకు నానఫిషియల్ కావాలి? అసలే ఒక దిక్కు అప్పుల పాలయ్యాము. ఇప్పుడున్న కార్పొరేషన్స్‌ను చెడగొడుతున్నాము. దీనిలో కొందరిని పెట్టి ఇది కూడా లేకుండా చేసే పరిస్థితికి వస్తుంది. ఇది కూడా త్వరగా ప్రైవేట్ వారికి అమ్ముకోవడానికి ఉపయోగ పడుతుంది. కార్పొరేషన్‌కి నానఫిషియల్ ఉండడం వల్ల నష్టం జరుగుతుంది కాని లాభం జరగడం లేదు. ఏ కార్పొరేషన్ అయినా ఎక్కడయినా బాగుపడిన ఒక ఉదాహరణ చెప్పండి. ఇది వరకు రాజుల కాలంలో వారికి ఇష్టమైన వారికి, వారి బంధువులకు జాగీర్లు, అగ్రహారాలు, మక్తాలు, పలు మక్తాలు ఇచ్చేవారు. అయితే ఒక తేడా ఏమంటే ఇది ప్రజాస్వామ్యం కనుక వీరికిష్టం అయిన వారికి పదవులు ఇవ్వాలని పెడుతున్నారు. ఆనాడు రాజుల కాలంలో ఇచ్చిన పదవులు వంశ పారంపర్యంగా, తరతరాలు ఉండేది కాబట్టి నిమ్మదిగా తినేవారు. ఇప్పుడేమో ఎంత కాలం ఉంటారో తెలియదు కనుక వీలయినంత త్వరగా తిని ఊరుకుంటున్నారు అది సంవత్సరంలోనే దివాళా తీయడానికి అవకాశాలున్నాయి. అందుకని నానఫిషియల్‌కు ఇవ్వకుండా యథాతథంగా ఉంచేయండి. అయ్యా మీకున్న బాధ్యత తక్కువే. దాని బాధ్యత వహించడానికి తీరికలేనంత పని లేదని నా అభిప్రాయం.

Sri K.R. Suresh Reddy:- Mr. Speaker, Sir, since the last three years after the Telugu Desam Party has assumed power, we have been seeing and also spoke many a time on the floor of the House, that this Telugu Desam Party Government and its announcements are all a bundle of contradictions! Now this Bill also clearly exhibits the contradictory attitude of this Government. During the last two years, which has just been agreed to by our Finance Minister, the State has been burdened very extensively with back-breaking taxation, which is to the tune of Rupees three thousand crores. That was done with a view to fill the exchequer in order to make it self-sufficient and also to take up some programmes. At such a time, when you have taxed the people to such a level, the least the Government could do is to observe some austerity

measures. But, unfortunately, when we look at the whole situation, it looks the other way. We have appointed the Subramanyam Committee to look into the functioning of public sector units, try to streamline them by doing some fine tuning, avoid unwanted expenditure and see that the public sector units go in tune with the policy of the Government and welfare of the people. You want to give them golden hand shake. You want to tell them to seek retirement. At such a point of time, it surprises me that Sri Chandramohan Reddy has brought forward this Bill. He is the Minister for Small Scale Industries and Khadi and Village Industries Board. When the Minister has been entrusted with a specific portfolio pertaining to that subject, the Minister today says, rather the Bill says, due to various other activities, the Minister is not in a position to discharge his duties. He is almost coming close to a constitutional violation. He has taken on oath of secrecy for that Department. It is not some small scale industry or private industry coming up. There is a specific portfolio with that subject. At one time, we have the Hon'ble Chief Minister as its Chairman. During that period, lot of development took place. Since the last two years, not much of funds have come in, not much of development has taken place. There is lot of pressure at the district level. These bodies are not able to function means, the Minister needs to give more concentration and more time to these things.

Sir, merely appointing a Chairman today exposed that Telugu Desam Party leadership is probably in some kind of trouble and trying to cope up to some measure by appointing disgruntled party man as the Chairman. You are trying to please your party men at the cost of the State. This is unfair.

Sir, recently, the Abid Hussain Committee has made certain recomendations pertaining to the small scale

industries and village industries. There is lot of effort that has to be put in from the side of the Ministry. Even if you appoint the Chairman, there are lot of issues which need to be brought to the notice of the Government. The Hon. Minister did not point out what are the difficulties in discharging his duties. If there are any small matters and such issues are being referred to the Minister, they can always be decentralised. You can empower the Chief Executive Officer to do such things. There is no necessity to go in for the appointment of the Chairman. Appointing the Chairman at this juncture is being thought of only to please your partymen. It is not for doing justice to the Department.

Sir, keeping all these things in view, the Congress Party opposed this Bill totally. This is a delinquent Government. This Government, over a period of time, is deviating from what it has promised. It has been deviating since last three years. This is another example.

(bell)

I am limiting myself to the Bill. Because the Minister did not come up with full reasons of his difficulties, we assume that these might be the difficulties. The Minister can always reply back. We in the Congress oppose this Bill. We feel that this is an additional burden on the Exchequer. It is just to please your party men you are going about appointing a Chairman at a time when austerity measures have to be taken and at a time when you have appointed Committees to prune public sector undertakings.

7·30 రా. శ్రీ డి· చినమల్లయ్య:- అధ్యక్షా, ఈ బిల్లుపై మాట్లాడే ముందు ఒక విషయం చెప్పాలి· ఇది ఎలా ఉందంటే ఆడలేక మద్దెల ఓడు అన్నట్లుగా, ఏమి చేయలేక సంవత్సరానికి రెండు లక్షల రూపాయల అదనపు ఖర్చును ఖాదీ అండ్ విలేజెస్ బోర్డు

నెత్తిన పెట్టి, దానిని తిరగడోడేందుకు పూనుకోవడం హాస్యాస్పదంగా ఉంది. గ్రామీణ కుటీర పరిశ్రమల అభివృద్ధి గురించి పండిట్ నెహ్రూ గాంధీగారు ఎన్నో కలలు కన్నారు. గ్రామీణ వ్యవస్థను పూర్తిగా దారిద్ర్యం నుండి దూరం చేసి, స్వావలంబన వైపు నడిపించేందుకు మహత్తరమైన ప్రయత్నం చేశారు. అయితే ఆ ప్రయత్నాన్ని అలా కొనసాగించకుండా, అసలు బోర్డుకే ముప్పు తెచ్చే పరిస్థితి ఏర్పడింది. కుటీర పరిశ్రమలంటే, గ్రామీణ వృత్తులు అంటే కమ్మరి, కుమ్మరి, చాకలి, గీత, నేత మొదలైన వృత్తులు అని అర్థం. కుటీరపరిశ్రమలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో పై వృత్తులు ద్వారా ఉత్పత్తి అయ్యే సరుకులను ఎగుమతి, దిగుమతి చేస్తూ, వ్యాపారాన్ని కొనసాగిస్తూ, గ్రామీణ వ్యవస్థను బాగుపరచాలి. కాని ఈ రోజు జరిగింది ఏమిటి ఆ వృత్తులన్నీ సర్వనాశనం అయిపోయి, ఆ కార్మికులందరూ నిర్వీర్యులై దారిద్ర్య కూపంలోకి నెట్టే పరిస్థితి ఈ రోజు దాపురించింది. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు గడిచిన తదనంతరం ఈ వృత్తులు అధోగతి పట్టడం చాల హాస్యాస్పదం. దీనిని బాగు చేయడానికి బదులు ఏటా లక్షా, ఎనభై వేల రూ.లు ఖర్చు చేస్తూ ఛైర్మన్‌ను నియమించినందువల్ల బోర్డు బాగుపడదు. ఈ సంస్థకు మంత్రి ఛైర్మన్‌గా ఉంటే గ్రామీణాభివృద్ధి బాగుపడి, కుల వృత్తుల ద్వారా వచ్చే సరుకులను మార్కెటింగ్ చేసుకొనే వీలుంటుంది. కాకపోతే జిల్లాకు ఒక ఇన్‌స్పెక్టర్‌ను వేసినంతమాత్రాన సరిపోదు. అతను కేవలం చేతి, కుల వృత్తుల వారికి కావలసిన టూల్స్‌ను అమ్మకం చేయడం తప్ప అభివృద్ధి శూన్యం. దానికి గాను జిల్లాల్లో ఒక కమిటీ, మండలాల్లో ఒక కమిటీ ప్రజాప్రతినిధులతో, ఆ వృత్తులకు సంబంధించిన వారితో వేసి, ఇంప్లిమెంట్ జరిగేటట్లు, ఆ కార్యక్రమం కొనసాగేటట్లు బోర్డును నడిపిస్తే బాగుంటుంది. బోర్డు అభివృద్ధి కొరకు ఇక్కడ ఉన్నటువంటి మంత్రివర్గం అందుకు కావలసిన ఆఫీసర్లను నియమించి, డబ్బును ప్రోగు చేసుకొని, ఆ వైపున ప్రయాణం సాగించేటట్లు చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట):— అధ్యక్షా, ఖాదీ అండ్ విలేజెస్ ఇండస్ట్రీస్ బోర్డుకు సంబంధించిన యాక్ట్ అమెండ్‌మెంట్ చేస్తూ బిల్ ప్రవేశపెట్టిన సందర్భంగా, ఆ శాఖ మంత్రిగా పనిచేసినందువల్ల నా యొక్క అనుభవాన్ని చెపుతాను. ఖాదీ అండ్ విలేజ్ బోర్డును ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతాల బడుగు బలహీన వర్గాల వారికి ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేయడం జరిగింది అన్న సంగతి మీకు తెలుసు. అటువంటి ప్రాముఖ్యత గల బోర్డుకు ప్రత్యేకంగా ఒక ఛైర్మన్‌ను నియమించి, ప్రాధాన్యత కల్పించినట్లయితే ప్రజానీకానికి చాల ఉపయోగపడుతుంది. 1982–83 నుండి 1993–94 వరకు ఈ బోర్డులో లావాదేవీలు 5,6 కోట్ల రూ.లకు కంటె మించి లేదు. రికవరీ కూడ చాల తక్కువ. 1994–95లో మాత్రం ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చినందు వల్ల 50 కోట్ల రూ.ల ఆర్థిక సహాయాన్ని ఇచ్చినందువల్ల ఈ బోర్డు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతో మంది నిరుద్యోగ యువతీ, యువకులకు వృత్తిపరంగా ఉన్న వారికి, కుల వృత్తుల వారికి ఉపయోగ పడుతున్నది. వీరికి ఉపాధి కల్పించడంలో ఈ బోర్డు చాల ప్రముఖ పాత్ర

వహిస్తున్నది. అయితే రికవరీ వసూలు చేయలేని పరిస్థితులలో, ముందు ఇచ్చిన అప్పులను రికవరీ చేయలేని పరిస్థితులలో, ఎక్కువ మంది లబ్ధిదారులకు మంచి శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకొంటున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అదే విధంగా ఈ బిల్‌ను ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని మన దేశం నుండి పారద్రోలడానికి, విదేశీ వస్తువులను మన దేశం నుండి పారద్రోలడానికి ఆనాడు జాతిపిత మహాత్మ గాంధీ స్వదేశీ ఉద్యమాన్ని చేపట్టారు. అదే విధంగా గ్రామీణ సీమలను పట్టణ సీమలుగా మార్చాలని, రామరాజ్యం రావాలని కోరుకున్నాడు. ఆ కలల్ని పూర్తి చేయడానికి, గ్రామీణ ప్రాంతాల్లో కుల వృత్తులను చేసుకొనే యువతీ, యువకులకు సరైన జీవనోపాధి కల్పించి, నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికి ఈ బోర్డు ఆవశ్యకత ఎంతైన ఉంది. కాబట్టి అటువంటి బోర్డుకు ఒక ఛైర్మన్‌ను నియమించడం తప్పేమి కాదు. కాని గౌరవ హైటెక్ ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ చెపుతూ ఉంటారు నేను రోజుకి 18 గంటలు పనిచేస్తున్నాను. నాతోబాటు మా ఎం.ఎల్.ఎలు, మంత్రులు కూడ పనిచేస్తున్నారు అని. అటువంటప్పుడు యువకుడైన చంద్రమోహనరెడ్డిగారు బోర్డు ఛైర్మన్ పదవి బాధ్యతల నుండి ఎందుకు తప్పించుకుంటున్నారు.

"ప్రస్తుతం, చిన్న తరహా పరిశ్రమలు, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు శాఖ మంత్రి ఇతర విషయాలతో తీరిక లేకుండా ఉన్నందునను, మరియు బోర్డు కార్యకలాపాలు విస్తృతంగా పెరిగినందువలనను, బోర్డు దైనందిన వ్యవహారములను నిర్వహించుటకు పదవీరీత్యా ఛైర్మనుగా ఆయనకు వీలు కావడం లేదు, కనుక బోర్డు దైనందిన కార్యకలాపాలను నిర్వహించేందుకు గాను బోర్డుకు ఒక నిర్దిష్ట కాలావధిపాటు పూర్తికాలిక అధికారేతర ఛైర్మన్‌ను నియమించవలసిన అవసరం ఉన్నదని భావించబడినది...."

అని చెపుతున్నారు. మీ యొక్క వాదనను తప్పకుండా బలపరుస్తాను. కాని నేను అడిగే దానికి సమాధానం కూడ చెప్పాలి. కులీ కుతుబ్‌షా బోర్డును 1981లో అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్థాపించారు. ఆ రోజు నుండి ఈ రోజు వరకు ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటూ వచ్చారు. ఎన్.టి.రామారావుగారి హయాంలోనూ, ఇప్పుడు చంద్రబాబునాయుడుగారు కూడ దానికి ఛైర్మన్‌గా ఉంటూ వచ్చారు. ఇతరులకు ఏ మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. అదే విధంగా 1986-87లో హైదరాబాద్ మెట్రో పాలిటిన్ వాటర్ సప్లయ్ అండ్ సివరేజ్ బోర్డును ఏర్పాటు చేసి, అప్పటి నుండి దానికి ముఖ్యమంత్రి స్వయంగా ఛైర్మన్‌గా ఉంటూ వచ్చారు. అటువంటప్పుడు ఖాదీ బోర్డుకు ప్రత్యేకంగా ఛైర్మన్‌ను ఎందుకు నియమించాలి? రాజకీయ నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికా? లాభాలు రాని సంస్థలను మూసివేసి, కార్మికులను బజారుపాలు చేస్తున్నారు. అదే విధంగా సుబ్రహ్మణ్యం కమిటీని ఈ బోర్డుకు కూడ వర్తింపచేస్తారా? బోర్డులో పనిచేసే అధికారులు

సక్రమంగా తమ విధ్యుక్త ధర్మాన్ని పాటిస్తూ పనిచేయాలి. ఆ విధంగా పనిచేసేందుకు బోర్డుకు మంత్రివర్యులే ఛైర్మన్‌గా ఉంటే బాగుంటుంది. ఇతర సంస్థలకు ఉండే వైస్-ఛైర్మన్/మేనేజింగ్ డైరక్టర్ మాదిరిగానే ఈ బోర్డుకు కూడ వి.సి. అండ్ ఎం.డి. ఉంటాడు కాబట్టి ఆయన చూసుకొంటాడు. కాబట్టి అత్యంత ప్రాముఖ్యత గల బోర్డుకు మంత్రిగారే ఛైర్మన్‌గా ఉంటే భావ్యంగా ఉంటుందని భావిస్తూ, నాన్-అఫీషియల్‌ను ఛైర్మన్‌గా నియమించే ప్రయత్నాని విరమించుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- సార్, ఈ బిల్ చిన్నతరహా, ఖాదీ పరిశ్రమలకు సంబంధించిన బిల్. అయితే యువ మంత్రి అయిన చంద్రమోహన్‌రెడ్డిగారు ఈ అమెండ్‌మెంట్ తెస్తూ బిల్‌ను ప్రవేశపెట్టడం చాల విచిత్రంగా ఉంది. ముఖ్యమంత్రిగారు ప్రతిసారి మాట్లాడుతూ, రోజుకు 18 గంటలు పనిచేస్తున్నాం అని ఒక వైపున చెపుతూ, మరొక ప్రక్కన ఈ యువ మంత్రిగారు బోర్డు ఛైర్మన్ పదవి బాధ్యతల నుండి తప్పించుకొనే ప్రయత్నం చేయడం బాగోలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన పాత్ర వహిస్తున్న ఈ బోర్డు పనులు చూడటానికి తనకు తీరిక లేదని చెప్పి ఒక నాన్-అఫీషియల్‌ను ఛైర్మన్‌గా నియమించడం సరైనది కాదు. ఆ శాఖ మంత్రిగారు ప్రమాణస్వీకారం చేశారు. కాబట్టి ఆ బాధ్యతల నుండి తప్పించుకోవడం చాల అన్యాయం. కేవలం రాజకీయ నిరుద్యోగులకు, వారికి కావలసిన వ్యక్తులకు, ఏ అధికార పార్టీ అయిన సరే, ఉపయోగంగా ఉండేందుకే ఈ ప్రయత్నం. బోర్డును అభివృద్ధి చేసి, గ్రామీణ ప్రాంతాల బడుగు, బలహీన వర్గాలకు హెల్ప్‌ఫుల్‌గా ఉండాలంటే, మీరు ఛైర్మన్‌గా ఉంటేనే న్యాయం జరుగుతుంది. నాన్-అఫీషియల్ ఛైర్మాన్‌గా ఉంటే లాభం జరగదు. కాబట్టి మంత్రిగారే దీనికి ఛైర్మన్‌గా ఉండాలని కోరుతున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్:- అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ యాక్ట్, 1958 అమెండ్‌మెంట్‌ను పూర్తిగా సమర్థిస్తున్నాను.

అధ్యక్షా, ఈ రోజు ఖాదీ బోర్డు విషయం చూస్తే, చాల గ్రామలలో సి.ఎం.ఇ.వై. వచ్చేంతవరకు ఈ ఖాదీ బోర్డు ఒకటి ఉందని, దాని నుండి ఋణ సౌకర్యం అందుకోవచ్చునని సామాన్య ప్రజానీకానికి తెలియదు. అయితే ఈనాడు Unless we decentralise the powers of the Khadi & Village Industries Board in this manner we are not in a position to help common man through the Khadi & Village Industries Board. In view of this, I strongly support the Bill and at the same time, I request my friends from the Congress Party who pointed out that. తెలుగుదేశం పార్టీ చెప్పేది ఒకటి, చేసేది ఒకటిగా ఉండదుNot at all. What

all we say we do and not like them. They are the people who created all these Corporations and Chairman just to rehabilitate their party people and during their rule only these Corporations were created and we are not responsible for all these things. At the same time... అనవసరమైన కార్పొరేషన్లను రద్దు చేయవలసిన అవసరం ఉన్నా, అవసరం ఉన్న ఇటువంటి కార్పొరేషన్స్‌ను క్రియేట్ చేసుకోలేకపోతే కామన్‌మ్యాన్‌కు నష్టం కల్గుతుందని చెప్పి, బిల్‌ను పూర్తిగా సమర్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రమోహన్‌రెడ్డి:-అధ్యక్షా, ఈ బిల్ మీద మొత్తం ఏడు మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. దీంట్లో సురేష్‌రెడ్డిగారు మాట్లాడుతూ మంత్రి బాధ్యతల నుండి తప్పించుకొనే దాని కోసం నాన్-అఫీషియల్‌ను ఛైర్మన్‌గా అపాయింట్ చేస్తున్నారని అన్నారు. ఈ రోజు నాకు ఏడు శాఖలున్నాయి. నా శాఖల్లో ఆరు కార్పొరేషన్లు కూడ ఉన్నాయి. వీటి అన్నింటిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి బాధ్యతల నుండి తప్పించుకొనే ఆలోచన లేదు. అయితే ఖదీ బోర్డుకు సెపరేట్‌గా ఛైర్మన్‌ను నియమిస్తే అతను ఫుల్ టైమ్ పనిచేసేందుకు వీలుగా ఉంటుందని, దాని వల్ల చేతి వృత్తుల వారికి గాని, గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు గాని లాభాకరంగా ఉండి, అక్కడ ఉండే పరిస్థితులను చక్కదిద్దే దాని కోసం బిల్ తీసుకొని రావడం జరిగింది తప్ప మరొకటి కాదు. అదే విధంగా చినమల్లయ్యగారు మాట్లాడుతూ, జిల్లాల్లో కమిటీలు వేయాలన్నారు. సురేష్‌రెడ్డిగారు ఇంకా మాట్లాడుతూ, గతంలో ఈ బోర్డుకు ఎక్కువ నిధులివ్వడం జరిగేది, ఇప్పుడు ఇవ్వడం లేదన్నారు. ఒకసారి లెక్కలు గనుక చూస్తే, ఈ 40 ఏళ్ల ఖాదీ బోర్డు చరిత్రలో మొత్తం 60 కోట్ల రూపాయల అవుట్‌స్టాండింగ్ ఉంది. ఈ ఒక్కసంవత్సరంలో బోర్డు ద్వారా గ్రామీణ ప్రాంతాలకు 12 కోట్ల రూ.లను అప్పులుగా ఇచ్చాం. ఇంకా 38 కోట్ల రూ.లు రిలీజ్ చేయవలసిన పరిస్థితి ఉంది. మొట్టమొదటిసారిగా ఖాదీ బోర్డు చరిత్రలో 1995వ సం.లో 50 కోట్ల రూ.లు శాంక్షన్ చేయించుకున్నాం. దీనికి గవర్నమెంట్ గ్యారంటీ ఇచ్చిన తరువాత శాంక్షన్ కూడ ఇవ్వడం జరిగింది. ఈ రోజుకి 1554 ప్రాజెక్టులకు గాను 49 కోట్ల 61 లక్షల రూ.లు శాంక్షన్ ఇవ్వడం జరిగింది. దీంట్లో 1072 ప్రాజెక్టులకు 30 కోట్ల 40 లక్షల రూ.లకు కె.వి.ఐ. బ్యాండ్స్ ఎగ్జిక్యూటివ్ చేసి, అందులో 12 కోట్ల రూ.లు రిలీజ్ చేశాం. ఈ సంవత్సరం 12 కోట్ల 50 లక్షల రూ.లు ఖర్చు పెట్టవలసి ఉంది. అదే విధంగా రాజగోపాల్, బాల్‌రెడ్డిగారుల మాట్లాడుతూ ప్రాటిక్ ముఖ్యమంత్రిగారు రోజుకు 18 గంటలు పనిచేస్తుండగా, నేను ఎందుకు పనిచేయడంలేదని ప్రశ్నించారు. ఈ రాష్ట్ర చరిత్రను ఒకసారి గనుక చూసినట్లయితే ఈ ముఖ్యమంత్రి పనిచేసినట్లుగా ఏ ముఖ్యమంత్రి పనిచేయలేదు. ఆయన స్ఫూర్తితో, ఆయన్ని అనుసరించి మంత్రులందరూ శాసనసభ్యులందరూ కష్టపడి పనిచేస్తూ, ప్రజల మధ్యకు వెళ్లి 24 గంటలూ ప్రజా సేవ

చేస్తున్నారు. ఇటువంటిది గతంలో ఎప్పుడూ లేదని గుర్తు చేస్తున్నాను. పని నుండి తప్పించుకొనే ప్రయత్నం ఎంత మాత్రం కాదు. నాన్-అఫీషియల్‌ను ఛైర్మన్‌గా వేస్తే ఎక్కువ సేవలు అందించడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతోనే ఈ బిల్ ప్రవేశపెట్టాం కాబట్టి ఈ బిల్‌ను దయచేసి పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- The question is:

"That the Andhra Pradesh Khadi and Village Industries Board (Amendment) Bill, 1997 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES 2 to 4, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE

Mr. Deputy Speaker:- There are no amendments to Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title. The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri S. Chandra Mohan Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Khadi and Village Industries Board (Amendment) Bill, 1997 be passed."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Khadiand Village Industries Board (Amendment) Bill, 1997 be passed,"

(Pause)

The motion was adopted and the Bill was Passed.

**(6) 1997, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (రెండవ సవరణ) బిల్లు**

**The Andhra Pradesh Motor Vehicles Taxation (Second Amendment) Bill, 1997:**

Sri K. Chandrasekhar Rao:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Second Amendment) Bill, 1997 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

7·50 రా· శ్రీ కె· చంద్రశేఖర్‌రావు:- అధ్యక్షా, ఇది చాలా సింపుల్ బిల్· ఇటీవల ఆల్ ఇండియా లెవెల్ ట్రాన్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ వారు ఒక తీర్మానం పాస్‌చేసి అన్ని రాష్ట్రప్రభుత్వాలను పంపించారు· వెహికిల్స్ ఎమిషన్‌వల్ల వాతావరణ కాలుష్యం పెరిగి పోతున్నది కావున బ్యాటరీస్ ద్వారాగాని, సోలార్ ఎనర్జీ ద్వారా గానీలేదా నేచురల్ గ్యాస్ ద్వారా గాని నడిచే వాహనాలకు 5 సంవత్సరముల పాటు టేక్స్ ఎగ్జంప్షన్ ఇచ్చినట్లయితే బాగుంటుందని వారు కోరటం జరిగింది· ఈ బిల్లు తేసుకురావటం వలన స్టేట్ ఎక్స్‌చెక్కర్‌కు ఎటువంటి లాస్ ఉండదని చెబుతూ దీనిని చర్చించాలని గౌరవసభ్యులను కోరుతున్నాను·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లుయొక్క ఉద్దేశాలను చూస్తే బాగానే కనపడుతున్నాయి· కాని రోడ్లపై బ్యాటరీస్‌తోగాని, సహజ వాయువుతో గాని నడిచే వెహికిల్స్ ఉన్నట్లు నాకు తెలియదు, ముఖ్యంగా మన హైదరాబాదు నగరంలో కనబడటంలేదు· ఎక్కడ ఉన్నాయి? బ్యాటరీస్‌తో, సోలార్ పవర్‌తో నడిచే వెహికిల్స్‌కు పన్ను రిలాక్సేషన్ ఇవ్వటం ద్వారా కాలుష్యాన్ని నివారించగలమని మీరు అనుకుంటే అది మీ భ్రమ మాత్రమే అవుతుంది· పెట్రోల్, డీజిల్ వెహికిల్స్ నుండి వచ్చే కాలుష్యంవల్ల ఈనాడు నగరాలలో పొల్యూషన్ విపరీతంగా పెరిగిపోతుంది· వాటి నుండి

వచ్చే ఎక్సెస్ పొల్యూషన్‌ను అరికట్టటానికి చర్యలు తీసుకోండి. ఈ రోజు ఉన్న వాహనాలలో సుమారు 99 శాతం పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనలే ఉన్నాయి, బ్యాటరీలు లేక సహజ వాయువులతో నడిచే వాహనాలు నాకు తెలిసినంతవరకు చాలా తక్కువగా ఉన్నాయి. మీరు కావాలంటే డెమాన్‌స్ట్రేషన్ పెట్టి వాటియొక్క ఉపయోగాన్ని ప్రజలకు తెలియచేయవలసిన అవసరం ఉన్నది. మీరు ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు మాకు అభ్యంతరం లేదు. అయితే కాలుష్య నివారణకు మాత్రం ఖచ్చితమైన చర్యలు చేపట్టాలి. దాని కొరకు మీరు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- గౌరవమంత్రివర్యులు ప్రవేశపెట్టిన బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఇది చాలాసమయస్ఫూర్తితో, ఎంతో అవసరమని భావించి ప్రవేశపెట్టిన బిల్లుగా నేను భావిస్తున్నాను. చాలా ఎక్కువ సంఖ్యలో వెహికిల్స్ ఉన్నాయి. వాహనాల నుండి వెలువడే పొగవల్ల వచ్చే కాలుష్యం చాలా ప్రమాదకరమైనది. ఇప్పటికే మనం చాలా ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నాము. కనుక వాహనాలను కొంచెం స్ట్రిక్ట్‌గా చెక్ చేసి ఖచ్చితంగా కేసులు నమోదుచేయాలి. బ్యాటరీస్, గ్యాస్‌లతో నడిచే వాహనాలను ఎంకరేజ్ చేయటం కోరకు విస్తృతమైన ప్రచారం అవసరం. ఒక మంచి ప్రక్రియను ప్రవేశపెట్టి 5 సంవత్సరములు పన్ను మినహాయింపు ఇచ్చిన మంత్రిగారిని అభినందిస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- స్పీకర్ సర్, ఈ బిల్లు పెట్రోల్, డీజిల్ సేవ్ చేయటానికి మరియు కాలుష్య నివారణకు అన్నారు. కాని ఒకటి మాత్రం వాస్తవం కాదు. వాహనాలవల్లే కాలుష్యం వస్తున్నదన్న విషయం వాస్తవం కాదు. పెట్రోల్, డీజిల్‌ల ఉపయోగం తగ్గించాలన్న వాదనతో నేను ఏకీభవిస్తున్నాను. ఎక్కువ కాలుష్యం వస్తున్నది పెట్రోల్, డీజిల్ వెహికిల్స్ వల్ల కాదు. అనేక ఫ్యాక్టరీల నుండి వచ్చే కాలుష్యంవల్ల త్రాగునీరుతో సహా కలుషితమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెద్ద పెద్ద నగరాలలో ఉన్న పెద్ద ఫ్యాక్టరీలను కంట్రోల్ చేయండి. కాలుష్యాన్ని తగ్గించాలన్నా, ఖర్చు తగ్గించాలన్నా సైకిల్స్‌ను ఎంకరేజ్ చేయండి. మంత్రులు, ముఖ్యమంత్రులు గ్రామ ప్రాంతాలలో పర్యటించేప్పుడు సైకిళ్ళపై పర్యటించండి. అనేక ఇతర దేశాలలో కూడా సైకిళ్ళను ఎంకరేజ్ చేస్తున్నారు. ఈవిధంగా చేయటానికి కొంచెం ఎక్కువ టైమే పట్టవచ్చును. ఈ బిల్లును నేను సపోర్ట్ చేస్తున్నాను. కాలుష్యమును కంట్రోల్ చేయటానికి మొదట ప్రభుత్వమే ముందుకు వచ్చి చేసినట్లయితే మిగిలిన వారు కూడా ఆచరిస్తారని మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- దినదినం పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టవలసిన బాధ్యత అందరిపై ఉన్నది. అందరూ కూడా దీనికి సహకరించాలి. మా బి.జె.పి. పార్టీ తరుపున ఈ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. బ్యాటరీస్, సోలార్ ఎనర్జీ, సహజ వాయువులతో నడిచే వాహనాలను ప్రోత్సహించటానికి మీ వద్ద ఏదైనా ప్లాన్‌గాని,

ప్రాజెక్ట్ గాని ఉందా? మన రాష్ట్రంలో ఇటువంటి ప్రాజెక్టులకు అవకాశం కల్పించినట్లయితే తప్పకుండా సోలార్ పవర్ ద్వారాగాని, బ్యాటరీస్ద్వారాగాని వాహనాలు నడుపుకునే అవకాశం ఉన్నది. కేంద్రప్రభుత్వం ఢిల్లీలో కూడా కాలుష్యాన్ని నివారించటానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నది. బిల్లులో పొందుపరచినటువంటి విధంగా పెట్రోల్, డీజిల్ ఉపయోగాన్ని వీలైనంతవరకు తగ్గించి సోలార్ పవర్, బ్యాటరీస్ వంటి కాలుష్యం రాని వాటిని ఉపయోగించటం మంచిదే. వీటికి 5 సంవత్సరములు పన్ను రాయితీ ఇచ్చారు. దీనిని సక్రమంగా నిర్వర్తించాలి. డీజిల్, పెట్రోల్ వాహనాల నుండి వచ్చే కాలుష్యాన్ని నివారించటానికి ఇప్పుడు ఉన్న యంత్రాంగం సక్రమంగా పనిచేయటంలేదు. పెట్రోల్ బంక్వద్దగాని, పోలీస్ స్టేషన్ వద్దగాని, లేక మరే ప్రదేశంలోగాని మీరు కాలుష్య నిర్ధారణ చేసే యంత్రాన్ని ఉంచి చెకప్లు చేసినట్లయితే బాగుంటుంది. దీనికి బాగా పబ్లిసిటీ కూడా ఇస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుంది. అప్పుడే మన వాతావరణం సహజంగా ఉందన్న భావన కలుగుతుంది. ఈ బిల్లును మనస్ఫూర్తిగా అభినందిస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వై. శ్రీనివాసులురెడ్డి:– గౌరవమంత్రిగారు వాహన కాలుష్య నివారణకు బ్యాటరీస్గాని, లేదా ఏమైనా ఆల్టర్నేటివ్ అరేంజ్మెంట్స్గాని చేసుకున్నట్లయితే, రాయితీలు ఇస్తామని చెప్పారు. నేను అనుభవపూర్వకంగా కొన్ని మంచి విషయాలు చెప్పదలచుకున్నాను. ఈరోజు డీజిల్తో గాని, పెట్రోల్తోగాని నడిచే ప్రతి బండికి ఇంజన్ ఆయల్ అవసరం. ప్రతి 5,000 కిలోమీటర్లకో లేక 6,000 కిలోమీటర్లకో సాధారణంగా డీజల్ ఆయిల్ మార్చుకుంటూ ఉంటారు. ఆ విధంగా మార్చిన ఆయిల్ను హైదరాబాద్లోగాని, మరే నగరంలోగాని రిఫైన్ అనగా మరలా కొంత వరకు శుద్ధిచేసి, డూప్లికేట్గా ఆయిల్ తయారుచేసి కొత్త డబ్బాలతో ప్యాక్చేసి మార్కెట్లోకి తీసుకువచ్చి అమ్ముతున్నారు. అటువంటి ఆయిల్ను వాడినట్లయితే ఇంజన్ చెడిపోవటమే కాకుండా పొగ కూడా ఎక్కువ వచ్చి కాలుష్యానికి కారణభూతమవుతుంది. దయచేసి అటువంటి డూప్లికేట్ కంపెనీలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

3.00 రా. శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి):– అధ్యక్షా, వాతావరణ కాలుష్యాన్ని నివారించటానికి గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఆలోచన చాలా బాగుంది, దీనిని ఆచరణలో కూడా పెట్టాలని కోరుతున్నాను. ఈరోజు చాలా రోడ్లపై మనం నడవలేని పరిస్థితి నెలకొని ఉంది. ముందుగా మనమే దీనిని ఆచరించాలని కోరుతున్నాను. మంత్రులుగాని, ప్రభుత్వ వాహనాలుగా గాని వీటినే వినియోగించాలి, అప్పుడే మిగిలినవారు కూడా ఆచరిస్తారు. ప్రజలందరికీ ముందు మనం మార్గదర్శకం కావాలి. ఈ బిల్లును ఎంత చిత్తశుద్ధితో అయితే ప్రభుత్వం ప్రవేశపెట్టిందో అంతే చిత్తశుద్ధితో ఈ వాహనాలను ముందు ప్రభుత్వమే వాడితే కాలుష్యాన్ని నివారించటానికి సహాయపడుతుందని, కనుక ప్రజలకు కనపడే రీతిలో ఈ వాహనాలను వాడాలని సలహా ఇస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ఈ బిల్లు చాలా మంచిదని నా ఉద్దేశ్యం. హైదరాబాద్ మరియు విజయవాడ వంటి పట్టణాలలో ప్రయాణం చేస్తే అక్కడ ఉన్న వాహనాలదెబ్బకు పడిసం పట్టే పరిస్థితి ఉంది. రోజురోజుకు లక్షలాది బండ్లు, వాహనాలు పెరిగిపోతున్నాయి. దీనివల్ల కాలుష్యం బాగా ఎక్కువైపోతుంది. ఈనాడు ఈ బిల్లు చాలా అవసరం. శ్రీనివాసులురెడ్డిగారు చెప్పినట్లుగా డూప్లికేట్ ఇంజన్ ఆయిల్ మార్కెట్‌లో విస్తృతంగా ఉంది. దీనివల్ల వాహనాల ఇంజన్ దెబ్బతినటమేకాక కాలుష్యం కూడా ఎక్కువ అవుతుంది. దీనిని కంట్రోల్ చేయాలి. వెంటనే విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ వారిని పంపి దీనిని అరికట్టాలి. నాకు జీప్ ఒకటి ఉంది దానికి ఆదిలాబాద్‌లో సర్వీసింగ్ చేపిస్తుంటాను, జి టి ఎక్స ఇంజన్ ఆయిల్ వాడుతుంటాను ఒకసారి హైదరాబాదులో సర్వీసింగ్ చేపిస్తే 24 గంటలు తిరిగేసరికి రూ 26,000 రిపెయిర్ వచ్చింది ఇంజన్ దీనివల్ల చెడిపోతుంది నగరాలలో వీటన్నింటి మీద నిఘాపెట్టాలి పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు గ్యాస్‌తోనడిచే వాహనాలన్నింటికీ కూడా సబ్సిడీ ఇవ్వాలి. ఇంకా అవసరమైతే వాహనాల ఖరీదులో కూడా ప్రభుత్వం కొంత సబ్సిడీ ఇవ్వాలి ఇందులో ప్రభుత్వం ఇవ్వవలసిన మోటివేషన్ చాలా అవసరం. ప్రభుత్వం ఈ బిల్లు పెట్టటమే కాదు, ఖచ్చితంగా అమలుచేసి తద్వారాపెట్రోల్, డీజిల్ ఆదాచేయుటంద్వారా విదేశీ మారకద్రవ్యం ఆదాచేయాలని కోరుతున్నాను దీనివల్ల దేశం మీద భారం పడకపోగా తగ్గుతుంది, దేశ ప్రయోజనాలు కూడా ఇందులో ఇమిడి ఉన్నాయి ఇండస్ట్రీస్‌లో కూడా ఖచ్చితమైన నిబంధనలు పెట్టండి తద్వారా పొల్యూషన్ కంట్రోల్ చేసి వాతావరణ సమతౌల్యం కాపాడాలని కోరుతున్నాను

శ్రీ ఎన్ రాఘవరెడ్డి:- సోలార్, బ్యాటరీలతో నడిచేటువంటి కార్లు ఎన్ని వచ్చాయి, అవి ఎంత శాతం ఉన్నాయని మంత్రివర్యులను అడుగుతున్నాను అవి ఏ రేటుకు లభ్యమవుతున్నాయి? ఒక విషయం మాత్రం చెప్పదలచుకున్నాను కాలుష్య నివారణ అంటూ ప్రభుత్వం పేద జనాన్ని బాధిస్తున్నది, చెట్లు పెంచాలని బాధిస్తున్నారు. కాలుష్యం చేసేవాడిని ఏమీ అనటం లేదు. ఉదాహరణకు కారున్న వారిని ప్రతిఒక్కరిని 20 చెట్లు పెంచమనండి వారిని వదిలిపెట్టి దోవన పోయేవారిని పెంచమనటం ఏమి సూత్రమో నాకు అర్థంకావటంలేదు. ఒక పరిశ్రమ పెట్టేవాడిని 10, 15 ఎకరాలకు చెట్లు పెంచమని ఆర్డర్ వేయండి అవిధంగా చేయకుండా జనానికి ఉద్బోధచేస్తూ కాలుష్యానికి కారణమైన వారిని ఫ్రీగా వదిలేస్తున్నారు. ప్రపంచ పర్యావరణ వారోత్సవం ఏమి బోధిస్తుంది, సంపన్న దేశాలు కాలుష్యం ఎక్కువగా వదలుతుండటంవల్ల మేము ఈ కాలుష్యానికి గురవుతున్నామని అంటున్నాము. ఇక్కడ కూడా ఆ వాదం ఎందుకు పనికిరాదు? కాలుష్యమునకు కారణమైనవాడే దాని నివారణకు కూడా సహాయపడాలి. చెట్లైనా పెంచండి, లేదా పెంచేవాడికి కూలైన ఇవ్వండి. ఆ పని చేయకుండా ఒట్టివాళ్లను శిక్షించడం ఎటువంటి న్యాయం? కాలుష్యం వల్ల వాడి ఆరోగ్యం చెడిపోతుంది. వాడి ఆరోగ్యం చెడగొట్టినందుకు వారికి నష్టపరిహారం ఇవ్వాలి. అటువంటి పనికి ప్రభుత్వం పూనుకోవాలి.

శ్రీ ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట):- ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లు తీసుకురావటం, ఎమండ్‌మెంట్ తీసుకురావటం హర్షించదగ్గ పరిణామం. ఈ రోజు నగరాలలో కాలినడకన పోయేవాడే కాదు కారులో పోయేవాడు కూడా ముక్కుకు గుడ్డ కట్టుకుని పోవటం మనమందరం చూస్తున్నాము. భరించలేనంతగా వాతావరణం పొల్యూట్ అయిపోయింది. పొల్యూషన్‌ను వేల్చకుండా ఉండటానికి ఒక డివైస్ ఉంది. ఆ డివైస్‌ను కారు వెనుకవచ్చేవాడు ప్రతివాడు పెట్టుకుంటే కొంతవరకు ఉపయోగం ఉంటుంది. పాయిజనస్ ఎమిషన్ వచ్చినప్పుడు దానిని భరిస్తూనే ఉండాల్సి వస్తోంది, కారణం రాష్ట్ర ప్రభుత్వం దీని గురించి గతంలో శ్రద్ధ తీసుకోలేదు. ఇప్పుడు చేస్తున్న ప్రయత్నం మంచి ప్రయత్నమే. ఎట్లా సాధ్యపడుతుందనే విషయంలో కొన్ని అనుమానాలు ఉన్నాయి. గ్యాస్, సోలార్ ఎనర్జి, బ్యాటరీస్‌తో నడిచే వాహనాలు మామూలు వాహనాలు నడిచినంత స్పీడ్‌గా నడవగలవా? వీటికి ఇంజన్ మార్చే పరిస్థితి వస్తే ఇంజన్ మార్చినప్పుడు ఫెయిల్ కావటానికి అవకాశం ఉందా? ఫెయిల్ అయిన తరువాత మార్చటానికి అవకాశం ఉందా? ఇదే కనుక సక్సెస్‌ఫుల్‌గా నడిచే అవకాశం ఉంటే బ్యాటరీస్ ఖరీదు పెరుగుతుంది, ఆ రేటు పెట్రోల్, డీజల్ రేట్ల కంటే ఎక్కువైపోతే మరలా రివర్స్ అయ్యే పరిస్థితి రావచ్చా? ప్రాక్టికల్‌గా ఇవన్నీ సమస్యలు ఉన్నాయి. టౌన్స్ అండ్ సిటీస్‌లోనే కాకుండా నేషనల్ హైవేస్‌లో కూడా వెహికిల్స్ ఎమిషన్‌వల్ల భరించలేని పరిస్థితి నెలకొని ఉంది. ప్రజల ఆరోగ్యం చెడిపోతోంది. ఈ సమయంలో ఇటువంటి బిల్ తీసుకురావటం మంచిదే. బిల్ తీసుకువచ్చి మెదలకుండా ఉండకుండా దీనిని జాగ్రత్తగా మానిటర్ చేస్తుండాలి.

8.10 రా. శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, దీంట్లో ఏదైతే ట్యాక్స్ ఎగ్జంప్షన్ వాహనాలపై ఇస్తున్నారో.. of late, a lot of vehicles which are run on petrol and diesel are being converted to run on natural compressed gas. అంటే పాత వెహికిల్స్‌ని మాడిఫై చేస్తున్నారు.

I would like to know whether the Government is going to give them tax exemption since they have already paid life tax at the time of registration. Will the Government reimburse whatever amount the party has paid? In regard to compressed natural gas, a lot of people are using the cooking gas cylinders. దీని పైన సేఫ్టీ మెజర్స్ ఏమైనా పెడతారా?

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు:- అధ్యక్షా, ఈ బిల్లు వెనుక ఉన్న ఉదాత్తతను గుర్తించి ఎంతో గౌరవంగా, సహృదయముతో సభ్యులందరూ సపోర్టు చేసినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఇటీవల కాలంలో దేశంలో ప్రత్యామ్నాయ ఇంధన వనరులతో వాహనాలు నడిపే ప్రక్రియ ప్రారంభమయ్యింది. ఢిల్లీ, బొంబాయి, బెంగుళూరులలో ప్రత్యామ్నాయంగా ఈ కంప్రెస్ న్యాచురల్ గ్యాస్ గానీ, బ్యాటరీలు

ఇతరత్రా ఇంధనం వినియోగించి వాహనాలు నడపడం ప్రారంభమైయ్యింది. మన రాష్ట్రంలో ఇటువంటి వాహనం అఫీషియల్ రికార్డ్స్ ప్రకారంగా ఒకటే ఉంది. అది నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఉంది. అది బ్యాటరీతో నడుస్తోంది. సభ్యులు శ్రీ సురేష్‌రెడ్డి చెప్పినట్లు గ్యాస్ సిలెండర్లు పెట్టుకొని వాహనాలు నడిపే ప్రయోగం ప్రక్రియ ప్రారంభమైనది. మానవ విలువల దృష్ట్యా, ఉన్నత జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి గాను ఈ బిల్లుని చేపట్టడం జరిగింది దీనికి కొంచెం డీవియేటెడ్‌గా మన మిత్రులందరూ పొల్యూషన్ పై చాలా కాన్‌సన్‌ట్రేషన్ పెట్టి కొన్ని విషయాలు చెప్పారు. ఈ వాహనాలు వదిలే ఎమిషన్ నుండి వచ్చే రసాయనాల ద్వారా వాతావరణం కాలుష్యం చెందుతోంది. శాస్త్రవేత్తల అంచనా ప్రకారంగా వాహనాల వల్ల వచ్చే కాలుష్యం కేవలం 5 శాతం నుండి 6 శాతం మాత్రమే ఉందని వెల్లడించారు. పట్టణాలలో వాహనాల రద్దీ భరించలేనిదిగా ఉంది. దీని ద్వారా హెజార్డస్ డిసీజస్ వస్తున్నాయని వైద్యులు చెపుతున్నారు. కాలుష్యానికి సంబంధించి సభ్యుల ఆందోళనతో ప్రభుత్వం కూడా ఏకీభవిస్తోంది. పొల్యూషన్ టెస్ట్ చేసే యంత్రాలు మన రాష్ట్రంలో చాలా తక్కువగా ఉన్నాయి. మన రాష్ట్రంలో వెహికిల్ పాపులేషన్ 28 1/2 లక్షలు ఉంది. హైదరాబాద్‌లో సుమారు 8లక్షల 50 వేల వెహికిల్స్ ఉన్నాయి. ఇటీవల కాలంలో దీని విషయమై సమగ్రమైన మీటింగ్స్ పెట్టడం జరిగింది. కొన్ని రోజులుగా దీనికి ఎకనమిక్ వయబిలిటీ లేదు. నిరుద్యోగులు, పెట్రోలు బంకు వారు పెట్టుకొన్నారు. అవి సరిగా పనిచేయడం లేదు కాబట్టి ఇచ్చిన లైసెన్సులను రద్దు పరచుకొనడంతో టెస్టింగ్ యూనిట్స్ మూత పడ్డాయి. ఈ మధ్య కాలంలో కొన్ని ప్యాకెజస్ క్రింద వాలెంటరీ ఆర్గనైజేషన్స్, యూత్ ఆర్గనైజేషన్‌కి పెద్ద సంఖ్యలో ఇచ్చి ట్రైప్, డిజైనింగ్ నిర్ణయం చేసి చాలా బిగ్ వేలో ఒక కార్యక్రమాన్ని లాంచ్ చేసి త్వరలో చేయాలని రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. తగిన చర్యలు తీసుకొంటున్నాం. సోలార్ ఎనర్జీతో, బ్యాటరీ ఎనర్జీతో ఇతరత్రా ప్రత్యామ్నాయ ఇంధన మనరులతో నడిచే వాహనాలకు మరియు కె.ఆర్. సురేష్‌రెడ్డిగారు చెప్పినట్లు కన్వర్టెడ్ వెహికిల్స్ ఉంటే దానికి ఎగ్జంషన్ ఇస్తారా? అన్న దానికి డెఫినెట్‌గా ఇస్తామని తెలియజేస్తున్నాను. దీంట్లో అనుమానం లేదు. గ్యాస్‌తో రన్ అయ్యేది అంటే అది కన్వర్టెడా, లేదా క్రొత్తదా అనే ప్రశ్న లేకుండా తప్పకుండా పరిశీలించి నిబంధనలలో అటువంటి వెసలు బాటు కల్పించి వాటికి కూడా ఇవ్వడానికి దానిని ప్రమోట్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. బాపిరాజు:- ఇందాకన ఇస్తామన్నారు. ఇప్పుడు పరిశీలిస్తామంటున్నారు.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు:- అధ్యక్షా.. సభలో దాని గురించి వ్యక్తమైన మూడ్‌ని మనం గమనించాము. దానిని ప్రమోట్ చేయడంలో అందరికీ యునానిమిటీ ఉంది. ఇక్కడ ఒకసారి యాక్టు అమెండ్‌మెంట్ చేసుకొంటే while notifying the rule, we can definitely incorporate it in the rules. దీంట్లో ఇన్‌కార్పొరేట్

చేసి ఈ కన్వర్టెడ్ వెహికిల్స్‌ని ఏ విధంగా దీని పరిధిలోకి తీసుకురావచ్చు అనే దానిని కూడా చొప్పించి అది కూడా అమలయ్యేలాగా చర్యలు తీసుకొంటామని హామీ ఇస్తున్నాను. ఈ బిల్లుని యునానిమస్‌గా పాస్ చెయాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- The question is:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Second Amendment) Bill, 1997 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

Mr. Deputy Speaker:- There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That the Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri K. Chandrasekhar Rao:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Second Amendment) Bill, 1997 be passed."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Second Amendment) Bill, 1997 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Mr. Deputy Speaker:- The House is adjourned to meet again tomorrow at 9.00 a.m.

(The House then adjourned at 8.15 p.m. to meet again on Wednesday, the 26th November, 1997 at 9.00 a.m.)

పేజీ నెం.

ప్రభుత్వ బిల్లులు:


(1) 1997, ఆంధ్రప్రదేశ్ అటవీ (సవరణ) బిల్లు .. 86

(2) 1997, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థలు మరియు ఎండోమెంట్లు (సవరణ) బిల్లు .. 88

(3) 1997, ఆంధ్రప్రదేశ్ సివిల్ న్యాయస్థానముల శాసనాల (సవరణ) బిల్లు .. 132

(4) 1997, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకముల పన్ను (రెండవ సవరణ) బిల్లు .. 136

(5) 1997, ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు (సవరణ) బిల్లు .. 148

(6) 1997, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (రెండవ సవరణ) బిల్లు .. 157


-(ఆమోదించబడినవి)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad."

J. 305